ముద్రికాముద్రిత సచిత్ర రచనల పంపుటి – 2

పడమంట

జి. ఆర్.

వర్మ

Blank Page

+
GVPOIE 178 H:-8·8
W:-5·8

గుడి - గుంపా

జి. ఆర్. వ ర్మ

ముద్రితాముద్రిత సచిత్ర రచనల ద్వితీయ సంపుటి

పబ్లిషర్స్:

వర్మన్ పబ్లికేషన్స్

రిపోర్టర్, వర్మపిఠి - తాడేపల్లిగూడెం.

ఫిబ్రవరి 1974
వేయి ప్రతులు

వెల రూ. 10. పోస్టులో రు. 11-40.
V. P. P. లేదు.

ముఖ చిత్రం :
మహాబలిపుర సాగరతీరాలయం-పల్లవులు క్రీ. శ. 7 వ శతాబ్దం
గుంటుపల్లి గుంపా - క్రీ. పూ. 2-3 శతాబ్దం

ఆర్టిస్ట్ :
శ్రీ తాడేపల్లి చిరంజీవి,
తాడేపల్లిగూడెం.

ముద్రణ :
ది పరమహంస కో-ఆపరేటివ్ పవర్ ప్రెస్,
తాడేపల్లిగూడెం.

ముప్పదియ్యేదేళ్లనాటి సంగతి-అప్పటికే "ఆంధ్రపత్రిక" (ఆదివారం) "ఆంధ్రసచిత్రవారపత్రిక" ధారావాహికంగా నా వ్యాసాలు వేస్తూండేవి. చిన్నన్నగారితో (శ్రీ శ్రీరామరాజవర్మ) తొలిసారిగా "ఆంధ్రపత్రిక" ఆఫీసుకు వెళ్లాను. ఆ వ్యాసాలు ప్రూస్తున్న దీయనా? చాలా వయోధిక్యుడనుకుంటున్నామే అంటూ ఆశ్చర్యపడినవారే ఎడిటర్ శంభుప్రసాద్‌గారు. అప్పటికి నా వ్యాసాలు వేస్తూన్న పత్రికా సంపాదకులలో ప్రప్రథమంగా పారితోషికం పంప ప్రారంభించిన పంతులుగారు-

అనేక వ్యాసాలకు తమ పత్రికల్లో అచ్చుప్రయోగం పట్టించి నన్నొక రచయితగా "భారతి" గుర్తింపజేసిన పంతులుగారు-ఇక లేరు అనేవార్త-ఇంట్లోవాళ్లంతా ఎందుకు ఏడుస్తున్నారు అని చుట్టూ మూగారు-

అశ్రుతర్పణ



శ్రీ శివలెంక
శంభుప్రసాద్‌గారు

26-1-1911 — 9-6-1972.

శుభాకాంక్షలతో

శ్రీవేణుగోపాల్ అండ్ కంపెనీ

ఫోన్స్ నెం. 517, రెసిడెన్స్ నెం. 317.

మోటారు టయిర్లు, స్పేర్‌పార్ట్స్ - ఏజంట్స్, డిస్ట్రిబ్యూటర్స్

తాడేపల్లిగూడెం - 534101

శుభాకాంక్షలతో

కొవ్వూరి రామకృష్ణారెడ్డి

జొన్నల వేంకటరెడ్డి అండ్ కంపెనీ

ఫోన్ నెం. 428.

జనరల్ మర్చంట్స్

తాడేపల్లిగూడెం - 534101

శుభాకాంక్షలతో

కొవ్వూరి గాంధీ

గ్రామ్స్-'మార్తాండ', ఫోన్స్ నెం. 384, రెసిడెన్స్ నెం. 384-A

డిస్ట్రిబ్యూటర్స్: వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనీ లిమిటెడ్,

హైదరాబాద్.

తాడేపల్లిగూడెం - 534101

With the best compliments of :

AMRUTANJAN LIMITED
MADRAS - 4.

MANUFACTURERS OF ;

* AMRUTANJAN PAIN BALM
For Headache, Bodyache, Sprains, Colds a nd Coughs.

* ANOLEUM - Cold Rub
A Powerful force against Colds and Coughs.

* AMRUTANJAN INHALER
For Stuffy noses.

* AMRUTANJAN DERMAL OINTMENT
For Eczema, Ringworm, Scabies and other skin troubles

* AMRUTANJAN GRIPE MIXTURE
For Healthier Babies.

* SALOFEN
Analgesic Tablets For Headache, Flu, etc.,

BRANCHES AT:

BOMBAY : CALCUTTA : NEW DELHI : HYDERABAD
BANGLORE.

AM - 62

అభిమానులు

1	T S. రెడ్డి & P. C. సింహాచలం కంపెనీ	తాడేపల్లిగూడెం
1	కొర్లేపర కోటేశ్వరరావుగారు తాలూకా రైస్‌మిల్లర్స్ సంఘాధ్యక్షులు	,,
3	యెల్లిసెట్టి నారాయణమూర్తి గారు ఎఱువుల వర్తక సంఘాధ్యక్షులు	,,
4	చక్కా అప్పారావుగారు, ఆర్య వైశ్య సంఘాధ్యక్షులు	,,
5	చలంచర్ల గున్నేశ్వరరావుగారు, ఆర్యవైశ్య సంఘకార్యదర్శి	,,
6	R. లక్ష్మారెడ్డిగారు, అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు	,,
7	నల్లమిల్లి వేంకటరెడ్డిగారు, వర్తకులు	,,
8	తుమ్మలపల్లి వీరభద్రరావుగారు, మాజీ M.L.C.	పిప్పర
9	నల్లజర్ల రామారావుగారు, మాజీసర్పంచ్	కాకర్లమూడి
10	అల్లూరి కృష్ణారావుగారు	చోడవరం
11	వట్టి బంగారయ్యగారు, భీమడోలుసమితి ప్రసిడెంటు	పూళ్ళ
12	V. V. R. పార్థసారథిగారు, జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఛైర్మన్	,,
13	బేలె రఘువీరయ్యగారు, పారిశ్రామికులు	హైదరాబాద
14	సాయి కొమరయ్యగారు, వర్తకులు	వరంగల్
15	T. శ్రీరాములు & P. S. నారాయణ కంపెనీ	మద్రాసు
16	కొడవగంటి కుటుంబరావుగారు, పత్రిసిద్ధరచయిత	,,
17	G మురహరిగారు, డిప్యూటీ ఛైర్మన్, రాజ్యసభ, మాజీ పాత్రికేయులు	న్యూఢిల్లీ
18	M. V. కృష్ణారావుగారు, గ్రామమున్సబ్	ముద్దాపురం
19	కోట్ల వేంకటరామయ్యగారు, దేవాలయ ధర్మకర్తల సంఘాధ్యక్షులు	పెనుగొండ

N

శుభాకాంక్షలతో

యార్లగడ్డ వెంకటరావు, M. L. A.,

ఫోన్ నెం. 459. .... రెసిడెన్స్ నెం. 466.

శ్రీ గణేశ్ సుగర్ ఇండస్ట్రీస్

ఫోన్ నెం. 699.

శ్రీ గణేశ్ ఐస్ అండ్ ఐస్క్రీమ్ ఇండస్ట్రీస్

ఫోన్ నెం. 234.

తాడేపల్లిగూడెం - 534101

శ్రీ వర్మ ముద్రితాముద్రిత సచిత్రరచనలు 8-10 సంపుటాలు వేయాలని సంకల్పము

తొలిసంపుటి 'మైలారదేవ' అందరూ మెచ్చారు మలిసంపుటి 'గుడి గుంపా' ఆదరిస్తారనే ఆశ.

"మైలారదేవ" మార్కెట్ చేసిన మిత్రులకూ, అప్పుడూ, ఇప్పుడూ అప్పిచ్చిన స్టేట్ బ్యాంక్ (S B I), మిత్రులు: పోషకా (రు 116) భిమానులు (రు. 58) లు ప్రకటనలిచ్చి తోడ్పడినవారికి కృతజ్ఞులము. "మైలారదేవ" అమ్మకండబ్బు, బాకీలు వెంటనే పంపిన అప్పులు తిర్చుకోగలము.

తృతీయ సంపుటి సెక్స్ సంబంధం-కొత్తబాట కాపీ రిజర్వేషన్‌కు రూ. 10 పంపుతూ తమ వయస్సు, విద్య తప్ప సరిగా వ్రాయాలి

వ్యాపార ప్రకటన ఛార్జీ పేజి రు. 100, ½ పేజి రు. 55, 1/4 పేజి రు. 30 లు.

జనాభా నియంత్రణ అప్పుడూ-ఇప్పుడూ చిటికెడుమేలు, గంపెడు కీడు. వాసెక్టమీ ఎందుకు ఎవరు ప్రారంభించారు. అక్షతయోనులకూ, అనాఘ్రాత పుష్పాలకు కలవు, సున్తీ కాన్సర్ నిరోధకమా? సున్తీ ప్రారంభించిన దెవరు? స్త్రీ వ్యాపార ప్రదర్శనావస్తువా? నాటి సృష్టి గూర్చిన నమ్మకాల్లో, మతాల్లో, పూజల్లో, సెక్స్-బూతుబొమ్మల కారణాలు, ప్రయోజనాలు మరెన్నో అంశాలు -

---

వర్మ న్ పబ్లికేషన్స్ : తాడేపల్లిగూడెం.

పోషకులు

1 జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారు
మాజీ శాసనసభ్యులు, మాజీ జిల్లా కోపరేటివ్
సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ పెనుగొండ

2 చింతలపాటి సీ. రా. వ. మూర్తిరాజుగారు, M.L.A.
మాజీపత్రికాధిపతి, మాజీమంత్రి పత్తేపురం

3 తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి,
సత్యనారాయణమూర్తి, B. Com., గారు పిప్పర

4 B. S: ప్రకాశరావుగారు, B Com., మ జీసర్పంచ్ పెంటపాడు

5 ఏసిరెడ్డి రాజలింగంగారు ఖిల్లావరంగ

6 ఈలి ఆంజనేయులుగారు, M. L. A.,
మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాడేపల్లిగూడెం

7 భూపతిరాజు రామచంద్ర[illegible],
ప గోదావరి రైస్‌మిల్లర్స్ సంఘకార్యదర్శి పాలకొల్లు

8 B. పెద్దయ్యగారు, B. A. నర్సాపురం
Dt. Inspector, L. F. Accounts.

9 K. ధర్మారావుగారు, ఆకివీడు
ప. గోదావరి రైస్‌మిల్లర్స్ సంఘాధ్యక్షులు

శు భా కాం క్ష ల తో

నల్లమిల్లి ంకటరెడ్డి

టో కు నూ నె వ్యా పా ర ం

తా డే ప ల్లి గూ డె ం - 534101.

ఫోన్ నెం. 402. రెసిడెన్స్ నెం. 404.

★

శు భా కాం క్ష ల తో

మహా ర్తి అం డ్ కో.,

మేనేజింగ్ పార్టనర్ : వై. వారాయణమూర్తి

గ్రామ్స్-'భ్రమర', ఫోన్స్ నెం. 331, రెసిడెన్స్ నెం. 331-A.

టో కు, చి ల్ల ర ఎ ఱు వు ల వ్యా పా ర ం

తాడేపల్లిగూడెం - 534101

★

శు భా కాం క్ష ల తో

శ్రీ వేం క టే శ్వ ర బ్రా స్ వ ర్క్స్

ఫోన్ నెం 280. ప్రొ : దింటకుర్తి మలకొండయ్య,

ఇత్తడి, అల్యూమినియం, స్టెయిన్‌లెస్‌స్టీల్, సూట్‌కేసు వ్యాపారము,

తా డే ప ల్లి గూ డె ం - 534101.

★

శు భా కాం క్ష ల తో

ఆ టో డీ సె ల్ వ ర్క్స్

ప్రొ : పె న్మె త్స సో మ రా జు, B. Sc., D. M. I. T.

గ్రామ్స : 'ఆటోడీసెల్', ఫోన్స్ నెం. 325, రెసిడెన్స్ నెం. 325 Extn.

ఇంజనీర్స్-డీలర్స్ : మెక్ కార్మిక్ ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు

స్పేరుపార్టులు. గనిముట్లు, GRW టర్బయిన్, వోటా పంపుసెట్

తా డే ప ల్లి గూ డె ం - 534101.

ఆశీస్సులు

శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు, అలంపూరు...."గుడీ-గుంపా" లో రేణుక-ఎల్లమ్మను గూర్చిన విషయము ఉందన్నారు. అది నాకు ప్రియమైన విషయము. దానిగూర్చి....పరిశోధన నూత్నకాంతి....గల మరొక గ్రంథము రానున్నందుకు సంతోషం. మీ శ్రద్ధాసక్తుల నభినందించుచున్నాను. మీ గ్రంథము ఆంధ్రలోకమునకు ఆదరపాత్రము కావలెనని ఆశించెదను.

(పోస్టుకార్డు వర్షములో తడసి వచ్చినందున అక్షరాలు చెరగిపోయెను).

Sri G. Murahari, Deputy Chairman, Rajya Sabha, New Delhi.

I am sure..."*Gudee Gumpaa*" will be a very useful publication you deserve support from all quarters, because an effort of this type is not easily appreciated by the lay public.

Sri Ch. S. R. V. P. Murty Raju, M. L. A., China Nindrakolanu.

Varma...always of educative value. Recently I have seen some of his articles...I blieve that kind of literature is a dire need of the times and should be encouraged. I wish him every success to bring more works.

Dr. **P. K. Gode,** M. A., D. Litt. (Paris), Poona.

It is a pleasure to associate myself with the works of ... ... Varma ... possesses uncommon zeal for the study and research ... In fact it is this study, which put me in touch with this indefatiguable brother-worker...A keen observer of socia! habits and folk-lore Shri Varma is a veritable mine of information...which is not generally known to the antiquarians...illustrated with rare photographs will be very much appreciated by historians and students of Indian art...Have no hesitation in recommending his books to the lovers of Indian history and lied subjec s...I w h his bo oks all success.

శ్రీ తిరుమల రామచంద్రగారు, మదార్శిను.

మీ వ్యాసాలు ఎంతో విషయగర్భితమైనవి. పలువురు మహాపరిశోధకులు తెలుపని విషయాలు మీ వ్యాసాలు తెలుపుతాయి.

మీ తారతమ్య పరిశీలన అసదృశం. మీకు భగవంతుడు న్యాయమైన, సహృదయమైన చూపు ఇచ్చాడు.

మై లా ర దే వ

అ భి ప్రా య ము లు

ప రి శో ధ కు లు

శ్రీ గడియారం రామకృష్ణశర్మగారు, అలంపూరు.

ఈ దేవునిగూర్చి సమగ్రముగా సుగమముగా ఉండు గ్రంథము కావలసి యున్నది. తగినంత సామగ్రి లభింపలేదు. ఆలోపము మీరే పూరించెదరని ఆశించుచున్నాను.

శ్రీ తేరాల సత్యనారాయణశర్మగారు, నల్లగొండ.

నిస్సందేహముగా మీది గొప్పప్రయత్నం. మీరు గ్రంథంలో అంశాలు ఒక్కటొక్కటి వివరంగా వ్రాయాలంటే....మరికొన్ని గ్రంథాలకు సరిపడినంత సమాచార సూచి మీ గ్రంథంలో వుంది. అసలు ఈలాంటి ప్రయత్నాలు కొనసాగించేవారే లేకుండాపోతున్నారు గదా!

కళాప్రపూర్ణ శ్రీ విదదవోలు వేంకటరావుగారు, M. A.,

హైదరాబాద.

ఈ కాలమున కూలంకషమైన వ్యాసంగ మేదేనొక్క విషయముపై చేసిన వారిలో మీరు ముందుగా పేర్కొనదగినవారు. మీ పరిశ్రమ 'నిర్విద్రపరిశ్రమ'.

ఇట్టి యమూల్య పరిశోధకగ్రంథము వెలువరించినందులకు మిమ్ములను చాలా అభినందించుచున్నాను.

శ్రీ తిరుమల రామచంద్రగారు, హైదరాబాద.

పరిశోధన అనేది ఒక కళ, ఒక శాస్త్రం. మీ సాటి పత్రికా రచయిత గాను గర్వంతో మీ కృషిని ప్రశంసిస్తున్నాను. ఇలాగే శ్రమతో అన్నీ వేయించండి.

డా. బి. రామరాజుగారు, M. A., Ph. D., వరంగల్.

మీరు వ్రాస్తుండే వ్యాసాలు చదువుతుంటాను. మీ నిశిత పరిశీలనం, సమ్యగ్దృష్టి నాకు బాగా నచ్చిన గుణాలు.

సముద్రమంత నోట్సును 92 పుటల్లో బంధించినారు. విషయసేకరణ అద్భుతం....మీ విజ్ఞాన తృష్ణ, మౌలిక పరిశోధన, విషయసేకరణలు చాలా గొప్పవి.

Dr. P. B. Desai, M. A., D, Litt.
U. G. C. Professor, Karnataka University, Dharwar-1.

You have collected a lot of good material on the subject and shed new light. For this you deserve our thanks.

Sri M. V. N. Aditya Sarma, M. A.,

Asst. Director (Epigraphy), Govt. of A. P. Hyderabad.

...I found it to be useful to the scholars...

సోదర రచయితలు

Sri G. Murahari, Deputy Chairman, Rajya Sabha, New Delhi.

...Which has a fund of information about certain historical facts which are not easily available else where. It must have taken a good amount of research and pains taking work to compile these facts into a book.

(పీరు మాజీ పార్లమెంటు సభ్యులు-'Focus' మద్రాసు)

శ్రీ తురగా కృష్ణమూర్తిగారు, B. A., పిట్టలవేమవరం.

మీ విషయసేకరణశక్తి అద్వితీయం! అనన్య దుర్లభం....కొమ్ములు తిరిగిన పరిశోధకులకుగూడ అంతుపట్టని అపురూపవిషయాల్ని సేకరించ గల్గిన మీ శక్తిసామర్థ్యాలు, సునిశిత బుద్ధిబలం నిజంగా ప్రశంసా పాత్రాలు.

ఇందుకూరి సత్యనారాయణరాజుగారు, జీలకర్రగూడెం.

....మీ అద్భుతకృషి ప్రతిఫలిస్తోంది. ఎన్నో అపూర్వవిషయాలను పొందుపరచారు. మీ....అభిప్రాయాలు మెచ్చుకోదగినవి చరిత్ర విద్యార్థులు తెలుసుకోదగినవి వ్యయప్రయాసలకు లోనై సంపాదించిన ఫొటోలు....చాలా విలువైనవి.

శ్రీ **ఆర్. ఎస్. మూర్తిగారు**, ప. గో. జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి, ఏలూరు.

....వర్మగారి....సంస్కారానికొక గభీరత....బహుముఖ కృషిచేసి.... సమాజంలో పరంపరగా వస్తున్న కొన్ని జనజీవన విధానాలను....విశదీకరించారు.

శ్రీ ఎస్. వి. ఎస్. రామారావుగారు, D. R. G. & Govt. కాలేజి కా. గూ. (స్థానికపత్రిక 'నవసమాజ్' 29-9-73 సంచిక)

....ప్రఖ్యాత పాత్రికేయులు, వీరు మైలారదేవునిగూర్చి కావించిన పరిశోధనాంశములను....ఇట్టి విషయసేకరణ ఒకటి రెండు రోజులలో జరుగునదికాదు, సామాన్యమగు విషయపరిజ్ఞానము కలవారు చేయదగినదికూడ కాదు. జీవితమంతయు శ్రమించి.... ఇట్టి విమర్శకాత్మకరచన గావించిన శ్రీ వర్మ లేఖినినుండి నూతనాంశములతో కూడిన అనేక రచనలు....

✡

పత్రికలు

ఎ కాలాంధ్ర (29-4-73) విజయవాడ: ....రచయిత ఒక చక్కని శాస్త్రీయపద్ధతి చేపట్టాడు. ఒక్క ఆంధ్రదేశానికే పరిమితంకాక, ఆనాటి కన్నడ, మహారాష్ట్రపరిజల ఆచారాలనుకూడా తులనాత్మకంగా పరిశీలించాడు. బొమ్మలను సమకూర్చాడు. గ్రంథంలో ఇదొక విశేషం.... పరిశోధక రచన కుపక్రమించిన శ్రీ వర్మగారి కృషిని మెచ్చుకోవాలి.

— బలరామమూర్తి

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక (23-5-73) మద్రాసు: ....చరిత్ర పరిశీలనలో అనక్తి ఎక్కువ. ఆయన చాలాకాలంగా చేసిన పరిశోధనల ఫలితాలను....విపులీకరించి ఎన్నో ఛాయాచిత్రాలతోకూడా పెద్ద వ్యాసం గ్రంథరూపాన....

ఇందులో చాలా చారిత్రకవిషయాలున్నవి....చరిత్ర పరిశీలనాసక్తి మాత్రం మెచ్చుకోదగినది— —'ఆయాస్మ'

ఆంధ్రపత్రిక సచిత్రవారపత్రిక (13-7-73) ముద్రాసు; పాత్రికేయులైన వర్మగారికి పరిశోధనలపైని మక్కువ యెక్కువ. ముఖ్యంగా దేవతలను గురించీ, దేవాలయ శిల్పాలనుగురించీ ఎన్నో యేండ్లుగా పరిశోధనలుచేస్తూ ఉన్నారు....భావి పరిశోధకులకు ఇందలి విషయాలు ఎంతో ఉపకరింపగలవు.

....శిల్పచిత్రాలు ఎంతో ఆకర్షిస్తున్నవి....చరిత్ర పరిశీలకులకున్నూ, ముఖ్యంగా తెలంగాణాలోని వివిధదేవతలను గురించి తెలుసుకొనదల చినవారికిన్ని దీన్ని పఠించడం అవసరం. — 'ఆంగీరస'

కన్నడప్రభ (30-7-73) బెంగళూరు: (కన్నడమైనందున ఆ పత్రికాకార్యాలయంద్వారా సమీక్షకుని కోరగా పంపిన ఇంగ్లీషు అనువాద భాగాలు).

A novelist may not find it so difficult a problem to gain the appreciation by the reader of his story or novel. The theme of Mylaradeva is neither a story nor a novel and yet the subject puts a problem to the critic...Varma has selected a bewildering matter and the aberrations about Mylaradeva are an anatomy of the culture and civilisation of a tribe ...

...a stalwart among the journalists appears to have developed a rare liking for the study of ... ... a subject altogether strange to his profession,...venture has cost him quite a lot by way of pain, penny and patience; and the return is only the commendation from the intelligentia. ... The geographical divisions are no barriers to e notional ideosyncrous thoughts. Mr. Varma's analysis has thrown new light in the field of research. He has accepted the statements and theories of other authors, historians ..with crucial tests after verifying the veracity of their arguements. His own statements are expressed in a very few unequivocal words with authority. His writing is short and sharp like that of the famous English author Thomas Carlyle. Many of his thoughts have spontaneously come out which even versatile doctors have found difficulty of comprehension.

...research conducted on the sociology of a section of the society. The writer has realised the incompleteness of his composition and expects the learned men in the field for its accomplishment . . .

— S. R. Shamanna.

భారతి (అక్టోబరు 1973) మదార్శను: తెలుగు సాహిత్యమున పౌరాణిక దేవతలను గూర్చియేగాని, చారిత్రక కాలమునాటి దేవతల....పరిశ్రమ జరుగలేదు. అట్టి చారిత్రక కాలమున ప్రసిద్ధికెక్కిన దేవతలలో నొకడైన మైలారదేవుని గూర్చిన పరిశోధనగ్రంథమీ మైలారదేవ.

... ...

... ...

ఈ గ్రంథమున మైలారదేవుని గూర్చియేగాక కాకతమ్మ-కాకతీశక్తి-ఎల్లారమ్మ-ఏకవీర మున్నగు శక్తిదేవతల విషయమై అనేక అద్భుతాంశములు వెల్లడిచేయబడినవి. కేవలము చారిత్రకముగనేకాక, శిల్పశాస్త్ర దృష్ట్యా ఈ దేవతల పుట్టుపూర్వోత్తరములు-గవేషణ చేయుట ప్రశంసనీయమైనది.

ఈ కాలమున క్రోడీకరణ విధానమేతప్ప పరిశోధనలు మౌలికమైన మార్గము త్రొక్కినవారు వేళ్ళపై లెక్కపెట్టదగినవారు మాత్రమే, అట్టివారిలో పేర్కొనదగినవారు ప్రస్తుత గ్రంథకర్తలు ... వర్మగారు వీరిది నిష్ణాత పరిశ్రమ

... ... —

... ... — —

— నిడదవోలు వేంకటరావు

Blank Page

విషయసూచిక.

అంకితం, ప్రకటనలు, పోషకాభిమానులు
అభిప్రాయములు, "మైలారదేవు" గూర్చిన అభిప్రాయములు
అవధరింపుము, పాఠకదేవా

1 బాలాజీవారి బ్రాహ్మీలు
2 సేద్యంచేసిన సన్యాసులు
3 అరుగొలను రాక్షసుల కోట
4 గణపవరం 'కాపుల దేవుడు'
5 కోటలంక పెద్దింటమ్మ
6 మండపాక ఎల్లారమ్మ
7 నత్తారామేశ్వరం-జుత్తిగ మండపం
8 పెనుగొండ ప్రతిమలు పురాణము
9 గుంటుపల్లి గుంపా-గుడ్లవల్లేరు (డు) పల్లి
10 సాహిత్య సంస్థానాధీశ్వరులు-గొడవారు-2
11 బౌద్ధశిథిలాలు-లంజదిబ్బలు ?
12 గుడీ-గుంపా
13 ఎల్లమ్మ-ఏకవీర-రేణుక పోలికలు
14 శిల్పచిత్రాలు

అవధరింపుమా పాఠకదేవా



మూడు వ్యాసాల తొలి సంపుటి మైలారదేవ లో నా కించితజ్ఞత, ఇబ్బందులు మనవి చేసాను. ఐనా మీరు (పరిశోధకులు, పత్రికా సమీక్షకులు, సోదర రచయితలు, పాఠకులు) అనుకోనంతగా ఆదరించారు. కోటులో బావుటా ఎగురవేయించారు. ద్వితీయ ముద్రణకు కొందరు సమాచార సూచన లిచ్చారు. కృతజ్ఞుడను. మైలారదేవ కొన్నవారు గుడీ-గుంపా కోరినందునా, దీని కది ప్రవేశికైనందునా, స్థలాభావాన అన్న చిత్రాలన్నీ వేయలేదు కాబట్టి మైలారదేవలో చిత్రాలు చూడగోరెదను.

గుడీ - గుంపా నెలరోజుల్లో పూర్తిచేయుటకు దసరానాడు ప్రారంభించిన ముద్రణ ఇప్పటికైనా పూర్తై 'ఈతిబాధ'ల రోజులలో ఇలాగైనా మీ కీయగల్గాను. మిగతావీ ఇలాంటివే సోదర రచయితలవీ వేస్తూ ప్రచురణ కొనసాగించుటకు, ఆ ఈ పత్రిక పునరుద్ధరణకూ స్వంత ప్రింటింగ్ ప్రెస్ అవసరం కనిపిస్తోంది. పరిశీలనకు వ్యయప్రయాసలు అత్యధికము. సంస్థలు చేయాల్సిన పని ఒంటరిగా మోస్తున్నాను.

మొదటి పుస్తకం-వైజాగ్ "సరస్వతి" (శ్రీ వర్ధుల కాళిదాసుగారు) లో నా వ్యాస పరంపర-పబ్లిషర్ శ్రీ గుప్తాగారు వేరుగా అచ్చు కాగితాలిచ్చారు- "ప్రజామిత్ర" (శ్రీ గూడవల్లి రామబ్రహ్మంగారు) సమీక్షతో పది రోజులలో "వ్యభిచారం" 500 కాపీలు ఐపోయాయి. పునర్ముద్రణ కాపీరైట్ కొన్నవా రేమిచేసినదీ తెలియదు. కాని శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు వేరొక రచయిత పేరిట పబ్లిష్ కావచ్చన్నారు.

కి. శే. డా. గొడేగారిద్వారా కేంద్రప్రభుత్వ సహాయార్థన రెండు దశాబ్దాలనాటిది. విదేశీ ఫొటోలకే (విద్యావిషయం కాదట) ఫారిన్ ఎక్సేంజ్ ఇవ్వలేదు. శ్రీ పి. వి. జి. రాజుగారు విద్యాశాఖామాత్యు లైనప్పుడు రాష్ట్ర విద్యాశాఖ ఆశలు పెంచింది. విద్యాశాఖోద్యోగుల రాకపోకలు-చివరికి ఆరేసి కాపీలు పంపమన్నారు నా ప్రమేయం లేకుండా పని-వ్రాతప్రతులు మరొకరివద్ద ఉంచడం (స్వానుభవం) ఇష్టంలేక అవకాశం జారవిడిచాను.

మైలారదేవ వేయడానికి సాహసించాను. చదివిన ఆంగ్ల రచయిత జిల్లాకలక్టర్ శ్రీ గోవిందరాజన్‌గారు జిల్లాగూర్చిన దొకటి వేస్తే ఆర్థిక సహాయం-భరోసా-రిఫరెన్స్ ఉన్నందున గుడీ-గుంపా ముద్రిణా కాలాన చేసిన విజ్ఞప్తి-కలక్టర్ శ్రీ కుమారస్వామి రెడ్డిగారు నిధుల కొరత - జవాబు

మైలారదేవ ద్వితీయముద్రణ. దేవాదాయశాఖ ఆశాజనకంగా వ్రాసారు- ~~ఆర్థికసహాయమేగాదు నేటివరకు కమెండేషన్‌కూడా రాలేదు లైబ్రరీ శాఖా అంతే~~-నే వ్రాసింది సాహిత్యమో కాదో కాని సాహిత్య అకాడమీనీ అర్థించాను. సంస్థలూ, ప్రభుత్వం తోడ్పడేవరకూ నాకొరకూ కాలం ఆగదు. ముప్ఫయ్యేళ్ళముందు బాగా ఎరిగినవారికి హీరోనే, సాహసినే-'చింత చచ్చినా పులుపు చావదు'గదా- అ స్పిరిట్‌తోనే స్టిగ్మింగ్-

డా. కోశాంబిగారి హెచ్చరిక మరువలేదు-సమగ్ర పరిశీలనకు జీవితం చాలదు, కాలం ఆగదు, వేసేయి-భావిరచయితలు సమగ్రం చేస్తారు.

గుడీ-గుంపా సన్నాహంలో రానేవచ్చింది వార్నింగ్ హార్ట్ అటాక్. మైలారదేవ నాటినుండే జపిస్తున్నాను-సంపుటాలన్నీ వేసేవరకైనా ప్లీజ్

కీప్ మి ఇన్ ది వెయిటింగ్ లిస్ట్-కాలం కరుణించిందేమో ఆవేళ గండం గడిచింది. 'ఈతిబాధలు'-జీవితం ఆ ప్రవ్యాసమై దిగజారిపోయారనే. కులు. మర్యాదగా ప్రచురణలనే-ఆలోచనలు అచ్చువేసి అమ్ముకోడం-మరోదారి లేదు.

నచ్చిన పుస్తకాలు కొనిపించండి, పోషకాభిమానుల జాబితా పెంచండి నాకవసరమైన పుస్తకాలనూ చర్చలనూ నేనున్నతావు నహోరా-డబ్బు చాలా కావాలి-నేటి అవసరాలు పరిస్థితులబట్టి 'మోకాలొడ్డను'-లాక్కొ ద్దామంటే 'ఆవిడ' (సిరి)-అందుట లేదు.


దయచేసి నా వ్యాసాల స్థైర్యబట్టి నాగార్చి అపోహలూ, అంచనాలూ వేయకండి- అఫెండ్ అవక ఆలోచించండి. చేతిలో రెండు సంపుటాలు- (మా. పే. II గార) త్రికళింగ దేవర'-మీ ఆశీస్సులు, ఆదరణ, ఆర్థికసహాయం అర్థించే భవదీయుడు.



P. S. చూ. 'గణపవరం కాపుల దేవుడు' క్రీ. శ. 11 వ శతాబ్దపు శాసనాలు ఇటీవల శ్రీ సుబ్రహ్మణ్యంగారు (మైసూరు) గుర్తించారు.

'లంజ దిబ్బలు' మార్చి '74 "భారతి" చూడుడు.

నల్లజర్ల సమితి అధ్యక్షుడు శ్రీ కంఠమని శ్రీనివాసరావుగారు, M. A. పోషకులు కానున్నారు. ఫైఫొటోలు శ్రీ మూర్తిరాజుగారు, M.L.A. మూర్తి స్టూడియో' తీసినవి.



వారి బ్రాంచీలు

ఈ హు పురాతన కాలమునుండి ఊరూర గ్రామదేవతలకు గుడులు న్నాయి. తెలుగు నాట గ్రామదేవతకాని శ్రీ వేంకటేశ్వరుని గుడులున్న గ్రామాలు అధిక సంఖ్యలో ఉన్నవి. విజయనగర సామ్రాజ్యమునాడే క్షేత్ర సంఖ్య పెరుగ నారంభించెను. ప్రపంచ దేవాలయాలలో ఆదాయమ, భక్తజనము ఎక్కువున్నది, శ్రీ వేంకటేశ్వరాలయమనిపించును. ఇపుడీయనకు అమెరికాలో గుడి కట్టుచున్నారు.

ఈయన క్షేత్రాలన్నిట తిరుపతి అనబడుచున్నవి రెండే. తిరుమల (శ్రీగిరి), తిరుపట్టి (శ్రీగ్రామము), తిరుపతి. ప్రాదేశికముగా వేంగడము. తిరువేంగడేశ్వరుడు శ్రీవేంకటేశ్వరుడు.

శ్రీశైలమునైనున్న దేవుడే తిరుమలపై నుండెనని శంకరాచార్యులవారన్నట్లు ఆధ్యపత్రికావార్త. శ్రీశైలమొకప్పుడు జైనక్షేత్రమనెదరు. పురాతనము, సుప్రసిద్ధము చిత్తూరుజిల్లా తిరుపతి, తెలుగువారి పెద్ద తిరుపతి, ఒకనాటి నరసింహ తిరుపతి భక్తిసాహిత్యమున శివక్షేత్రము. క్రీ. శ. 4-5 శతాబ్దపు గాథలలో హరిహర క్షేత్రమట. శాసన, సాహిత్య, ప్రతిమాలక్షణాద్యాధారాలతో శ్రీ వేంకటేశ్వరమూర్తి పూర్వము హరిహర, వీరభద్ర, సుబ్రహ్మణ్య, శైవసంప్రదాయమనే వాదమున్నది. సంగమ - సాళువ; హంపి - చంద్రగిరి రాజకుటుంబాల మధ్య; శైవ - వైష్ణవుల మధ్య నెలకొన్న సఖ్యత, రాజకీయ - వైవాహిక బాంధవ్యముల ఫలితముగా తిరుపతి వైష్ణవక్షేత్రమైనదట.

ఒకనాటి వీరేశ్వరుని వేంకటేశ్వరునిగ మార్చినను నేటికీ తిరుపతి యాత్రీకులలో శైవులున్నారు. పెద్ద తిరుపతి స్వామి ఎడమ ముంజేయి తీరు జరిగిన మార్పును సూచించును. కొందరిది స్త్రీవిగ్రహం అని సందేహించారట. ఒక మత సంప్రదాయపు ప్రతిమలను మరొక మత సంప్రదాయమునకు మార్చుట, దేవుని దేవిగా, దేవిని దేవునిగా మార్చుట, పశ్చిమను లింగముగా మార్చుట, నిరాకార శిలల సాకారముల జేయుట ఒకటిన్నర సహస్రాబ్దాలనుండీ ఉందట.

శ్రీ వేంకటేశ్వరమూర్తి ఆదిలో ఎవరైతేనేమి ఆధునికులలో వేలాది జనానికి ఉపాధి కల్పించడం, ఎనరికెవరు "నామాలు దిద్దినా"చూ చి ఊరుకోడం దేవాదాయాన్ని ప్రజోపకారంగా వినియోగం చేయడం-సాటి లేని మేటి వేంకన్న - ఛాంగుభళా !

శైవ, వైష్ణవులకే గాక జైనులకు గూడ తిరుపతి పుణ్యక్షేత్రము, పద్మావతీ ప్రతిమలో పరిశోధకులు జైనము గుర్తించారు. శయనమూర్తి గోవింద రాజ స్వామిలో జైన బౌద్ధ-శైవ చిహ్నలున్నవనెదరు. జైన, బౌద్ధములవి భారీ విగ్రహాలు.

పేరుకన్న క్షేత్రము పురాతనము. ఆకారము, పేరు, పూజావిధానము వేర్వేరైనా దేవుడు దేవుడే - దేవుడ్ని మతాన్ని ఏనాటినుండో 'ఎక్స్‌ప్లాయిట్' చేస్తున్నారు. కాలానుగుణ్యంగా ప్రయోజనాలు మాత్రం వేరు.

నేటి సౌకర్యాలు లేనాడు తీర్థయాత్రకుపోయి తిరిగి రాగల్గుట పునర్జన్మ, దైవాధీనము. నేటి సౌకర్యాలు, భక్తి, ముక్తి లోపింపజేసి రక్తి-విలాస, వినోదయాత్రల స్థాయికి దిగజార్చెన పించకపోవు. దేవాలయాలు కూడా ధనిక-నిర్ధనిక తారతమ్యాలను సంరక్షిస్తున్నవి.

సుమారుమూడువేల అడుగుల ఎత్తున గల ఏడుకొండలవాని దర్శించుట సు డందరికసువ్వుగాదు. నాటి రాజులు, సామంతులు, భాగ్యవంతులైన భక్తులు పల్లపాంతముల వేంకటేశ్వరాలయాల వెలయింప జేసుటలో వారి ఇహపరాలతో పాటు ఆబాలగోపాలానికీ దర్శన భాగ్యం కల్గించా రనుకోవాలి. పురాతన కాలపు జనులకట్టడికి దేవుడూ, మతమూశతధా విసియోగితం కాగా ఇప్పుడు జనులనేకులు ఈ రెంటినీ వ్యక్తి స్వార్థా లకు ఇతోధికంగా వి యోగించుకుంటున్నారనిపించును.

తెలికచర్ల

వివిధప్రాంతాల వేంకటేశ్వరాలయ నిర్మాణాలకు తిరుపతి దేవస్థానము వారు తోడ్పడుట ఆనుసికము. అంతకుముందే నాటినుండో చాలాచోట్ల ఆలయాలున్నట్లే పశ్చిమగోదావరిజిల్లాలోనూ ఉన్నవి.

తాడేల్లిగూడెం_అనుతపల్లి బస్సురూటులోనున్న తెలికిచర్ల పాతపేరు తెలికిచెఱువు. రాజులనాడదొక ప్రాంతీయ పరిపాలనా కేంద్రము అయ్యుండును. ఇచటి వేంకటేశ్వరాలయ నిర్మాతలు నాటి జమీందార్లు క్షత్రియులన్నారు పంచాయతీ సంఘాధ్యక్షుడు పెన్మత్స భాస్కర రాజు గారు.

తెలికిచర్ల శాసనాల్లో వేంకటేశ్వరాలయ ప్రసక్తిలేదు. క్రీ. శ. 12-13 శతాబ్దములనాటి ఆలయశాసనాలు పేర్కొన్న మాటిలో ప్రకటేశ్వ రాలయమున్నది. నారాయణేశ్వర, మూలస్థాన మల్లేశ్వరాలయాలు కాలగర్భాన కలసి పోయెను.

మూలస్థాన మల్లేశ్వరదేవరకు అఖండదీపమునకై ఎట్టిపోతపెద్ది 50 ఆవుల సమర్పించిన వైనము క్రీ.శ. 1215నాటి శాసనమందున్నది. ఈదేవునికి అర్ధదీపమునకై సూరేపెద్దింగారి సూరక్క భూమినీ, 25 ఆవులనూ సమ ర్పించిన వైనము క్రీ.శ. 1229 నాటి శాసనమందున్నది. మహామండ లేశ్వర రుద్రదేవ మహారాజు పాలనాకాలమున కరదత్తి గణ గారెడ్డి

పాత్రభోగాగ్గాను భూమి, సుంకములు సమర్పించిన వైనము క్రీ. శ. 1280 నాటి శాసనమందున్నది.

అయ్యపదేవమహారాజు పాలనాకాలపు క్రీ. శ. 1193 నాటి శాసనమున నారాయణేశ్వరునకు బడిసెలపూండి గ్రామదానవైనమున్నది. ఈఆలయ మునకు మండప, గోపుర, ప్రాకారనిర్మాత నారాయణామాత్యుడని క్రీ. శ. 1230 నాటి శాసనమందున్నది. ఈప్రెగ్గడయే క్రీ. శ. 1235లో అఖండవర్తినిమిత్తం గో, భూదానమిచ్చెను మరొక శాసనమున ఆలయ సేవకుల మాన్యముల గూర్చిన వైనమున్నది.

తెలికిచర్ల తాణేదార్లు కలిదిండి వారని జ్ఞాపకము వీరు నర్సాపురం తాలూకా మొగల్తూరు జమీందార్ల బంధువులు.

కాళ్ళకూరు

భీమవరం-జువ్వలపాలెం బస్సురూటులో కాళ్ళకూరు మరో వెంకటేశ్వర క్షేత్రము. కొల్లేరు మరోపేరు కాల్లేరు. ఆప్రాంతాన కళ్ళ, కాళ్ళ, కొలను పేరిటి గ్రామాలున్నవి. కాని కాళ్ళకూరు అనేపేరు వచ్చిన కారణం వేరట.

చెఱువుగట్టుపై అడుసులో కాళ్ళుకూరుకొనియున్న ప్రతిమను గ్రామస్తులు జూచిరట. ఆదారిని తిరుపతి తీర్థయాత్రకు పోవుచున్న మొగలితుర్రు జమీందారుకానంగతి జెప్పిరట, వారిని సరుకు జేయక వెళ్ళిన జమీందారుకు తిరుపతిలో స్వామి కనిపించలేదట. వెంటనే తిరిగివచ్చిన జమీందారు గ్రామస్తులు చూపిన ప్రతిమనే వెంకటేశ్వర స్వామిగా ప్రతిష్ఠించెనట.

దేవునికాళ్ళు మట్టిలో కూరికొనియున్నందున ఊరిపేరు కాళ్ళకూరైనదట స్వామికాళ్ళు కనిపించవట.

ఈజనవిశ్వాసగాథ ఏదోనొక శిధిల ప్రతిమను వేంకటేశ్వరునిగ ప్రతిష్టించుటగావచ్చును. కాలగతినే గాక మహ్మదీయ దండయాత్రలలో ఆలయాలు, ప్రతిమలు ధ్వంసమైన చరిత్ర పశ్చిమగోదావరికికూడ ఉన్నది ఏలూరులోనున్న మసీదు పూర్వము హిందూదేవాలయ మనెదరు.

చిన్నతిరుపతి

ఊరిపేరు కాళ్లకూరు గాదు. చిన్నతిరుతి అనే ద్వారకాతిరుమల ఏలూరు తాలూకా భీమడోలు సమితి గ్రామము. ఇచట కాళ్ళు కనిపించనిదొకటి, కనిపించునదొకటి రెండు వేంకటేశ్వర ప్రతిమలున్నవి. జిల్లాలో వేంకటేశ్వర క్షేత్రాల్లో పెద్దది

దారక లేక ద్వారకుడను విప్రుడొకడు ఏటా తిరుపతియాత్ర చేసే వాడట. ఒకసారి దారిలో వడగాల్పులకు స్పృహదప్పెనట. స్వామి వృద్ధబ్రాహ్మణుగా వచ్చి సేద దీర్చెనట. కలలో కనిపించి ఇక తిరుపతి రావద్దు, నీకై ఇచటనే వెలసెదననెనట. స్వామి చెప్పినట్లుగా కుంకుడు చెట్టు మొదలు త్రవ్వగా లభించిన కాళ్ళులేని ప్రతిమనే స్వయంభువుగా దారకుడు ప్రతిష్టించెనట.

ఈమూర్తికి వైశాఖములో కళ్యాణోత్సవమున్నది. విష్ణువామనావతార గాధ పేర్కొనుము పాదములు పాతాళమున బలిచక్రవర్తి తలపైనున్నందున కాళ్ళు కనిపించవనెదరు. ద్వారకుని పేరిట క్షేత్రము ద్వారకాతిరుమల యైనదట.

ఈ గాథలోగూడ ఏదోనొక శిధిల ప్రతిమను వేంకటేశ్వరునిగా ప్రతిష్టించుటే స్ఫురించును. ద్వారకా తిరుమల ప్రాంతాల దారువులున్నవి. అనేకుల వృత్తిగూడా దారుకము - చెట్లు కొట్టి, చీల్చి, కట్టెలుగా అమ్ముట. ఇటు కోస్తా - అటు మెట్టప్రాంతానికి ద్వారము (గడప) వంటిది ద్వారకాతిరుమల.

మరోగాథ - బహ్మ, ఋషులు ప్రార్థించగా సర్వజనులకు దర్శనము సులభతరమగుట కిచట స్వామి త్రేతాయుగమున వెలసెనట పెద్ద తిరుపతితో'పోల్చిన చిన్నతిరుపతిలో స్వామి దర్శనము బహుసులభము,

ఈ గుడిలో పాదములు కా ఎంచు ప్రతిమను ధర్మప్పావుగారు పెద్ద తిరుపతి నుండి తెచ్చి ప్రతిష్టించిరందురు. ఈ మూర్తికి ఆశ్వయుజములో కళ్యాణోత్సవమున్నది. జిల్లాలో అనేక ఆలయములు, మఠముల గాథలలో ధర్మకార్యాలు చేసిన ధర్మప్పారావుగారి పేరు వినిపించును. చిన్నతిరుపతి ధర్మప్పారావుగారి నాటికే వేంకటేశ్వరక్షేత్రము. వారిచట గోపురనిర్మాత యనెదరు కొందరు

చిన్నతిరుపతిలో గుడి చిన్న కొండపైనున్నది దీనిపేరుగూడా శేషాచలమే. పెద్దతిరుపతి యాత్రకు తూగలేనివారు, పెండ్లివారు, ఒడుగులు చేయువారు, పుట్టువెంట్రుకల దీయించువారు, తలనీలాలిచ్చువారున్నా రేగాని వినోద, విలాస యాత్రికులు లేరు. ఇచట దేవి దేవునిపై అలిగి వేరు కాపురము పెట్టలేదు. మంగతాయారు కథలో మాత్రము సీత జనకునికి లభించిన పోలిక-భూపుత్రి, అయోనిజ.

బీబీనాంచారి (ఔరంగజేబు కూతురు), రామానుజాచార్యులవారు పెండ్లిపెద్ద చారిత్రకముగాదు. తిరుపతివలె చిన్నతిరుపతిగూడ కొంత కాలము మహమ్మదీయరాజ్యాంతర్భాగము. మహమ్మదీయులందరూ హిందూదేవాలయ ధ్వంసకులు, ద్వేషులనలేము. కాగా ప్రభువు ముస్లిం ఐనా, క్రైస్తవుడైనా దేవాలయాదాయంలో భాగం ఉన్నవాడే. ఉర్దూలో బీబీ స్త్రీ గౌరవవాచకము నాంచారికి ఉర్దూ, ఇస్లాం సంబంధం లేదు.

చిన్నతిరుపతి పూర్వము ఏదోనొక మఠమా, శివ కార్తికేయ క్షేత్రమా అనే సందేహ మున్నది ఆలయప్రాకారముల అటునట తాపడమైయున్న శిల్పఫలకాలు ఏదోనొక శిధిలాలయమున వేమో తెలియదు.

సాధారణముగ యాత్రికుల కంటబడని శివాలయ మొకటీ శేషా చలంపై నున్నది. శిధిలశిల్ప శకలాలున్న ఈ గుడి గూడ ఆర్వాచీన నిర్మాణము.

యాత్రికులు, ముఖ్యముగా వాహనాలపై వచ్చినవారు తిరుగు ప్రయా ణములో తప్పనిసరిగా ఆగేస్థలం కుంకుళ్లమ్మగుడి. ఈ గుడి గ్రామ కంఠాన ఉన్నది కుంకుళ్లమ్మ క్షేత్రపాలిక, కొబ్బరికాయ కొట్టసిదే కదలరు.

చిన్నతిరుపతిలో సుద్దగనులున్నవి. స్త్రీ లిచట (నామ) సుద్ద కొనుక్కు వెళ్లెదరు. ముగ్గులకేగాదు, తలనొప్పి పూతకూడా ఈ సుద్ద వాడె దరు.

ఈ ప్రాంతాల నీటి యెద్దడి, వడగాల్పు లెక్కువ. జనావాసమున కత్య వసరమైన నీటివనరులు లేవు. ప్రభుత్వము, తిరుపతి-తిరుమల దేవ స్థానము, సంస్థలు, ధనవంతులు పాతాళగంగను పైకితెచ్చిగాని, కృష్ణా-గోదావరీ నదులమధ్య కాలువ తీయించి నీరు పారించిన వేలాది ఎక రాల భూమి సుక్షేత్రాలయే అవకాశాలున్నవి.

చిన్నతిరుపతి ఎవరు ఎందుకు వెళ్లినా ఆలయావరణలో పొగడచెట్ల క్రింద విశ్రమించడం ఆహ్లాదకరము.

తాడేపల్లిగూడెం తాలూకా నందమూరులో వేంకటేశ్వరాలయ నిర్మాత ధర్మప్పారావుగారన్నారు పంచాయతీ అధ్యక్షుడు దేవులపల్లి రామా రావుగారు, దర్మప్పారావుగారు బైరాగీ పెంటపాడు మఠానికి భూదానం

చేసారు, జగన్నాధపురంలో జీర్ణదేవాలయ పునరుద్ధరణ జేసారు. గణప వరంలో స్వర్ణేశ్వరాలయ పునరుద్ధరణ జేసారు, తణుకు తాలూకా మండపాకలో కేశవస్వామి ఆలయానికి మండపం కట్టించిన మేకా బసవదండనాథుడీయనే. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో కలసి పోయిన ముదునూరుపాడు వైష్ణవ జనావాసము పెంటపాడు అగ్ర హారమూ అంతే-రెండుచోట్ల బాలవేంకటేశ్వరాలయాలున్నాయి, కాని వేంకటేశ్వరుని బాలరూపంగాదు. అత్యాధునికం తాడేపల్లిగూడెంలో మల్లిశెట్టి అంజయ్యగారు కట్టించిన గుడి,

[ఈ వ్యాసభాగములు The Hindu, Madras 30-7-1971 సంచికలో ప్రచురించాను,]



సేద్యం చేసిన సన్యాసులు

దైనందిన వ్యవహారాల్లో సన్నాసి అంటే ఎందుకూ కొఱగానివాడు, జనాభా నివేదికల్లో విరాగులు, సన్యాసులు, రెలిజియస్ మెండికెంట్స్ నిరుపయోగులు, నిరర్థకులు, అన్ ప్రొడక్టిస్ అని వర్గీకరించారు.

స్వతంత్ర భారత రాజకీయాల్లో, పదవుల్లో ఉన్నవారు, వారి ప్రచారాలు చిత్రాతిచిత్రాలు. ఒకానొక కేంద్రమంత్రి నాటి పత్రికావార్తలు-మంత్రి సన్యాసుల మంతనాలు, సాధుసంఘాలు, వారిని సంఘటితం జేసి పంచవర్ష ప్రణాళికానురాగుల జేయుటు-ఫలితాలు తెలియవు.

ఈ మంత్రికి శతాబ్దములపూర్వము అభివృద్ధికార్యక్రమాలు చేబట్టి సన్యాసులు సాధించిన ప్రగతికి ప్రతీక బైరాగిపెంటుపాడు. తాడేపల్లిగూడెం-పడమర విప్పర్రు సిటీబస్సు రూట్‌లో పెంటుపాడు కావలసున్నది కసుబా పెంటుపాడు. కస్పాపెంటుపాడు అంటే తెలియనివారుండవచ్చును. ఇతర ప్రాంతాలలో కూడ తెలిసినపేరు బైరాగి పెంటుపాడు అక్కడ బైరాగిమఠం ఉన్నందున వచ్చిన పేరు.

ముప్పయ్యేళ్ళపూర్వం, తాలూకాఫీసు కట్టకముందు వర్తిగూడెం తాడేపల్లిగూడెము. కొన్ని శతాబ్దాలనుండీ వర్తక స్థలం పేంటుపాడు, వైష్ణవాగ్రహారము. ప్రభుత్వ కార్యాలయాలు అక్కడినుండి తాడేపల్లిగూడెంకు తరలెను. జస్టిస్ పార్టీ హయాములో సిరిగిసిడి సుబ్బారాయుడుగారు పెంటుపాడు వదలి తాడేపల్లిగూడెం వచ్చారు.

ఆరోజులలోనే పెంటుపాడునుండి సంతతాడేపల్లిగూడెంకు మారింది. మెట్టమాగాణి ప్రాంతాలకు కూడలి, రైలుస్టేషన్ ఉన్నందున తాడేపల్లిగూడెం త్వరితగతిని అభివృద్ధికి తెచ్చినది వివిధ ప్రాంతాలనుండి వచ్చి స్థిరపడినవారే.

పౌరజనావసరాల గూర్చి అహరహం శ్రమించిన డాక్టర్ తేతలి సత్యనా రాయణమూర్తిగారు చిరస్మరణీయులు. వారు నడిపిన ఉద్యమములలో కొన్నిటికీ రచయిత కార్యదర్శి, ప్రచార కార్యదర్శి.

పూర్వం నర్సాపురం - వీరవాసరం - ఏలూరు రహదారిలో ముఖ్య కేంద్రాలలో పెంటపాడు అగ్రహారం అంతర్ధాన మైనా విద్యాకేంద్రంగా మిగిలింది పెంటపాడు. చుట్టుపట్ల అనేక గ్రామాలకు హైస్కూళ్లు ఆ నాటి శ్రీమత్తిరుమల వెంకటనరసింహాచార్యవార్ల గారి హైస్కూళ్లు పర్రిజలు, సంస్థలు, గోయంకగారి విరాళములతో వచ్చిన గవర్నమెంటు కాలేజీ కనువైన బిల్డింగ్సు, భూమి చూపనంద న కాలేజీకూడా అక్కడే ఉంది. స్వతంత్రభారతాన పర్రిభుత్వం చేసిన పర్రియోగాలు. పథకాలను దెబ్బతిన్నవాటిలో విద్యా శాఖ ఒకటి అంటారు. పోస్టుగార్రిడ్యుయేట్సు కాలేజీ ఫర్ బేసిక్ ఎడ్యుకేషన్కై కట్టిన భవనాలందుపయోగించారు. తాడేపల్లిగూడెం పెంటపాడు గ్రామాల వేర్పర్చేది మధ్యనొక పిల్లకాల్వ. అప్పటి పర్రిభుత్వములో భాగస్వాములై పర్రిజాపార్టీ ఒత్తిడికి పెంట పాడును తాడేపల్లిగూడెం మున్సిపాలటీలో కలిసిపోకుండా చేసింది. నాయకులు వ్యక్తులకై ప్రజల నిబ్బంది పాల్జేయడాని కిదో తార్కాణము. పెంటపాడు పౌరులు అనేకులు పగలంతా తాడేపల్లిగూడెంలో కని పిస్తారు, మకాములూ పూర్చుకొన్నారు. బైరాగీ పెంటపాడు, పెంట పాడుకన్న పురాతన గ్రామము. గణపవరంలో నున్నట్లు అక్కడకూడ పాటిమట్టి గోతు లున్నవి. పూర్వ మీ గ్రామస్తు డొకడు కాశీ-రామే శ్వర యాత్రికులకు తోడ్పడేవాడట, రానురానిది యాత్రికుల కొక మజిలీగా మారెనట,

ఇచటి బైరాగులమఠం కీ॥ శ. 1559 నాటిది, వ్యవస్థాపకుడు మహంత్ నిర్వాణీ లక్ష్మణదాసు బావాజీ యనెదరు. సదావర్తి ఏర్పాటు-'శ్రీపర్ణం' గా పదిపుట్ల పల్లపు భూమిని శ్యామలదాస్ బావాజీకి 'రాజా వేంకట నగసింహ అప్పారావు బహదూరుగారు' దానంచేసిన వైనమున్నది.

మఠాధిపతులు సుమా రెనిమిది తరములు స్థిర, చరాస్తుల నభివృద్ధి జేయు టలో నీటి వనరులు కృషి, పశుగణాభివృద్ధి చేసారు. మాన్యము 400 లేక 600 ఎకరాల మాగాణి భూములు ఏనాలపల్లి, కాకర్లమూడి, దొంతవరం, సీతారామపురం, పిప్పర గ్రామాల్లో ఉన్నవి.

నాటి మఠాధిపతులు అంతేవాసుల సోమరిపోతుల జేయక కృషి, పశు పోషణా కార్యక్రమాల నిర్వర్తింపజేసారు. చిరకాలము ధాన్యాగారము, గోసంరక్షణశాలగ నుండెను. ముప్పయ్యేళ్ల పూర్వం ఈ మఠంలో బొజ్జ బరువు మోయలేనంతగా పెంచిన భంగ్, గంజాయి మత్తు బైరాగు లుండేవారు. ఇప్పు డొక్కడూ లేరు

నలభైయ్యేండ్లనాడు ఆపొకటి 18 అహోరాత్రాలు మఠంచుట్టూ ప్రదక్షిణ చేసి మరణించెనట. కారణము తెలియదు. కాని స్మారకచిహ్నంగా సిమెంట్ గోవిగ్రహాన్ని నిల్పారు. మఠంలో కాలు పెట్టగానే ఎదురుగా గోడపై కనిపించేది సరస్వతి-కాబట్టి ఒకప్పు డీమఠం గురుకుల మనిపిం చును. అంజనేయున కాలయమున్నది. ప్రధానాలయం వేణుగోపాల స్వామిది. సంతాన గోపాలస్వామి అంటారు. ఈ గుడి మహంత్ శివ దాసు బావాజీ కట్టించెనట. ఈయన తర్వాతివారిలో నొకడు సంతా ర్థులై వచ్చేవారికి కాయెత్తులు ఇచ్చి ఆదాయాన్ని పెంచాడట.

కన్నబిడ్డల క్రయ విక్రయాలు

తొలిసంతానము దేవుసదనుట బహు పురాతన విశ్వజనీనాచారము. జ్యేష్టుని హక్కులు సామాజికంగా పెరుగుటతో ప్రాధాన్యత హెచ్చెను: ఆ పోలికగాదు-ఇచట వింత ఆచార ముండేదట. సంతాన గోపాల స్వామిని పూజించి సంతానవంతులైన దంపతులు మ్రొక్కుతీర్చే వింత పద్ధతి. బాలుడు లేక బాలికను ధ్వజస్తంభమునకుకట్టి వేలంపాట-పాటవార్లెంతమండై నా పైపాట (లంచన్సాయం) తలిదండ్రులది. ఆపాట పైకం మఠానికి చెందేదట

గుడీ, మఠమూ ఆర్వాచీనములు కాని అటునట శిధిలాలు. శిథిలశిలాఫల కాల పునరుపయోగమైన చిహ్నాలున్నాయి గోడలపై, గాదెపై ఆతీకిన 'బూతుబొమ్మలు' ఏనాటివో, ఎప్పడతికించినవో తెలియదు. గాదెపై నున్న శిల్పం గృహ్యసూత్ర-లైంగిక పారిశుధ్యాన్ని సూచించేదిగా ఉంది. ఈ పారిశుధ్యలేమి సెర్విక్‌కల్ కార్సినోమా కారకం అని నిపుణుల అభిప్రాయము. ఈ విషయాలు వేరొక సంపుటిలో సచిత్రంగా విపులీక రిస్తాను,

గుడి, మఠము, అంతేవాసుల చిరకాల సత్ప్రవర్తన, సంపాదించిన గౌరవప్రతిష్టలకు మహంత్ రామచంద్రదాస్ తిలోదకా లిచ్చెనట. జారుడై, భోగలాలసుడై పరిసరగ్రామాలనుండి గూడ స్త్రీల రప్పించుట, రాబడిని దుర్వినియోగము చేయుటతోపాటు భూముల శాశ్వత (99 సంవత్సరములు) కౌలు కిచ్చెనట.

మఠము, మాన్యముల యాజమాన్యం స్వాధీనం చేసుకొన్న ప్రభుత్వానికి కక్షిదార్లుగా మారిన కౌలుదార్లను ఒక కొలిక్కి తేవడం 'తలప్రాణం తోకకు' చేరినంతైనదట.

కదలమని భీష్మించిన కౌలుదార్ల సంగతి ఒకటి-ఆ భూములను భూమి లేనివారికి, హరిజనులు, తదితరులకు పంచమన్న ప్రజా 'షేవ్' కులు, మంత్రిసత్తములతో మంతనాలు-రాజకీయ స్వార్థ వ్యూహాలు-ఎత్తుకు పైయెత్తులు చాలా జరిగాయి.

పైరాగీ పెంటపాడులో నేడు పైరాగులు, మహంతు లేరు. ఒక మహంత్ రూపకల్పనగా వేదికపై తలగడ నిల్పి, తాపళంవేసి ప్రక్కను త్రిశూలం పెట్టారు.

పెంటపాడు. పైరాగి పెంటపాడు, పరిసరగ్రామాల్లోనున్న తూర్పు పెలనాడు, కళింగుల పూర్వులు కళింగగజపతుల నాటినుండీ వచ్చిన

వారైయ్యిందురు. కసుబా పెంటుపాడు నాటి పరిపాలనా యంత్రాంగ మున ముఖ్యస్థలమై యుండును. కసుబా అర్ధం గడి స్థలము, వర్తక స్థలము, గుజరీ, రెవెన్యూ ఇచ్చే పెద్దగ్రామము.

మహాత్ములు అణుయుగంలో యాత్రికుల రప్పించలేవు. ప్రభుత్వం మాస్టర్‌ప్లాన్ అమలుచేసింది. అహోరాత్రాలు నాయకులు, వినాయకులు శ్రమిస్తున్నది. ప్రజలు, ప్రజలు-కాబట్టి ఆదాయాన్ని ప్రజలకోసం సురక్షిత నీటి సరఫరా, హాస్టల్‌తో హైస్కూళ్లు, హాస్పిటల్‌వంటి ప్రజావసర కార్యాలకు వెచ్చించిన 'పుణ్యం-పురుషార్థం' ఉండును. బైరాగుల అన్నదానం కేర్పడిన మఠంలో మళ్లీ అన్నదానం ఏర్పాటుచేయడం మేలు.

[ఈ వ్యాసభాగముల 'ఆంధ్రప్రదేశ్' *The Andhra Pradesh* హైదరాబాద్ జూలై 1970, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, మద్రాసు 30-10-1963, *The Hindu, Madras* 5-3-1971 సంచికల్లో ప్రచురించాను వారి సౌజన్యముతో ఇందు చేర్చబడినది.]

ఆరుగొలను రాక్షసులు కోట

తెలుగునాట ఒకేపేరిటి ఊర్లు చాలా ఉన్నవి. ఆలాంటి దొకటి తాడేపల్లిగూడెం తాలూకా ఆరుగొలను. పూర్వం ఆరు కొలనులు ఉండేవట-వాటి పేరిట గ్రామం ఆరుగొల నయినదట. తాడేపల్లిగూడెం-నవాబుపాలెం మధ్య ప్రత్తిపాడు హాల్ట్ స్టేషన్‌లో దిగి వెళ్ళవచ్చును. తాడేపల్లిగూడెం-తణుకు బస్సురూట్‌లో ప్రత్తిపాడులో దిగి వెళ్లవచ్చును.

తాడేపల్లిగూడెమునకు తూర్పున నాల్గుమైళ్ళ దూరాన, నిడదవోలుకు పడమరగా నవాబుపాలెమున కీవల, ప్రత్తిపాడు కుత్తరంగా చేరువలో ఉన్నది ఆరుగొలను. చేరువనే మట్టిదిబ్బల వరుస ఉన్నది. వీటి నంటిపెట్టుకొన్నట్లుగా పడమర కుంచనపల్లినుండి పెద్ద చెరువున్నది. పూర్వమిదొక సువిశాలజలాశయమో. ఆరుకొలనులో, మూడు పైపునుండి యున్న గోతులు చెర్వులుగా మారెనో తెలియదు.

ఉత్తరంగా ఆరుగొలను చేరువనున్న దిబ్బలు ప్రాకార శిధిలాల పోలినవి. దీని కావల నున్నది విశాల సమతలము. ఇక్కడ వేర్వేరుగా రెండు దిబ్బలున్నవి.

పాటిమట్టికి త్రవ్విన గోతులున్నవి. కుంభవృష్టి తర్వాత పురావస్తుశాఖ వారి కాస్తకికరమైనవి కనిపిస్తుంటాయట. పెద్దసైజు ఇటికిలేగాదు, ఏవేవో శిథిలశకలాలు, ఎర్ర కుండపెంకులు, వెండి, బంగారు నాణెములుకూడా లభించాయట. ఇది సుమారు 400 ఎకరాల భూమి. అక్కడక్కడ పెద్దసైజు ఇటికిలతో కట్టినవీ ఉన్నవి. పురావస్తుశాఖవారి 'ప్రొటెక్టెడ్ మాన్యుమెంట్స్' నోటీసు బోర్డులు అక్కడక్కడ పాడై పడి ఉన్నవి.

ఆరుగొలను గ్రామోద్యోగులు చెప్పినది-ఎద్దు బొమ్మ ఉన్న వెండి, బంగారు నాణెములు (నంది చిన్నాలు) దొరికేవట. మొత్తం 400 ఎకర్లలో 160 ఎకరాలచుట్టూ ప్రాకారంవంటి దిబ్బలున్నవి. నాలు దిక్కుల

దూరి ఉండెననిపించును. ఈ భాగమునే కోట అంటున్నారు. అగడ్త ఉండేదనే చిహ్నములున్నవి. దీని కీవల చెరువున్నది (కోటమ్మ చెరువు). కోట ఆనబడేచోట పాటిమట్టి త్రవ్వకాల్లో నాల్గుమూలల కోళ్లున్న నూరుడురాళ్లు (కల్వము, సన్నికల్లు) దొరకెను.

నూరుడురాళ్లు ఫలాన ఇంటివారు భద్రం చేసారనగా చూడవెళ్లిన రెండుసార్లూ నిరాశయే. చూపించడానికి జంకుతున్నట్లు గుర్తించాను. గ్రామస్తుల్లో ఎక్కువగా కాపువారు, గొల్లవారున్నారు. ఆ గ్రామంలో ఉండడం అనేకులకు అచ్చిరాదట. ఆస్తు లక్కడనే ఉంచి కాపురం మరోగ్రామంలో ఉన్నవారు బాగుపడినారట-నిజానిజాలు ఆరుగొలను నుండి వచ్చి తాడేపల్లిగూడెంలో కాపురముంటున్నవారు చెప్పబడినది.

కోటమ్మ

గ్రీసు రాజధాని అథీన్స నగర నిర్మాతలు రాక్షసు (సైక్లోప్స్) లనే నమ్మకమున్నది. భారీ శిలా నిర్మాణా లా భావాన్ని కల్గించి ఉండాలి. ఆరుగొలను సిటీస్టేట్ కాదు. గ్రామస్తుల నెవరినడిగినా అది రాక్షసులు కట్టినకోట అంటారు. కారణం కనిపించే పెద్దపెద్ద ఇటికిలు గావచ్చును.

జనవిశ్వాసమున అది రాక్షసులు కట్టినకోట, దుర్గ రక్షకదేవత 'కోటమ్మ' నిధు లున్నవట-వాటికి త్రాచుపాముల కావలియట. పాములపుట్టలు చాలా ఉన్నవి. ప్రాకారం దిబ్బలమీదగూడ ఉన్నవి. ఈ దిబ్బలమీద మిట్టమధ్యాహ్నమున చిల్లపెంకులుగూడ లేచి పోట్లాడునట. ప్రాకారమువంటి దిబ్బల వరుసపై అప్పుడప్పుడు ఆయుధముల ముక్కలు, ఎముకలు కనిపించునట. మిట్టమధ్యాహ్నమున, రాత్రిపూట ఆ దిబ్బలవైపు జనసంచార ముండదు. కారణము రాక్షసులకోట, దుర్శకథిలాలు గావచ్చును, చిరకాలం భారీగా జరిగిన నాటుసారా ఉత్పత్తిదార్ల కథలు గావచ్చును.

ప్రాకారంవంటి దిబ్బల కావల ఉత్తరంగానున్న రెండు దిబ్బల్లో ఒకటి పెద్దది. ఈ దిబ్బలవద్ద పెద్ద ఇటికిలు చాలా ఉన్నవి. జనవిశ్వాసమున ఈ 'కోట' నుండి పాలించిన రాజుకు ఇద్దరు ఉంపుడుకత్తె లుండేవారట. వారి సౌధశిధిలాలట దిబ్బలు. పెద్దలంజదిబ్బ, చిన్నలంజదిబ్బ అంటున్నారు. అం దొకామె నడుస్తూ దంతధావనం చేస్తూ అక్కడక్కడ ఉమ్మినదట. అలా ఉమ్ముట పాపము, అమంగళకరమని బ్రాహ్మణు డొకడా పాపపరిహారార్థము చెరువు త్రవ్వించమనెఁట-తటాక నిర్మాణము సాగుచుండగా రాజు మరణించెనట. ధనాభావమున ఆమె తన బంగారు కడియము అమ్మి పూర్తి చేయించెనట. కడియము అమ్మి త్రవ్వకము పూర్తిచేయించినందున కడియాల చెరువు అనబడెనట.

నా సందేహాలకు సమాధానము-ప్రాంతీయ పురావస్తుశాఖ (విశాఖపట్నము) వారు మరోసారి త్రవ్వి చూడవలసిన యావసరము లేదన్నారు. లభించినవి-కామలేని రాతి గొడుగు వంటిది, శిల్ప, ప్రతిమా శకలాలు, కొన్ని ప్రతిమలు. వీటిలో చండిక యనిపించు పగితిమనే గ్రామస్తులు 'కోటమ్మ' అంటున్నారు. దొరకినవాటిలో ఇది పెద్దది. ఇక్కడ చెరువును కోటమ్మ చెరువు అంటున్నారు. కడియాలచెరువు దీనికి పడమరగా కుంచనపల్లి వరకు వ్యాపించిన పెద్ద చెరువు. లభించిన శిధిలాలు సప్తమాతృకలవి, పురుషప్రతిమ లున్నవి, గజారూఢుడున్నాడు. రాతి గొడుగు వీటికి విభిన్న మనిపించును.

నిడదవోలులో లభించిన భారీ విగ్రహాన్ని 'కోట సత్తెమ్మ' (దుర్గదక్షకి, శక్తియమ్మ) నుగా, చాలా మహిమగల దేవతగా పూజిస్తున్నారు.

నిడదవోలు ఒకనాటి రాజధాని, స్థలదుర్గముండెను. నిడదవోలు దేవాదాయశాఖోద్యోగి పాపయ్యగారు వ్రాసిన జాబు బట్టి 'కోట సత్తెమ్మ' వైష్ణవి (దుర్గ) యనిపించును. ఇచట జీవహింస మాన్పించారు.

ఆరుగొలను 'కోటమ్మ' జగజ్జనని చండిక (కౌశికి) యఁపించును. పాదమువద్ద నక్క ఉన్నది. ఆరుగొలను కావఁ గ్రామాలు లింగా రాయుడుగూడెం, దండగర్ర. దండగర్ర పేరువచ్చట (వృధా) అర్థం అంటారు. ఒకప్పుడక్కడ మేనా పల్లకీల ప్రయాణములకాలమున బోయీలు భుజములక్రింది కర్రలను (దండగర్ర) మార్చుకొనే మజిలీ కాబట్టి ఆపేరు వచ్చెనని కొందరి నమ్మకము. దండగర్రలో ఒకప్పుడు దండు (స్కంధావారము, కంటోన్మెంట్) ఉండెనేమో పరిశోధనీయము. ఆరుగొలను దిబ్బలగూర్చి "ఆంధ్రపత్రిక" సచిత్ర వారపత్రిక 9-4-1941 సంచికలో వార్తావ్యాసం వేసాను.

కోటు

నిడదవోలు, నిడుదవోలు, నిడుదర్రోలు పూర్వనామం నిరవద్యపురము. నరేంద్ర మృగరాజు, కలి విష్ణువర్ధన ద్వితీయ విజయాదిత్యుఁ (క్రీ. శ. 799-839) బిరుదుల్లో ఒకటి నిరవద్య-ఆ పేరిటి పురము. వేంగీచాళుక్యులలో దాయాదుల యుద్ధాలు, 'మినీ' కురుక్షేత్రాలు, ఇతరరాజులు దాయాదుల వినియోగించుకొనుటలో చేసిన దండయాత్రలు చరిత్ర చాలా ఉన్నది.

ఇమ్మడి విజయాదిత్యుడు 108 యుద్ధాలు చేసి 108 శివలింగాల ప్రతిష్టించెనట. భీమసలుక్కి (క్రీ. శ. 892-922) ముప్పయ్యేళ్లలో 320 యుద్ధాలు చేసెనట. ఈయన కుమారుడు 16 ఏండ్లు వానిపేరు తెలియదు. ఇటమర్తిగండ బిరుదున్నవాడు. ఎత్తివచ్చిన రాష్ట్రకూట దండయాత్రి నెదిరించుటలో నిడదవోలు పడమరగానున్న పెరు (పెద) వంగూరు రణక్షేత్రాల్లో త్రిప్పికొట్టెనట. గుండయ దండనాయకుని వధించి వీరస్వర్గం చేరుట చరిత్ర.

ఆరుగొలను ప్రాకారపు దిబ్బపై ఇనుపముక్కలు, ఎముకలు (నేచూడలేదు) కాన్పించుటకు ఈ చరిత్ర కేమైన సంబంధ మున్నదేమో తెలి

యదు. ఎముక, ఇనుపముక్కలు కనిపించుట నిజమైన ఆరుగొలను గూడ ఒకప్పుడు మరొక యుద్ధభూమి అనిపించును.

చాళుక్యభీముని నాటిది గాకపోవచ్చును. ఆరుగొలను జనవిశ్వాసపు రాక్షసులకు సంబంధములేని కోట ఉండుట వాస్తవము. వేంగీమహా దేవరాజు నాడిచట స్థలదుర్గముండెను.

గుణగ విజయాదిత్యుడూ, ఇతని తమ్ముడు యువరాజు విక్రమాదిత్య పుత్ర చాళుక్యభీముని చరిత్రల్లో రాజభక్తి పరాయణులైన కడియప్ప, పండరంగ మేటి విప్రవీరులు. కడియ అగ్రం సేనాని. అనయంకభీమ, పోర్ముళ్ళామవంటిది. తాలూకాల్లో కమ్మ, కోమటి వారిలో కడియాల ఇంటిపేరున్నవా రున్నారు. తూర్పుగోదావరిలో రాజమండ్రి యావల సున్నది కడియము. కుంచెనపల్లి-ఆరుగొలను మధ్యనున్న పెద్దచెరువు పాపపరిహారార్థం లంజ త్రవ్వించిన కడియాల చెరువు

కడియాల చెరువు అసలుపేరు. రెవిన్యూ రికార్డులో కడియప్ప చెరువు. కాబట్టి లంజ, ఆమె కడియము కథ సరిగాదు. లంజపేరు కారణము వేరు పుట్టల్లో చూడుడు. కడియాల చెరువు-కడియప్ప సంబంధము పరిశోధనీయమే. ఆరుగొలను కరణముగారిచ్చిన వేరొక వివరము. నిడదవోలు చేరువగా తూర్పున బాటప్రక్కనే రెండు శిధిల శిల్పశకలా లున్నవట. ఒకదానిపై అశ్విక వీరుడు, మరొకదానిపై గజారూఢు డున్నారట. నేలనిలచియున్న వీరుడు గజారూఢునిపై బాణప్రయోగము చేయుచున్నట్లున్నదట-ఈ విలుకాని నెత్తిపై పిలక ఉన్నట్లున్నదట.

బౌద్ధక్షేత్రం

ఆనాటి పేరేదో తెలియదు. కుంచెనపల్లి పేరులో సూచన, ఆరుగొల సులో పెద్దపెద్ద ఇటికిలు 'లంజదిబ్బ' లనే వాడుకపేరు. దిబ్బలు తది తర విషయాలబట్టి ఆరుగొలను దిబ్బలు పురాతన బౌద్ధశిథిలాలు.

క్రీ. శ. 7 వ శతాబ్దానికే ఈ ప్రాంతాల బౌద్ధక్షేత్రాలు శిథిలాలుగా నుండెను, రాక్షసుల ఇటికిలు అనుకొంటున్నవి మౌర్య-సాతివాహన యుగాలవి-బౌద్ధ నిర్మాణాలగూర్చి వేరు పుటలలో చూడుడు.

ఆరుగొలను దిబ్బలప్రాంతము గ్రామమునకన్న ఎత్తైన సమతల ప్రాంతమేకాని గుహాలయమూకాదు, శిలానిర్మితముగాదు, కేవలము ఇటికిలతో కట్టిన సంఘారామము.

విషణి వీధికి, రాజధానికి చేరువగాక, సుదూరమూగాక భిక్షసుభిక్షముగ లభించు నగరాలవద్ద బౌద్ధులు సంఘారామాల ిర్మించుకొన్నారు. బయలు ప్రాంతాల ినిర్మాణాలపద్ధతి-చుట్టూ మట్టి, ఇటికి, రాయి, రప్పా ప్రాకారము. దీనిచుట్టూ కంప, వెదురుకంచె. కంచెచుట్టూ కోటకు కందకములవలె గోతులు.

ఆరుగొలనులో పూరాతన బౌద్ధ సంఘారామమనీ, దగ్గర పెద్ద నగరం ఉండేదనే పరిశోధకాభిప్రాయ మున్నది. ఆనగర మేదో తెలియదు.

బౌద్ధుల క్షేత్రనిర్మాణములో దుర్గనిర్మాణపు పోలికలున్నవి. ధ్యాన భంగం గాకుండా అట్టి ఏర్పాటు. ఆ శిథిలాలను దుర్గశిథిలాలనుకొనుట విుతకాదు. కాగా బౌద్ధక్షేత్రాలు శిథిలమైన కొన్ని శతాబ్దముల తర్వాత గూడా ఆ చోటనే దుర్గనిర్మాణమునకు రాజులు వినియోగించుకొనిరి. ఆరుగొలనులో జరిగినదీ అంతే_

[ఈ వ్యాసభాగములు "ఆంధ్రపత్రిక" 18-7-1971 సంచికలో నచిత్ర వ్యాసం ప్రచురించాను, వారి సౌజన్యముతో.]

౪౦

గణపవరం కాపులు దేవుడు!

ముప్పయి ఆయిదేళ్ళపూర్వం కాంగ్రెస్ ప్రచారం బహిష్కరింపబడిన రోజుల్లో మరోపేరిట జరిగిన నాటి పాదయాత్రలో ప్రపథమంగా గణపవరం, అక్కడి సొట్టిదిబ్బలు, గోతులూ చూచాను.

గణపవరం స్వర్ణేశ్వరాలయ శాసనాల్లో తెలగావారిగూర్చి ఉన్నట్లు జేతి రెడ్డి గోవిందరెడ్డగారు పసల సూర్యచంద్రప్పగారికి వ్రాసిన జాబునే నెరిగిన వివరాలు వ్రాసిచ్చాను. శాసనాల్లో ఏ కులంగూర్చి లేదు.

గణపవరం సత్రవువద్ద బస్సు దిగిన తూర్పుగా రోడ్డు తొలిదృశ్యం కుడివైపు శిధిలాలు. గృహనిర్మాణానికి పునాదులు తీయగా బైల్పడిన శివాలయము, ఇక్కడి కుమారస్వామి ప్రతిమా, పీఠంతో నల్లరాయి శివలింగమూ స్వర్ణేశ్వరాలయావరణలో ఎండకు ఎండి, వానకు తడుస్తున్నాయి.

ముందుకు పోయిన పెద్ద చెట్టుక్రింద ఉన్నగుడి ఆంజనేయునిది. మారుతి కిక్కడ నగువ ఉన్నది. ధర్మప్పారావుగారు ప్రతిష్టించా రనెదరు.

ఆపైన ఊరుచివర కోనేరుగట్టున పశ్చిమాభిముఖంగా ఉన్నది స్వర్ణేశ్వరాలయము, ఆలయ ప్రాకారంపై నున్న అశ్వికవీరునే ధర్మప్పారావుగా రనుచున్నారు. కాకతీయులనాడే గాదు, మహమ్మదీయ పాలనాకాల మునగూడ పద్మనాయక వెలమవీరులు అస్సీరియస్‌లవలె, చోళులవలె యుద్ధాల్లో బహు కృారులు. విజయం లేక పీరస్వర్గం నాడు వారి ధ్యేయము, కాని ఇతరంగా బహు దొడ్డవారని పరిశోధకాభిప్రాయము. జిల్లాలో గుడులు, తడితర వ్యవస్థల పునరుద్ధారణ-ఆప్పారావుగారిపేరు వినిపించే వెక్కువ. ఆ ధర్మకార్యాలే ప్రజల్లో వారిని సార్థక నామధేయుడు ధర్మప్పారావుగారిని జేసెను. నాటికి శిధిలమైన గుడిని ధర్మప్పారావుగారు పునరుద్ధరించి యుండురు.

వేంగీ ప్రసిద్ధక్షేత్ర జాబితాలో జుత్తిగ గుడితోపాటు స్వర్ణేశ్వరాలయ మున్నది నల్లరాయి పీఠంపై పాడైయున్న పాలరాతి లింగమూర్తి స్వర్ణేశ్వరుడు దేవి వేరుగా నున్నది. ఇద్దరికీ ఒకటే మండపము. దేవి, మండపముకన్న స్వర్ణేశ్వరమూర్తి పురాతనము- వెయ్యేండ్లనాటిదన్న నమ్మసంతగా మారినది గుడి. లోన చౌడూరి పాడైన ఇటికిల కట్టుబడి ధర్మప్పారావుగారినాటి పునరుద్ధరణ అయ్యుండును. పురావస్తుశాఖవారి అజ్మాయిషీకి మారుటతో సిమెంట్‌పూత వేసారు. ఇదే ఆవరణలో ఉత్తరాభిముఖంగా ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరుని గుడి ఆలయ శిథిలా లుపయోగించి కట్టారు.

స్వర్ణేశ్వరమూర్తి

గణపవరంఅనేపేరు కాకతి గణపతిదేవ మహారాజునుండి వచ్చెను. స్వర్ణేశ్వరాలయ మండప శాసనాల్లో ఊరిపేరు పద్మినీపురం, గణపవరం గాదు.

లింగము కాలగతిని జీర్ణావస్థకు జేరినట్లున్నది. కాని అర్చకుని కథ వేరు. ఆదిలో స్వర్ణలింగము, మరాఠీలు దోచుకొనుటలో గునపంతో పెచ్చులూడగొట్టారు-అంటూ లింగం నొసటనున్న లొత్త జూపును, ఒక పెచ్చూడి కొన్నిమైళ్ళ దూరాన ఉన్న కొమ్మఅలోపడి వేరు లింగమైన దట. కొమ్మఅగ్రామ కరణంగారు చెప్పినది-కొమ్మఅలింగమూ పాలరాతిదే; నొసట లొత్త ఉన్నది; గుడిలేదు; ఏటిలో కొట్టుకు వచ్చిన లింగమనెదరట. నొసట లొత్తఉన్న లింగా లెక్కడెక్కడ ఉన్నవో తెలియదు. తురగా కృష్ణమూర్తిగారి జాబులో సిద్ధాంతంలో అలా లొత్త ఉన్న నల్లరాయి శివలింగ మున్నట్లున్నది. నే జూచినది సాలంకృత లింగమైనందున జాబు వ్రాయగా జుత్తిగలోగూడ పాలరాయి లింగానికి లొత్త ఉన్నట్లు అర్చకుడు వ్రాసెను.

ఈ లొత్త ఏర్పాటు ప్రతిష్ఠాపనాకాలపుదే, ప్రతిష్ఠాపకు లెవరో వీరులు. శివుని రౌద్రగుణ ప్రదర్శన కా ఏర్పాటు. ఆ లొత్తలో పెద్ద కెంపురాయి అమర్చేవారు. దీపకాంతికి ఎఱ్ఱగా మెరుస్తూ మూడవకన్ను సూచించే ఏర్పాటు. రాయలసీమ రాయచోటి వీరభద్రుని విషమనయనుడుగా చూపుట కిట్టి ఏర్పాటున్నది. నేడు శివాలయాల్లో పాలరాతి లింగాలకు ఎఱ్ఱ గాజుబిళ్ళ కట్టుచున్నారు. ఆ ప్రయోజనానికే పూర్వపు ఏర్పాటు లొత్త.

స్వర్ణేశ్వరుని 'కాపుల దేవుడు' అనే వాడుక ఏనాటిదో తెలియదు. రైస్‌మిల్లర్ రుద్రరాజు సూర్యనారాయణరాజుగారు తదితరులుగూడ అదేమాట అన్నారు. దేవాదాయ శాఖావాత్యులుగా వచ్చిన రుద్రరాజు రామలింగరాజుగారి పూర్వపరిచయాన్ని ఆసరా జేసుకుని ఒక విజ్ఞప్తి చేయవెళ్ళాను. ఏగుడికి చెండిన శాసనాలు, ప్రతిమలు ఆగుడికి చేర్పించి రూరల్ మ్యూజియం జేసిన 'ఉభయతారకంగా గ్రామాలకూ, యాత్రికుల కుపయుక్తమనే విజ్ఞప్తి. మూర్తిరాజుగారికి అదే విజ్ఞప్తి చేసాను.

గణపవరం గ్రామస్తులు చింతలపాటి లచ్చిరాజుగారు రామలింగరాజు గారితో మాట్లాడబోయినప్పుడు 'చిన్నగభస' చేసారు. మీ వయస్సెంత? మీ పరిజ్ఞాన మెంత? మీరుకూడా కాపులదేవు డన్నారట, అది పద్మినీపురం; పద్మాకారంలో ఉన్నందున పద్మినీపురం; ఇక్ష్వాకుల రాజధానియైన ప్రతీపాలపురమే ఈ పద్మినీపురం; పెద్దింటమ్మ మాధవవర్మ రాణి సహగమనం చేసినామె పేరు ఎరుగుదురా? వగైరా-

పూర్వం టౌన్‌ప్లానింగ్‌లో పద్మాకారం పద్ధతి ఉన్నమాట నిజమేకాని అందువలన పద్మినీపురం కాలేదు. మాధవవర్మ రాణి చందార్వతి. ప్రతీపాలపురం ఇదికాదు భట్టిప్రోలు, కాపుల దేవుడు అని అందరూ అంటూన్నారేగాని ఆముదర్శి నే వేయలేదు అని లచ్చిరాజుగారి కోపోపశమనం చేయడానికి అయాసపడ్డాను.

కాపుల దేవుడు!

శాసనాల్లో ఏ కుల ప్రస క్తిలేదు. స్వర్ణేశ్వరుడు కాపుల దేవుడెట్లాయెను? చేతిపనులు, వాణిజ్యవృత్తుల్లో ఉన్నకొందరికి కులదైవాలున్నారు. కాపులు, తెలగాలన బడుచున్న వారొకప్పుడు వార్తాశస్త్రోపజీవులు. ఏలికలు. కృషి, వాణిజ్యాలనుండుట శతాబ్దాల చరిత్ర. వారిఇంటి పేర్లలో సెట్టిఆంత్యాక్షారాలున్న వారున్నారు. అదివాణిజ్య గ్రామాధికారం కులవతి, గతకాలపు దేసాయి - శ్రేష్టి ఏసంబంధమైనా గావచ్చు - కాని వీరికో కులదైవం (కాపుల దేవుడు) లేడు. వీరు గంగను ఆరాధించిన గాథలున్నవి. కృషీవలవృత్తి వారందరు గంగసు పూజించారు. ఏదో కారణం లేనిదే కాపులదేవుడనే వాడుకరాదు.

స్వర్ణేశ్వరాలయ మండప శాసనాలు క్రీ. శ. 12-13 (1151; 1165; 1243) శతాబ్దాలవి. షట్సహస్ర (వెంగీ ఆర్వేలు) విషయాధీశుడైన యుద్ధమల్ల వంశీయుడు, గోకరాజపుత్రుడు, వేంగీ మల్లిదేవరాజు అర్థ జాము నైవేద్యాని కిచ్చిన దాన శాసనము. కొలని మాండలిక సోమయ దేవరాజు సమర్పించినవి 50 ఇనుపయెడ్లు (గేదెలు). కొలని మాండ లిక మంగయదేవరాజు భృత్యుడు ఎనమదల అనుమనాయకునిది మూడవ శాసనము

గణపవరం పూర్వనామం పద్మినీపురం ఈ కొలను రాజులనాటిది. వీరు కొల్లేరు ప్రాంతీయప్రభువులు. మొదటి కొలని నాయకులనబడిన సారసీ నాధులు అనే కమలాకరపుర వల్లభులు. వీరి తావులు మూడూ వేర్వే రైనను ఆ పేర్లలో ఉన్నది రామరపూవు-కమలాకరపురం, సారసీ పురం, పద్మినీపురము.

సరోనాధశబ్దం క్రీ. శ. 10 వ శతాబ్దపు చాళుక్యచరిత్రలో ఉన్నది. నాటి సరోనాధులలో నొకడు నృపకాముడు. ఈ పేరిటివారు చాళుక్యరాజ

కుటుంబంలో, సేనానుల్లో ఉన్నారు. కొల్లేరుసీమ ప్రాంతీయ పరిపాలకులు సరోనాధులు. ఈ సరోనాధులు పట్టవర్ధనీవంశ బ్రాహ్మణులనే పరిశోధకాభిప్రాయ మున్నది. ఒక నృపకామప్రభుడు గండనారాయణుడు మహావీరుడు, తన బావ అమ్మరాజ విజయాదిత్య రాజమహేంద్రుని వదలి విరోధియైన బాదపరాజుకు తోడ్పడెననే వైనమున్నది.

ఈ సరోనాధులకూ, మహామండలేశ్వర కమలాకరవల్లభ నరోనాధులకు సంబంధమున్న పరిశోధనీయము. కమలాకర వల్లభులు బ్రాహ్మణులు కారు. కాని చాళుక్యులనా డంతగా బ్రాహ్మణుల పోషించారు.

కమలాకరవల్లభుల పేర్ల చివర ఉన్నది దేవరాజు, వీరి అధిరాజు లెవరో తెలియదు. 'భుజబలమాడ' స్వంతనాణెము లున్నందున స్వతంత్రరాజులని పరిశోధకాభిప్రాయము. కృష్ణా, పశ్చిమగోదావరీ జిల్లాల్లో వీరి పేరిటి గ్రామాలు నేటికీ నిలచి ఉన్నాయి. లలితకళాపోషకులైన వీరిలో కొంద రందు నిష్ణాతులు.

ఈ రాజులు-కాటమ, కేశవ, కొమ్మయ, సోమయ, ఎఱగయ, మంగయ, పోత స్వామినాయుడు మొదలగువారు.

భీమవరం తాలూకా ఏలూరుపాడు (ఏటికాఱు) శాసనాల్లో ఒకటి క్రీ. శ. 1135 నాటిది. ఏలూరుపాడు ఒకప్పుడు ప్రసిద్ధ వాణిజ్య కేంద్రము. ఒకశాసనమున మహామండలేశ్వర కాటమ 'ధర్మపుత్ర, భుజబలభీమ, సారసీపురాధిపతి' గా నున్నాడు.

మరో శాసనమున ఎండపి (యెండగండి?) వద్ద ఏఱుదాటు సుంకమొయనక్కర్లేదని స్త్రీలు, పశువులు. బ్రాహ్మణులు, సన్యాసులకు మినహాయింపు. ద్వితీయ కుతోత్తుంగచోళుని చెల్లూరు శాసనంలో పేర్కొనబడిన కాటమ ఈ భుజబలభీమ కాటమ ఒకడేనని పరిశోధకాభిప్రాయము. 'అభినవ కేశవ' కేశవదేవరాజు అగ్రహారదాత. వరి

సత్ఫలముల (చలివేంద్ర) నిల్పెను. 'సమస్త జనపరివృతాలంకృతుడు, కమలాకరవల్లభుడు, సుకవిజన మనోరథార్ధప్రదుడు, రాజాశ్రయుడు, నన్నినాదాయణుడు, మన్నియ దేవేందుర్రిడు, మహామండలేశ్వరుడు'. రాజాశ్రయ బిరుదు బాదామిచాళుక్యులది. పాలకొల్లు శాసనాల్లో పొగ్గల, భీమ నాయకులు కొలని సోమేశ్వర, కొలని ప్రసన్న దేవరలకు అఖండ దీపములు పెట్టించిన వైనమున్నది.

కులోత్తుంగ చోళచక్రవర్తి అనంతరం స్వతంత్రులైనవారిలో వీరొకరేమో తెలియదు వెలనాటి చోడరాజులకున్న చాళుక్య-చోళరాజుల పేర్లు సంబంధం ఈ కొలను రాజులకు లేవు.

కొలను రాజులు రాష్ట్రికూట దండయాత్రలలో వచ్చి స్థిరనివాసులైన వారి వారసులో రాష్ట్రికూటుల నోడించినవారి వారసులో తెలియదు. వీరు 'ఒక్కొత్తుగండ' బిరుదాంకితులు. రాష్ట్రికూటులు 'ఏకధ్వజవీరులు' రెండు బిరుదుల అర్థం ఒకటే. సైన్యాల్లో పనిచేసి జమీందార్లయినవారు 'ఒంటరు'ల మనెదరు.

'ఏకాంగవీరు'ల గూర్చి తెలియ దగినదే. వెలనాటి చోడ ద్వితీయ గోంకరాజు నాడు 'ఎక్కటి' యన మహావీరుడు. వెలనాటి చోడులు కొందరు క్షత్రియులమన, కొందరు చతుర్థకులజులమన్నారట. కాకతీయ వైర వీరులైన ఈ కమలాకర వల్లభ, ధనదపురాధీశ్వ (చందవోలు) రుల సంబంధాలుగూడ తెలియదగినవే.

సర్వానాధుల రాజధాని కమలాకరపురం నేడు పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగానున్న ఏలూరు (ఉప్పుయేలూరు, హేలాపురి). సారసీపురం ఏలూరనీ, కాదు భీమావరం తాలూకా సీసలి అనే భావాలున్నవి. పద్మినీపురం గణపవరము.

కాకతీయ వాహినులు కమలాకర వల్లభుల రాజ్యభ్రష్టుల జేసెను. కాకతీయ సేనానులు బిరుదులుగా ఉన్నది సంపుటువ. కొల్లేరు చారిత్రకంగా

సాలంకాయనుల నాటికే ఉన్నది. కొల్లేరులో కోట విష్ణుకుండినులనాటి నుండీ ప్రసిద్ధము. జలదుర్గములుచాల అరుదు. తెలుగునాట గల జల దుర్గము కొల్లేరుకోట.

కొల్లేరు ప్రాంతమునుండి పాలించిన కాకతీయ రాజ ప్రతినిధి ఇందు లూరి అన్నయ్య బిరుదు 'స్థల, గిరి, వనదుర్గ, జలకోట మల్ల'. బ్రాహ్మ ణేతరులైన కాకతీయ సేనానులలో సిరినూళ్ళ వారి బిరుదు' కొలను నీటి సర్వగర్వాపహారణ'. విప్పర్లవారి బిరుదు 'కొలనుపుర మహీపాలశిరః కందుక క్రీడావినోద'తో పాటు కొలను రాజులదైన 'ఒక్కెత్తుగండ' ఉన్నది.

ఆనేక దేవాలయాల్లో ఉన్నట్లే గణపవరం గుడిలోగూడ ఈ సారసీ నాధుల శాసనా లున్నవి. స్వర్ణేశ్వరలింగ ప్రతిష్ఠాత లెవరో తెలయదు, సారసీనాధులకన్న ప్రాచీన మీగుడి. ఒక్క స్వర్ణేశ్వరమూ ర్తినే 'కాపుల దేవుడు' అంటున్నారు.

గణపవరం కొల్లేరు ప్రాంతము. ఈ ప్రాంతాల నేటికీ కాపువారు, అదే కుదురునుండి వేరు కులా లైనవారు అధికసంఖ్యలో ఉన్నారు.
బ లి జ కు ల చ రి త్ర కారుడుకంటే నారాయణదేసాయిగారు (నెల్లూరు) గూడా పేర్కొన్నారు. ఆ ంధ్రుల చరిత్ర లో చిలుకూరి వీరభద్రరావుగారు వేసిన 'ముద్ర'-కాపు, తెలగవా రనబడుచున్నవారి పూర్వులు ఈ సరోనాధులు. అది ఎరిగినవారెవరనుండో 'కాపుల దేవుడు' వాడుక వ్యాప్తిలోకొచ్చియుండును.

కా పు లు

చాళుక్యుల పిమ్మటి రాజులకు క్షత్రియులనే 'ముద్ర' వేయకపోడానికి నాటి బ్రాహ్మణ్యాని కేకారణములున్నవో తెలియదు. చాళుక్యులు క్షత్రియులు గారని సంకీర్ణజాతి అని సందేహించినవారు లేకపోలేదు.

ఇక్ష్వాకులనాటి 'సలికి' కీ చాళుక్యులకు సంబంధం ఉందా? సలికి, సలుక్కి శబ్దార్థంలో పాఱు కూడా ఉన్నది. పాఱు రైతుల పనిముట్టు. కాపు, రెడ్డి, రాష్ట్రికూట మొదలగువారివలె చాళుక్యులుగూడ ఆదిలో కృషీవలురై యుందురా?

కాపు, తెలగావారుగా నున్నవారు ఒకప్పుడు యోధులు. ఇప్పుడూ మిలిటరీలో చాలామంది ఉన్నారు. వీరి పూర్వులు (సరోనాధులు) రాజులు. కాని క్షత్రియులుగా గుర్తింపబడలేదు. బహుశా కాపువారు కమ్మవారి కన్న మున్నే కృషీవలురైయుందురు. బౌద్ధ బ్రాహ్మణ్యాల్లో వ్యవసాయం కీర్తింపబడలేదు. ఆయా వర్ణాశ్రమ ధర్మనిర్వహణ ఏనాటినుండో మూలబడినప్పటికీ నేటికి 'బ్రాహ్మణ, క్షత్రియ' శబ్దాల మోజు ఉన్నది. తమ అవసరాలకు తాత్కాలికంగా 'ఉబ్బవేసినా' రైతు (కులం ఏదైనా) కీయదగిన గౌరవం ఇచ్చేవారు నేడూ వ్రేళ్ళసంఖ్యలో ఉన్నారు.

క్రీ. శ. 12-17 శతాబ్దాలమధ్య సాంఘికమైన మార్పులు, మతాల భేషజాలు వంటి వాట్లో-పూర్వపు వృత్తిసంఘాల జాడల్లో కులసంఘాలు-అనేక సంఘటనలు మార్పులు-కులాల సంఖ్య పెరిగెనంటారు.

చక్రవర్తులైన కాకతీయులకే చిరకాలం క్షత్రియార్హత లేదు. శివజీ ఛత్రపతిని క్షత్రియుడుగా పరిగణింపజేయుటకైన వ్యయప్రయాసల గూర్చి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌గారు వ్రాసారు. రాజు ప్రభువయ్యే అర్హత ఒక్క క్షత్రియునిదే అన్నది కొంతకాలం బ్రాహ్మణ్యము. వారే కొంతకాలం అప్పటివారికున్న కారణాలవలస కాబోలు విదేశీయుల హిందువులజేసి రాజకీకం ఆమోదించారు (క్షత్రియ)-బ్రాహ్మణ్యానికి చేరనివారిని గత్యంతరం లేక అన్నట్లు వ్రాత్య క్షత్రియ అనడం-ఈ కింగ్‌మేకర్స్ సందర్భాలు చాలా ఉన్నాయి. మనకీనాడు ఈ వర్ణాశ్రమధర్మ 'సంకెళ్లసంఘం' అక్కర్లేదు. చెప్పుకోడానికి తప్ప ఎవరూ

ఆ పాతపడికట్టు జీవితాల్లో-వృత్తుల్లో లేరీనాడు. కమ్మ, కాపు, బలిజ, వెలమ, తదితర కులాలుగా వేర్పడిన వారనేకుల కుదురు ఒకటేనని పరిశోధకాభిప్రాయము.

బ్రాహ్మణులతర్వాత అగ్రికులజులం తామే అన్నవారనేక కులాలవారు, ఆందులో కాపులు, రెడ్లున్నారు. పాతపడికట్టు వర్ణాశ్రమను పద్ధతినైతే కమ్మ, కాపు, తెలగా. బలిజ, రెడ్డి, వెలమ మొదలగు కులాలవారిని క్షత్రియ (ప్రభువు), వైశ్య (కృషి. వాణిజ్య) లుగా పరిగణించాలన్నారు పరిశోధకులు. బలిజ, వైశ్య శబ్దాలు ఆదినుండీ కృషి, వాణిజ్యాల సూచనగా ఉన్నాయిట. థర్స్టన్ (Castes and Tribes in S. India) చర్చలు చదువ దగినవి. అనేక ఇతర కులాల్లో తిండి, ఊనికి, భాష, పదవి తదితర అనేక కారణాలవలన శాఖలు ఏర్పాటు, కంచంపొత్తు, మంచంపొత్తు, ఇతర సంబంధాలు ఈ భేషజాలకు బలి అయినాయి. ఇరుదులో రెడ్డి - కాపు చాలా పోలికలున్నవి. రెండూ సమానార్థకంగా అప్పుడూ, ఇప్పుడూ వ్యవహరింప బడుచున్నాయి. వార్వారి పూర్వగాథల్లోనూ పోలికలున్నాయి. కాకతీయులనాటికే కాపులు కృషీవలురనే గాథలువున్నా - కమ్మవారిని మించిన రైతులు లేరనిపిస్తుంది. పరిశోధకులు రికార్డ్ చేసారుగూడా - 'కమ్మవాని చేతులు కట్టినా నిలువడు; కమ్మవాండ్లు జేరితే కడమజాతులు వెడలును; కమ్మవారికి భూమి భయపడును' వగైరా.

తెలంగాణా పాళింతాల మున్నూరు కాపులున్నారు. పరిశోధకులు కొందరు వీరినిగూర్చి అవమానకరంగా వ్రాసారట. ఆమధ్య సిద్ధహస్తులైన పరిశోధకులచే హైదరాబాద మున్నూరు వారేమి వ్రాయించినదీ తెలియదు. చిలుకూరు నీరభద్రరావుగారు రామాయణ కథలో శివునివిల్లు తెచ్చిన 'త్రికత వీరులు' కూ మున్నూరువారికీ ముడిపెట్టడం మాత్రం'హాస్యాస్పదమైన అసంభవ విషయము. రావుగారేగాదు పరిశోధకులందరెరిగిన విషయము. గతకాలపు చరిత్రలో రాజ్యాల్లో మండ

లాలు (విషయ) గ్రామాలు తదితర సంఖ్యావాచక వ్యవహారము. వేంగీ షట్సహస్రి, కొళ్లెపాక్కె యేల్చాసిరము, కమ్మనాడు 16,000, పల్లిదేశ 3,000, పాకవాడు 21,000, పెడక 800, నరవాడి 500, సబ్బి సాయిరం - ఈ లెఖను మున్నూటి తావులు (కేంద్రాలు) ఐజ, కొండ పల్లి, కన్నె వగైరా. గ్రామసంఖ్య బట్టి వ్యవహరించినట్లే కులాలుగూడ సంఘ సభ్యత్వం, కుటుంబాలు లేక ఇంటిపేర్లు (గోత్ర) సంఖ్యబట్టి కూడ వ్యవహరించారు. బలిజవారు పంచశత ఐహోలు సమాఖ్య సంబంధం, బలిజమున్నూరు మహానాటివారు, 56 దేశాలవారు, పెను గొండ వైశ్య (కోమటి)లు నూట ఇబ్బండ్రి, బెజవాడ తెలికి సంఘం 1000, దేవాంగ 10,000, వెలం వెయ్యి, దొమ్మర 24, పంటకాపు 14 వగైరా.

ఈ లెఖను మున్నూరు గ్రామాలకు, మున్నూరు బలగానికి చెందినవారు మున్నూరు కాపులనుట సమంజసము.

క ం ప న

కాపు కాంపునుండి వచ్చిన శబ్దం అంటూ వ్యుత్పత్తిగూర్చి వరిశోధకులు వలువిధాలుగా చెప్పారు. కాపు రక్షకుడు, రాజు, ఆర్మ్‌డ్‌గార్డ్, వాచ్ మాన్ వగైరా-ఉప్పు కాచుట (చేయుట) కాపు-ఉప్పు పండించిన సంద ర్భంకూడా ఉండెను. ఉప్పు రాజుల కాదాయమిచ్చిన దినుసుల్లో ఒకటి. ఇప్పుడు కారుచౌక. పూర్వం ఉప్పుగూర్చిన చరిత్ర, సాహిత్యం చాలా ఉంది. కాపుల ప్రశస్తి ప్రాముఖ్యతల చెప్పు చాటుపద్యాలు మద్రాసు ఓరియంటిల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీలో ఉన్నాయి.

కాంపిల్య (స్థలవాచకం) నుండి వచ్చినవారు కాపులనే నమ్మకమున్నది. కాగా కాపు, రెడ్డి తదితరులు అయోధ్య, ఉత్తర భారత ప్రాంతీయు లనే గాథ లున్నవి, ఒకనాటి తెలుగునాడుకు పొరుగు కంపిలినుండి ఏర్పడిన

పేరు గాకూడదా? కాంపు కంపిలినుండి గాక సేనాసంబంధంగా-వీరుడు అనే అర్థములో వాడుక అయ్యుండునా?

కంపనా (పతి), కంప (నేశ) శబ్దవ్యవహారం పురాతనము. కంపన నుండి కాంపు వచ్చెననిపించదా?

కొన్ని సమాలకులాలతో పోల్చిన గత చరిత్ర వ్రాయించుకొనుటలో కాపులు వెనకబడినారనుకొనేవారున్నారు. బ్రాహ్మణ, క్షత్రియ శబ్ద వ్యామోహం ఉన్నట్లే వైశ్య, బలిజ శబ్ద వ్యామోహం ఉండెను. అలానే కాపు శబ్దం మోజు ఉండెను. కాపుసవర, కాపుగదబి, కొండకాపువంటివి గిరిజనుల్లో వ్యాప్తము. కాపులు కానివారు కాపులని చెప్పుకోడంగూడా ఉందిట.

అంటరానితనాన్ని దూరంగా గెంటివేయగల్గిన కృషీవల కులాల్లో అగ్ర గాములు కాపువారు.

కోటలంక 'పెద్దింటమ్మ'

వేంగీ మధ్యస్థమన్న కొల్లేరు సరస్సు కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాల వ్యాపించి ఉన్నది. సహస్రాబ్దాల పూర్వం ఏనాడో భూగర్భ సంచలనంలో క్రుంగిపోయి సువిశాల జలాశయముగా మారెననిపించును. కొల్లేరులో లంకలు చాలాఉన్నవి.

కృష్ణాజిల్లా కైకలూరు తాలూకాలో నున్నది కోటలంక. కుంభవృష్టి, వరదకాలాన అన్ని లంకలమ ముంపువున్నది. ముంపుభయంలేని లంక కోటలంక. మిగత లంకలన్నిటా గ్రామాలున్నవి. కోటలంక నిర్మానుష్యము. పశువుల కాపర్లు, వినోద యాత్రికులున్నప్పటికీ చీకటిపడే టప్పటి కక్కడ ఎవ్వరూ ఉండరు.

ఫాల్గుణమాసంలో పక్షందినాలు మాత్రం ఈ రెండు జిల్లాల స్త్రీ జనంతో కోటలంక కిటకిటలాడును. ఉండడం కృష్ణాజిల్లాలోనైనా ఇబ్బందులు లేని జలమార్గం పశ్చిమ గోదావరి జిల్లా ఆకువీడునుండి వున్నది.

కొల్లేరు ప్రాంతీయులకు పెద్దింటమ్మ అంటే ఎంత భయమో రెట్టింపు భక్తి. బ్రాహ్మణులు వినా ఇతర కులాల్లో స్త్రీలు పెద్దింటమ్మ పేరిటి వారనేకులున్నారు. వారిగృహదేవత.

కొల్లేరు గాథలు : (1) ఒకప్పుడు మహాపట్నము. ఇచటి బ్రాహ్మణులు గర్వాంధులు. అగ్నిదేవుడు శపించ సర్వము దగ్ధమై విప్రదంపతులిద్దరు మిగిలారు. ఆబ్రాహ్మణియే పెద్దింటమ్మ పట్నము సరస్సుగా మారి పోయెనందురు. (2) పార్వతీ పరమేశ్వరుల లోకసంచారము. శివుడామెనొకచోట వెనుదిరిగి చూడవద్దనెనట. స్త్రీ - సహజ కుతూహలమున పార్వతి వెనుదిరిగి చూడగా కంటికానినంత దూరమూ మహా పట్నము జలాశయమై పోవుటతో, మనుషులందరూ చేపలుగా మారి

పోయారట. పార్వతి అచట నిలచిపోగా పగమళిపుడు ముందుకు పోయి (మరొక లంక) నిలచెనట. ఆపార్వతియే పెద్దింటమ్మ అంటారు. (3) సహగమనము చేసిన ఒకానొక రాణియే పెద్దింటమ్మ అనెదరు. ఆ రాణి విష్ణుకుండిన తృతీయ మాధవవర్మ రాణియని కొందరినమ్మకము.

కోటలంకలో ఏరూపమునగూడ దేవుని మూర్తిలేదు. గోకర్ణలంకలో శివాలయమున్నది. దేపుడు గోకర్ణేశ్వరుడు. దేవిలేదు. గ్రామమున్నది.

ఈ మాధవవర్మరాణి దక్షిణకోసలాధిపతులైన పాండువంశ (శబర, గుప్త) రాజకన్య చంద్రావతి. వృద్ధుడైన ఈ జనాశ్రయ మాధవవర్మ ఎత్తివచ్చిన సత్యాశ్రయ ద్వితీయ పులకేశి, యువకవీరు నెపరించిన స్థలమొక జలదుర్గము.

జ ల దు ర్గ ము

కొల్లేటి కోటలంక ఆదుర్గంగావచ్చును. వేంగీ చాళుక్యులలో అనేక యుద్ధములు చేసిన భీమసలుక్కి (చాళుక్యభీమ) రాష్ట్రికూటు, వేముల వాడ (కరీంనగర్ జిల్లా) చాళుక్య ముట్టడి నెదిరించినచోటు జలదుర్గము గూడ ఈ కోటలంక యనిపించును. చాళుక్యుల తర్వాత ప్రాంతీయ ప్రభువులు కమలాకరవల్లభులనాడొక జలదుర్గ మున్నది. కాకతీయ నాయంకరములనాడొక జలదుర్గముండెను. ఆ తర్వాత కళింగాధీశుడు లాంగుల్య గజపతి ముట్టడించిన 'చిగురుకోట' గూడ ఇదే నేమో !

గోకర్ణ (గోంక, గోక) శబ్దం ఇటు వేంగీ చాళుక్యులలోనూ అటు వెల నాటి చోడులలోనూ ఉన్నది. వెలనాటి చోడులు శైవులైననూ బౌద్ధ మును ద్వేషించలేదని పరికోధకాభిప్రాయము. ఈ చోడుల దేవత కర్ణమోతి. బికనీర్ (రాజస్థాన్) కర్ణీమాతకున్న ఎలుకల సంబంధం ఇక్కడలేదు. కర్ణమోతిని నేనెరుగను.

పెద్దింటమ్మ

పెద్దింటమ్మ రూపము బ్రాహ్మణిగాదు, గోకర్ణి, భీమరూపిణి, ఫణిభూపిణి, మయూర పింఛధ్వజని. ఈమె ముందున్న చిన్నశిలా ప్రతిమను జలదుర్గ అంటున్నారు.

రెండు రూపాలున్నందున కొందరు కాకతి-రేణుక జంటదేవతలు అనుకొన్నారు. పెద్దింటమ్మగాని, జలదుర్గగాని ఏ రాజుల దేవతలో ఏ నాటివో తెలియదు.

సహగమనముచేసినవాణినీ, ఏదైన జనహిత కార్యార్థం వివాహితలు ఆత్మాహుతి చేసుకొన్నవారినీ సాధారణంగా పేరంటాలు అనెదరు. పేరంటాళ్లనుగూడ స్త్రీలు కొల్చిన వైనమున్నది. విశాఖపట్నం జిల్లా చీపురుపల్లి పేరంటాండ్రు సహగమనముచేసిన పురగిరిక్షత్రియ స్త్రీలు. నెల్లూరు ప్రాంతీయ బలిజవారిగాథలో ఉమ్మక్క దేవత అయినది. కామమ్మకథ స్త్రీల పాటల్లో ఉన్నది. శతాబ్దాల పూర్వం మదురై (పాండ్య) వణిజగాథల్లో కోవలన్ భార్య (కన్నిగె) శాపం - పాండ్య రాజధాని, రాజుల వినాశనము. పెనుగొండ పురవరాధీశ్వరుని వర్తకుల (కోమటి వారు) గాథల్లో కన్య, అవివాహిత ఆత్మాహుతి కులదేవతగా వారిన వాసవీ కన్యకాపరమేశ్వరి.

గతకాలపు సహగమనాచారమున స్త్రీ ఒకచేత అద్దము, మరొకచేత పూలగుత్తి లేక ఆకులున్నకొమ్మతో అగ్నిప్రవేశించేదట. సహగమనము క్షత్రియ స్త్రీ జనాచారమనెదరు. స్త్రీజన విశ్వాసాల్లో సౌమాంగళ్యార్థం, సంతానార్థము ఆరాధన అమ్మవార్లనూ, పేరంటాండ్రనూ తదితరమూ వెద్దింటమ్మకు పసుపుకుంకుమలు, గాజులు సమర్పించుటలో అర్థం అదేగా వచ్చును, కేవల స్త్రీల దేవత అనవచ్చును. కాని ఈమె మహాసతికల్లు, కాదు, పేరంటాలు గాదు. కొల్లేరు ప్రాంతాల్లో పెద్దింటమ్మ పేరిటి

స్త్రీలున్నట్లే పేరంటాలు పేరిటి స్త్రీలున్నారు. పేరంటాలుగండి అనే తావున్నది.

సహగమనము చేసిన రాణిని పేరంటాలనక పెద్దింటమ్మ అనే పేరు క్కారణం ఏమిటో తెలియదు, పెద్ద+ఇంటి+అమ్మ=పెద్దింటమ్మ గొప్ప (రాజు) వారిస్త్రీ, రాణి గావచ్చును, రాజుల దేవత గావచ్చును. పెద్దఇంటివారి గృహదేవత గావచ్చును, ఎవరీ పెద్ద ఇంటివారు?

విష్ణుకుండినులు సామ్రాజ్యవాదులు, సుప్రసిద్ధులు. వేంగిలో పెద్ద, చిన్న కుటుంబాల పరిగణన విష్ణుకుండినులనాటి చరిత్రలో ఉన్నా లేకున్నా చాళుక్యులలో ఉన్నది. కోనసీమలో బహుభార్యాత్వము, సవతుల సంతానం మధ్య 'కురుక్షేత్రం' గాకుండా వారి ప్రత్యేకత సమిష్టి పరిపాలన-పెద్ద-చిన్న-ప్రాంతీయ ప్రభువుల్లో-కొలనినాయకులు పెద్ద వారు, సీనియర్స్ కమలాకరవల్లభులు. చిన్నవారు, జూనియర్స్ కాకతీయనాయకులు, బ్రాహ్మణులు, ఇందులూరివారు-రెడ్డిరాజ్యంలో గూడ ఇదే-ఎవరీ పెద్దఇంటివారు, ఎవరిదేవత పరిశోధకులు చర్చించాలి.

[కొల్లేరుగూర్చిన ఇతర విషయాలు ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్; మాతృభూమి, కాలికట్; ఆంధ్రజ్యోతి, విజయవాడ (4 ఆదివారాల) లో ప్రచురించాను.]

మండపాక ఎల్లారమ్మ

తణుకునుండి రిక్షాలో గాని తణుకు-తాడేపల్లిగూడెం బస్సు రూట్‌లో పైడిపర్రు వద్ద దిగి గాని చూచిరావచ్చును. ఇక్కడ ఎల్లారమ్మకు కేశవ స్వామికి గుడులున్నవి. ప్రజలు అయాతావులకాపేరు వచ్చినకారణాలు చెప్పడంలో ఆత్రిమునిపేరిట అత్తిలి, దూర్వాసుని పేరిట దువ్వ అన్నట్లే మండపాకను మాండవ్యునికి ముడిపెట్టారు.

మండ శబ్దం శ్రీకాకుళంవరకూ ఉంది. మండలో అఖండ దీపారాధన చూడవచ్చును. మండపిక మండపాక యైన అదీదేవాలయ సంబంధమే చాళుక్య భీముని (క్రీ. శ. 892-922) శాసనమందున్న 'పందిపాక' మండపాక ఒకటే అన్నవారున్నారు. ఖడ్గసహాయంజేసిన రంగాధికక్కరకు భీమసలుక్కి 18 గ్రామాలున్న పండిపాక అగ్రహారంగా ఇచ్చెను. పండిపాక యెల్లలు తూర్పు పడమరల పొత్తూరు, పొదురుపాక, మిగతవి కొప్పని, వల్లని నీటిమడుగుపాక మండపాకయైనదేమో తెలియదు. పాక తాటాకుపాకగాదు. పాక, పాక్, ప్రాక్కం స్థలవాచకము. కిల్పాక్ అగ్రం సముద్ర తీరము. మన ప్రాంతాల పాక ప్రాచుర్యం తమిళ చోళుల నుండి వచ్చెననుట సరిగాదు. రేనాడు తెలుగు చోడుల నాటికే పాక స్థలవాచకము. శాతవాహనులనాటికే (పిసజి) పాటుక శబ్దమున్నది.

మండపాక నేడు కమ్మటూరు. పూర్వం గొల్లవారెక్కువ ఉండేవారట. మందలున్నవారితావు మందపాక మండపాకగా మారెనా? మందడి, మందడ్లు సాహిణులు, కోనార, మందడి గొల్లవారి పట్టపుపేర్లు మందడి నుండి వచ్చినదేగావచ్చు దిడ్డి-తెలుగునాట కొన్నికులాలలో ఇంటిపేరు. సాహిణి శబ్దం గతకాలపు కాయస్థులదన్నారు పరిశోధకులు. తెలంగాణా పురగిరిక్షత్రియు (పెటికెవారు)ల్లో సాయని, సాహిణి ఇంటిపేరు డాక్టర్ రామరాజుగారి జాబు బట్టి కమ్మవారిలో సాయని, సాయప, సాయపనేని ఇంటిపేరున్నది.

'కోమటి' జిన్నయ్య

మండపాక ఊర్లో పొలాలలో శిధిల శిల్ప ప్రతిమాశకలాలు చాలా ఉన్నవి. ఎల్లారమ్మ గుడి యావల ముచ్చటైన నంది ముక్కలైయున్నది కేశవస్వామి దక్షిణ నాయకుడు, భారీవిగ్రహము. తురగా కృష్ణమూర్తి గారంపిన రేఖాచిత్రం బట్టి పెనుగొండలో జనార్దనస్వామిదీ ఇదేపోలిక కేశవస్వామి మండప, గోపురనిర్మాత మేకా బసవదండనాధు డట-ధర్మప్పారావుగారు. కేశవస్వామి గుడిలో ఉత్సవమూర్తిని ప్రతాపరాయులనాటి జన్నయ్య సమర్పించెను. ప్రౌఢ (ద్వితీయ) దేవరాయలే ఈ ప్రతాపరాయలైన క్రీ. శ. 15 శతాబ్దము.

ఊరిచివర పొలాలవద్దనున్నది ఎల్లారమ్మగుడి. గుడిముందు రోడ్డుప్రక్కనే పందులు తీటు దీర్చుకుంటున్న స్తంభశకల మున్నది. బురద కడిగించి చూడగా శాసనం-రాజమహేంద్రివరపు కోమటి జన్నయ్య ప్రతాపరాయలనాడు అమ్మవారి యెదుట పోతురాజును నిల్పిన వైనము. ఆ అమ్మవారు పేరులేదు. ఎల్లారమ్మయే గావచ్చును. పండితులు ఈ 'కోమటి'ని పట్టుకొని జైనగోమఠేశ్వరునికి ముడిపెట్టుటతో ఎల్లారమ్మను జైనదేవత అన్నారు.

ఈ స్తంభం కీవల గుడిముందున్నది పాడైయ్యున్న పలకలస్తంభము. జన్నయ్య నెలుగక ఈ స్తంభ శకలాల్ని 'కోమటి' అంటున్నారు. దీని పైనున్న శిల్పం-తనతల తరుక్కోబోతున్న స్త్రీ (ఫొటో) మరోవైపు మాతాపుత్రి లున్నారు. ఈ 'కోమటి' అనబడుతూన్నదాన్నిబట్టి సంతానార్థి లిచటి అమ్మవారి నర్చించేవారు. పల్నాటిభారత మెరిగినవారికిది సుబోధకము ఐతమ్మ, తదితరులు సంతానార్థం పడినపాట్లు లాంఛనప్రాయమే గావచ్చు-వీరందరూ ఆత్మార్పణగ్గాను కత్తులు తీసిన వైనమున్నది. ఈ స్తంభం 'కోమటి' కాదు ఒకనాటి సంతానార్థులైన స్త్రీ జనారాధనచెప్పే శిల్పము. ఈ లెఖ నిచట సిడి(రి)మాను-గంపసిరి, గాలపుసిరి, తిరగే ఆచార ముండేదనాలి.

ఈ 'కోమటి' కేవల ఎల్లారమ్మగుడి గుమ్మాని కెదురుగా నడినెత్తిమాత్రం కనిపించే ప్రతిమ భూమిలో ఉండేది. త్రవ్వించుటలో కంకరరాయి రంగు పట్టి యున్నందున 'అదిగోరక్తం' అన్నారు. రిక్షావాలా భయ పడుటతో నే త్రవ్వితీసినది-భైరవప్రతిమ (ఫొటో). కోమటి జన్నయ్య నిల్పిన పోతురాజే భైరవుడే గావచ్చును. శక్తిని శాంతింపజేయుటకు భైరవు (పోతురాజు) నీ. శివుని శాంతింపజే యుటకు శక్తినీ ఎదురెదు రుగా నిల్పే పురాతనాచారం కర్ణకుల్లో నిలచి ఉంది. ఈ ఆచారం వెనుకనున్న గాథలు, సృష్టిగూర్చిన విశ్వాసాలు మరో సంపుటంలో సచిత్రంగా వివరిస్తాను. ఆచంటలో మార్తాండేశ్వరుని మహిమచే తరచు అగ్నిప్రమాదా లుండేవట. ఎదురుగా శక్తిని నిల్పినతర్వాత తగ్గాయట. ఈ ఆచంటశక్తి, పెనుగొండలో నగరేశ్వరుని పార్శ్వానగల వింధ్యవాసినీ ఆగుడి ఆవరణలో బైల్పడిన మహిషమర్దనీ అంతటా ఒకేపోలిక, ఒక నాటివే- మండపాక భైరవుని చెవులు పెద్దవిగా ఉండుట మహాపురుష లక్షణం అనడంకన్న రెడ్డిరాజులనాటి ప్రతిమ అనడం సరి-నాటి ప్రతిమ లకు చెవులు పెద్దవి.

ఎల్లారమ్మ

ఈమె చతుర్భుజ, ఖడ్గపాణి పాదమువద్ద ఎలుక [రోడెంటు] వంటి దున్నది. ఎలుక కూడా నంది తరితరాల వలె ధర్మస్వరూపమన్నారు. పరిశోధకులు. ఎల్లారమ్మ [ఫోటో]ను జూచిన అది నక్కగాదనీ, ఆమె పేగ్రీతాసనీ, ముండమాలినీ కాదని స్పష్టంగా తెలుస్తుంది. ఈమె కుడికాలి వైపు దిగువ వేరొక పీఠాన తలనుపోలిన గుండ్రాయున్నది. గుండ్రాయికి కుంకుమార్చన ఉన్నది. గుండ్రాయి, ఎల్లారమ్మ ఆదినుంచి. అలాఉన్నవో, ఎప్పుడేవిధంగా తెచ్చిపెట్టారో తెలియదు. సంతానార్థులూ స్త్రీ రోగనివారణార్థులూ ఇలాంటి రాళ్లకూ, ఎర్రరాళ్ళకూ ఎర్రని పూలు, కుంకుమ, రక్తంవంటి వాటితో పూజించు పురాతనాచారం- వేరొక సంపుటిలో సచిత్రంగా చూపుతాను. ఎలుక చండిక వద్దగూడ

ఉన్నది. శివుని మరోరూపం పుత్రుడు వినాయకుని వాహనము. హైదరాబాదు మ్యూజియం చిన్నసైజు సప్తమాతృకలలోగూడ ఎలుక ఉన్న దేవత ఉన్నది.

అర్చకుడు కేశవయ్యగారు, ఎగ్జిక్యూటివు ఆఫీసరు అయ్యగారి నారాయణ రావుగారు కోరగా యాత్రికులు రప్పించుటకు వ్రాసినాను సచిత్ర వార్తా వ్యాసం ఆంధ్రపత్రిక 1959 సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ సంచికలో వేసేను. దానితో యాత్రికులేగాక చాలామంది పరిశోధకులు కూడ మండపాక వచ్చినట్లు అర్చకుని జాబు. రథంక్రింద ఏదోశాసనం కనిపించింది రమ్మని మరోజాబు. నేను పరిశోధకుడనుగాను, కాగా "చేతిచమురు భాగవత"మాడలేక ప్రయాణాలే మానివేసాను. ఎల్లా రమ్మ రెడ్డిరాజుల మూలగూరమ్మయేమో తెలియదు. ఎల్లాతమ్మను నేను రేణుక [ఏకవీర, ఎల్లమ్మ] యనుకొన్న అప్పటి కారణాలు-ఎల్లరమ్మ, ఎల్లమ్మ, క్రీడాభిరామ వివరణలలో రేణుకా క్షేత్రాలలో ఒకటి మండపాక. రేణుక (ఏకవీరాదేవి) జగజ్జనని 'పల్లికదేబెల గన్నతల్లి'- సోది, పృశ్న, శకునాలు చెప్పేవారి దేవత. రేణుకాలయాలలో పూలురాలిన కోరిక సిద్ధించుననే విశ్వాసాలు. మెదకు జిల్లాలో ఒక మండపాక ఉన్నట్లు విన్నాను. అక్కడేదేవత, ఎట్లున్నదీ తెలియదు. ఏకవీర వివిధ రూపాలలో చతుర్భుజస్త్రీ, గుండ్రాయి పోలిన ఆరాధ్యమూర్తులూ ఉన్నాయి. మండపాక గుడిలో గుండ్రాయి, చతుర్భుజ-రెండు మూర్తు సున్నాయి. రేణుకాలయాలలో రెండులేవు, రేణుకాలయాలలో ఉన్న ఆచారాలూ, అర్చనా విధానాలూ ఎల్లారమ్మ గుడిలో లేవు. నా వార్తా వ్యాసాన్ని విమర్శిస్తూ డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు భారతి లో వ్రాసారు. కొన్ని సంచికల్లో 'కలంపోటు కదనం' చేసాము వేటూరి శంకరశాస్త్రిగారొక సచిత్ర వ్యాసం, మరొకరొక వ్యాసం ప్రకటించారు. శ్రీపాదవారి కాకతి నిర్ధారణ నెవరూ బలపర్చలేదు. కుతూహలమున్నవారా సంచికలు చూడగలరు. ఆ సంచికలు నావద్దలేవు.

మా వ్యాసాలు భారతి పాఠకులకత్యాసక్తికరమయ్యేను. మాఊర్లో ఫలానీవంటి ప్రతిమ ఉంది వచ్చి చూడండి అనే జాబులు వచ్చాయి. డాక్టర్ మూర్తిగారి వాదం- ఎల్లారమ్మ కాకతి, దిగువనున్న గుండ్రాయి ఏకవీర- ఎల్లారమ్మ పాదాలదగ్గరున్నది నక్క; కాకతి సప్తమాతృకలలో ఒకామె, చాముండి, పేర్రితాసని, ముండమాలిని, నృగాలచిహ్న వగైరా ఈ వాదానికాలంబన క్రీడాభిరామము నందున్న వర్ణన ‹కాకతమ్మకు సైదోడు యేకవీర' గావచ్చును. డాక్టర్ మూర్తిగారి ముందు నేను అర్భకుడిని. నా మెదడుకు 'తరిణి పట్టి' నారు. కృతజ్ఞుడను. వీరితో చర్చించాల్సిన విషయాలున్నాయి, వారి అడ్రస్ తెలియదు. ఈ సందర్భంగా కొన్ని సందర్భాలు మరువలేను. డాక్టర్ మూర్తిగారు రేఖిక చతుర్భుజంగా నుండుట, స్త్రీలట్టి రూపమున్న ఆభరణం మంగళసూత్రాలతో ధరించుట అంగీకరిస్తూ భారతి లో వ్రాసారు. ఇతడెవరై యుండునని చూడవచ్చారు. వారికి బాగా పరిచయమున్న (నాటకరంగ) శ్రీ శ్రీరామరాయవర్మ తమ్ముడినని తెలియడంతో అనేక విషయాలు ముచ్చటించారు, సహృదయులు.

రెండు-మూడు నిముటదప్ప అంతకుముందు నే జూచియుండని ముళ్ళపూడి తిమ్మరాజుగారు (తణుకు) వచ్చారు. ఎల్లారమ్మ దొమ్మేరు జమీందారు (P. R. V. K. రంగారావు)గారి ఇలవేల్పన్నారు. తిమ్మరాజుగారికి నే సేకరించినవన్నీ గ్రంథస్థం చేయుదలచినట్లూ వివరించాను. తిమ్మరాజుగారితో వచ్చిన వ్యక్తి సాహితీపరుడనే ఊహ సరైనదే- ఈ కవిగారి గ్రాహ్యశక్తికి జోహార్. తిమ్మరాజుగారికి నే వివరించిన విషయాలు తణుకు పంచాయతీ సువెనీర్ లో అచ్చవడంలో ‹ఏకవీరకు సైదోడు యెల్లమాంబ' జేసారు కవిగారు.

కాకతి

ఏడుగురక్కలు, అక్కలు, సప్తమాతృకలు ఒకరే అనీ, వారిపేర్లు, రూపాలు అంతటా ఒకటేగాదనీ, మాతృకలు నూరుమందిగూడా ఉన్నట్లు

ఎరుగుదును. మైలారదేవ, భారతి జూన్ 1973 సంచికలో నా ఆలోచనల ప్రకటించాను. కాకతి అనే అమ్మవారిని గొల్చినందున కాకతీయులనబడలేదనీ, కాకతి స్థలవాచకమనే నా నమ్మకమును ధృవపర్చినది భారతి లో పరబ్రహ్మశాస్త్రిగారి వ్యాసము-కాకతి మహాదేవరాజు పుత్రిక గణపతి చక్రవర్తి సోదరి మైలారదేవి బయ్యారం శాసనం- కాకతి పురాధీశ్వరులు గాబట్టి కాకతీయులనబడిరి.

'కాకతి ర్నామదుర్గా' దుర్గయో, పేర్రిపాసనియో, రేణుకయో ఎవరో తెలియదు. రుద్రమదేవినాడు వీరులు విజయార్థం మొగిలిచర్ల ఏకవీరా దేవిని పూజించేవారట. రేణుక పార్వతియే అంటున్నారు. తర్వాత కాలపు వీరులూ ఈ ఎల్లమ్మను పూజించారు. దుర్గాపూజలో విజయ కాంక్ష, రాజుల సంబంధం అందరెరిగినదే. దుర్గ శవాసనీ, సృగాలచిహ్నగాదు. క్రీ. శ. 15 వ శతాబ్దపు (తూర్పుగోదావరి) అనితల్లి కలవ చెర్వు శాసనం కాకతి దేవత చరిత్రాన్వేషణకుపయుక్తంగాదు. ఆకాలపు రాచకొండ వెలమరాజ్యంలో (తెలంగాణా) కొఱవి గోపరాజు గారు 'కాకిత మూలశక్తి' అనడంలో నాటికి ఏదో ప్రతిమను కాకతమ్మగా పూజించారనాలి. నల్గొండ జిల్లాలో 'కాకతి మూలశక్తి' ఎవరో తెలీదు. ఈమె ఆకారాదులెరిగినవారు వ్రాయగలరు. మూలశక్తి, అనుటచే ఆదిశక్తి, మహామాయ, అమ్మలగన్నయమ్మ స్ఫురించును. ఈ సంబంధాలు రేణుకా గాథలకెక్కువగా ఉన్నాయి.

కాకతి జైనదేవత అన్నారు. జైన, బౌద్ధ ప్రతిమలు, క్షేత్రాలు ఇలా మారిపోడం ఎవరూ కాదనరు. కాని జైన-హిందూ కాకతి ప్రతిమనెవరైనా ఎక్కడైనా చూచారా? పురావస్తు శాఖ గాని, ప్రతిమాలాక్షణికులుగాని కాకతిగా ఏ ప్రతిమనైనా గుర్తించారా?

మైలారదేవ సమీక్షనస్తా విశాలాంధ్రలో ఏటుకూరి బలరామమూర్తి గారు కాకతి ఉన్నదన్నారు. ఎక్కడున్నది, ఏలాగున్నది ? అనేజాబుకు

జవాబులో ఆ "జైనదేవత" గూర్చి చిలుకూరి వీరభద్రరావుగారు "ఆంధ్రులచరిత్ర"లో వ్రాసారుకాబట్టి వినా వారూ నేను మరెవ్వరూ "జైనకాకతి" ని చూడలేదు. ఏకవీరకు జైన, బౌద్ధ ప్రమేయముందనే సంగేహాలున్నాయి. ఈ జిజ్ఞాసాకర్తవుకు మరికొన్ని ఇంధనాలు— వే పర్వి. శాస్త్రిగారి "కాకతమ్మబీడు", వడ్డాది రాజుల శాసనాలలో "కాకతి ఖండిక" వ్యవహారికార్థం కాకతీయరాజ్యం ప్రాదేశిక అని పించునేగాని కాకతి దేవతాపరమనిపించదు. మధుర ప్రాంతీయ కంకతి, కంకతిల జైనబస్తీ. ఆక్కడ కాకతి అనే దేవత ఉన్నడా? మరోపోలిక దువ్వెన (పయిన) కున్నది. పసుపుకుంకాలవలె అద్దం, దువ్వెన, గాజులు సౌభాగ్య సుమంగళీ చిహ్నాలు. వీటిని రేణుక కర్పించే ఆచార మున్నది. ముత్తయిదువలకిచ్చే మూసివాయినాలలో ఇవున్నాయి. "కాకతమ్మకు సైదోడు యేకవీర' ఇద్దరినీ సౌమాంగళ్యార్థం పూజించే వారా? ఈ సైదోడుతనం అనేకులను వీరిద్దరూ అక్కచెల్లెండ్ర్ర, జంట దేవతలని నమ్మించెను రేణుకాలయాలలో జంటలేదు.

శ్రీ నిడదవోలు వెంకటరావుగారు "మైలారదేవ" చదివి వ్రాసిన జాబులో కాకతి శబ్దానికి కాకర్త్యగుండనకు సంబంధంలేదని సందేహించారు. కా+కర్త్య = దుష్టత్వమును+కత్తిరించు (నాశనముచేయు) వాడనే బిరుదవాచకముగ దోచునన్నారు. కాకర్త్య గుండనవలె సమీపకాలాన దుష్టశిక్షణ, శిష్టరక్షణగా భావించిన పనులు చేసిన వారనేకులున్నారు. వీరెవరూ కాకర్త్య వాడుకోలేదు. శ్రీరావుగారి విజ్ఞానానికీ అపార కృషికీ విస్రముడనేకాని ఈ సందర్భంగా ఏకీభవించలేకున్నాను. కాకతి స్థలవాచకమనే నా నమ్మకం సడలలేదు. కాని తెలునుకోవాల్సినవీ తీర్చుకోదగిన సందేహాలున్నవి. అత్మకూరు (నెల్లూరు) నరసింహాలయ నిర్మాత (కీ శ. 1238) పాలకొలని కేతినాయకుడు, తండ్రిపేరు కాకతి లక్ష్మన్నగా ఉన్నది. "మైలారదేవ" చూడుడు ఈ కాకతి పదవీసూచకమా?

హన్మకొండ "కాకతి"

కాకతి దేవత ఉన్నదనే వారికి మరో ఆధారము_ "మైలారదేవ" చదివి డాక్టర్ బి. రామరాజుగారు ప్రవాసినజాబులో హన్మకొండ తోటలో కాకతి ప్రతిమగలదన్నారు. ఆనిర్ణయం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సోమేశ్వర రావుగారి దనిపించును. రావుగారు తీసిన ఫోటో కాపీ రాజుగారు పంపారు. ఇలాంటి ప్రతిమలు తెలంగాణాలో ఉన్నవనీ, కాకతిర్నామ దుర్గా "కాకిత మూలశక్తి" యగునా? పోలిన తెలంగాణా ప్రతిమచిత్రం ఒరిస్సా చాముండ చిత్రం "మైలారదేవలో" వేసాను. మళ్ళీ ఇందులో వేసాను. ఈ "హన్మకొండ కాకతి" ఆయుధపాణి, పానపాత్ర, కోరలున్నవి ఉరగోదరబంధయిస్న శుష్కదేహి- అష్టబాహు, ప్రేతాసనండుంది.

ప్రేతాసనిగాని ముండమాలి | తి లున్నాయి. వీటికోనక్క ఉన్నవున్నవి. ముఖలింగం దేవీ పరివార దేవతల్లో ముండమాలిని భయంకర రూపిణి ఉన్నది. 'కాకతిర్నామ దుర్గాకు' 'హన్మకొండ కాకతి' విభిన్నము. దుర్గకు ప్రేతాసనం, వికారభూషం లేవు సరిగదా ఎక్కడా శుష్కపయోధరిగా, ఎండిపోయిన శరీరం గలదిగా లేదు. ఐతే 'హన్మకొండ కాకతి' డాక్టర్ మూర్తిగారి కాకతి నిర్ధారణకు సరిపోతుంది. దుర్గ, మహిషమర్ధని శిల్పంలో రకరకాలుగా ఉన్నప్పటికీ సింహమో, దున్నపోతో కనిపిస్తుంది. చోళులనాటి దుర్గాతిశీర్ష (ఇరువైపుల సింహ, వరాహ శీర్షాలు) పాదములక్రింద దున్నతల, లోహప్రతిమ శీర్షం అగ్నికీ', బాదామి చాళుక్య శిల్పంలో చేతిలోదున్నతోక అదేసోలిక ఆచుటు, పెనుగొండల్లో ఉంది. ముఖలింగం మధూకేశ్వరాలయ ప్రాకార శిల్పం సింహవాహని. ఇదే గుడిగోడపై మహాబలిపుర శిల్పాన్ని పోలిన మహిషర్షు వధ (ఫొటో), ముఖలింగం సోమేశ్వరాలయ శిల్పంలో దున్నపోతునుండి బైల్పడే అసురుడు. దుర్గ రూపబేధాలన్నీ నాకు తెలియవు. కాని 'కాకతిర్నామ దుర్గ'-ఈ 'హన్మకొండ కాకతి' అపించదు.

'హన్మకొండకాకతి' అలంపూరు జోగుబాంబను పోలినది. అక్కడ యోగేశ్వరి క్షేత్ర పాలిక. అలంపూరు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి. జ్యేష్ఠాదేవి కూడా శుష్క పయోధరి. జోగుబాంబవలె 'హన్మకొండ కాకతి' యోగిని అయ్యుండును. యోగినులు 64 రట హన్మకొండ తోటలో ప్రతిమను 'కాకతిగా ఎలానిర్ణయించిరి, ఏనాటినుండి కాకతి యనబడుచున్నది తెలియగోరుచు డాక్టర్ రాజుగారికి, సోమేశ్వరరావు గారికి వ్రాసాను. కాని ఇది అచ్చుకిచ్చేవరకు జవాబు లేదు. నక్క చిహ్నం చాముండేతరులగ్గూడా ఉన్నది. ముండమాలి, నృగాల చిహ్నఫొటో "మైలారదేవ"లో వేశాను. మళ్ళీఇందులోవేశాను. వేంగీ చాళుక్యులనాటి ఆరుగొలను 'కోటమ్మ'తో నక్కఉన్నదికాని ఈమె ముండమాలినీ, ప్రేతాసనీగాదు. కాకతిజైనదేవత అనేవారికి (ఫొటోలు) ప్రతిమల్లో జైనచిహ్నాలు కన్పించునా? 'కాకిత మూలశక్తి' కాకతమ్మ దేవతగాజేసిన రుద్రమదేవియేమో! భారతిలో మావ్యాసాలు చదివినవారు వార్వారి తావుల్లోఉన్న ప్రతిమలను కాకతి, రేణుక అనుకొన్నారు. హన్మకొండకాకతి' గూడ అట్టి యూహ గావచ్చును. ప్రభాకర శాస్త్రి గారు నాకు వ్రాసిన జాబుల్లో కాకతి బౌద్ధదేవత అన్నారు.

చిలుకూరివారి కాకతి జైనదేవత. ఈ కాకతిగూర్చిన చర్చ ఇంతటితో ఆపుతున్నాను. ఈమె ప్రతిమగూర్చి కాకతి-ఏకవీర సైదోడుతనం సంహారశక్తి, చంపుడు దేవతాసంబంధమేమో పరిశోధకులు పునర్విమర్శింతురు గాక.

(ఈవ్యాస భాగాలు "ఆంధ్రపత్రిక", భారతి సంచికల్లో ప్రచురితము. హరిసౌజన్యముస ఇందు చేర్చాను)

ం°ం

నత్తారామేశ్వరం - జుత్తిగవుండపవుు

తాడేపల్లిగూడెం-మార్టేరు బస్సు రూట్‌లో మంచిలి ఆవలి స్టాప్ దగ్గ రున్నది నత్తారామేశ్వరము. అద్దెకు ఒళ్ళు, బైస్కిళ్ళున్నాయి. గ్రామ కంఠాన ఉన్న నల్లని నలువు రాతిపలక హరిజనుల నత్తారామేశ్వరుడట. ఆవల సిమెంట్ గోపురం లోన (ఆర్ధ) మండపము పశ్చిను, ఉత్తరాభి ముఖాలుగా నున్నవి నత్తారామేశ్వర, పరశురామేశ్వరాలయాలు. ఏదో గుడి శిధిలాలున్నవి. వాటినుండి పునరుపయోగితాలు అనిపించేవి నత్తా రామేశ్వర మూర్తులు.

స్థలపురాణం = గోస్తనది గోదావరి కన్న పురాతనము. పృథుచక్రవర్తి గోరూపిణి భూదేవి పాలుపితికి నప్పుడు చిందినపాలు గోస్తనది అయ్యే నట. సీత లింగ ప్రతిష్ఠాపనకు ఆంజనేయుని బాణలింగమ్ తే బంపెనట. ముహూర్తమునకు తిరిగిరానందున అక్కడున్న ఇసుక (సైకత), మట్టి (పార్థివ), గుల్లలు కలిపి చేసిన లింగము- నత్తారామే శ్వరుడు. వ్యక్తా వ్యక్తమూర్తి. ఈ గుడిలో చరల శిలామూర్తిపై రెండుగుల్లలున్నవి.

మాతృ, భాతృ హత్యాపాతక విముక్తికి పరశురాముడు ప్రతిష్టించెనట. పరశురామేశ్వరుడు. గుడి గోస్తనదిలో ఉన్నది. పాలరాతిలింగమన్నారు. నీటిలో ఉన్నందున ఈ గుడికి నత్తగుల్లలున్నవి. ఈ గుడివెనుక ఆవలి గట్టున పశ్చిమాభిముఖంగా ఉన్నది లక్ష్మణేశ్వరాలయము.

శాసనాలు

మండపశాసనాల్లో ఒకటి మహామండలేశ్వర సింగారపుకోట ప్రతాప అన్నమగాజు భృత్యుడు, తల్లంగూటి అన్నమనేని కొడుకు, గంగినేడుది. డుత్తిగపడమరలో స్థానంవారినుండి పూదోటకొని రామేశ్వరదేవరకు డుత్తిగ సోమేశ్వర దేవరకు చెరిసగంసమర్పించెను.

(2) 'నాఇని దేవిరడి పుత్రువుండు వల్లభరడి' క్రీ శ. 1314 లో 'మూలస్థానము నతదేవర'కు అరదీపంపెట్టెను. ఈ నత,(నాథ) దేవర నెవరో నత్తగుల్లనుచేసారు.

పరశురామేశ్వరాలయపు క్రీ. శ. 1258 శాసనంబట్టి గుడిలో లింగం రామేశ్వరుడు. ...శ్రీరామేశ్వరదేవరకు గుడికట్టించి సున్నము వెట్టించి నది శ్రీమన్మహా మండలేశ్వర కొలని మండలిక కేశవ దేవరాజు పెద్ద కొడుకు కొమ్మయ కుమారుని తమ్ముండు సోమయ కుమారుడు సుదర్భం స్మారకం దనమహాదేవియైన అన్నమదేవికి ధర్మార్థము.

క్షత్రియులుగా గుర్తింపబడని రాజులు అపర పరశురాములమన్నారు. ఈ కొలని రాజులు క్షత్రియులు (చూ. గణపవరం) కారుకాబట్టి రామేశ్వరుడు పరశురామేశ్వరుడుడైనాడేమో !

జుత్తిగ

నత్తారామేశ్వరమూ, తూర్పున మైలు దూరానగల జుత్తిగ ఒకనాడొకే క్షేత్రంగానోపును. జుత్తిగ దేవుడు 'వాసుకీరవి సోమేశ్వరుడు' సోమనాథ, సోమేశ్వర మహాదేవుడు, మూలస్తానేశ్వరుడు. పశ్చిమాభిముఖుడు. శివాలయాలు పశ్చిమాభిముఖంగా ఉండుట అసాధారణము. నత్తారామేశ్వరమున శివరాత్రి, జుత్తిగలో స్కంధషష్టి పర్వదినాలు.

దక్షిణాభిముఖంగానున్న గోపురంపైగల శిలాఫలకం మనుమగోంకరాజు ప్రశస్తి. గుడి ఆవరణలో పరివారదైవాల చిఱుదేవళాలు క్రిక్కిరిసి యున్నవి ప్రతిష్టించ వలసిన ప్రతిమలున్నవి. కుమారస్వామి, భద్రకాళీ వీరభద్రులను మండపంలో నిల్పారు. పడమర మరో యావరణలో సుబ్రహ్మణేశ్వరుని గుడి ఉన్నది. గుడులకన్న గోపురము, దీనికన్న మండపం, దీనికన్న సోమేశ్వరలింగం ప్రాచీనము

దారి దక్షిణానగల గోపుర మార్గము ఎదురుగా ద్వారమున్నది పశ్చిమ ద్వారము మండపం ముందున్న ధ్వజస్తంభంపై కీ॥ శ॥ 1583 నాటి శాసనం జీర్ణాలయోద్ధరణ గూర్చినది. 'ఇంభురాంశా' అతని కొడుకు 'మహమ్మద్‌ఖుల్లి పాదశహ' యనుమతిని పునర్నిర్మాత సత్తిరాజు

సోమేశ్వరుడు. ఇంభురాజా మనకవుల ఇభరాముడూ, సుకవిత్రాణుడూ, మల్లికాభరణుడైన మాలిక మహ్మద్ ఇబ్రహీం కుతుబ్‌షాహీ కొడుకు మహ్మద్ ఖులీ కుతుబ్‌షాహీ (క్రీ. శ. 1580 1612) అప్పుడే పరివారదై వాలగ్గూడ వేరుగుడులు ఏర్పడెను.

మండపందాటి లోపలికి పోవునపుడు ఎడమనున్న వేదిక శారదాపీఠము దీనిపైనున్నది ఏడివడిన సప్తమాతృకలు. ఇందులో 'అనీశ్వరి' సంతాన దాతయట. లోపల వేరుగదిలో దక్షిణాభిముఖంగానున్నది ఉమాదేవి సోమేశ్వరుడు తళతళ మెరసే పాలరాతి లింగము. సోమేశ్వరాలయావరణలో వేర్వేరు గుడులు సూర్యచంద్రి, మహిషమర్దనీ, దూతికలవి. దూతిక గుడి చాలాచిన్నది మహిషమర్దని కభిముఖగా పశ్చిమాభిముఖంగా ఉన్నది.

ఘస్మరేశ్వర

గుడి గోస్తనది గట్టునున్నది. అర్చకుడు వారిసిన జవాబు బట్టి గణపవరం స్వర్ణేశ్వరునికివలె సోమేశ్వరుని నొసట లొత్త ఉన్నది. ధర్తకర్తలైన సత్తిరాజు వారి ఛాయాచిత్రి సంపుటిలో సోమేశ్వరుని ఘుశ్మేశ్వర జ్యోతిర్లింగమన్నారు. ద్వాదశజ్యోతిర్లింగ క్షేత్రాల్లో జుత్తిగలేదు. మహారాష్ట్రి ఔరంగాబాద ప్రాంతాల పోలిన పేరిటి లింగమున్నట్లు చదివిన జ్ఞాపకము. తళతళమెరసే లింగాల జ్యోతిర్లింగాలనుట సాధారణము. ఇక్కడ ఘస్మరేశ్వర లింగమనుట సమంజసము. నొసటలొత్తలున్న లింగాలు వీరులు ప్రతిష్టించినవి, లొత్తలోశివుని రౌద్రగుణ (రుద్ర) సూచనగా కెంపు పెట్టేవారు. శివుని రౌద్ర, వీరగుణాలల్లో మహాసేన వీరభద్రులున్నారు. ఈ లింగాలకు తర్వాత కాలపు వారెవరో అమ్మవారిని జతచేసారనే నా నమ్మకాన్ని బలపర్చే శాసనం ఇక్కడున్నది.

స్థలపురాణం — ఆవరణలో అంతర్దూతిక, ఊర్లో బహిర్దూతిక పేరిట ఊరి పేరు జుత్తిగయట. వాసుకీ రవి, సోము లచట తపస్సుచేసి వా. ర. సో.

నిప్రతిష్టించారట. కాని ఒకశాసనంలో వాసుకీ ప్రతిష్టితమని ఉన్నది. గోస్తనదినే పండితులు గోసనీ అన్నారు. శాసనాల్లో ఈప్రాంతం పావ (గు) నవార, క్షేత్రం దుత్తిక, నది గూఢస్థనీ. కాల్వలు వచ్చాక నది పంట మురుగుకాల్వగావు తో మారిన నీటిరంగు వగైరా పాలు, గోవు, పృథుచక్రవర్తి సంబంధం - ఈ జీవనది ఇప్పుడూ మండుటెండల్లో నీరెండిపోకుండా ఉన్నకారణం, కంటికి కనిపించని జలలు (గూఢసనీ సార్థకనామము. తణుకు, నర్సాపురం, భీమవరం తాలూకా భాగాలు పగుణవార విషయము.

నది ఉత్తరవాహినియైనందున దక్షిణకాశీ అన్నారు. జుత్తిగ దక్షిణకాశీ కాబట్టి నత్తారామేశ్వరం రామేశ్వరం అన్నారు.

శాసనాలు

మండప శాసనాలు 20పైగాను, ఉమాదేవి గుడిలో శాసనాలు రెండు - భృంగీశ్వర లింగము, ఉమాదేవి, సోమేశ్వరుడు గాక వేరు దైవాలిచటి శాసనాల్లోలేరు. అల్లాడీశ్వరలింగము పేర్కొనబడెను. ఉమాదేవిగుడి శాసనాల్లో గణపతి పిన అబ్బరాజు సోమేశ్వరునికిచ్చిన భూదానంలో పేర్కొనబడినది అల్లాడీశ్వరుడు. మండపశాసనాల్లో ఐనాపురాగ్రహారీకులైన పోతన (పోతియభట్టు మరోశాసనంలో) క్రీ.శ. 1160 భృంగీశ్వరునికి అఖండ దీపదానంచేసెను, కాకతి గణపతి పుత్రి రుద్రమ భర్త చాళుక్య వీరభద్రుని మంత్రి క్రీ.శ 1259 నాటి శాసనంలో వాసుకీ ప్రతిష్టితుడనెను. ఏరువ కొమ్మనాయక పౌత్ర, భట్టారి కొండనాయక పుత్ర వీరభద్రనాయకుడు క్రీ.శ. 1255 నాటిశాసనంలో తాను కరవాల భైరవ మండప మెత్తించినట్లు, మహాదేవ చక్రవర్తి పుణ్యార్థం ఉమాదేవి ప్రతిష్టించినట్లు చెప్పుకొన్నాడు. కాని ఇతనికి రెండు శతాబ్దాలపూర్వమే కరవాల భైరవ మండపమున్నది. మండపాన్నితడు పొడిగించెనో, పూర్తి చేసెనో, పునరుద్ధరించెనో గాని తొలినిర్మాతగాడు. ఏడవస్తంభంపై

శాసనం - సర్వలోకాశ్రయ విష్ణువర్ధన మహారాజుల ప్రవర్ధమాన విజయ రాజ్య సంవత్సరములు 13 నాడు దుత్తిక వాసుకీరవి సోమేశ్వర దేవ ముందటు శ్రీ విజయాదిత్యదేవర యెత్తించినది - కరవాల భైరవ మండపము.

శాసనాల్లో శకవర్ష పరిగణనవి కి.శ. వర్చుట చాలాసులువు. ఒక్క ప్ర వి.రా సం. లెక్క సమకాలిక చరిత్ర, శాసనాలు చూడకుండా కాల నిర్ణయం చేయడం శ్రమ.

(1) మహామండలేశ్వర ఒక్కెత్తుగండ నాటి స్వరూపం (కి శ 1125) (2) సరోనాధులనాటి మరోశాసనం (కి.శ. 1277)లో అలయోద్యోగులు, సానులు, శ్రీకరణం (చీఫ్ అకౌంటెంటు), తంబళులు (అర్చకులు), 72 నియోగాలపారి అనుమతిపొంది అన్నపాసారి (లేఖకుడు) కేర్పర్చిన వృత్తి, (3) మూడు అఖండ దీపాలేర్పర్చిన వీరచోడ దేవుడు నేయి అందజేసేందుకు మున్నూరు మంది నియోగుకం, (4) శాసనకర్త చోడగంగదేవ: (5) మేడపవుత్ర ముప్పట్టియు (కి.శ.1091) ది, (6) ఏటువకొన్డేనాయక పౌత్రుడు భన్డారు కెన్డప నాయకుని పత్నీ, మూవురు పుత్రులది (కి శ. 1259], (7) పావనవార విషయ, గూడస్తనీ తీర, భృంగీశ్వరునికి అ.దీ. దానకర్త [కి.శ.1160] పోతన. ఇతనిశాత ఐనాపురాగ్రహారీకుడైన అప్పనార్యుడు, [8] ఈ పోతియభట్టు అప్పుడే వా.ర.సో. అ.దీ దానకర్త, (9) కేశవ మాండలీకుని భృత్యుడు ఎఱ్ఱిదేవయ (కి.శ.1221) ది, (10) ఐనా పురాగ్రహారీకుడైన పోతియభట్టు [ప్ర.వి.రా.15] ది, [11] విజయాదిత్యుడు కరవాలభైరవమెత్తించిన [ప్ర వి.రా 13] వైనము, [12] చాళుక్య వీర భద్రుని మంత్రి విష్ణు అ.దీ.దాన కర్త [కి.శ.1259) ప్రతిష్టాత వాసుకి యన్నవైనం, [13] మహామండలేశ్వర ఎఱగయ దేవరాజు భృత్యుడు పినకుండేలు పెడుత గోనంగపాడు భూమిదానం [కి. శ.. 1160]

జుత్తిగ మారమసాని కూతురు పోలిసాప (క్రీ. శ.1141 (ప.వి.రా 15) ది, (15) ఈమె ప్రశస్తి అనువంశికంగా సోమేశ్వరున ర్చిస్తున్న మున్నూరు సానుల్లో ఈమెఒకతె. (16) బండారు వీరభద్ర నాయకుని ది (క్రీ శ 1255) క. బై. మ ఎత్తించినట్లు, ఉమాదేవి ప్రతిష్ట,(17) ప్ర వి. రా 17 నాటి అ. దీ కై గొప్రెలదానం, (18) క్రీ. శ. 1078 నాటిది, (19) అ. దీ. కై గొప్రెలదానంచేసినది మలయుతమ్మం ప్రోల రాజు భార్య ముమ్మడి గోమదేవి (ప్ర వి.రా. 17) ది, (20) అ. దీ దానం ఉమా దేవి గుడిలో (1) సోమేశ్వరునికి భూదానం చేసినది బుచ్చిరాజు సింగన్న, (2) గ. పి. అబ్బరాజు సోమేశ్వరునకి భూదానం- అల్లాడీశ్వరుడి పేర్కొనబడెను. ఇవన్నీ క్రీ. శ. 11-15 శతాబ్దాలవి.

అల్లాడరెడ్డి

కామవరపుకోట ఏరువ చోడరాజులూ, రాజమండ్రి రెడ్డిరాజులూ విరోధులు. కామ (భక్తి) రాజు కొడుకు అన్నెదేవ చోడరాజు కాతుయ వేమారెడ్డినోడించి చంపెను. రాజకీయ వ్యూహాలలో చోడరాజుకు బహమనీ సుల్తాన్ ఫిరోజిషా, కొండవీటిరాజు పెదకోమటి వేమారెడ్డిమిత్రులు రాజమండ్రివారికి కర్ణాటకరాజు ఇమ్మడిదేవరాయలు మిత్రుడు కా.వే.రెడ్డి కొడుకులకూ, కూతురికి వియ్యంకుడు అల్లాడరెడ్డి సంరక్షకుడు. కా.వే. రెడ్డి కూతురు ఆనతల్లి అల్లాడరెడ్డికోడలు. ఎత్తివచ్చిన అన్నదేవచోడ రాజు, అతని మిత్రసైన్యాన్ని అల్లాడరెడ్డి ఓడించి (క్రీ.శ. 1416)ఈచోడ రాజును జంపెను. మరొక యుద్ధమున కొండపీడు, బహమనీ సైన్యాల చిందరవందరజేసెను. రాజమండ్రినిక ఎప్పుడూ ఆశించకుండా కొడంపీటి పె. వె, రెడ్డిని రామేశ్వరం వద్దనే చిత్తుగా ఓడించెను. మహావీరుడైన అల్లారెడ్డి మరో మహమ్మదీయ యుద్ధతంగమున (క్రీ. శ. 1420) వీరస్వర్గమేగెను. ఈ రెడ్డిభృత్యుడు నరహరనేడు ఈ సందర్భమున అతని పుణ్యార్థం అలాడీశ్వరుని ప్రతిష్టించిన వైనంచెప్పేది పాలకొల్లు శాసనం.

కరవాలభైరవమండపం

వేంగి, చాళుక్యులు, రాజరాజుగూర్చి చాలాప్రాసిన వారెవరూ క. బై. మండపముగూర్చి ఎందుకాలోచించలేదో తెలియదు. జుత్తిగశాసనాలు కొన్ని జీర్ణించాయి. నాకు పూర్తి పాఠాలందు బాటులో లేవు కాగా ప్ర. వి. రా. పరిగణన గూర్చి పరిశోధకులలో ఏకాభిప్రాయం లేదు. కొందరు ఒకరాజు మరణకాలం లేదా పరిపాలనాంత్యకాలం నుండి అంటే మరొకరు ఒకరాజు పాలనారంభం లేక పట్టాభిషేక కాలంనాటిదీపరిగణన అన్నారు.

మండప శాసనాలలో ఏడవస్తంభమైనున్నది, తిథి, వారం వగైరా వివరంలేని అసంపూర్ణ శాసనము. కర్త విజయాదిత్యుడు. మండప నిర్మాత వీరవిజయాదిత్యుడు అనడానికి పేరు ఆధారమైనది. శాసనాల్లో వీరవిజయాదిత్యుడు, విజయాదిత్యుడు. దక్షారామ కి.శ. 1065శాసనాలలో సోమెలడేవి తండ్రి బెజయితదేవగూడ ఇతడే. వేంగీశ్వరులలో విజయాదిత్యులనేకులుండిరి. ఈ విజయాదిత్యుని సప్తమ, అష్టమ విజయాదిత్యుడన్నారు, పరిశోధకులు. మడపం ఏడవ స్తంభం బట్టి సప్తమ విజయాదిత్యునిడనిపించును. విజయాదిత్యులందరిలో కరవాల భైరవ బిరుదాంకితుడొకేఒక విజయాదిత్యుడు విమలాదిత్య పుత్రుడు కాబట్టి ఫలానీ విజయాదిత్యుడే మండపనిర్మాత అనే నిర్ధారణ, మండపశాసన కాలం ప్ర.వి.రా 13 విమలాదిత్యుని పాలనాంత్య కాలం కీ. శ. 1019 + 13 = 1032 అగును. రాజరాజు అతడు దాయాదులందరినీ ఓడించి రాజైన మరో రెండేళ్ళవరకూ (కీ. శ. 1022) పట్టాభిషిక్తుడు కాలేదు. పాములవాక శాసనంలో వీరవిజయాదిత్యుడు రాజరాజునుండి రాజ్యం లాక్కొన్నది రాజరాజు పాలన 12 వ సంవత్సరం-ఇమ్మడి శక్తి శర్మ ఉమ్మాపుర శాసనం (కీ. శ. 1062) కూడ 12వ పాలనా సంవత్స

రపు సంఘటనగా జెప్పెను. విమలాదిత్య పరంగా 1019+1= క్రీ. శ. 1031- రాజరాజు పరంగా క్రీ. శ. 1032 లేక 1034 అగును. భా. వేం. కృష్ణారావుగారు వీ ర వి జ యా ది త్యు డు (కీ.శ. 1031) జూ న్ లో రాజైనాడ రి.

వీరవిజయాదిత్యుడు కీ7. శ. 1031 లో విజయచిహ్నంగా కరవాల భైరవ మండపమెత్తించెను. నిర్మాణం స్థిమితంగా జరిగినదనిపించదు. రాజరాజు కీ7. శ. 1035 తిరిగి పదస్థుడైనాడు.

ద్వైమాతురులు–త్యాగసింహాసనము

పరగండభైరవ [రాజరాజు] కరవాలభైరవ (వీరవిజయాదిత్యుడు) లో జ్యేష్టుడెవరో తెలియదు. రాజరాజు యువరాజైనందున జ్యేష్టుడనరి. జ్యేస్టుడుండగా తమ్ములు యువరాజులైన చారిత్రక సంఘటనల్లేకపో లేదు. చోళగాఙకీయ వ్యూహమొకటి మరువరానిది. బలవంతులైన సమకాలిక రాజులకు పిల్లలనిచ్చి వారికి పుట్టినవారినే రాజుచేసే పద్ధతి పరిశోధకులు కాదనలేరు.

ద్వైమాతరు లిద్దరూ తెలుగువారే. రాజరాజు తల్లి, భార్యా తమిళచోళ కన్యలు. విజయాదిత్యుని తల్లి (చోడమహాదేవి), భార్య (హైహయ మాళవదేవి) తెలుగువారు. రాజరాజుకు చోళసహాయమున్నది. విజయాదిత్యునికి కల్యాణీచాళుక్య సహాయమున్నది. ద్వైమాతరుల మధ్య యుద్ధాలు- విజయాదిత్యుని విజయాలు, రాజరాజు కొన్నాళ్లు అత్తవారి యింట నుండుట, చివరికి వేంగి విజయాదిత్యుని హస్తగతమై కొడుకు ఇమ్మడి సత్యాశ్రేయుని రాజుచేయుట చరిత్ర. విజయాదిత్యుడూ కొడుకు ఇమ్మడి శక్తివర్మ పూర్వచాళుక్య ప్రతిష్ఠకై ప్రాకులాడుట, రాజరాజు చోళరాజుల ననుసరించుట, కొడుకు (కులోత్తుంగచోళ)

రాజేంద్రచోళుడుతో తమిళకుటుంబమగుట కాదనలేము రాజధాని రాజధానిలో యువరాజు - విజయాదిత్యుడు కళింగమున, వేంగిరాజ ప్రతినిధి- యువరాజుకన్న రాజప్రతినిధికి ఎక్కువ అనుభవము, విశ్వాసము వగైరా అర్హత. వేంగిరాజ్యకాంక్షలో విజయాదిత్యుడు కల్యాణి చాళుక్య అహవమల్ల, త్రైలోక్యమల్ల సోమేశ్వరుని యుద్ధతరంగికుడు, అంకకాడు, పుత్రతుల్యుడు.

జైనులు అహింసావాదంలో బౌద్ధులకన్నమిన్న. జైనరాజులు, జైనుల నాదరించిన రాజులు యుద్ధాలు చేసారు. పూర్వవేంగేశ్వర చరిత్రలో జైన సంబంధమున్నంతమాత్రాన రాజ్యార్హత కోల్పోలేదు. విమలాదిత్యుడు చరమకాలమున జైనుడైనాడు, రాజత్యాగముచేసి రామతీర్థములోనుండెను. అతడు జైనుడైనందున రాజ్యానర్హత కోల్పోయెననుట అసమంజసము. రాజరాజు శాసనాలలో త్యాగసింహాసనం పేర్కొనెను అపేరు వచ్చుటకు జైన సంబంధంగాక విమలాదిత్యుని రాజ్య పరిత్యాగమైయుండును. ఇతని త్యాగ కారణం సన్యాసంగాక మరొకటున్నదేమో చోళుల సహాయంతో అన్న శక్తి వర్మ వేంగి రాబట్టుకొనెను తమ్ముడు విమలాదిత్యుడు చోళశత్రువులతో పోరెను. కొడుకులలో ఎవరిని రాజుచేయాలనే సందర్భంలో గాని, చోళరాజు వత్తిడివలనగాని వేంగీ రాజ్యాన్ని త్యజించెనా ? విజయాదిత్యుడు పదేపదే వేంగిరాజ్యానికై పోరాడుటలో స్థానిక మండలేశ్వరులు, కల్యాణీచాణుక్య సహాయమే గాక వేరుఅర్హత ఉండెనా ? జ్యేష్ఠుడె య్యుండునా ? ఇతని బిరుదులలో "కలియుధిష్ఠిర" ఉన్నది. తాత దానార్ణవకుటుంబానికి సరైన వారసుడు (పౌత్ర)తాత తర్వాత పాలించిన జటాచోడ భీమరాజుకూ (దౌహిత్ర) వారసుడనిపించును.

దేవుని పేరు

జుత్తిగ దేవుని ప్రతిష్ఠించిన దెవరో తెలియదు. పాములవాక శాసనంలో విజయాదిత్యుడు మంత్రి, మండలేశ్వరుడు, సేనాని బ్రాహ్మణుడైన

భీమరాజును సత్కరించెను. ఈ భీమరాజు 'నాగకులభూషణ': విజయాదిత్యుడు సర్వలోకాశ్రయ, విష్ణువర్ధన, రాజమార్తాండ, కలియుధిష్ఠిర, కరవాల భైరవ వీరవిజయాదిత్యుడు; శతధా తోడ్పడిన కల్యాణీ చాళుక్యచక్రవర్తి త్రైలోక్యమల్ల, ఆహవమల్ల సోమేశ్వరుడు మండపనిర్మాణ కాలమున విజయాదిత్యుడు ఈ మూవురి పేర్ల అక్కడున్న దేవునిపేరు వాసుకీ రవి సోమేశ్వరుడని మార్చెనా ? వాసుకీ రవి సోమేశ్వరుడన్న పేరు పేర్కొన్న శాసనాలలో అతని క. భై. మ. శాసనమే పురాతనము.

వి మ ర్శ - స మా ధా న ము

'కరవాల భైరవ మండప' సచిత్రవ్యాసం 'భారతి' (ఏప్రిల్ 1970) ప్రకటించెను. తురగా కృష్ణమూర్తిగారి 'జుత్తిగ వా. ర. సో ప్రతిష్ఠాపకు లెవరు ?' విమర్శ జూలై 1970 సంచిక వేసెను. 'జుత్తిగ దేవుని ప్రతిష్టాత: చక్రకూటేశ్వరుని వేంగీవిజయం, సమాధానం మే 1971 సంచికలో ప్రచురితము. 'జుత్తిగదేవుని ప్రతిష్టాత చక్రకూటేశ్వరుడు కాడా? మూర్తిగారి సందేహం జూలై 1971 సంచికలో ప్రచురితము. 'జుత్తిగ మండపం' నా సమాధానం, భరతవాక్యం ఏప్రిల్ 1972 సంచికలో ఇచ్చాను. కుతూహలమున్నవారా సంచికలు చూడగలరు.

మూర్తిగారివాదం - కృష్ణాపురశాసనంలో చక్రకూట సోమేశ్వరుడు కళింగను జయించి, వేంగి దహించివేసినది కాబట్టి అతడప్పుడు తన (నాగ) వంశము పేరిట, చక్రకోట్య మధురాంతకు నోడించుటలో తోడ్పడిన చంద్రాదిత్యుని (రవి) పేరిటా, తన పేరిట (సోమేశ్వర) జుత్తిగలో వా. ర. సో. ప్రతిష్ఠించెను. చక్రకూట రాజ్య దేవత దంతేశ్వరి నచట పతిష్ఠించెను, ఆమె జుత్తిగ దూతిక. వేంగీ దహనకాలము క్రీ. శ. 1065 పిమ్మట, ప్రతిష్ఠాపనాకాలము క్రీ శ. 1063-71 మధ్య (2) క. భై. మండపనిర్మాణకాలము క్రీ. శ 1074 (3) విజయాదిత్యుని చిన్నకొడుకు స్మృతిచిహ్నము

కృష్ణాపుర శాసన పాఠం పంపగోరాను, ప్రక టించగోరాను. కాని మూర్తిగారేమో ప్రకటించలేదు, ఆ శాసన విషయాలు తెలియకుండనే కేవల కామన్ సెన్స్‌తో సమా ధానం ఇచ్చాను. మూర్తిగారు నమ్మకొన్న శాసనస్థ విషయములు అసంభవాలూ, అసమర్థనీయాలు చక్రకూట సోమేశ్వరుడూ, తండ్రి కల్యాణీచాళుక్య మిత్రులు. చక్రకూట మధురాంతకుడూ, చోళరాజులూ మిత్రులు, వేంగిలో వలె అక్కడా రెండు పార్టీలు. 'మధురాంతక చోళుల బిరుదు, అలానే కొన్ని తరాలనుండి 'వేంగిదహన' కల్యాణీ చాళుక్యుల బిరుదు సామంత సేనానాయకులందరూ అధిరాజుల బిరుదులు వాడుట సాధారణము. చ. సోమేశ్వరుడు కళింగను జయించలేదు. జయించ లేదు, వేంగిని దహించలేదు. క్రీ. శ. 1065–74 మధ్య వేంగేశ్వరుడు విజయాదిత్యుడు. కళింగేశ్వరులు అనంతవర్మ ముమ్మడి వజ్రహస్తుడూ (క్రీ.శ. 1038–70). కొడుకు దేవేంద్రవర్మ రాజరాజు (క్రీ. శ.1070-77 సమకాలిక, సమీప కాలికులెవరూ దండయాత్రచేసి గెల్చినా ఏమి ప్రతి ష్టించలేదు. చేది యశఃకర్ణదేవుడు ఇమ్మడి శక్తివర్మ నోడించి చంపెను. ఏమీ ప్రతిష్టించలేదు. తన రాజ్యమైన శక్తివర్మ పరాక్రమాన్ని మెచ్చు కుంటూ, భీమేశ్వరునికి కానుకలిచ్చుట శాసనస్థంజేసెను. నిర్మాణ ప్రతి ష్టాపనాదులు నాడుచేసినదీ, చేయగలినదీ వేంగీశ్వరులు మాత్రమే. రాజ రాజు కలిదిండి శాసనంలో (క్రీ. శ. 1053) చెప్పినది. చోళదండనాథుల పుణ్యార్థం తనమామ ఆదేశించగా రాజరాజేశ్వరుని ప్రతిష్టించి, గుడి కట్టించి మామగారిపేరిట మధురాంతక నల్లూరు అగ్రహారంచేసెను. జుతిగదేవుని పేరులో నేను ముగ్గురిని సందేహించగా మూర్తిగారిద్దరిని నిర్ణయించారు. చ. సో. నికీ జుత్తిగకూ ఏసంబంధమూ లేదు. నాటి రాజకీయరంగం తూర్పుగోదావరి. చక్రకూటరాజులదేవత మాణిక్యేశ్వరి. వేంగీశ్వరులు వారినోడించి వారి దేవతను తెచ్చి భీమేశ్వరునికి పత్నిని చేసినట్లు పరిశోధకాభిప్రాయము. దక్షరామంలో నేటికీ అమె మాణిక్యే

శ్వరిగా ఉన్నదేగాని ఏనాడూ దంతేశ్వరి దూతేశ్వరి, దూతికగా లేదు. బస్తరు ప్రాంతాన చక్రకూట మాణికేశ్వరి ఎప్పుడు దంతేశ్వరియైనదో, ఇద్దరూ ఒకటో వేర్వేరు దైవాలో తెలియదు. బస్తరు దక్షిణభాగం పూర్వపు చక్రకొట్యము, బస్తరు రాజదేవత దంతేశ్వరి. ఈ దంతేశ్వరికీ జుత్తిగ దూతికకూ సంబంధంలేదు దూతిక దేవత బట్టి గ్రామం జుత్తిగ కాలేదు. ఏదో పరివారదేవతకు చిన్నగుడి కుతుబ్‌షాహీలనాడు కట్టిన దానిలో చిన్న ప్రతిమను ప్రజలు దూతిక అన్నారే కాని చరిత్రకాదు. పూర్వపు, సమీపకాలపు శక్తివర్మ [విజయాదిత్యుని పెత్తండ్రి] ప్రభు పత్రు [క్రీ. శ. 10వ శతాబ్దం] శాసనంలో జుత్తిగ పొంతాన్నే దుతిక సీమ అనెను, నాటి ప్రోలి. ప్రాలి నేటి రామేశ్వరము చేరువ పాలి ఈ శాసనంలో పూర్వము సలికేశ్వరన్నాము మహాదేవ పేర్కొనబడెను. కరవాలభైరవ మండపం స్మారక చిహ్నంగాదు విజయ చిహ్నము. స్మారక చిహ్నములో లింగప్రతిష్ట, గుడి కట్టుట, అగ్రహారదానం, ఆల యాలలో అ. దీ. దానాలుగా సమకాలిక, సమీపకాలిక చరిత్ర. మండ పనిర్మాణాలు కాదు. విమలాదిత్య, రాజరాజులకే గాదు, ఇమ్మడి శక్తి వర్మకూడా స్మారక చిహ్నాలుగా ఏ మండప నిర్మాణమూ లేదు. విజ యాదిత్యుడు ర్యాలిశాసనంలో రోగియైన బాలుని బలాయురారోగ్యార్థం చేసిన దానాలు చెప్పెను. స్మారక చిహ్నమూ, క్రీ. శ, 1065-74 మధ్యదీ ఐన తూర్పుగోదావరిలో ఉండేది. కరవాలభైరవ మండపం పేరు స్మార కచిహ్నాన్ని సూచించదు.

కథాకాలపు చోళరాజు వీరరాజేంద్రచోళుడు వేంగిపై దండెత్తెను. ఇత నికి విజయాదిత్యుడూ [ద్వైమాతురుడైన] రాజరాజు కొడుకు రాజేంద్ర చోడ (కులోత్తుంగ చోళ) ఇద్దరూ శత్రువులే తన్నర్థించినందున కళింగరాజరాజు విజయాదిత్యునికి బాసటగా నిల్చెను. చోళరాజు విజ యాదిత్యుని తిరిగి పదస్థుని చేసినట్లు చెప్పుకొనెను. కాని సంధిజేసు కొనుట సూచన చోళకన్య రాజసుందరి కళింగ రాజరాజు భార్యగానీ

యబడెను. ఆ వేంగీయుద్ధమున పాల్గొన్న కళింగ దండనాయకుడు విప్ర వీరుడు వనపతి విజయచిహ్నంగా కళింగ రాజ్యమున దీర్ఘాసి భగవతి గుడిముందు (కీ. శ. 1075 శాసనం) మండపమెత్తించెను.

పూర్వం సలికేశ్వర [చాళుకేశ్వర] మహాదేవుడనబడినదీ వా. ర. సోమేశ్వరుడైయుండెనా ? విజయాదిత్యుడు పేరు మార్చియుండెనా ? నొసటలొత్తయున్న ధవళలింగాల నెవరు ప్రతిష్టించారు ? 'చోళత్రినేత్ర' జటాచోడ భీముడైయ్యుండెనా ? అటఁపూర్వపువా ? పరిశోధనీయము.

("భారతి" సౌజన్యమున ఆయాసంచికలలో వ్యాసభాగాలు చేర్పులతో ఈ వ్యాసము)

-oOo-

పెనుగొండ ప్రతిష్ఠలు పురాణము

తణుకు తాలూకా పెనుగొండకి చాలాచోట్లనుండి బస్సు ప్రయాణ సౌకర్యమున్నది ఏ కొండ నుగొండలో లేదు. దేవతలు స్వర్లోక వాసులు అనే పురాతన విశ్వాసాలలో కొండలపైనా ఎత్తైనచోట్లా క్షేత్ర ర్మాణము పురాతనము. ఆ నమ్మకాలలో ఊరిపేరు చివర కొండ ఉండటు పరిపాటి. గిరి వనములు పవిత్రమనుట విశ్వవ్యాప్తము. వర్ణ వ్యవస్థలో లేని గౌరవము వైశ్యులకిచ్చినది బౌద్ధము. పేరులో బౌద్ధ సంబంధమంటించు వడలి, నిద్దాంతం వగైరా గ్రామాలు పెనుగొండకు దూరంగావు. నగరేశ్వరునిలో ఎవరూ బౌద్ధం చూడలేదు. చేరువ ఇరగ వరంలో స్తూపాన్ని పోలిన పాలరాతి శివలింగమున్నట్లు, గర్భగుడి గుండ్రంగా ఉన్నట్లు విన్నాను. పెనుగొండ వైశ్యులు శైవులు పెనుగొండ వైశ్యుల పూర్వులు బర్మా, ఆస్సాం వగైరా గిరిప్రాంతాల నుండి వచ్చారని కులస్తులలో కొందరు వ్రాసిరి. మన ప్రాంతపు గిరిజ నులలో పెన్ అనగా దేవుడట. పెన్+కొండ=దేవర కొండ-పెనుగొండ ఐనదా ? పెనుగొండ మహాగిరి-ఘనశైలమన్నారు వారి పురాణస్థలము వాసవి జన్మస్థలము, ఆత్మాహుతియైన తావు. వారి రాజధాని కాబట్టి వారికి పుణ్యక్షేత్రము, పురాణము, పెనుగొండ పురవరాధీశ్వరులు, కోమటి కులనామము కన్న పురాతనమైనది పెనుగొండ. వైశ్యధర్మ సనాకేంద్రము. సుసంపన్నపురము, వారి తూకములు, కొలతలు నాడు ప్రామాణికములనిపించును. పెనుగోల (పెద్ద తక్కెడ, కాటా) కూ పెనుగొండకూ శబ్దసబంధముండెనేమో ! తరచు బైల్పడే శివలింగాలు, శకలాల బట్టి పెనుగొండ ప్రసిద్ధ శివక్షేత్రము.

ప్రతిమలు

వాసవీ కన్యాకా పరమేశ్వరీ గుడి అంటున్న నగరేశ్వరాలయంలో మధ్య నున్నది మూలస్తానేశ్వర నగరేశ్వర లింగమూర్తి. ఎవరు ఏనాడీయనను

దక్షిణనాయకుని జేసినదీ తెలియదు. కులకథలో 7, 8 ఏండ్ల బాలిక వాసవిని లాంఛనముగా నగరేశ్వర పత్నిని జేసినట్లు, ఆమె అగ్నిప్రవేశానతరం స్వర్ణప్రతిమయైనట్లు, పిమ్మట శిలావిగ్రహమైనట్లున్నది. నగరేశ్వరుని కుడివైపున జ్యేష్ట పత్నీస్థానమున వాసవి ప్రతిమనూ, ఎడమవైపున వింధ్యవాసినీ ప్రతిమను నిలిపినది, తర్వాతకాలపువారు.

నగరేశ్వరునికి ఎడమవైపున ప్రతిమా ప్రసక్తి పురాణములో లేదు. ఈ ప్రతిమా, గుడిబైట గోతిదగ్గరున్న మహిష మర్దినీ, ఆచంటలో మార్కండేశ్వరునకి ఎదురుగా నిల్పిన 'శక్తి' అంతా ఒకే పోలిక, ఒకనాటి వనిపించును. జన, స్థల, కాలానుసారమైన మార్పులుకొన్ని ఉన్ననూ మన మహిషమర్ద పరిత్యేకత సింహవైరిభ చిహ్నాలు మహాబలిపుర పల్లవశిల్పమున మహిష్మాడు మహిష శీర్ష మానవుడు. ఇదేపోలిక ముఖలింగం మధూకేశ్వరాలయ శిల్పంలో ఉండగా ఆదేక్షేత్రాన్ని తర్వాత కాలపు సోమేశ్వరాలయ శిల్పమున దున్నపోతునుండి పుట్టే మానవుడుగా ఉన్నాడు (ఫొటో). దుర్గ మహిషమర్దని ఈప్రతిమా శిల్పబేధం విష్ణువలె త్రిపర్ష - ఇరువైపుల సింహ, వరాహ శీర్షాలు. ఈదుర్గ కాలిక్రింద దున్నపోతు తలమాత్రము. నరుడు పూర్వము చంపుకుతిన్న గోవృషభాలను కృషివల దశలో అవధ్యమూ, పవిత్రము అనుకొన్నాడు. ఆహారాన్వేషణ, ఉత్పత్తిదశలో మలచుకొన్న రూపాలు - పంట సృష్టి దైవాలు ఇతరదేశాల్లో వృషభమర్దనిలు. పోలికలు సింధు శిధిలాల్లో ఉన్నవి. అదేభావము మన కాశీయ, మహిష మర్దనులు. దుర్గకాని మహిషమర్దనులున్నారు. ఇతర దేశాల్లో (బాబిలానియా) ఎద్దుతోక దేవిచేతిలో ఉన్నట్లే, కాళీయునితోక కృష్ణునిచేతిలో ఉన్నట్లే ఆచంట, పెనుగొండ దేవిచేతిలో దున్నతోక ఉన్నది. ఈపోలిక బాదామిచాళుక్య ప్రతిమాశిల్పమున ఉన్నది. పెనుగొండ ప్రతిమా సంప్రదాయ సంబంధం బాదామిదైన పూర్వచాళుక్యులనాటి క్షేత్రము. అచంట అంతకన్న పురాతన స్థలము.

గుడి బైటనున్న పురుష విగ్రహాలు రెండూ (ఫొటో) పురాతన మని పించును. ఫోటో పంపగా డా. గొడేగారు ప్రసిద్ధపురావస్తు పరిశోధకులు డా. హెచ్. డి. సాంకలియా గారిని సంప్రదించగా తేలినది నిలచి యున్నది అగ్ని, శివ లేక భైరవుడు - శైవము.

పురాణములో వాసవి 7, 8 ఏండ్లబాలిక. ఎనిమిదేండ్ల బాలికను గౌరీ, తొమ్మిదేండ్ల బాలికను రోహిణీ, రజస్వలైన బాలికను వృషభీ అనేవారు పూర్వులు. వాసవీ ప్రతిమ (ఫోటో) పూర్ణయువ్వని, కుడిచేత తామర మొగ్గ కన్యాత్వమును సూచించునేమో, సాలంకృత, కర్ణభూషణ ప్రత్యేకత పుర్వోక్త ప్రతిమలకు భిన్నముగా నున్నది.

కొండపడమటి మండరాజు శాసనమున (కీ. శ. 1171) కర్ణమోటి దేవత యున్నదట. కర్ణమోటి వెలనాటి చోడుల రాజధాని చందవోలు (ధనద పుర) దేవత. పెనుగొండ పురవరాధీశ్వరులు చందోలు చోడులనాడు ప్రసిద్ధులు. తెలిసినవారు వ్రాయగలరు.

కర్ణాటక బలిజవారి దేవత కమలావాసవీ (వాసినీ) అనిచదివిన జ్ఞాపకము. కమలవాసిని సిరి ధన - భాగ్యదైవాలు శ్రీ(లక్ష్మి), కుబేరుడు. వైశ్యులూ, ధనవంతులూ, లక్ష్మిపుత్రులు, కుబేర వంశీయులుగా పరిగణింపబడినారు. వసు శబ్దార్థాల్లో అగ్ని, సస్య(గౌరి) సంపద, స్వర్ణం ఉన్నాయి.

పెనుగొండ కపిలేంద్ర గజపతి శాసనమున (కీ. శ. 1448) 'పెన్గొగొండ పురోత్తమం గజపతి క్షోణీశ సందీపితమ్'. పురము అర్థాల్లో రాజధానీ ఉన్నందున అక్కడో కోట కూడా ఉండెననుకోవచ్చును. కులస్తుల 18 పురాలు లేక కోటలు-కుసుమశ్రేష్టి రాజధాని పెనుగొండ. రాజధానీ, దుర్గము ఊహల్లో వాసవి దుర్గరక్షక - నగర దేవత యనుట సహజము. కాని వాసవీ ప్రతిమలో దుర్గ-రక్షణ చిహ్నాలులేవు.

క్షేత్రిదైవం మూలస్థానేశ్వర మహాదేవుడు. పురాతన వర్ణవ్యవస్థలో గోపాలక, కృషీవల, వణిజ, సంపదోత్పాదకులు, చేతిపనులవారు వైశ్య శబ్ద వాచ్యులు. ఆ వైశ్యుల దేవుడు విశ్వదేవ. పెనుగొండ పురవరాధీశ్వరుల దేవుడు నగరేశ్వరుడు. నగరి శబ్దార్థాల్లో గుడిఉన్నది. కోటల్లో (రాజులు), పేటలు (వర్తకులు) గుడితో సంబంధమున్నవే. నక(గ)రం నగరము, నగరపాలకులతావు, ఆ పురపాలకులు వైశ్యులు (వర్తకులు), వారిధర్మాసనా కేంద్రం సభాస్థలి నకరం, గుడిమండపము.

నగరాలు అనేకులం గూర్చి నాకు తెలియదు. పూర్వం విదేశీయులు, మరికొన్ని వర్గాలకు వసతి, నివాసం నగరం వెలుపల. కోమటినారు నకరం-నగరం వారు కాబట్టి నగరం వెలుపలివారు కాదు. పూర్వం ప్రతీ నగరం చుట్టూ ప్రాకారం-కోటపోలిక. కొన్నిసమయాల్లో అందరికీ నగర ప్రవేశార్హత ఉండేదికాదు. పూర్వం టౌన్‌ప్లానింగ్‌లో చతుర్వర్ణాల కూ నాల్లు దిక్కులా వేర్వేరు పేటలుండెను.

గంటు - గరిటె

పెనుగొండలో గొలుసుకు కట్టిన జేగంటు, ఏదోగుడికి చెందిన హారతిఇచ్చే గరిటు లభించాయట.

బ్రాహ్మణపు వర్ణవ్యవస్థ జాతి విభజనఅనిపించునేగాని శ్రమ (జీవనాధార వృత్తి) విభజన అనిపించదు వైదికార్య సంబంధమున్న ఈజిప్ట్‌లోగూడా పూర్వం పోలిన విభజన ఉండెను. ఈజిప్టు, హిబ్రూ, గ్రీసు తదితర పురాతన జనుల్లో 3 నుండి 7 వర్గాలుండెను. చతుర్వర్గ విభజనలో శాబిన్ - రోమన్ సఖ్యత సాధించిన రోమన్ చరిత్ర ఉన్నది. బ్రాహ్మణులు నాటి దేశీ విదేశీ, మిశ్రమ జాతుల మధ్య సామరస్య సహజీవనాలకై వర్ణవ్యవస్థ నేర్పరిచారో, నాటికున్న దేశీ గణవ్యవస్థ వినాశనాని కేర్పార్చారోగాని గణవ్యవస్థలో వారు వర్ణవ్యవస్థలో జేరారు. అందుకు శుద్ధి, సంస్కారం, ప్రాయశ్చిత్తాలపేరిట బ్రాహ్మణులు సంపాదనపెంచు

కున్నారు. గణవ్యవస్థను జీర్ణంచేసుకొన్న వర్ణవ్యవస్థలో బ్రాహ్మణుడు మకుటంలేని మహారాజైనాడు. ఇందుకు మతం, దేవుడు, తోడు. హిబ్రూల వలె బ్రాహ్మణులు తామేర్పర్చిన సాంఘిక ధర్మ సాంకర్యం లేకుండా శతథా యత్నించినా ఆచరణలో మార్పులు, చేర్పులు అనివార్యమైనవి. నాటి బ్రహ్మ, క్షత్రియ, వైశ్యులేనాడో అంతరించారని పరిశోధకాభిప్రాయము.

పాతపడికట్టు ప్రమాణాలు ఇంగువకట్టిన గుడ్డలా మిగిలాయి. పాతపడికట్టులో మూడు, నాల్గు వర్గాలు ధనవంతులు, సంపదోత్పాదకుల, మొదటి రెండు వర్ణాలువారి దోపిడీకి గురైనారు. మొదటి రెండు వర్ణాల మధ్య వైషమ్యాలు వచ్చాయి. వర్ణవ్యవస్థలో సాంఘిక గౌరవం లేనివారూ, బ్రాహ్మణులేర్పర్చిన తంతుతథాంగాల్లో నమ్మకంలేనివారూ, బ్రాహ్మణ్యాన్ని సవాలుచేసిన బౌద్ధంలో జేరిపోయారు.

బ్రాహ్మణుల వర్ణవ్యవస్థ రానురాను వృత్తిపరంగా మారుటలో వృత్తి(గిల్డ్) సంఘాలుగా పరిణమించెను. బౌద్ధ సామాజిక వర్గీకరణలో ఖత్తియ (క్షత్రియ) మొదటిస్థానంలో వచ్చినా వెస్సా(వైశ్య) త్రైవర్ణికుడుగానే ఉన్నాడు, కాని బౌద్ధుల మూడోవర్గంలో ఉన్నది అందరూ వైశ్యులుగాక ఇతర వర్ణాల వారుండుటలో వెస్సా పర్యాయపదంగా ఉన్నది.

వీరు, వారనకుండా ఏర్పడిన వృత్తిసంఘాల్లో పణ్యాంగనలు, చోరులు, నావికులు, అంత్యజులు అందరూ ఉన్నారు. ఈ సంఘటిత సంఘాల్లో ముఖ్యం వర్తక సంఘాలు. శ్రేణి, నిగమ, సమయ, ధర్మ, నగర తదితర పేరిటివి. వార్వారుచేసిన వర్తక దినుసులబట్టిగూడా వర్గీకరణ జరిగెను. బ్రాహ్మణుల ధర్మసూత్రాలుకూడా ఆపద్ధర్మంగా బ్రహ్మ, క్షత్రియులు వైశ్యవృత్తి నవలంబింపవచ్చునన్నవి. పణ, వణి, వాణి, బలిజ, వణిజ, బనజిగ, వైశ్య, వ్యాపారక, గౌడ, గవర, కవరై, బేహారి (బేరిజనులు) కిరాటు, మహాజన వగైరా వర్తకుని పర్యాయపదాలు.

బౌద్ధం-వాణిజకసమా-బ్రాహ్మణులు తేనె, పండ్లు, పలుదోముపుల్లలు కూడ అమ్మినట్లున్నదట. సమా అంబట్ట వెస్సహి-బ్రాహ్మణుల్లో వైశ్య అంబష్టుల్లోవలె కన్యాశుల్కం ఉండేదట. సమాగోపని స్తాదేహి-బ్రాహ్మణులు ఖడ్గ పరశుధారులై వర్తక బిడారులకు రక్షణ నాయకత్వం వహించి నట్లున్నదట జాతకకథల్లో వెస్సాలు వైశ్యులనే నిర్ధారణ లేదట. వెస్సాలు గహపతులు. గహపతులు భూస్వాములు, వర్తకులు, సాంఘికంగా మూడోవర్గంవారు. వీరు కాయకష్టం చేయడమేకాదు కూరగాయలు వర్తకం కూడ చేసినట్లున్నదట. నాటి రాజసభలో బ్రాహ్మలణుకున్న స్థానం గహపతులకున్నదట. గహపతుల్లో బ్రహ్మ, క్షత్రియ, వైశ్య వర్ణాలవారున్నారట. వీరు వర్తకులు, పారిశ్రామికులు చేతిపనులువారు, సంపదోత్పాదకులైన ఇతరులు. వైశ్యుడు బౌద్ధంలో జేరి వ్యవసాయం మానెను. గహపతి బలిజవారివలె ఇతరరంగాల్లో వ్యాపకాలున్నవాడు.

బహుస్రరాతనులైన పణులు ధనవంతులు. వీరిలో ఫినీషియన్ సంబంధ జూచినట్లే పరిశోధకులు వైశ్య సంబంధంలో బెస్సరేబియా జూచారు వర్ణవ్యవస్థలో వైశ్యులు ధనవంతులు. జాతక కథల్లో ఇభ (ఇభ్య)లు భాగ్యభోగాల నోలలాడిన గహపతులు, సాంఘికంగా మంచి హోదాలో ఉన్నవారు. గహపతి ప్రముఖుడే సెట్టి, వైశ్య. బలిజవారిలో సెట్టి ఎడుక బౌద్ధంనుండి వచ్చినదన్నారు చిలుకూరివారు.

కుంభీ(కుణభి) కుడి, కూటు, కుటుంబిక కృషీవలుడు భూస్వామి ఐనాడు. వృత్తి అనువంశికమైనది. సంపద పసూత్పత్తి చేసువారి సంఘాలు కులశ్రేణిమాను గతమయ్యేను. బ్రాహ్మణుల ననుకరించుటలో వృత్తి వర్గం ఒకటైనా ఏర్పడిన నియమాలబట్టి కులములుగా మారుటతో కంచుపొత్తూ మంచంపొత్తూ నిషేధించుకొని వేర్పడినారు. బౌద్ధంలో సుద్ద (శూద్ర)లున్నారు. కాని సేవకవర్గంగా వ్యవహరించినది భతకా (భృత్య)లు భతకావర్గంలోగూడ ఇతరవర్ణాలవారూ, గహపతులూ ఉన్నారట.

కులపరమైన నాటి సంఘంలో మత, నైతిక, ధర్మ, కులాచార ఏర్పాటనలో ఏర్పడినవర్గాలు అష్టాదశపణములు లేక అష్టాదశవర్ణాలు. పేరుకు 18 ఐనా $18 \times 6 = 108$ శాఖలు. ఆ శాఖలనే కొందరు వార్వారి క్షేత్రాలు అనుకున్నారు. అంత్యజులకు మాత్రం అష్టపణములు. ఇబన్ బతూతా (క్రీ.శ. 10వ శతాబ్దం) నాడు బైసురా (వైశ్య)లో వస్తున్నలు తయారుచేసి అమ్మేవర్తకులున్నారు. అల్బెరూనీ [క్రీ.శ. 11వ శతాబ్దం] నాటి వర్గాలు 16. నాడు వైశ్యులకు మద్యమాంసములు నిషిద్ధంగావు. బ్రాహ్మణులు గండా మృగ మాంసం మాత్రం తినేవారట.

దాక్షిణాత్య భాషలు, రాజ్యాలకు వర్తించిన వర్తక సంఘాల్లో సుప్రసిద్ధం ఐహోళె సమాఖ్య (ఆర్యవొళ్ళ, ఆర్యావళి, అయ్యావళి, అయ్యపోలు ఇయహోలు, ఇసిలా, హయామనీపుర) – పంచశత వీరజానన – ఈ సమాఖ్యలో 500 పట్టస్వాములు (స్థానిక, ప్రాంతీయ) సభ్యులు. వారిలో బలిజవారు ప్రబలురు. నాటి సంఘాధ్యక్షులు రాజుల కోశాధికారులు, అంతరంగికులు, ప్రతినిధులు, ప్రాంతీయాధికారులు, వండలేశ్వరులు. ఆసంఘాలకు ప్రత్యేక సౌకర్యాలు, స్వంత మిలిటరీ, మింట్ జెండా, ముద్రిక, తదితర లాంఛనాలుండేవి.

ఆదిలో విశ్ శబ్దసంభవ వైశ్యులు విషయాధీశ్వరులూ, స్థానిక పరిపాలకులే – కంపనేశులూ అదేపనిచేసారు. విశ్ - ర్ధంలో కృషీవలుడు, దేశద్రిమ్మరిగాక స్థిరపడిన వాడనే అర్థమున్నది.

వృత్తిసంఘాలు కులసంఘాలుగా మారినా వార్వారి ధర్మాల సక్రమ నిర్వహణకు గౌరవాధికారుల నియమించుటలో రాజులు వృత్తిసంఘాలు వర్తక సంఘాలవారికే ప్రాముఖ్యత ఇచ్చారు. పూర్వం ఆయా వృత్తి కులసంఘాల పెద్దలు, పెత్తందార్ల వారసుల్లో – పదవులూ అధికారాలూ పోయినా గురువులు, దేశాయిలు, కులపతులు నశించినా మిగిలినవి – జ్యేష్ట, జెత్తక, సెట్టి శ్రేష్టి, పెద్ది సెట్టి, పృథ్వీశ్రేష్టి, దేసాయి, దేసాయి

సెట్టి, పురసెట్టి, నగరంవారు, ధనపాల, ధనకుల, కులరాజు, వైశ్యరాజు, సేనాపతి వగైరా పేర్లు.

వర్తకులకు, బిడారుకు, వారి దినుసులకు రక్షణసైన్యాల ముమ్మరిదండు. ఐహోలి జెండా సమయప్రభ నారింజరంగు. రెడ్డిరాజులనాటి బసవశంక రాంక లోహముద్రిక ఐహోలు వజ్రుభైసు(సు)గ నుండి వచ్చినది ఐహోలు సమాఖ్యా సంబంధంగా బసవశంకర బిరుదు బలిజ వారిది మాత్రమే అంటారు హయామని పురవరాధీశ్వరులు. వీరు మహానాటి వారసునెదరు. మహానాడు - నకరం వ్యవహారార్థం ఒకటే. ఐతే మహా నాటివారిలో బలిజేతరకులస్తులూ ఉన్నారంటే అష్టాదశపణములసంబంధం కావచ్చును. అష్టాదశవర్తలవారి ఆచారవ్యవహారాలపై అధికారి దేసాయి పదవి బలిజేతర కులస్తులకూ ఉన్నది. గోల్కొండ గాథల్లో నిధులు జూచిన గొల్ల కొండయ్యకు నవాబు ఇచ్చినది బసవశంకరబిరుదు. కొండయ్యను వివిధయాదవశాఖల ధర్మాధికారిని చేయుట, కులపతి. దేసాయి దేశాహిగా ప్రవర్తించినా అతనితీర్పుకు తిరుగు లేదు దేశాయి కులపతి, కులపెద్దగా దిగజారెను పారుపత్యం దారుడైనాడు. దేవా దాయ శాఖోద్యోగి ఇతడే. ఇతని సభలో ముందుండేది, పర్యటన్లో అతనిముందు చలువాది భుజాన పెట్టుక వెళ్ళినదీ బసవశంకర బిరుదు (ఫోటో) అధికార చిహ్నము. అష్టాదశపణ వర్తలున్నా వీటి సంఖ్య ఎక్కువే-ఐతే 18 వృత్తి పరకులములవారికొక అష్టాదశపణము. ఆయా దేశాయి కులపతుల అధికారచిహ్నం బసవశంకరబిరుదు పెనుగొండలో లభించిన గంటు-గరిటు-గరిటెకుడకపై అతని యజ్ఞాల పాటించాల్సిన 18 కులములవారి వృత్తి చిహ్నములుండును. అష్టాదశలో 18 తావుల వారిపై అధికారమూ సూచితము.

బసవశంకర - వజ్రభైమగను మరచిపోయినా ఆర్యవైశ్య సంఘాలు ఐహోలు సమయప్రభ రంగు జెండాలనేవాడుచున్నారు. పెనుగొండలో బసవశంకర బిరుదు లభించినందున అది వర్తక(వైశ్య)సంఘాధ్యక్షుని

తావు. శ్రేష్టిఎవరో తెలియదు. కాని పురాణములో కుసుమశ్రేష్టి 18 పుగముల లేక కోటుల రాజు, అతని రాజధాని పెనుగొండ కోమటి వారు ఈ అష్టాదశ పణములను మరచి యుందురు.

పెనుగొండ పురవరాధీశ్వరులు

అవచి తిప్పసెట్టి అంత భారీవ్యాపారం, విదేశీవర్తకంచేయకపోయినా అతనికి శతాబ్దాల పూర్వం అంతటి ప్రశస్తిఉన్నవైశ్య ప్రముఖులు పెనుగొండ పురవరాధీశ్వరులు. వీరిశాసనాలు వారి అష్టాదశ నగర-దుర్గముల వలెనే వేగినాడు (ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు)కు పరిమితము. క్రీ. శ. 1124 నుండీ ఉన్నవి. నాదెళ్ల, ఘంటసాల (కంటకశైల), పట్టిసం, చెన్నుపల్లి, ప్రత్తిపాడు, యనమదల, బెజవాడ, మందడం, బాపట్ల, గుంటూరు, కొండవీడు, ఉండవల్లి శాసనాలు. వీటిబట్టి వారు ప్రతిష్టించిన, గుడికట్టించిన, అర్చించిన దైవాలు విశ్వేశ్వర, పలదీశ్వర, వీరభద్ర, సోమేశ్వర, గండేశ్వర, మల్లేశ్వర, మైలార, భాస్కర, భావనారాయణులు.

మైలారదేవ చదివి తురగా కృష్ణమూర్తిగారు పెనుగొండ పురావరాధీశ్వరులు మైలారు నర్చించిన శాసనస్థ విషయాలు పంపినారు. వీటిలోకూడ పెనుగొండ పురాణము. వాసవీకన్యకా తదితర ప్రసక్తి లేదు. 'నగరేశ్వర దివ్యశ్రీ పాద పద్మారాధకులు' వీరు మూలస్థానము మైలారదేవరకు రంగమధ్యము కంభము సేఇంచ్చి అఖండదీపము' లుంచారు. గుంటూరు అగస్త్యేశ్వర, యనమదల రామేశ్వరాలయశాసనాలు క్రీ శ. 1382 ని. కొండవీడు మసీదు కట్టుబడి లోపడిన దేవాలయస్థంభాలపై శాసనాలు మూడు క్రీ.శ. 1415 వి ఒకటి క్రీ.శ. 1410 ది.

ధర్మపరాయణులు, బుధజనాశీర్వాదములు సర్వజనార్థకులైనవంతుగు పెనుగుండ పురవరాధీశ్వరులు ఆద్యంత్య చరిత్ర పరిశోధనీయము. పెను

గొండ పురవరాధీశ్వరులు వెలనాటి చోడులనాడు ప్రసిద్ధులు ఇమ్మడి గోంక (గోకర్ణ) అనే కులో త్తుంగచోడశోంకరాజు (క్రీ. శ 1137-72) మన్ననలనందినది చండభీమ పోతియసెట్టి (ఎడవల్లిశాసనం క్రీ.శ.1157) చిలుకూరి వీరభద్రరావుగారు పేర్కొన్న దక్షారామ శాసనపు (క్రీ. శ. 1148) పోతియసెట్టి పోతియసెట్టి భండనభీమ బిరుదాంకితుడు కాబట్టి పెనుగొండ పురవరాధీశ్వరులు యోధులు, లేరిక మమ్మదండుగలవారు. లేక గోకరాజు మిలిటరీ సంబంధమున్నవారు.

సెట్టి, పట్నస్వాములు పురపాలకులేగాక రెవెన్యూఆఫీసర్స్ భూ స్వాములు అనే విషయంకూడ నాటి విషయం సూచిస్తుంది. ఇమ్మడి గోకరాజునాటి అప్పయసెట్టి పుత్రుల పేరు రెడ్డిమాంకిరెడ్డి. పెనుగొండ పురవరాధీశ్వరుల పట్టపుపేరు శాసనాల్లో సెట్టి వారి స్త్రీలపేరుతోసాని యుండుట సాంఘికంగా గౌరవస్థానమునే సూచించును.

ఇతరభాషలు, ప్రాంతాలుశాఖలు ప్రమేయం లేకుండా వేగినాడున ప్రత్యేకంగా, ప్రప్రథమంగా వైశ్య (సమయ) వృత్తినంఘస్థాపకులు పెనుగొండ పురవరాధీశ్వరులేమో! పెనుగొండ పురవరాధీశ్వరుల పిమ్మటిగౌరవ ప్రతిపత్తులు తెలియవు. కపిలేశ్వర గజపతి [క్రీ. శ. 15వ శతాబ్దం] తర్వాత కోటిలింగం ప్రశస్తి పిమ్మట భాస్కరాచార్యుని నాటికట్టడి.

పెనుగొండ పురవరాధీశ్వరులు వేంగినాడు పృథ్వీశ్రేష్టులు ఆ రాజ్యమందంతటా వర్తకం కొనసాగించిన వారే పెద్దిసెట్లు.వారికేంద్రం పెనుగొండ వేంగినాడు దైనందున పెనుగొండ వైశ్యులూ, వేగినాడు వైశ్యులూ ఒకరే. నాల్గు శతాబ్దాలు వేంగీరాజ్యమున వాణిజ్య సౌకర్యాల మానాపలీ గల పృథ్వీశ్రేష్టులు.

పెనుగొండ శాసనాలు

బహుశా మన్యం కనకయ్యనాండు ఆతికించిన శాసన శిథిలఫలకాలు నగ

రేశ్వరాలయ ప్రాకారంపై ఉన్నవి. (1) లోక కల్యాణార్థం నన్డురాజు కొమ్మారు బసవరాజు దేశపాండ్య సరకారు యెజూరు.... (2) కూన (కోన) భూపతి శాసనంలో వైశ్యులు, వారిదేవుడు మూలస్తాన నగరేశ్వరుడు (3) సర్వలోకాశ్రయ విష్ణువర్ధన ప్ర.వి.రా. 9 తులాబహుళ పంచమీ మంగళవారంనాడు మూలాస్తానేశ్వరునకు ఆఖండ దీపమర్పించినది మాచన దండనాయకుని తమ్ముడు....

థర్స్టన్ పేర్కొన్న కోటిలింగం శాసనం - పెనుగొండ వారి 18 పట్నాలలో ఒకటి. గజపతి అనే రాజు తగులబెట్టెను. కోటిలింగం నగరేశ్వర ప్రీత్యర్థం నూతులు, చెర్వులు, ఉద్యానవనాలేర్పర్చెను. ఉత్సవాల నిమిత్తం ఏర్పాటైన గ్రామాలు ముమ్మడి, నినగపూడి, వారణాసి, కల్కలేరు, మఠంపూడి - పెనుగొండ పురాంతర్భాగములు.

పెనుగొండ దగ్గంచేసిన కోటిలింగం శాసనస్థ గజపతి కపిలేశ్వర గజపతి (క్రీ. శ. 1435-67) అనిపించును. కపిలేర్వరుని పెనుగొండ శాసనంలో (క్రీ. శ. 1448) 'పెన్గొండాఖ్యపురోత్తమం గజపతి క్షోణీశ సందీపితమ్' శాసనాల పూర్తిపాఠాల నెరిగినవారూ, మెకెంజీ కలక్షన్స్ చదివినవారూ గ్రాయగలరు.

భాస్కరాచార్య

పెనుగొండ పురవరాధీశ్వరుల పిమ్మట పెనుగొండ వైశ్యుల కులగురువు భాస్కరాచార్యుడు, బ్రాహ్మణుడు. భాస్కరాచార్యుడు క్రీ. శ. 16-19 శతాబ్దాల మధ్యకాలపువాడనే అభిప్రాయమున్నది. థర్స్టన్ గ్రాసిన ధాన్ని బట్టి అంతకుముందుపేరు ఏదైనా పెనుగొండ కోమటి వారి గురువైన వాగందరూ భాస్కరాచార్యులే. ఆది భాస్కరాచార్యుడు పెనుగొండ వాసి క్రీ. శ. 16వ శతాబ్దపూర్యుడు, సంస్కృత 'కన్యకాపురాణము' ఆంధ్రీకరించెననెను. పెనుగొండ వైశ్యుల ధర్మసూత్రకారుడు. కట్టడిచేసి

వారందరినీ 102 గోత్రములవారి జేసెను. నగరేశ్వరార్బకుడు కొత్త అప్పయ్యవద్దనుండిన తామ్రశాసన పాఠము మెకంజీ కలక్షన్స్‌లో ఉన్న దనెను. అందులోనున్నది 102 గోత్రాలవారూ భాస్కరాచార్యుని కేర్పాటు చేసిన ఇలువర్తన ఏటా పావలా, పెండ్లికి అర్ధరూపాయ. ఇతర ప్రాంతా లలో (హాస్పేట వగైరా)నున్న భాస్కరాచార్యులందరూ ప్రాంతీయ కోమటివారి కుటుంబాలనుండి వసూలు బేసుకొనుట, సత్కారాలు పొందుట ఉండెను.

"కన్యకాపురాణ" సంస్కృత మాతృక ఏనాటిదో ఎరిగినవారూ, భాస్కరాచార్యుని పురాణంలో నున్న ఆత్మాహుతీ వగైరా మాతృకలో ఉన్నదీ లేనిదీ వ్యాఖ్యగలరు. "స్కాంధ, మార్కండేయ పురాణము" లలోనున్న విష్ణువర్ధన, రాజరాజనరేంద్రులు వేంగేశ్వరులూ, చాళుక్యులూ కారనే పరిశోధకాభిప్రాయమున్నదట. "స్కాంధ పురాణము" పిమ్మటి కాల మున చేర్చిన చేర్పులకుగాని శాసనాలలో వాసవీ కన్యకాపురాణగాథ, పేర్లు, సంఘటనలున్నట్లు తెలియరాలేదు. గజపతి దహనకాండ బట్టి కోటిలింగం గజపతి పిమ్మట కాలపువాడు. గజపతి పెనుగొండ పురవరా ధీశ్వర విచ్చేదకుడేమో ! కోటిలింగం తర్వాత కాలమున పెనుగొండ వాణి గౌరవ ప్రతిపత్తుల పునరుద్ధరణ భాస్కరాచార్యునినాడు జరిగెనని పించును.

వివిధ భాషా, ప్రాంత, జాతి, శాఖల వర్తకులు తదితరుల వైషమ్య గాథలు పోషదేవరాయల కాలమున ఎక్కువగ నుండెను. కోలాచలం మల్లినాథసూరి విరచిత "వైశ్యవంశ సుధాకరము" చదివినవారు వ్రాయగలరు. ఇమ్మడి దేవరాయలు, గజబెంటకార బిరుదాంకితుడు రాజుల్లో, వీరులలో ప్రసిద్ధుడు. నాటి వర్తకుల వివాదలో రాజు మల్లినాథసూరిచే చేయించిన పరిష్కారం - దేశీ, (విదేశీ) విజాతీ ఇతర రాష్ట్రీలు) వర్తకులందరూ వైశ్య శబ్దవాచ్యులనే తీర్పు.

తూర్పుగోదావరి జిల్లాలో కోమటివారికీ దేవాంగులవారికీ వచ్చినవివాద సందర్భంగా తన తాతగారు చేసిన నిర్ణయం కోమటివారు గోదెలకు పుట్టారన్నారని ఒక వైశ్యుడు ప్రభుత్వోద్యోగి చెప్పెను. ఈయన తాత వ్రాసినదన్న లిఖిత గ్రంథం మద్రాసు ప్రాచ్యలిఖితగ్రంథ భాండారమున లేదు. ఈయన వద్దనూలేదు. కృష్ణవర్ధులనే భావంలోనో, కోపమునలో, మాహిష్య, శద్ధ వక్రభాష్యముగనో ఆ నిర్ణయంచేసి యుండును.

పెనుగొండ పురవరాధీశ్వరుల ప్రశస్తి చాలవరకు మరచిపోయిన కాలమున, మరొకసారి కోమటివారికి సాంఘిక గౌరవం కల్గించినది భాస్కరాచార్యుడనిపించును. కాని కొందరు కులస్తులు ఇతడు తన బ్రాహ్మణాధిక్యత నిలుపుకొనుటకు తమ దేవత గర్భగుడిలో తమకు ప్రవేశార్హత లేకుండ జేసెనని కోపించుట తగదు. బ్రాహ్మణ వర్ణవ్యవస్థలో వైశ్యుని సాంఘిక గౌరవలోపము, తర్వాతి విషయాలు చదివిన మరింత కుగ్గిద్దులగుదురేమో !

కోమటి

కోమటి శబ్దము కీ. శ. 11వ శతాబ్ద పూర్వమున లేదు. డా. హుల్ట్ ప్రకటించిన లేకి శాసనమున (కీ. శ. 1086) కోమటివారు పేర్కొనబడుట, ఆ శాసనమున ఉన్నది. తెలికి (తైలిక) వర్తక కుటుంబాని చ్చిన సౌకర్యములు. శాసన పూర్తిపాఠమెరిగినవారు వ్రాయదగినది. తైలిక వృత్తిసంఘం బలిజవారి, తంతుకారుల సంఘమంత ప్రసిద్ధమూ, పెద్దది. నూనె కోమటి వారున్నారు. కోమటివారు ఒకప్పుడు తైలిక శ్రేణివారనే సందేహం లేకపోలేదు. కోమటివారి గోత్రసంఖ్య (714) పెద్దదని గర్వించగా శపింపబడినారనిరి కులస్తులు కొందరి నమ్మకము. ఈ సంఖ్య, పెనుగొండవారి 102 సంఖ్య తైలిక, తంతుకార తదితరులతో పోల్చిన చాలా తక్కువ సంఖ్య.

కోమటి శబ్దవ్యుత్పత్తి చర్చ ఎవరూ సంతృప్తికరం చేయలేదు. వర్తక పర్యాయపదమనిపించదు. కులస్తులు కొందరు చెప్పేవి- బర్మా, అస్సాం ఏరకోయా పర్వతప్రాంతాలు, కూచ్‌బిహార్ ఒకప్పుడు కోమటి, కూచ్‌బిహార్ రాజు దేవుడు కోమటేశ్వర వగైరా- ఆ ప్రాంతాలవారి రూపురేఖలు, ఆచార వ్యవహారాలు కోమటివారిలో లేవు. మేనమామ పోలిక శబ్దసామ్యాలు చేరువనూ ఉన్నాయి. పశ్చిమ గోదావరిలో పిప్పర స్థలవాచకము మధ్యప్రదేశ్‌లో పిప్పర, కామటిస్థల వాచకము. అచటి దేవుడు కామటేశ్వరుడు. కులస్తులు కొందరు పర్వత ప్రాంతీయులన్నట్లుగనే చిలుకూరివారూ (కోమండు) ఆలోచించారు. కొందరి నమ్మకమున కోమటి శబ్దోత్పత్తి జైన గోమటేశ్వర సంబంధము. కర్ణాటక జినాలయార్చకులను జైనవైశ్య, జైనకోమటి వారనుచున్నారు కొని, అమ్మెడి వర్తకులందరూ వైశ్యులు. వస్తూత్పత్తిచేయనివారు, ఒక్క కోమటివారేగాదు. జైన, బౌద్ధముల గోమ నామ సంబంధమా ? కుమతులు, గోమతులు, జిత్తులమారి గోమాయు గుణాలవారు అందరిలో నుందురు. కోమటివారి ప్రత్యేకతగాదు. కులకథలో ఆవుపొదుగు, గోకర్ణం, గోలోకమునుండి వచ్చారు. గోపాలక- పోషకత్వము సూచిలచునా ? గోకర్ణ శబ్దార్థములు శైవం, ఆటనికరాజ్యం. కొండకోనలు గిరిజనులలో సవర (శబర) వారు ఆవుతోక నుండి పుట్టినాగట. నరుని ఆది జీవనాధారాలలో పశుపాలన ఒకటి. పూర్వ వైశ్యులు గోపాలురు. వైశ్యుడు బౌద్ధుడై వ్యవసాయం వదలివేసెను. కోమటివారి ఇంటిపేర్లలో స్మృతి చిహ్నాలు- కురి (సెట్టి), పెండె వగైరా. గోపాలురు భూపాలురైన చరిత్ర విశ్వవ్యాప్తము. జాతి, భాష, ప్రాదేశికత వగైరా వేర్వేరైనను, హిందూ వర్తకులందరూ వైశ్యులు. బలిజవారొకప్పుడు వైశ్యవాచ్యులు. బలిజవారు కోమటివారమనరు. కోమటివారు బలిజవారిమనరు, వైశ్యులన తామేయనెదరు.

పెటీకాటుము, సాతువాండ్రు, సార్థవాహులు- పశువులపై దినుసులు మోయించి (టాక్సోర్టు) వికియించే సంచార వర్తకులు, గంత వర్తకులు, వర్తక బిడారు. పశుపాలక- పోషకులు గోవైశ్యులు సార్థ వాహులు గోమిన, గోమిన వైశ్యులు. ఇతగ వర్తకులకన్న గోమినులకు ధైర్యసాహసములెక్కువ. వీరు మెట్ట పర్వత ప్రాంతీయ వర్తకులు. కోమటివారి పూర్వులు గోమినులై యుండురా ?

బహు పురాతన కాలమునుండీ సంపదయన పశుధనము. గోధనాపహరణ పరితాప శౌర్యాలు "మహాభారతము" నుండీ ఉన్నది. పశువులపహరింప బడకుండా, పారిపోకుండా, వన్యమృగాల పాలబడకుండా రక్షణకోట వంటి ఏర్పాటు. ఆ కోటయే గోమతి లేక గోమటి, కోమటి శబ్దమాత్మక గోమటియా ?

కులపురాణము

గౌర (1. వైశ్య; 2. ఎనిమిదేండ్ల బాలిక; 3. గౌరి, పార్వతి, 4. సంపద 5. కోమటివారి పెండ్లిండ్లలో గౌరబాలిక) బాలికను విజయాంక పుత్రుడు, రాజరాజునరేందుని తండ్రి, రాజమహేంద్రివరరాజు, విష్ణు వర్ధనుడు పెండ్లాడగోరెను. కోరినవాడు రాజు, తమకు మేనరికము ముఖ్యము. కులస్తులు కొందరు రాజును, కొందరు కులాచారమును, సమర్థించగా కొందరు తటస్తులు. కులాచారము వదలలేక, రాజును కాదనలేక, వేరుగతిలేక, కులాచార రక్షణకే యన్నట్లు 714 గోత్రాల వారిలో 102 గోత్రాలవారి అగ్నిప్రవేశము. మిగిలిన ఆ 12 గోత్రాల వారు కులభ్రష్టులు. అగ్నిజొచ్చినవారి వారసులు వేగినవారు, గౌర (వ) కోమటివారు. వాసవి శాపములు- పెండ్లికి వచ్చురాజు తల నూరు లేక వేయి ముక్కలై మరణము, కులములో ఇక సుందరాంగులు జన్మించ రాదు, చేసిన కట్టడి- కరణములను ఇంటిలోనికి రానీయరాదు.

బిషప్ లైట్‌హేడ్ సేకరణ థర్‌స్టన్ పేర్కొనెను. ఈ కులకథలో వాస విని కోరిన మ్లేచ్ఛులు, తిరస్కరింపబడి దండెత్తిరాగా వారిని పెనుగొండ వైశ్యులు ఓడించి, తరిమివేసారు. మ్లేచ్ఛులచే కోరబడిన వాసవిని కుల స్తులు శుద్ధికాగోరారు. ఆమె నిజరూపు (పార్వతి) జూపి అగ్నిజొచ్చెను.

విష్ణువర్ధనుడు

రాజరాజనరేందుర్ని తండ్రి యనబడినందున ఈ విష్ణువర్ధనుడు విమలా దిత్యుడు దక్షిణనాయకుడు విజయాదిత్యుడు చరమకాలము రాజ్యభ్రష్టుడై గడపెను. రాజైనా, మ్లేచ్ఛులైనా, మరెవరైనా 7, 8 ఏండ్ల బాలికను పెండ్లాడగోరుట విశ్వసనీయంగాదు. రాజు కోరిన కన్యనీయనివాతుండరు రజస్వలాతూర్వ బాల్య వివాహాలు నాడు ఉండెనా ? బ్రాహ్మణుల్లో బాలిక పెండ్లీడు 12 ఏండ్లు దాటురాదు.

కులభ్రష్టులు

వైదికార్యులనాటి నుండీ శత్రువులనూ, తమ ధర్మము పాటించని వారినీ, ఇతర మతాలవారినీ భ్రష్టులన్నారు. పురాణపు కుల భ్రష్టులు 612 గోత్రాలవారు. ఇతర మత, శాఖ, భాష, ప్రాంతాలవారు, మాంసా హారులు భ్రష్టులనబడినవారిలో ఉండిఉందురు. పెనుగొండ, వేంగికి సంబంధము లేని వారూ, భాస్కరాచార్యుని అచార్యత్వము లేని వారూ అయ్యుందురు. ఈ వేర్పాటు వెనుక చరిత్ర తెలికి సమయమునుంటి గాని, బలిజగణమునుండిగాని, విడిపోయిన వేంగి వైశ్యధర్మాసనాగాథ యేమో ? పరిశోధనీయము.

సుందరాంగులు

రాజు నాకర్షించిన సౌందర్యం- సుందరాంగు లీకులమున జన్మించ రాదనే శాపము- కోమటి కాంతలు నాడచటి స్త్రీలకు భిన్నులా ?

పర్వత ప్రాంతీయతా రూపురేఖలా? వ్యక్తి శరీర సౌందర్యకోప కారణాలు అనేకము- వారావారి ఆలోచనలు, ఆహారవిహారలోపాలు, అలవాట్లు, ప్రాంతీయ బేధము (శీతోష్ణస్థితి), వంశపారంపర్యత, శరీరాంతర్గత గ్రంధిస్రావాల లోపము వగైరా. ఒక్కస్త్రీలేగాదు పురుషులలో గూడ ఇతర కులస్తులతో పోల్చిన కొట్టవచ్చినట్టు కాన్పించేలక్షణాలు- సాధారణంగా పొట్టివారు, కృష్ణ, శ్యామల దేహాలవారు, కొందరిలో ముక్కు, కళ్ళు, పళ్ళుతీరు వేరు. మానవజాతి శాస్త్రజ్ఞులు వివరించడగిన సంగతి. క్రీ. శ. 1125-1425 మధ్యకాలపు వెళ్మలు ఆర్యులూ, యక్ష్మలుగారు, దస్యులన్న చిలుకూరివారి అభిప్రాయాన్ని చర్చించగలవారు వ్రాయగలరు.

మరో శాపము

కులపురాణ విష్ణువర్ధనుడు విమలాదిత్యుడనిపించడు. "స్కాంధ పురాణ మార్కండేయపురాణము"ల్లో నున్న విష్ణువర్ధనుడూ, రాజరాజనరేంద్రుడు వేంగీ చాళుక్యులుగారని పరిశోధకాభిప్రాయము. భాస్కరాచార్యుని పురాణగాథనాటికీ వేంగీచాళుక్య చారిత్రిక వ్యక్తులు కనీసం 500 ఏండ్ల పూర్వులు. పురాణంలో వ్యక్తుల పేర్లు పోలినవి, అప్పటి, అంతకముందు పెనుగొండవారిలో ఉన్నవా?

విష్ణువర్ధనుడైనా, మరెవరైనా ఏనుగుపైనుండీ ఎత్తునండి పడినతల నూరు వేయిముక్కలవదు. జనులు సాధారణంగా చాలా అనే భావంలో శత, సహస్ర సంఖ్య వాడెదరు. గోత్ర సంఖ్యలో 102 లో ఒకరు లేనందున 101 అనెదరు. నూరు అంకెలలో చివర సున్న అమంగళకరమనే నమ్మకంలో 101 : 116 కాగా 'శతమాన' అంటునే లెక్క 101. ఈ సంఖ్యకు జైనమున ఏదో ప్రత్యేకత ఉన్నదట.

ఆత్మాహుతి పోలికలు

కులస్తులలో విద్యాధికులు కొందరు పెండ్లాడగోరిన సందర్భము వదలి

అగ్నిప్రవేశము చారిత్రాత్మకము అనే ధోరణిలో కి.శ. 1022 నాటిదనిరి. అది రాజరాజనరేందుని ఏట్టాభిషేక సంవత్సరము. ప్రజలు ఆ సంవత్సరం పండుగ జేయుట సాధారణము.

బ్రాహ్మణులు పాలూ, నీరూ చల్లిన నేటి నమ్మకము, శుద్ధి. గతకాలపు నిజాయితీ నిరూపణ సలసలకాగే చమురులో చేతులుంచుట, కణకణలాడే నిప్పులు పట్టుటవగైరా. "రామాయణము" నాటినుండీ ఉన్నదే అగ్నిపరీవేశాచార శుద్ధి. బ్రాహ్మణ, క్షత్రియేతరులలో వృద్ధాస్యమున అగ్ని, జలపరీవేశం చేసి తనువులు చాలించే ఆచారం- మంచిజన్మ ఉత్తమ జన్మ, సద్గతి అనే నమ్మకాలు. పురాణమున అగ్నిజొచ్చినది వాసవీ, 102 వృద్ధదంపతులు. వారసులు గౌర(వ)కోమటివారు.

చోళులలాడు తమిళనాడు శైవగాథలనేకం ఇటు వ్యాపించెనందురు. ఒక పురాతన గాథ- కన్నగి (కన్యక), భర్త కోవలన్ (గోపాల) వైశ్య దంపతులు. కన్నగి శపించగా పాండ్యరాజధానీ, రాజు వినాశనము. కన్నగి దేవత, దుర్గ కాళీ అవతారము. పరిశోధక దృష్టికీ కథలో చరిత్రీ పాండ్యుల కాళీపూజా నిషేధము.

గౌరీపుత్రులమనే నెల్లూరు తెలుగు బలిజవారికి గోనుగుంట పుణ్యక్షేత్రము. గోనుగుంట బలిజవారు శ్రేష్ఠులు. దేవరాయల సామంతుడు భళ్ళాళుడు. ఇతని మంత్రి మల్లప్ప. ఉమ్మక్కను కామించిన, భళ్ళాళుడు భర్త మల్లప్పను హత్యజేయించెను. బలిజవారు భళ్ళాళుని తలదెచ్చియిచ్చువరకు ఉమ్మక్క కఠోరదీక్ష. ఆమె అగ్నిప్రవేశకాలమున చేసిన కట్టడి- బలిజవారికనుండి రాజుల సేవించిరాదు.

మూడు గాథల్లోవారూ వర్తకులే, రెండోపార్టీ రాజు, ధర్మ, ప్రాయోపవేశాలు పురాతనాచారాలు, బ్రాహ్మణులు ప్రారంభించిన ఈ పద్ధతులితరులనుసరించారు. న్యాయంచెప్పే నాధుడూ, తమగోడువినని రాజుల నాడేగాదు ఇప్పుడూ, ఎప్పుడూ ఉండే నిరసన- ప్రదర్శన. నేడీప్రదర్శ

నలు అపహాస్యంపాలై చౌక అయినా వైశ్యుడైన గాంధీగారి సత్యాగ్ర హాలూ, కోమటియైన పొట్టి శ్రీరాములుగారి ఆత్మాహుతీ, చారిత్రకము, మరువలేము.

నరుల నడవడిక సరిదిద్దుటకు ఎప్పటికప్పుడు ఆచార్యులూ, మేధావులూ చేసిన కట్టుడి, ధర్మసూత్రాలు దైవపరంగా ఉండుట- అపౌరుషేయం, ఋషిపోక్తం వగైరా పోలికలు విశ్వవ్యాప్తంగా ఇతర మతాలలోనూ ఉన్నవి. దేవునిగూడా నరుల సన్మార్గులజేయుట నీ విధి అన్నట్లు మలచారు.

పురాణ గాథలో వేగినవారు, గౌర కోమటివారు ఆత్మాహుతి సంఘటన కెంత సంబంధమో వేగినాడు గౌర (వర్షక) లనేందుకూ అంత ఆస్కారమున్నది. పెనుగొండవారి ఆత్మాహుతి కాలంబన కులాచార ధర్మ రక్షణా దీక్షయో, వేగినాడో (దగ్ధాకృష్టమో), గజపతి పెనుగొండ దగ్గ మొనర్చుటో గుర్తించగలవారు వ్రాయగలరు.

అగ్నిపరివేశంలో చరిత్ర తెలియదు. బలిజ, గవర శబ్దాలు కోమటి శబ్దం కన్న పురాతనము. కర్ణాటకమున క్రీ. శ. 12వ శతాబ్దంలో మల్లిశెట్టి పరిసిద్ధుడు. ప్రౌఢ దేవరాయల (క్రీ. శ. 1419-48) కొలువులోనున్న మల్లప్ప ఉడయరు, రాజమండ్రి రెడ్డిరాజ్యమున రాయల ప్రతినిధి. ఈ మల్లప్ప చరిత్రకూడ తెలియదగినది. ఇతడు భాస్కరాచార్యునికి పూర్వుడనిపించును. పెనుగొండ పురవరాధీశ్వరులనాటి బలిజపరిసక్తిగల శాసనాలు దక్షారామలో ఉన్నవి.

కోమటివారు రూపురేఖలలో తెలుగు బలిజవారికి విభిన్నులు. బలిజవారు గహపతులవలె అన్ని రంగాలనున్నారు. బలిజగణంలో శాఖలు- ఆంక కార, గండిగ. గ్రామసెట్టి, గవర (గౌర), గావుండ, గావుండస్వామి (గౌడ), సెట్టిగుత్త, వీర, వీరబలిజ వగైరా- కొన్ని పదవీసూచకాలు.

అనకాపల్లి గవరవారి గాథల్లో కీ. శ. 7వ శతాబ్దంలో వేంగీ చాళుక్యుల నాడు తమ స్త్రీలవమానింపబడుటచే వేంగిని వదలి పోయారట. గవర వారు కన్నడిగలనే భావమున్నది. సుప్రసిద్ధ వణిజ సమాఖ్య కేంద్రం ఐహోల కర్ణాటకమునదే. గౌర (వర్తక) సంబంధమున్న శబ్దమే. కోమటివారు అదిలో కన్నడిగలా ? వేర్వేరు కులములుగానున్న తెలుగు కన్నడ ప్రాంతాల నేటి గౌడ, గవర వగైరా కుదురు నాటి గౌర- వణిజుల స్థానిక పరిపాలనా, పదవీ సూచకము గాజుల బలిజ సెట్టి (కీ.శ 7వ శతాబ్దం) వైశ్యాధిపతి. ధర్మాసనాధ్యక్షుడు. వర్ణవ్యవస్థ వైశ్యుడూ విషయాధిపతియే, నగర- మండల పాలకుడే, కంపనేశుడే - పెనుగొండ పురవరాధీశ్వరులకూ ఈ పరిస్థితి ఉన్నది.

ఆర్య - మేనరికము

మేనరికం బహుపురాతనం, మెసపొటామియాలోనూ ఉండేదట. వ్యవసాయకదశ, మాతృప్రాధాన్య కుటుంబాచారమనిపించును. ఇందులో కుటుంబ వారసత్వం, ఆర్థికాంశం లేకపోలేదు. కోమటివారు దారివిడాచారమైన మేనరికం పాటిస్తూ ఆర్య, ఆర్యవైశ్యులమనుట ఆర్యులెట్లగుదురనే పశ్న సహజము. ఆర్య, ఆయ్య, ఓజు వగైరా వలె వ్యక్తి గౌరవ వాచకము. కోమటివారి ఆర్యవైశ్యవాడుక ఆర్యాచీనము గావచ్చునే గాని పేరుచివర ఆర్య వాడుట ఆధునికంగాదు- రాష్ట్రికూటుల నాటికే వైశ్యుల పేరుచివర ఆర్యవాడినారు- చీకార్య.

ఎక్కడివారు ?

పెనుగొండ పురవరాధీశ్వరులు వేంగిలో పృథ్వీశ్రేష్టులు,వైశ్య ధర్మాసనాకేందాధ్యక్షులు, వాణిజ్య ధర్మాధికారులు, తెలుగుపారు. కులస్తులు కొందరు, బర్మా, అస్సాం, సుదూర పర్వత ప్రాంతీయులు అంటున్నారు ఆ ప్రాంతాలవారి ఆచారవ్యవహారాలూ, రూపురేఖలూ కోమటివారిలో ఉన్నవా ?

చిలుక్కూరివారు యక్ష్మలుగారు దస్యులనుట గిరిజన భావమా? ఆది వాసుల వాగనత్వములేవారెవరు? వేగిలో ఆదిములు యక్ష్మలు, నాగులూనటు కోమటివారు యక్ష్మలమనుటలో వేరర్థము సంపదాధి ష్ఠాన దైవాలు లక్ష్మీ, యక్షరాజు కుబేరుడు ధనవంతులు లక్ష్మీపుత్ర, కుబేరకుల- వంశీయులమనుట సాధారణము. యక్షరాజు మరోపేరు ధనద ధనదపుర సంబంధం (చందవోలు) పెనుగొండ పురవరాధీశ్వరుల కుండెను పశ్చిమగోదావరి జిల్లాలోనున్న కోమటివారి పూర్వస్థానాలు గుంటూరు, ప్రకాశంజిల్లాలలో ఉన్నవి. ప్రాంతీయత సూచించే శాస నాలలోని కమ్మకోమటి కొండకోమటి ఆ ప్రాంతాలనే సూచించును. చిన్నప్పుడు ఎక్కాలపుస్తకంలో- 'రుకారు, ఉద్దంరుకారు' వగైరా కోమటి గుట్టు- సాంకేతిక సంఖ్యా భాష. ఇదేభాషయో గుర్తించగల్గిన వారికి మరికొన్ని ఆధారాలు లభించవచ్చును.

చోళరాజ్య పోరులు క్రీ. శ. 10వ శతాబ్దంనుండీ వేంగీ రాజ్యము చేరి నారు. చోళరాజులు వెలివారి (కృషీవల, భూస్వామ్య) నభిమానించి వారి యండదండలుండినట్లుగా వర్తకుల నభిమానించని వైనమున్నది. తమిళనాడులో పూర్వం వణిజ- కృషీవల వైషమ్యాలుండెనట. వైశ్యులు జైన, బౌద్ధములజేరి సాంఘికంగా చాలాగౌరవింపబడి, ధనవంతులై, భోగలాలసాల కలవడినవారు చోళులనాడు ఇడుముల పాలైనారట.

కులపురాణపు కోమటివారి వైరులు మణిపురాధీశ్వరులైన గంధర్వులు. మణిపురముబట్టి విద్యాధికులైన కోమటివారిలో కొందరు అస్సాం (మణి పూర్) పూర్వస్థానమనుకొని యుందురు. ముఖలింగక్షేత్ర గాథల్లో గంధర్వులు పర్వత ప్రాంతీయులు, శబరులు.

ఐహోల వణిజ సమాఖ్యాకేంద్రం వంటిదే పల్లవుల నాటినుండి తమిళ నాడులో మణిగ్రామ [మాన్యగార] కేంద్రము తమిళనాటి వైశ్యులు నానాదేసిటి సాయి ఐరత్తుయై నృవార్, అంజువనం, మణిగ్రామం, నానా

దేసి మలైమండలం' వారు. తెలిసినవారు వాగ్యగలరు. వీరవిజయా దిత్యుని మరణానంతరం వేంగీరాజ్యం కులోత్తుంగ చోళ సామ్రాజ్యాం తర్భాగమైనది. చందవోలు వెలనాటి చోళులూ, వారి మన్ననలనందిన పెనుగొండ పురాధీశ్వరులు పగిడ్డులైనారు. నాడు పాకనాడు, నెల్లూరు, గుడిమెట్ల వగైరా తావుల్లో సెట్టిసమయాలుండెను. ఈ గిల్డ్వారికి ముమ్మరి దండ, వీర బలంజె, చాలుమూల సమస్తగవర' ఐహోలు పోలిక శబ్దసామ్యములుండెను. 'నానాదేశ, సంధశాసన' వగైరా శబ్దవ్యవహారం ఉండెను. అప్పుడు వేంగీ, యనమదల, హనుమకొండ వగైరా ధర్మా సనా కేందాగ్రిలే.

మధ్యప్రదేశ్ నాగపూరు ప్రాంతపు కామటికి కోమటి శబ్దానికేమైన సంబంధముండెనా ? పెనుగొండ పురాధీశ్వరుల సమగ్ర చరిత్ర లభిం చదే ఎవరూ ఏమీ చెప్పలేరు, కులపురాణములో చారిత్రిక సంఘట నల అన్వేషణ సుసాధ్యముకాదు.

ఆలోచనీయము

కులాచార రక్షణ, రాజుపెండ్లాగగోరుట సందర్భమునకన్న కరణమును ఇంటిలోనికి రానీయరాదనే వాసవి కట్టడిలో ఏదో చారిత్రక సంఘటన నిగూఢంగా ఉండెనా ?

మేధావుల చెప్పచేతల్లోనున్న రాజులు సంపదోత్పాదకులను దోచు కోడం వైదికాత్మ్యల ఇందుగ్రినాటినుండీ ఉన్నది. మహాజను (వర్తకు) లను మహారాజులు పీడించిన వైనమున్నది. కులపురాణమున పెనుగొండ వారు రాజుచే పీడింపబడిన చరిత్ర ఉన్నదా ?

కాకతీయ సామ్రాజ్యపతనానంతరం వాణిజ్యాభివృద్ధి చేయుటలో రెడ్డి రాజులు వర్తకుల రక్షణలు, సౌకర్యాలు పునరుద్ధరించారు. రాజమండ్రి రెడ్డిరాజ్యం కళింగ గజపతి కబళించకుండా అడ్డు హంపీరాయలు. కళింగ రాజ్యభాగాలు రాయల కర్ణాటక రాజ్యంనుండి రాబట్టుటలో కపిలేశ్వ

రుని పట్టుదల రాయల ప్రధాని మల్లప్పఒడయరు రాజమండ్రిరాక. రాయల సామంత రాజమండ్రి రెడ్డిరాజ్యంపై కపిలేందుని పునర్విజృం భణ చారిత్రికము. ప్రౌఢదేవరాయల చరమకాలం క్రీ. శ. 1448. పెను గొండ శాసనం బట్టి (క్రీ. శ. 1448) కపిలేశ్వర గజపతి కళింగ రాజ్యాంత ర్భాగమైనది. కోటిలింగం శాసనంలో పెనుగొండ దగ్గింజేసిన గజపతిరాజు కపిలేశ్వరుడైయ్యుండును. ముఖలింగక్షేత్రగాథలలో 'విష్ణువర్ధన గజపతి ఉన్నాడు. గజపతి అనగా కళింగ అన్నట్లుగనే విష్ణువర్ధన అనగా వేంగీ సూచన. రెండు రాజ్యాల రాజు విష్ణువర్ధన గజపతి కపిలేశ్వరుడనాలి. కులపురాణపు విమవర్ధనుడీలెఖను కపిలేశ్వరుడు. కపిలేశ్వరునికి శతాబ్ది పూర్వం లాంగుల్యగజపతి [ముమ్మడి నరసింహదేవ] కృష్ణాజిల్లావరకూ చొచ్చుకువెళ్ళిన వైనమున్నది. నా డీపాగింతము కళింగ రాజ్యాంతర్భా గంగాదు. కపిలేశ్వరుడు నాటి రాజులలో బహుసమర్థుడు, పరిపాలనా దక్షుడు, వగైర్తా. పరిపాలనా యంత్రాగింగమున మార్పులు, చేర్పులు సాధారణము. ఇతడు కరణములుగా బ్రాహ్మణుల నియమించెను. నాటి కరణములకున్నహోదా అధికారాలు నేటి గ్రామ కరణాలకులేవు. కరణము స్థానికుల ఆదాయము నెరిగిన డు. సుంకము- పన్ను మదింపు, విధింపు అతని విధి. కరణమును ఇంటిలోనికి రానీయరాదనే కట్టడి సంపద, ఆదాయముల సందర్భమసిపించును.

కపిలేశ్వరుని నాడు పెనుగొండవైశ్యులు దండింపబడిరా ? అవమానింప బడిరా ? వారి సౌకర్యాలు రద్దయినవా ? స్థానిక పరిపాలన నుండి తొల గింపబడిరా ? పీడింపబడిరా ? భరించలేని పన్ను విధింపబడెనా ? వారి గిల్డును విచ్ఛిత్తిజేసెనా ? పరిశోధనీయము. పురాణంలో చరిత్ర, నాటి చరిత్ర చెప్పే ఆధారాల్లేకపోయినా కపిలేశ్వరుని నాడే పెనుగొండ ప్రశస్తి వినాశన కాలమని ఊహింపవచ్చును. కపిలేశ్వరుని నాటి పన్ను వసూళ్ళు- సాహిత్యప్రియులకు హృదయ విదారకమైన గాథ-కవిరాజు కంఠంబు గొగలించెనుగదా.... పద్యం- పోషించువాడు లేక, చివరి

దశలో శ్రీనాథకవి సార్వభౌముడు చేసిన 'బ్రాహ్మణ వ్యవసాయం' ఫలసాయం వరద, పక్షులు పాలై, పన్నుకట్టలేని కవిరాజు అనుభవించిన దండన, దుస్థితి-

వైట్‌హెడ్ సేకరణ కులకథలో మ్లేచ్ఛులెవరో తెలియదు. శతాబ్దాల నాటి నుండీ పరస్పర ద్వేష, వైమనస్యాలలో అనేకులు మ్లేచ్ఛులు. స్వమత, స్వధర్మములకు చెందనివారూ, విదేశీయులూ, ముఖ్యముగా మహమ్మదీయులు మ్లేచ్ఛులనబడిరి. చిన్నచిన్న రాజులూ, వర్ణసంకరులు ధర్మచ్యుతులూ, మ్లేచ్ఛులే. ధర్మనిర్వహణ రాజువిధి. ధర్మచ్యుతుడైన రాజూ మ్లేచ్ఛుడే. ఈ మ్లేచ్ఛులెవరో తెలియలేము కథాకాలపు మ్లేచ్ఛులు మహమ్మదీయుల దండయాత్రలు క్రీ. శ. 15వ శతాబ్దంనుండీ ఉండెను.

భాస్కరాచార్యుని పురాణంబట్టీ, ఇతరంగానూ బ్రాహ్మణునాచార్యత్వం గల శాఖాహారులైన పెనుగొండ కోమటివారికి మాంసాహారులైన కళింగ కోమటివారు కులభ్రష్టులు కాబట్టి మ్లేచ్ఛ శబ్దవాచ్యులగుదురా ? పురాణపు మ్లేచ్ఛులు వేంగీ వైశ్యులుకాని కళింగ వైశ్యులూ, భేరికోమటివారూ, కాళింగులైయ్యుందురా ? కపిలేశ్వరుడైయ్యుండునా ? ఈ గజపతి ఉత్తమ వంశీయుడు కాడనే భావముండెనట- చరిత్ర చూస్తే రాజులైన వారనేకులు బ్రాహ్మణుల సంతృప్తి పరచనంతకాలమూ ఉత్తమ వంశీయులు కారు. కాని కొన్ని సందర్భాలలో వేరభిప్రాయం- రాజు, నది జన్మ పృచ్ఛించరాదుట. కపిలేశ్వరుడుకూడా ఒకవిధంగా ధర్మచ్యుతుడు- క్షత్రియులుగా పరిగణింపబడిన కళింగ గాంగుల్లో తనరాజు భానుదేవుని 'తోఁసిరాజు' చేసి రాజై విక్రమించెను.

ఏనుగులవారి నాటి విషయాలు

"ఏనుగుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర" లో విషయాలు - భూమిపన్ను శాశ్వత బేరీజు వేసి, ముద్రాంకితంచేసి వేలం వేసినప్పుడు కళింగానికీనలనున్న వర్తకసంచు కోమట్లు కొనుక్కొని స్వజాతి వినయ

భావాన్ని వదలి ప్రభులాంచనాలు ప్రారంభించారు గౌరకోమట్లు అనెను విశాఖపట్నం చిన్నంచలమయ్య, ఏనాం మన్యం కనకయ్య, రాజమండ్రి గుండు శోభనాద్రి ప్రభృతులు జమిందార్లు, లక్షలపై వ్యాపారం- కాని వీరిని సెట్టి యనుటలేదు. ఇతరజాతులవారు వీరికి తాజీం (ప్రత్యుత్థా నము) ఇవ్వరు అని వ్రాసెను.

కోమటి వర్తకులను, ఆకులమువారు కాని వర్తకులను గూడ నేడనే కులు సెట్టి, షావుకారు అంటున్నారు. వాణిజ్య సంఘాధ్యక్షులు, ఆ సంఘప్రముఖులు, ధర్మాధికారులు మాత్రమే గతకాలమున సెట్టి, గవర తదితర పదవీసూచక శబ్దవాచ్యులు. చలమయ్య, కనకయ్య, శోభ నాద్రి ప్రభృతుల నాటికి సెట్టిసమయాల్లేవు, వారి పూర్వులకాపదవి లేదేమో ! మహారాష్ట్రుల పాలనలో దేసాయి సంఖ్య పెరిగెను. రెవెన్యూ శాఖగా మారెను. వీరిపై అధికారి సర్దేశాయి. గుజరాతీ అనావల్ బ్రాహ్మ ణులలో దేసాయి పట్టుపేరు వారు వర్తకులవలె బేరంచేసారని ఆ పేరు వచ్చెనట. దేసాయి శబ్దావహారం వర్తకరంగాసిది.

ఈ అసంపూర్ణ వ్యాసాన్ని మద్రాసు, మైసూరు, తంజావూరు, పూనా గ్రంథభాండాగారాలు గాలించిన వారి పూర్తిచేయగలరు. రాష్ట్రప్రభు త్వంద్వారా సమాచారం అర్థించాలేగాని కోరిన వ్యక్తులకు కొన్నిసంస్థలు సమాచార మీయరు. ఆయాతావుల పర్యటన, సమాచార సేకరణ. వ్యయప్రయాసలు నా తలకు మించినపని. ఐతే బ్రేడ్‌గిల్డు, కార్పుగిల్డు గూర్చి వ్రాసినప్పుడు మరికొన్ని అంశాలీయ యత్నిస్తాను.

["భారతి" సౌజన్యముతో మే 1974 సంచికలో ప్రచురితమైనది 'ఘన శైలో దంతం' వ్యాసభాగాలిందులో చేర్చను.]

★
★★

గంటుపల్లి గంపా – గండ్ల(డ్డు)పల్లి

కామవరపుకోటవరకు బస్సులో తర్వాత ఇతర వాహనాలపై పోయి చూడదగిన బౌద్ధక్షేత్రం గుంటుపల్లి గుహలు [అట్టమీద, లోపలిపుటల్లో ఫోటోలు] గుహనే గుంఫ, గుంపా అన్నారు. అపరాంత (మహారాష్ట్ర) లో లేణ అన్నారు. గుహల్లో, కొండ దొలచి చైత్య, విహారాలేర్పర్చిన వారికో పర్ధను లూ, పర్సిద్ధులూ బౌద్ధులు కాబట్టి గుంపా అంటే దేశ వ్యాప్తంగా బౌద్ధ గుహాలయమనే పరిగణన. ఇరవైరెండు శతాబ్దాలనాటి దీ, బ'ద్ధుల నిర్మాణాల్లో తొలిదశనాటి గుంటుపల్లిగుంపా వేయి సంవత్సరాలు కనుమరుదైనది. ఒకస్తూపాన్ని జనులు ధర్మలింగేశ్వరుని జేసి ఎదురుగా నందినితెచ్చి నిల్పారు. దగ్గరి కొండను విభూతి కొండ అన్నారు. భక్తులలో స్త్రీల దధిక సంఖ్య, సంతానార్థుల పూజలు, ప్రదక్షిణలున్నవి. కలలో పూవులు కనిపించిన సంతానవతులయ్యెదరనే నమ్మిక కార్తీక సోమవారాలల్లో రద్దీ ఎక్కువ. గుంటుపల్లి ధర్మలింగేశ్వరమూర్తి సింహాచలం 'కప్ప [అప్పన] స్తంభం' వంటిదిగాదు. ఇది స్తూపము. అది పాలరాతి ఎత్తైన స్తంభము. 'కప్ప స్తంభా' న్ని కావులించుకొన్న సంతానవతులయ్యెదరనే నమ్మిక. వైష్ణవక్షేత్రం గాక పూర్వపు విరహాగిరి (సింహాచల) చరిత్ర పరిశోధనీయము.

మోక్షదేవ – పుసచెన్నా

అశోకుని బౌద్ధమతాదరణకు పూర్వమే మన ప్రాంతాలలో బౌద్ధం జనమత. కాని చారిత్రిక వివరాల్లేవు. గుంటుపల్లిగుంపా అశోకుని నాటి దంటారు. దేశంలో బౌద్ధక్షేత్రాలన్నీ నాటివనే నమ్మకము. అశోకుడూ పౌత్రుడు దశరథుని నాటివి ఏడు మాత్రమేనట. దేశంలో వివిధమతాల వారివి 1,200 గుహాలయాలలో క్రీ. శ. 7వ శతాబ్దం వరకూ నిర్మించిన వాటిలో బౌద్ధక్షేత్రాలు– ఎక్కువగా మహారాష్ట్ర ప్రాంతమున ఉన్నవి.

ఇక్ష్వాకుల పిమ్మట వేంగీ సాలంకాయనులనాడు [క్రీ. శ 300-420] గుంటుపల్లి క్షేత్రానికి ఆగ్నేయాసియాకూ బౌద్ధుల రాకపోకలుండెను. నాడు బంగాళాఖాతంనుండి కొల్లేరుపై తేలిక నావల రాకపోకలుండెను. సాలంకాయనుల రాజధాని విజయవేంగీపురం, పెరిప్లస్‌పేర్కొన్న బెన గౌరన్, చీనా యాత్రికుని పింగ్‌కిలో నేటి ఏలూరు తాలూకాలో వేగి దిబ్బలు. తర్వాత విష్ణుకుండినులలో (క్రీ. శ. 420-620) ఒకరిద్దరు రాజులు బౌద్ధమునాదరించారు. వీరి రాజధాని విజయలెందలూరు, ఏలూరు తాలూకాలో దెందులూరు.

నలందా విశ్వవిద్యాలయమున మోక్షదేవుడనబడిన చీనా బౌద్ధయాత్రికుడు యువాన్‌ఛాంగ్ తొలిచాళుక్యుల నాటి వేంగీ పర్యటనానాలాగికే చాలా క్షేత్రాలు నిర్మానుష్యాలు. పింగ్‌కిలో కుత్తరంగా నున్నదన్న సంఘారామం గుంటుపల్లి గుంపా. పాశ్చాత్య పురావస్తు పరిశోధకులు వ్రాసినవి "తప్పు" అనే "పీరభారతీయ" మేధావులు గత శతాబ్దినుండీ వ్రాస్తున్నారు. గుంటుపల్లిక్షేత్రం ఇది కాదనీ కృష్ణా జిల్లాలో ఉన్నదనీ వ్రాసి పప్పులో కాలు వేసినవారున్నారు. - కాంచీపుర బ్రాహ్మణుడూ, ప్రసిద్ధ బౌద్ధ విద్వాంసుడు దిఙ్నాగాచార్యుడే ఛాంగ్ చెప్పిన పుసచెన్నా. దిన్నాగాచార్యుడు అజంతా, కళింగ బౌద్ధక్షేత్రాల తర్వాత ప్రధానాచార్యుడుగా పనిచేసినదీ, వజ్రసమాధి పొందినదీ గుంటుపల్లి సంఘారామమునననేనటబౌద్ధుల వేంగిల ఈసంఘారామన్నో, వేంగినోసూచింపను

పరిశోధనలు

గుంటుపల్లిబౌద్ధక్షేత్రంలో అలెగ్జాండర్ రీపురావస్తు పరిశోధనలో [క్రీ.శ. 1889] ఒక స్తూపాన్నుండి ధాతుపేటికదీసెను. లాంగ్‌హర్స్ట్ క్రీ. శ. 1916లో బ్రాహ్మీలిపి శాసనాన్ని కనుగొనెను. ఆది క్రీ.పూ. 2వ శతాబ్దానిదని కృష్ణశాస్త్రిగారు నిర్ణయించారు. సుయజ్ఞ నాధాచార్యుని యాదేశమున సునద, సునంద, లేక సంధత అనేయామె మెట్లు కట్టి చిన

వైనము. పురావస్తుశాఖ వారి క్రీ. శ. 1932 69 త్రవ్వకాల్లో చాలా : ర్మాణాలు, చట్టూ పాలరాతి పలకలు అతికియున్న స్తూపం, అందుంటి ధాతుపేటిక, ఉద్దేశిక స్తూపాన్నుండొక భరిణె, చేరువనే పాలరాతి బుద్ధ ప్రతిమ, గొడుగు వగైరా కనుగొన్నారు. చైత్య గృహాలు; ఉద్దేశిక పా ర భోగిక స్తూపాలేకాదు ఎత్తు తక్కువ పరిధి ఎక్కువరకం పు రా త న స్తూపం, వేదికలు, మండపాలు వగైరా పురాతన బౌద్ధక్షేత్రాలలో కను గొన్నటువంటివి గుంటుపల్లి క్షేత్రానగూడా కనుగొన్నారు. ఇది హీన యాన బౌద్ధక్షేత్రం. పిమ్మటి మహాయానులూ పోషించారు.

గుంటుపల్లి గుంపా ద్వారముఖం బీహారులో బారాబర్ లో(రో)మశబుషి గుంపా ద్వారముఖమూ ఒకే పోలికఅన్నారు. అక్కడున్న అలంకార శిల్ప మిక్కడలేదు. గుంటుపల్లి ద్వారంపోలికలు సుధామా లయద్వా రంలో, భాజలేణ ద్వారంలో గుర్తించి క్రీ. పూ. 200 నాటిదన్నారు. గజపృష్టాకారపు ఇటికిల చైత్యం గుంటుపల్లి వాస్తు ప్రత్యేకత మరొక క్షేత్రాన్ని లేదన్నారు. వేదిక నెక్కుటకు స్తూపంచుట్టూ మెట్లుండుట ఒక ప్రత్యేకత అన్నారు. గుంటుపల్లి నిర్మాణాలు క్రీ. పూ. 200_ క్రీ.శ. 200 మధ్యకాలానివిగా నిర్ణయించారు. భిల్సా [క్రీ. పూ. 2వ శతాబ్దం] స్తూపాన్ని పోలినదిక్కడొకటి యున్న దన్నారు. పురావస్తు శాఖాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యంగారిచట అర్ధపద్మ శిల్పమున్న పాలరాతి పలకల కనుదొన్నారు. ఒకాదానిపై లిపి మాస్కి, భట్టిప్రోలు పిని పోలినద న్నారు. ఇవి పురాతన స్తూపాలు.

ప్రతిమా లాక్షణికులు, తదితర పరిశోధకులూ నిర్మించదలచిన దాని నమూనా, మోడెల్ ముందుగా తయారుచేసే పద్ధతి పల్లవులు, చాళు క్యులనాటిదన్నారు. వర్ణకం [మోడెల్] క్రీస్తుపూర్వమే చౌద్దుల్లోఉండే దనే విషయం. గుంటుపల్లిలో ఏకశిలా వర్ణకం ఉండుట వారెరుగరేమో

ఖారవేలుని దండయాత్ర

డా. సుబ్రహ్మణ్యంగారు కనుగొన్న శాసనంలో ఖారవేలుని పేరు లేక పోయినా అతనివనిపించు బిరుదులు.... మహారాజస కళింగాధిప మహా శకాధిపస మహామేఖవాహన సిరిసదనస.... లేఖకస చులగోమస మండపో వ నమ్....

డా. సుబ్రహ్మణ్యగారీసందర్భంగా ప్రకటించిన గ్రంథం నేజూడలేదు. చదివిన వారినుండీ, పత్రికా వార్తలనుండీ గ్రహించిన అంశాలు ఆధారంతో వ్రాస్తున్నాను. కళింగ రాజులలో నురో మేఘవాహనుడూ, అశోకుడూ ఉన్నట్లు చదివిన జ్ఞాపకము. ఒరిస్సా హాథీ (హస్తి) గుంపా శాసనాలలో ఖారవేలునినాటి చారిత్రాకాంశాలు- సాతకర్ణిని సరకుజేయక తనసైన్యాలను పడమరగా కన్నబెన్నా (కృష్ణానది) వైపు పంపి మూసిక నగరాన్ని భయకంపితం జేసినట్లు, పిథుండ ధ్వంసంజేసినట్లు, ఆవ, మూషికులతో పోరినట్లున్నది.

మూషికుల స్థావరం గూర్చి భిన్నాభిప్రాయాలుండెనట. సాతవాహన చారిత్రికావశేషాలు లభించిన మెదకు జిల్లా కొండాపురం, నెల్లూరు, మూసీనదీ ప్రాంతాలు- ఆవ, మూసికులు ఇరుగుపొరుగువారనే భావించారు. ఆవ అవముక్త-అర్వగ్నాయి కడ ు- కర్నూలు ప్రాంతానివనీ, పురాణాలలో వీరూ మూసికులూ ఇరుగుపొరుగువారనీ, ఆవరాజధాని పిథుండ అన్నారు. టాలమీ పేర్కొన్న పిథుండ మైసోలియా తూర్పున రాజధానీ నగరము. మైసోలస్ మచిలీపట్నమని ఇటీవలి పత్రికావార్తల్లో చదివాను. టైబీరియస్ నాటి రోమన్ స్వర్ణనాణాలు కృష్ణా జిల్లా నంది గామలో లభించినందున ప్రధమంగా ఆంధ్రలో క్రీ. శ. తొలి శతాబ్దపు వాణిజ్య కేంద్రాల గూర్చి తెలసినట్లు పత్రికా వార్తలో ఉన్నది. రోమన్ పాత్రలు, టైబీరియస్ నాణాలు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలో బౌద్ధక్షేత్రాలలో పరిశోధకులకేనాడో లభించెను.

మైసాలస్ నది, మైసాలస్ పారివాహక ప్రాంతం మైసాలియా ఐతే మూసీనది, కృష్ణా- మూసీనదుల మధ్య ప్రదేశమైయ్యుండునా ? ఇంత కాలము బౌద్ధక్షేత్రంగా నున్న గుంటుపల్లిలో ఖారవేలుని శాసనం లభించినందున ఆది జైనబసది అనే అభిప్రాయానికి మళ్ళుచున్నారు జైనబసది అనుకునే వారికి మరో ఆధారం లాంగ్‌హర్స్ట్ కనుగొన్న శాసనంలో పేర్లు. శాతవాహనులనాటి స్త్రీలకు ఈ పేర్లున్నవట.

పిథుండ

గుంటుపల్లి పరిసరాలలో జైన క్షేత్రముండెనని పించే సమాచారం ఇందుకూరి సత్యనారాయణరాజుగారు (జీలకర్రగూడెం) పంపారు. మూసీక పిథుండ ఉనికి వగైరా సరైన నిర్ణయం లేదంటారు రాజుగారు. శాసనం బట్టి గుంటుపల్లియే పిథుండ అని డా. సుబ్రహ్మణ్యంగారి భావము పృథ్+అండ=పృథండ=పిథుండ = పెద్దగుర్తిడ్డు గుడ్డుపల్లిగా మారి చివరికి గుంటుపల్లి ఐనదన్నారట రాజుగారంపిన వివరాలలో గుంటుపల్లి పరిసరాలలో గుడ్లపల్లి వేరొక గ్రామము. గుంటుపల్లికి 6 మైళ్ళు దూరానగల ఆశనగూడెంలో ఉండిన తీర్థంకర ప్రతిమను బెజవాడ మ్యూజియముకు తరలించారట. ఆశనగూడెం చేరువ దిబ్బనే జైనగట్టు అనెదరట. గుంటుపల్లి శివారు కంఠమనేనివారి గూడెం దగ్గర గంగాదేవి పాటిదిబ్బలు, దిబ్బపై జినప్రతిమ, చేరువనే మండప శిథిలాలున్నవట. పరిసరాలలో ఉన్న జీలకర్రగూడెమునే గత తరమునారు జైనస్థావరమనేవారట. దీన్నిబట్టి పిథుండ - ఈ గుడ్లపల్లియేమో ! గుంటుపల్లి ప్రాంతాలు నేజూడలేదు. ఆలోచనలు మార్చుకోవాలసి వచ్చిన మార్చుకొనుట అపరిష్టాకరంకాదు. మూసీ, విజయపురి ప్రాంతాలు మైసాలస్, మైసాలియా ఐతే టలమీ పేర్కొన్న ఆవరాజధాని పిథుండ గుడ్లపల్లి గావచ్చును, గుంటుపల్లి గావచ్చును. జైన ఖారవేలుని సైన్యాలు ధ్వంసంచేసిన పిథుండ గుంటుపల్లి ఐతే అది బౌద్ధ క్షేత్ర

మగును. గుడ్లపల్లి జైనక్షేత్రం పిథుండ ఐతేజైనక్షేత్రాన్ని జైనసైన్యాలు ధ్వంసం జేయునా అనే సందేహం కలుగును. వైరులిద్దరూ ఒకే మతం వారు. అదేమతాభిమానులైన మత పరిసక్తి పాటించుట రాజకీయాలలో పొసగదు. ఇటీవలి దృష్టాంతం-రావల్పిండివాసూ డక్కావారూ. మహమ్మదీయులు పాకీస్తాన్‌ది మతపాత్రిపదిక రాజ్యాంగము. కాని పాకీస్తానీయులు తూర్పున డక్కా వారిపై చేసిన దారుణ కిరాతక చర్యలు- ఖారవేలుని సైన్యాలీలెఖను జైన గుడ్లపల్లి పిథుండను ధ్వంసంచేసాయన్న కాదనలేము.

ఖారవేలుని సైన్యాలెంతకాలం అవ రాజ్యంలో ఉన్నదీ తెలియదు. దాన శాసనం వేయించడం స్వల్పకాలము. మండపనిర్మాణము దీర్ఘ కాలికము తన రాజ్యంలో ధ్వంసకాండ తర్వాత మండపనిర్మాణం అయ్యేవరకు కళింగ సైన్యాలు నిలచి ఉండిన శాతకర్ణిసహించెనా ? పోతే నిర్మాణం చేసినదొకరైతే తర్వాత కాలంలో దాన్నే వేరొకరు దానంచేసిన చారిత్రిక సంఘటనలున్నవి. కాగా దానశాసనాలు నిర్మాణాల వద్ద గాక వేరొక చోటు లభించుటా ఉన్నది. ఒక చోటివి మరొకచోటికి తరలింపబడుటా ఉన్నది. గుడ్లపల్లి- పిథుండ జైనమండప దానశాసనం బౌద్ధ గుంటుపల్లి గుడ్డుపల్లి చేరినదనెందుకనుకోరాము ? జైన బౌద్ధక్షేత్రాలు ఒకేచోటు, పరిసరాలలో సమకాలిక సమీపకాలికమై ఉన్నాయి- ఖారవేలునిదనిపించే శాసన ఫలకం మరో చోటునుండి గుంటుపల్లి చేరి. యుండరాదా ? అశాసనస్థ మండపం కంతమనేనివారిగూడెంది కారాదా ? గుంటుపల్లి జైనబసది అనుకునేందుకు ఈ శాసనఫలకం దప్ప వేరు ఆధారాలున్నవా ? పెద్దలు చెప్పదగినది

["ఆంధ్రపత్రిదేశ్, Andhra Pradesh" మే 1962, హైదరాబాదు, 'ఆంధ్రపత్రిభ" 19-7-64 విజయవాడ, "The Hindu" 30-4-71 మద్రాసు, "భారతి" జూన్ 1971 మద్రాసు వారి సౌజన్యంతో ఆ సంచికలలో ప్రచురితమైన నా వ్యాసభాగాలిందు చేర్చడమైనది]

★
★★

సాహిత్య సంస్థానాధీశ్వరులు-గొడేవారు-2

రేణుకా మైలారగాథల అన్వేషణాకారణాలు "మైలారదేవ"లో మనవిచే సాన్నిజి' ఇంటిపేరు కాదు నాపేరులోభాగం అన్నప్పటికీ కొందరుగొడే అని పొరబడ్డారు. "ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక"లో "మైలారదేవ" సమీక్షించిన ఆయాస్యగారు గొడేవారి గూర్చిన వృత్తాంతం 'సందర్భ రహితంగా' ఉన్నదన్నారు. 'ఆ జమీందారీ కుటుంబంలో తాను పెరిగి నందున వారి విషయాన్ని చేర్చారవి అనుకోవాలి' అనేది వారి అపోహ నేను పుట్టేటప్పటికా గొడేవారు లేరు. వైజాగ్ చాలా జమిందార్లు కావాసము.

ప్రధమ సంస్కృత నిఘంటువు గొడేవారిదైనా బెంగాలీ గాజా రాధా కాంతదేవుగారికి ("శబ్దకల్పద్రుమ" 1819) అంతర్జాతీయఖ్యాతివచ్చెను. ప్రధమ నిఘంటువు "సర్వశబ్దసంబోధిని" సమర్పించిన గొడేవారు, వారి విజ్ఞాన, శాస్త్ర, సాహిత్యాభినివేశాలు ఆయాస్య గారేకాదు పరిశోధకులనేకులెరుగరు. గొడేవారి గూర్చి వ్రాయడం ఏమాత్రం అసందర్భంకాదనే విషయం గుర్తించిన సమీక్షకుల అభిప్రాయం తెలియని వారి నిమిత్తం ప్రకటిస్తున్నాను.

శ్రీ ఏటుకూరి బలరామమూర్తిగారు, ఎం. ఏ- "మైలారదేవ" సమీక్షిసూ "విశాలాంధ్ర"లో 'పరిశోధన అవసరం.కష్టసాధ్యంగావచ్చు కాని అసాధ్యంకాదు' అన్నారు వీ సమీక్ష ప్రచురితమయ్యేవరకూ నా వ్యాసాలు చదువుతున్న అనేకులు పాఠకులు, పరిశోధకులు నా అడ్రెస్ ఎరుగరు.

కళాప్రపూర్ణ శ్రీ నిడదవోలు వెంకటరావుగారు, ఎం. ఏ- ఈ నాటి వారెరుగని గొడేవారిని మీరు తెలుగువారికి తెలిపి నందుల కెంతగానో మిమ్మభినందిస్తున్నాను. స్వాతంత్ర్యానంతరము గొడేవారిని గూర్చి ఎన్నో విషయము లాంధ్రలోకమునకు తెలియవలసి యున్నది. మీరు

వారిగూర్చి....గ్రంథము ప్రాయగలరని తలంచుచున్నాను ...గొడేవారికి సాహిత్యములో స్థానమున్నది. మీరు కోరిన....సహాయము చేయ గలను.....గొడే సంస్థానచరిత్రము లోకమునకు వెల్లడించవలసి యున్నది....

శ్రీ వేంకటరావుగారు-"మైలారదేవ" సమీక్షిస్తూ "భారతి"లో మరికొన్ని వివరాలిచ్చారు—

....విశాఖపట్టణమున కడచిన శతాబ్దమున ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞాన సమన్వయము గావించిన జమీందారులు గొడే వంశీయులైన యిరువురిని గూర్చి యీ గ్రంథమున దెలుపబడుట యెంతయు నభినందింపదగినది. గొడే వేంకటజగ్గారావుగారు....నక్షత్ర పరిశోధనశాల స్థాపించిన విజ్ఞాన వేత్త. ఆంగ్లభాషలో రచన చేసిన ప్రథమ భారతీయులు తెలుగువారిరువురిలో జగ్గారావుగారొకరు. భూగోళశాస్త్రము విషయమై వ్రాసిన వ్యాసములు "మద్రాస్ జర్నల్ ఆఫ్ లిటేచర్ అండ్ సైన్స్" అను పత్రిక మొదటి సంపుటము (క్రీ. శ. 1820) లో గలవు.

గొడే నారాయణ గజపతిరావుగారు హైందవమత విద్వాంసులై హైందవ సంస్కృతిని పునరుద్ధరించినారు. వీరు కట్టించిన హిందూపథనమందిరము నేటికిని....గలదు. వీరు గ్రంథరచన చేసిరి. సాహిత్యప్రియులు. తిరుపతి వేంకటకవులు

సంగర శక్తిలేదు, వ్యవసాయము-సేయుట సున్న, సంతలో
నంగడి వైచి యమ్ముకొను టన్నటికన్న-హళక్కి వక్కగా
బొంగు భుజానవైచికొని-పోయెద మెక్కడికైన ముష్టి చెం
బుం గొనిపెట్టు మొక్కటి యమోఘము మాకది దంతిరాజ్యపా'

అని చెప్పినపద్య మీతని గూర్చినదే. దంతిరాజ్యపు డనగా నారాయణ గజపతిరాజు....గొడేవారి సంస్కృతాంధ్ర భాషాసేవ అత్యంత ప్రశంస

నీయమైనది. యావద్భారత వర్షమున ప్రప్రథమమున అకారాదిగా సం
స్కృతనిఘంటువునుతయారుచేయించినది గొడే ప్రసూర్యకాశరావుగారు.

ఇట్టి గొడే వంశీయుల గూర్చిగాని వారి వైజ్ఞానిక సాహిత్యసేవనుగూర్చి
గాని యీ నాటి వారికి....పరిచితులు గాదు. వారినిగూర్చి ప్రత్యేక
ముగ వ్రాయదగినంత గ్రంథసామగ్రి యున్నది. శ్రీ వర్మగారు గొడే
వంశీయుల చరిత్ర ఆంధ్రలోకమున కర్పింతురు గాక.'

డాక్టర్ తూమాటి దొణప్పగారు, ఎం. ఏ., పి. హెచ్. డి. ప్ర సి అవార్డ్
పొందిన ఆంధ్రా యూనివర్సిటీ ప్రచురణ ''ఆంధ్ర సంస్థానములు,
సాహిత్యపోషణ" లభించలేదు. డా. దొణప్పగారంపిన "మణిహారము"
నుండి గ్రహించిన అంశాలు—

కుంఫిణీవారి కసాధ్యమైన మైలవర దుర్గమును సాధించి పెద్ద జగ్గారావు
గారు శాంతి నెలకొల్పారు. కుంఫిణీవారు మెచ్చి ఆప్తాగిరి, అరిగె,
జోడుమషాళ్లు, షాహెబాం పల్లకీ, వెండి, బంగారు వేత్రధారుల బరా
బరు లాంఛనా లిచ్చారు. ఈ జగ్గారావుగారి పుత్రులు సూర్యప్రకాశ
రావు, భాస్కరరావు, సూర్యనారాయణగార్లు. జ్యేష్టపుత్రిక సుభద్ర
య్యమ్మ మదినె సూరన్నగారి భార్య. సుప్రసిద్ధాంధ్ర శతక కవయిత్రి.
భాస్కరరావుగారికి సంతతి నిలువలేదు. గొ. సూ. ప్ర. రావుగారి పుత్రి
సంతతి నిలువనందున భార్య జానకయ్యమ్మ పుత్రిక రత్నాయమ్మ
పాలనానంతరము అనకాపల్లి ఎస్టేటు గొ. నా. గ. రావుగారికి దక్కినది.

గొ. సూ నా. రావుగారి ముగ్గురు భార్యల్లో అచ్చయ్యమ్మ పుత్రిడు
గొ. వేం. జ. రావుగారు (క్రీ శ. 1817-56) ఎచ్చెర్ల జమీందారు.
నక్షత్ర పరిశోధనాలయ స్థాపకుడు. కుమార్తె అచ్చయ్యమ్మ భర్త రావు
బహదూర్ అం. వేం. న. రావుగారు (క్రీ. శ. 1827-98) శ్రీరాములు
గారి (మచిలీపట్నం) పుత్రిడు.

ఉపద్రష్ట వేంకటజగన్నాధశాస్త్రిగారి సీరియల్ నవల ("కల్పలత" ఫిబ్ర వరి, 1921) లో గొడేవారి సంగతు లుండెను. అందు జమీందారు గొ. సూ. నా. రావుగారు విజయనగర సంస్థానపుమంత్రి అని యున్నది.

గొ. సూ. నా. రావుగారి మూడవభార్య పుత్రుడు గొ. సూ. గ. రావు గారు (క్రీ. శ. 1828-1903) రాజకీయ, సాహిత్యరంగాల సమాన ప్రతిభగలవాడు. వీరి మూడవభార్య గుడివాడ లక్ష్మీనరసింహరాయల దత్తపుత్రిక చినజానకయ్యమ్మ. కుమార్తెలు వడ్వాన్ ఠాకూర్ సాహేబ్ గారి భార్య రాణీసాహెబా సీతాబాయి, కురుపాంరాజా పటమహిషి లక్ష్మీనర్సయ్యమ్మ. గొ. నా. గ. రావుగారి ఎస్టేటు భార్య చిట్టిజానక య్యమ్మ పాలనానంతరం దౌహిత్రులకు దఖలు పడెను.

పెదజగ్గరాయణంగారు సప్తసంతాన నిర్మాత. కాకరపర్తి తిరుపతిపాత్ర కవిగారి "సత్యభామా కృష్ణ సంవాద" కృతిపతి. తంత్రి సూర్యనారాయణ గారి పేరిట అగ్రహార మేర్పడెను. నేడున్న కోదండరామాలయ నిర్మాత. గొ. స్థూ. నా. రావుగారని "కల్పలత"లో ఉన్నది.

వైదిక బ్రాహ్మణులైన కాకరపర్తివారు ఐదుతరములు గొడేవాకి యాస్థానకవులు, పెద్ద జగ్గరాయణంగారి జ్యేష్ఠపుత్రుడు, అనకాపల్లి జమీందారు గొ. సూ ప్ర. రావు (క్రీ. శ. 1788-1841) గారు గొప్ప సాహిత్య పోషకులు. సంస్కృతాంధ్రాంగ్ల భాషావిశారదుడు. పరవస్తు శ్రీనివాసాచార్యులగారి యంతేవాసి గొ, సూ. ప్ర. రావుగారు వాస్తు, వృక్ష, లతా దోహద శాస్త్రాభినివేశులు. వీరు శ్రీనివాసాచార్యులు వ్రాయించిన నిఘంటువు అసంపూర్ణమై యుండ భార్య జానకయ్యమ్మ శేషభాగమును ఫ. శి. గారి పుత్రులు వేంకటరంగాచార్య, రామానుజాచార్యులచే పూర్తి జేయించెను. "సర్వశబ్దస బోధిని" యనుపేర ప్రకటింపబడెను.

కృష్ణాజిల్లా ఎల్లమంద గ్రామస్థులు అక్కినేపల్లి నృసింహకవిగారి 'ఓషు వతీ పరిణయము" (క్రీ. శ. 1817) కృతిపతి గొ సూ. ప్ర. రావుగారు. వీరి ఆస్థానకవి ఎఱ్ఱమిల్లి పేఱ్ఱాజకవి (క్రీ. శ. 1800-60) పౌరాణికుడు. ఈ కవీ మటింగంటి వెంకటాచార్యులు కలసి గొ. సూ. ప్ర. రావుగారి భార్య జానకయ్యమ్మ కోరగా వ్రాసినది "మల్లారిచరిత్ర" అనే "కర్ణకుల నుల ఘనచరిత్ర" (అముద్రితము, క్రీ. శ. 1858). మద్రాసులో నున్న వ్రాతప్రతి లేఖరి కుప్పిలి కూర్మనాఖ్యుడు. ఈ మల్లారి, మలహరేశ్వరుడే (మైలార) గొడేవారి ఇలవేల్పు, రాజ్యదాత.

గొ. సూ. నా. రావుగారు ఉప్పుటేరుప్రక్క భవననిర్మాత. పుత్రుడు గొ. వేం. జగ్గారావు (క్రీ. శ. 1817-58) గారు జ్యోతిర్వేద వ్యాసాలు దేశీ, విదేశీ పత్రికల్లో ప్రకటించెను. వీరి ఇల్లరికపు టుల్లుడు అం. వెం. నరసింగరావు (క్రీ. శ. 1827-98) గారు. అం. వేం. న. రావుగారి పుత్రుడు రాజా అం. వేం. జగ్గారావుగారు నక్షత్ర పరిశోధనాలయాన్ని అభివృద్ధి చేసెను. వీరి యాస్థానపండితుడు సుప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రవేత్త రాజీ మహాగ్ని చిన్నసింహ కవి. కవిగారి "తిథివార కల్పవల్లి" (క్రీ శ. 1892) కృతిపతి అం. వేం. జ. రావుగారు.

అనితర సాధ్యములైన గౌరవములొంది, అనేక ధర్మ విద్యాసంస్థల పండిత కవుల పోషించి ప్రాచీనార్వాచీన పరిబంధాలెన్నో పరిచరించిన చిరయశస్కులు మహారాజా సర్ గొ. నా. గ. రావుగారు. పెదతండ్రి గొ. సూ. ప్ర. రావు (క్రీ శ. 1788-1841) గారి దౌహిత్రి చిట్టి జానకయ్యమ్మను పెండ్లాడుటచే ఆ ఎస్టేటు దళులు పడెను. గొ. నా. గ. రావు గారు బ్రహ్మసమాజికులు. మహర్షి దేవేంద్రనాథ ఠాగూరు, బ్రహ్మానంద కేశవచంద్రసేన్‌గార్ల కిష్టుడు.

"సత్యవతీ పరిణయము" ప్రబంధశాఖా ప్రియులు, తప్పక చదువదగిన ఉత్తమ రచన. గొ. సూ. నా. రావుగారి కంకిత విూయవెంచిన ఇది

అసంపూర్ణమెయ్యుండ కవి కా. బుచ్చిపాత్రకవి సోదరపుత్రుడు కా. వేంకటశాస్త్రిలు, పౌత్రుడు శీతారామశాస్త్రిలు పూర్తిజేసి గొ. నా. గ. రావుగారి కంకిత మిచ్చిరి.

పరమస్తు శ్రీనివాస జగన్నాథస్వామి అయ్యంగార్లగారి "భగవద్విషయో పనిషత్తులు; గొర్తి వెంకటరామయ్య శాస్త్రిగారి 'వైదికమతావళి' కృతి పతి గొ. నా. గ. రావుగారు. వీరు ముద్రింపించిన గ్రంథాలలో ముఖ్య మైనవి- కా. తిరుపతి కవిగారి 'సత్యభామా కృష్ణ సంవాదము', కా. కృష్ణ కవిగారి "శశిరేఖాపరిణయము; శ్రీముఖ లింగేశ్వర తారా వళి; శ్రీముఖలింగేశ్వర మహాత్మ్యము"; అ. న. కవిగారి 'ఓఘువతీ పరిణయము", కా. బు. కవిగారి 'సత్యవతీ పరిణయము', ఎర్రమిల్లి మల్లి కార్జున కవిగారి 'చార్ దర్వేష్', ప. శ్రీ. ఆచార్యులుగారి 'సర్వశబ్ద సంబోధిని", నోరి గురులింగశాస్త్రిగారి 'గద్యాత్మక విష్ణు పురాణము', మదినె సుభద్రియ్యమ్మగారి అన్ని కావ్య సంపుటములు. వీరిచే సన్మాని తులైన వారిలో తిరుపతి వెంకటకవులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం తుములాడ సంగమేశ్వరశాస్త్రి (క్రీ. శ. 1871-1932) గార్లున్నారు.

"ఆంధ్ర సంస్థానములు-సాహిత్యసేవ" వ్యాసమున నిడదవోలు వేంకట రావుగారు నిరూపించిన ప్రకారము 'జ్ఞానయోగి గొడే జగన్నాథయోగి మకుటమున్న శతకము వేదాంత పరము. గొ.నా. గ. రాజుగారి సోదరుడు జగన్నాథరాజుగారు యోగులై చెప్పిన్లట్లు తెలియుచున్నది. కాని క్రీ. శ. 1850 ప్రాంతపు నిముషకవి వేంకటేశ కవి గొ. జగన్నాథ రావుగారు యోగియైన పిమ్మట రచించినట్లు తేలినది. గొ. నా. గ. రావు గారి ద్వైమారుతులు గొ. వేం. జగ్గరాయ (క్రీ. శ. 1817-56) పేరిటి వారున్నారు. గొ. సూ. నా. రావుగారి (భార్య అచ్చయ్యమ్మ) పుత్రుడు ఈ గొ. వే. జ. రావు గారీ 'జగన్నాథయోగి' యని భావించుచున్నారు. 'జ్ఞానయోగి' యనుట ప్రసిద్ధము.

పుట్టిన గొడే, మెట్టిన మదినె వంశాలకూ, సర్వాంధ్ర మహిళాలోకము నకూ సాహితీ సంబంధమైన కీర్తి నార్జించిన ఉత్తమ కవయిత్రి మదినె సుభద్రియమ్మ పెద్దజగ్గారాయణంగారి జ్యేష్టపుత్రిక. సమకాలిక త్యగొండ వేంకమ్మగారి కన్న ఈమె కవితాతి ప్రశస్తము. 'కృష్ణ , కేశవ, కోదండరామ, రఘునాయక, రాఘవరామ, వేంకటేశ. శ్రీరంగేశ్వర. శ్రీహరీ రమేశ, సింహగిరి సింహాచలేశ్వర" మొదలగు శతకములు, "శ్రీరామ దండకము" ముద్రితములు.

గొ. నా. గ. రావుగారి ఆస్థానోద్యోగి శ్రీరంగం సూర్యనారాయణ శర్మ గారు "శ్రీ భగవద్గీతా సారసంకీర్తన" యను పూర్వ గ్రంథమును కీర్తనల రూపమున 'భగవద్గీతా' సారమంతయు నిక్షేపించి వ్రాసిరి.

గొ. నా. గ. రావుగారి భార్య చిట్టి జానకయ్యమ్మ, సంస్కృతాంధ్రాంగ్లముల చక్కని పరిచయమున్న గొప్ప విదుషీమణి. భర్తృమరణ (క్రీ. శ, 1903) కారణమున రచించిన గ్రంథము 'భగవత్సార్ధన".

హెర్ హైనెస్ శ్రీ సీతాబా రాణీ సాహెబా కోరగా ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవ సందర్భ పఠనార్థం సంవాద రూపకముగా. మూడు సంస్కృత రచనలు చేసినవారు పరవస్తు వేంకటరంగనాథస్వామి. లక్ష్మీనరసింస్వామిగార్లు- "సంవాదతత్పర్య" ఆంధ్రతాత్పర్య సహితము. ఈమె వ్రాయించిన మరొకగ్రంథము "ఉపమాకక్షేత్ర మహాత్మ్యము" కర్త ప. వేం. రం. స్వామి, కా. సీతారామశాస్త్రిగార్లు ఈ క్షేత్రము గొడేవారి వితరణముతో వర్ధిల్లినది-

శ్రీ వెంకటరావుగారు గొడేవారిగూర్చి గ్రంథంప్రకటించ గోరారు నా తలకు మించినపని. అకాడమీ, యూనివర్సిటీ, తదితర సంస్థలు చేయదగిన పని. శ్రీ వేంకటరావుగారు, పరిశోధకులు సమాచారమిచ్చిన సంకల్పించిన సంపుటాలలో కళింగ సంపుటిలో చేర్చగలను.

"మైలారదేవ" లో నా పొరపాట్లు రెండు, మూడు అందులో ఒకటి కురుపాం రాజా వైఠిచర్ల వీరభద్రిరాజుగా ; ట్టుహూపీ, గొ. నా. గ. రావుగారి పుత్రికను లక్ష్మీనర్సయ్యమ్మనుట బదులు వేంకటరత్నం (పేజీ. 94) అన్నాను. అచ్చుతప్పులు అనేకాపార్ధాలకాకరణ మయ్యేను. విద్యార్థిగా నున్నప్పుడు వైజాగ్‌లో గొడేవారి గూర్చిన జానపద గీతాలు వినబడేవి. అప్పుడు గొడేవారిగొప్ప నాకంత గా తెలియదు. ఈ కులస్తులు కుంతలపాంతాలనుండి వచ్చియుందురని కొన్నివిషయాలు 'మైలారదేవ" లో ప్రకటించాను. గొడేవారు తెలంగాణాలోనూ ఉన్నారు. నన్నీ వ్యాసంగమున జేర్చిన డాక్టర్ పి. కె. గొడేగారు (పూనా) మహారాష్ట్రులీకులమువారు గాదు. మరాఠీలో గొడే అర్థ మధురమట. కులధర్మాధికారులు, కులపతులు దేసాయిలు దొంగరి వారు, చిత్తూరు జిల్లా సోమెల గ్రామం దొంగరివారివద్ద గాయలనాటి పఠానకలున్నది. అందులో గొడే వాకూ, తదితరులున్న ప్రాంతాల వివరాలున్నవి. దొంగరివారు తెలంగాణాలో ఉన్నారు. కోస్తాజేరినవారు దొంగరిని తొంగలిగా మార్చారు.

పెటికె, పెటికెరాజులు, పురగిరి క్షత్రియులనబడుచున్న వారి కల్కితురాయి విశాఖపట్టణం గొడేవారు. వీరి పూర్వస్థానము మచిలీపట్టణము దుబాసీ గొడే జగ్గారావుగారికి పూర్వమే విశాఖపట్టణమున గొడేవారు కులస్తులుండిరనిపించును. కుంఫిణీకాలాన గొడేవారివలె కులస్తులలో మరికొందరుగూడ దుబాసీలు.

చింతాద్రిపేట (మద్రాసు) గూర్చి The Hindu (6-7-1972) లో వ్రాసిన ప్రొఫెసర్ సైమన్ ఐ. ఎస్. పకియనాధన్ వీరిని తమిళుల జేసెను. మద్రాసులో బ్రిటిష ఈస్టిండియా కంపెనీ వారికి ఫెంచివారికి జరిగినయుద్ధాల్లోనూ, వాణిజ్యరంగానా కుంఫిణీవారికి చాలా తోడ్పడిన గొడే మంగపతిగారి చరిత్ర పరిశోధనీయము. కృతజ్ఞతా సూచకంగా కుంఫిణీవారు మంగపతిగారిని చింతాద్రిపేట శోత్రియందారుజేసారు.

చింతాద్రిపేటులో స్థలాలు కొనదలచిన వారు శోత్రియందాయిడి మాత్రమే అతడు చెప్పిన ధర, షరతులకు కొనాలి.

ఈ కులమువారి గోత్రనామములలో చివర సిరిమల్ల ఉండుట ఒకప్రత్యేకత. కొందరు వీరిని మల్లురు, మల్లవంశీయులనుటకిదే కారణంగావచ్చును. వీరి వంశపురుషుడు వీరమల్లు గూర్చి తెలియదు. త్రిపురాంతకం గుడిలో తలతరుక్కున్న ఆళ్ళ వీరమల్లు కథయేమో తెలియదు. త్రిపురాంతక ప్రాంతాలవారున్నారు. చిలుకూరి వీరభద్రరావుగారు త్రిపురాంతక శాసనాలలో మున్నూరు పెజికె వారికి మున్నూరు నివేశనాలిచ్చినట్లున్నందున మున్నూరు (కులము) వారైయ్యుండులా అనే ప్రశ్న వదలినారు. వీరమల్లు సోదరులలో జన్యమల్లొకడు. గొడేవారి వంశపురుషుడితడేనట. గొడేవారి గోత్రం ఛత్రసిరమల్ల.

విశాఖ గొడేవారిలో చరిత్ర గొడే పెదజగ్గారావుగారితో ప్రారంభమ్యి మచిలీపట్టణము నుండి ఛీఫ్ ఆంఢూతో దుబాసీగా జగ్గప్పగారు విశాఖ వచ్చారు. వీరి పుత్రులనాటి సంస్థానాభివృద్ధి జరిగెను. విశాఖ శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాగానున్నప్పుడు జిల్లాలో విజయనగరం తర్వాత శ్రేణి సంస్థానం గొడేవారిది.

గొడేవారి కుదురుకు చెందిన కుటుంబాలు, వారి వారసుల వివరాలు సేకరించదగినవి. విశాఖ గొడేవారి కుటుంబం వారనిపించు గొడే భుజంగరావుగారు గత శతాబ్దంలో బందరులో మాజసేరిటు వీరి, సోదరులలో నొకరు విశాఖ కోర్టులో ఒరియా రాజా (?) లపై దావా చేసినసందర్భం తెలియదగినదే. భుజంగరావుగారి పుత్రుడు గంగరాజుగారు విశాఖ విడిచి జాంషెడ్పూరులో ఉద్యోగి. అనేకులు ఫలానా అని యెరుగని వ్యక్తి, రాజకీయాలలో, పత్రికావార్తల్లో గొరే మురహరి అనబడే రాజ్యసభ డిపూటీ ఛైర్మన్ శ్రీ గొడే మురహరిగారు గంగరాజుగారి పుత్రుడు.

"ఓఘవతీ పరిణయము" న గొ. జగ్గారావు, గొ. సూ. ప్ర. రావు ప్రశస్తి వివరాలున్నవి.

విశాఖ గొడేవారి గూర్చి నూరేళ్ళనాటు Mannual of District of Vizagapatam లో సమాచారముంది.

దుబాసి జగ్గారావుగారి పుత్రుడు సఫార్ సూర్యప్రకాశరావుగారి గూర్చి డా॥ బెంజా (క్రీ.శ. 1835) అతి నిరాడంబరుడు, ఆంగ్లభాషావేత్త, సాటి ఉన్నత వంశీయులలో ప్రత్యేకత, విశిష్టతగలవాడు. అనకాపల్లిలో ఆయన ఉద్యానవనం వెళ్ళి (గవర్నరురాక) చూచినట్లు వ్రాసెను.

గొ. సూ. నా. రావుగారి పుత్రుడు గొ. వెం. జ. గారు విశాఖ డాబా తోట) ఈయన మద్రాసులో సుప్రసిద్ధ ఖగోళశాస్త్రజ్ఞుడు టి. జి. టేలర్ గారి శిష్యుడు, గురుస్థానమున తాత్కాలికంగా గవర్నమెంట్ అస్ట్రా నమర్‌గా నుండెను. ఇటు కలకత్తా, అటు మద్రాసుమధ్య నక్షత్ర పరిశో ధనాలయం (క్రీ. శ. 1841) నిర్మించి. మద్రాసు, బెంగాలు గవర్న మెంటుకు సమాచారం ఇచ్చేవారు. ఈయన పెదతండ్రి వదినే డాబా తోటలో బొటానికల్ గార్డెన్స్ వేసెను. ఏరాడ కొండ (లోయతోట, డాల్ఫిన్స్ నోస్) మీద, డాబాతోటలో వాతావరణ పరిశోధనాగ్ధా ఫ్లాగ్‌స్టాఫ్‌లు నిల్పెను. విశ్వప్రయత్నం చేయగా లభించినదోపాత ఫొటో. తలపాగ ముందుభాగను చిరిగిపోయినది. రేఖాచిత్రముగా మారిన తైలవర్ణచిత్రము (చూ. ఫొటో).

వీరి ఏకైక సంతానం అచ్చయ్యమ్మ. ఈమె భర్త డిప్యూటీ కలక్టర్ రావుబహదూర్ అంకితం వేంకటనరసింగరావుగారు, F. R. A S. F. R. G. S. వీరి మామగారి వ్యాసకాన్నభివృద్ధి జేసారు. హిందూ కాలేజీకి భవనాలు, లక్ష రూపాయల విరాళమిచ్చి సతీ స్మృత్యర్థం మార్చినపేరు నేటి మిసెస్ ఎ. వి. ఎన్. కాలేజీ. వీరిఫొటోబ్లాకురానం తగా పాడైనది లభించెను. చెంపజుట్టు, బుగ్గమీసాలున్నవి.

వీరి పుత్రుడు రాజా ఆం. వేం.జగ్గారావుగారు (ఫొటో "మైలారదేవ"చూ) F. R. A. S., F. R. C. I., F. R. Met. Soc, F. A. S , FMU

అబ్జర్వేటరీని, గ్రంథ భాండారాన్ని అభివృద్ధిచేసారు. ఉచితవైద్యాలయం నెలకొల్పారు. "దృగ్గణిత పంచాంగం, దేవీ అష్టాంగ హృదయం" ప్రచురణందత్యాసక్తుడు. నాటి జమిందార్లలో ఇంగ్లాండు వెళ్ళినదీయనే. వివిధ దేశాల పురావస్తు సేకరణ చేసారు. తాంత్రిక శక్త్యుపాసకుడనీ, బెడిసికొట్టి మరణించెనందురు. వీరి అభిమానాలలో సాంకేతిక శాస్త్ర, సాహిత్యాలేగాక కార్టిఫ్స్, టెకోగ్రాఫ్స్‌న్నవట. వీరి భార్యలు ఐదు గురిలో ఇద్దరు స్వకులస్తులు. ముగ్గురు సంతానవతులు. ఇద్దరు సజీవులు ఎవరికి పుత్రసంతానము లేదు.

గొ. సూ. నా. రావుగారి మరోపుత్రుడు మహారాజా నారాయణ గజపతి రాయణంగారు, K.C.I E. (సూర్యాబాగ్, మహారాణి పేట) సాహితీ పరులూ, పోషకులేగాదు విశాఖ చాలా అభివృద్ధిచేసినారు. గొ.నా.గ. రావుగారు (చూ.ఫొటోలు "మైలారదేవ") స్త్రీ, శిశువుల చికిత్సాలయ భవనదాత, వ్యవస్థాపకుడు, అదే నేటి జనానా హాస్పిటల్. పూర్‌హౌస్ కీయన వితరణము ండెను. అంగ్లో వెర్నాక్యులర్ స్కూల్ (క్రీ.శ.1860) హిందూకాలేజీగా (క్రీ. శ. 1878) మారుటలో వీరి వితరణమున్నది. భార్య మహారాణీ చిట్టిజానకయ్యమ్మగారి వితరణమున్న నేటి సంస్థలు ఆంధ్రా మెడికల్ కాలేజీ, కింగ్ జార్జి హాస్పిటల్. గొ.నా.గ. రావుగారు స్థాపించిన హిందూ రీడింగ్ రూమ్ మెయిన్‌రోడ్డున ఉన్నది. వీరికి పురుష సంతతి లేదు. పుత్రిక వడ్వాన్‌రాణీ సీతాబాయి వితంతువు, సాహిత్య పోషకురాలు. మరొక పుత్రిక లక్ష్మినర్సమ్మ కురుపాంరాజా వైరిచర్ల వీరభద్రరాజుగారి పట్టమహిషి. వై.వీ. రాజాగారే కురుపాం మార్కెట్ దాత. వీరిపుత్రులు వై. నారాయణ గజపతిరాజుగారిది చెముటు ఎస్టేటు మరొకరు వై. సూర్యనారాయణరాజుగారిది తాల్చేరు (ఒరిస్సా) ఎస్టేటు కుమార్తె గంగపూర్ (ఒరిస్సా) రాణీ.

గొడేవారి కుదురుకు చెందిన వారొకరు చీపురుపల్లి ప్రొప్రయిటర్. క్షత్రవులైన కుటుంబమొకటున్నది. "సారంగధర" కర్త గొడే శ్రీరామ

మూర్తిగాతు జగన్నాధయోగిగారి పుత్రుడని విన్నాను. ఇది సరైన జగన్నాధ యోగి గొ.వే.జ. రావుగారు కారు.

పూర్వోక్త పత్రిజాసంస్థలు, రెండు మూడు గుడులూ, పేటలు, బాటలు పేర్లు దప్ప ఈసంస్థానాధీశ్వరుల నిర్మాణాలు, ఏర్పర్చిన నీటివనరులు, కష్టజీవులకై చేసిన పనులూ యన్నీ రూపుమాసెను.

ఈసంస్థానాధీశ్వరులు, ఆకులస్తులగూర్చి మెచ్చుకోదగిన దొకటున్నది, విశాల హృదయులు, కులతత్వ వాదులుకారు, భేషజాలకుపోరు. వీరి యల్లుళ్లూ, కోడళ్లలలో ఉత్కళ, వంగ, హిందీ, తమిళ ప్రాంతాలవారూ, బ్రాహ్మణ, క్షత్రియ, కమ్మ, కోమటి, తెలగ, బలిజవారూ, ఠాకూర్, సింగ్‌లూ ఉన్నట్లు తెలుస్తోంది. విజయపురి శ్రీపర్వతీయుల స్త్రీలపేర్లు పోలికలు వీరి గోత్రనామాలందున్న కారణమునసేమో తెలంగాణాలో వారు 'ఇక్ష్వాకు కులపారంపరులు' 'బౌద్ధమతానుకూల' పదప్రయోగం వ్యవహారం ఇటీవల గుర్తించాను.

★
★★

శుభాకాంక్షలతో

బి. రఘువీరయ్య,

ఫోన్ నెం. 53448

బేతె మాన్షన్స్, కషన్ గంజ్

హైదరాబాదు-500012

బౌద్ధశిథిలాలు "లంజ దిబ్బలు" ?

కాల గర్భమున కలసి దిబ్బలైన బౌద్ధక్షేత్రాలను సన్యాసి దిబ్బలు; సాని దిబ్బలు; భోగందాని దిబ్బలు, లంజ దిబ్బలు అంటున్నారు. ''ఏనుగుల వీరాస్వామిగారి కాశీయాత్ర" లో భట్టిప్రోలు శిథిలాలు లంజ మిట్ట. ఎవరు, ఎందుకు, ఏనాటినుండి ఈ పేరు పెట్టినదీ తెలియదు. సన్యాసితో దిబ్బ, బోడ, హుండా, మిట్ట కలిపి చెప్పడంలో న్యూనత లేదు.

రెండో పేరు స్త్రీ సంబంధం నేటి వాడుకలో నిందాకరము. బౌద్ధులను అపహాస్యం జేయడానికి ప్రచారం చేసారా ? సంస్కృతమెరుగని వారు పెట్టినపేరా ? తెలియక తికమక పడేవారికి మన పండిత పరిశోధకులొకరి 'భాష్యం' ("ఆంధ్రప్రభ" విజయవాడ 6-6-1965 సంచిక) .... శాలిహుండాము....ఆరుగొల్లు....ఇత్యాదిగా ప్రతిస్థలమునందు పురాతనమైన కోటలు శిథిలములై నిలచియే యున్నవి. అవి లేనిచోట చైత్య విహారములు లేనేలేవు. దీనిబట్టి ఆయా దుర్గములందుండి పాలించు ప్రభువుల భోగినులకై యితర ప్రదేశములనుండి వచ్చిన బౌద్ధ భిక్షువుల బౌద్ధసిద్ధిసాధనకై ఈయేడూకములు, విహారములు నిర్మితమైనవనుట నిశ్చయము. నిర్మాణములు లంజదిబ్బలు, భోగముదాని దిబ్బలు అను పేరులు నిలచియుండుటయే దీనికి ప్రబల నిదర్శనము. భోగినీ నిర్మాపితములు గనుక వీనికి పేరు వచ్చినదన్న విషయము చిరకాలమునుండి వచ్చుచున్న జనశ్రుతిలో నిలచియే యున్నది....

మతద్వేషము

ఎందుకు తామాపని చేస్తున్నది తెలియకనే మహ్మదీయ బాలురు హిందూ ప్రతిమాశకలాలపై ఉమ్మిట, ఉచ్చ పోయుట, గాళ్లు వేయుట మహా ఘనత వహించిన నిజాం రాజ్యంలో చూచాను. పల్లెటూరులో క్రైస్తవ మతప్రచారం మిస్సమ్మల మాటలూ విన్నాను.

పూర్వ బ్రాహ్మణ్యం విరోధులకు పరపతిలేకుండా ప్రచారం చేసింది. తరించడానికి ఇంత కర్మకాండ, తంతు తథాంగాలుండాలా? అనేవారిని వెలివేసింది. ఆప్రచారంలో నాస్తికులు, పాషండులు ధర్మచ్యుతులు - చార్వాక భౌతికవాదం, భాగురి లోకాయతం, భార్హస్పత్యాదులు. కాపాల, భైరవ, యామల, వామ, అర్హత, కాపిల, డామర, పాంచరాత్ర కాకుల, పాశుపత, సోమ, లాంగల, సాత్వతులకూ అదే 'శాపం' ఆజీవకులు వర్ణసంకరులు, శైవులు వేదబాహ్యులు. గోస్సలా ఆజీవకులనేకులు చేతిపనులు వారు, సంపదోత్పాకులు. జైన, బౌద్ధ, పాశుపత, లోకాయత, కాపిలులు అస్పృశ్యులన్నట్లు అంటిన సచేల స్నానం - కాపాలికుల నంటిన ఆదనంగా ప్రాయశ్చిత్తము. వీరందరూ దురాచారపరులు, శౌచాచార బహిష్కృతులు. భాగవతులుగూడ విరోధులు, "భాగవత పురాణము" లెఖను విజాతీయులు, హూణ, కిరాట, ఆభీర, యవన, ఆంధ్ర, ఖస, పుళిందులు భాగవతులు. కాపాలిక, బార్హస్పతులు తస్కరులు. వీరు పంథపేరిట భౌతికానంద ప్రీతులట.

బ్రాహ్మణ్యం, హిందూమతం వైదికంగాదు. దేశీయాచార సంస్కృతీ సమ్మిశ్రము, అశోకుని అనంతరం క్రీ.శ.6వ శతాబ్ది వరకూ వీరవిహారం చేయడంలో బ్రాహ్మణ్యంగూడా మారిందట. బ్రాహ్మణ్యంలో మార్పు తేగల్గినది బౌద్ధమొకటే అని పరిశోధకాభిప్రాయము. మందిని ఆకర్షించడానికి అనేక మతాల వలెనే బౌద్ధమూ దిగజారెను. ఆదిలో స్త్రీలకు, మూర్ఖులకు స్థానంలేని బౌద్ధంలో 'మంది ఎక్కువైన మఠానికి చేటు' - పూర్వం పంథాలు, మతాలు పరస్పర ద్వేషాలు ఉండేవట. సత్యాన్వేషణ చేసి నిజానిజాలు ప్రజలకు చెప్పాలిగాని జనశ్రుతి అంటూ దుష్ప్రచారాన్ని సమర్థించుట మంచిదికాదు. ఏరాజులు భోగినీ జనానికోసం, ఏరాజుల భోగినీజనం స్తూపనిర్మాణాలు చేసారు?

శ్రీకాకుళం జిల్లా జనసామాన్యం సాలిహుండా సాతవాహన సంబంధం చెప్పునేగాని స్త్రీ ప్రసక్తి లేదు. పురావస్తుశాఖవారు గుట్టుమీద చైత్య

విహారాలు, ఊర్లో నదీతీరాన వజ్రయాన ప్రతిమలు కనుగొన్నారు. సాలిహుండా హీనయాన, మహాయాన, వజ్రియాన బౌద్ధ క్షేత్రము. సమీపాన ఒక కళింగరాజధాని ఉండినేమోయని నేనూ వ్రాసాను. (The Sunday Standard, ఆంధ్రప్రదేశ్, The Andhra Pradesh, Journal of Andhra Historical Research Society). ఈ కట్టరహామ సంఘారామం క్రీ. శ. 7వ శతాబ్దానికే నిర్మానుష్యమైనది. అరుగొలను గూర్చి వేరు పుటలు చూడుడు.

మన ప్రాంతాల స్తూప, చైత్య విహారాలు క్రీ. పూ. 2- క్రీ. శ 3వ శతాబ్దాల మధ్యకాలానివని పరిశోధకాభిప్రాయము. నాగార్జునకొండ విజయపురి రాజులు- శాసనలు పోషణ, మరామ్మతుల జెప్పును. శాసనాల్లో నవకమ్మక శబ్దం వనకులము గూర్చినది. ఇక్ష్వాకుల నాటిదీ కమ్మకులం అని ధనవంతులు కొందరు భావించినట్లే బౌద్ధ శిధిలాల గూర్చి ఎవరికి తోచినట్లు వారూహించినారా ? శాసనస్థ 'కమ్మక' బిల్డింగ్ సూపర్వయిజర్.

బౌద్ధక్షేత్రాలూ అక్కడి కోటలూ సమకాలికములా ? సాహిత్యంలో కోటలు పురాతనం- కాని చారిత్రికంగా బౌద్ధక్షేత్రాలు పురాతనం- కాగా సాహిత్యంలోనున్న దుర్గ నిర్మాణ వర్ణన వాస్తవంగానున్న కోటలకు విభిన్నము. రాజులు ఒహుపత్నీకులు. వేంగీ చాళుక్య పూర్వరాజులకు భోగినిజనమున్న వైనమున్నదా ? కోస్తాలో విహార నిర్మాతలలో చివరి రాజు విష్ణుకుండిన గోవింద వర్మ (క్రీ. శ. 5వ శతాబ్దం) మన ప్రాంతాల బౌద్ధ క్షేత్రాలు, బౌద్ధుల అపార గ్రంథ భాండారాలూ, విజయపురీ, పల్లవులనాటి నుండీ భస్మీపటలమైన వైనమున్నది. భోగినీ జనంకైగాని, దుర్గాధిపతుల భోగినీ జనంగాని యేడూకముల కట్టించిన వైనమెరుగ గోరెదను.

ముణ్డపట్టు - బోడిగుండు

ఋషులు సర్వసంగ పరిత్యాగులుగారా. బ్రాహ్మణ్యం సన్యసించుట బౌద్ధులనుండి నేర్చెనేమో ! భిక్కులవతె గుండు చేయించి తాము జైన బౌద్ధులముకాము అనే బాహ్యచిహ్నంగా పిలక (చూడా) పెట్టిరేమో? బౌద్ధ భిక్కులకు ఆదిలో అంటు కత్తెరవలె బహుకురుచ వెంట్రుకలు. పిమ్మటి కాలమున జైన. బౌద్ధ భిక్కులు, భిక్కుణీలు తలగుండు చేయ నారంభించారు. విద్వజ్జన వేదాధ్యయన శోత్రియ బ్రాహ్మణుల గ్రామాలు, అగ్రహారాల పేరు చివర పట్టు ఉండుట సాధారణము. కళింగ అనంతవర్మ చోడదేవ గంగరాజు కొన్ని శాసనం (క్రీ. శ. 12వ శతాబ్ది) లో గార (గ్రామం) వద్దనున్న సాలిహుండామునే ముణ్ణ పట్టు అన్నాడు. అంటే బౌద్ధ సన్యాసుల తావు.

గుడిలో దేవునికి తలనీలాలు నీయడం సెక్స్ సంబంధంగా చెప్పారు కొందరు. మనిషికి సహజాకర్షణ, నిండుదనమిచ్చేవి. శిరోజాలు. తల గుండుచేయడం, బ్రాహ్మణుని పిలక గొరిగించడం తగని అవమానంగా భావించారు, పూర్వులు. రాజులు పగవారి తలగొరిగించి పరాభవించుట శాసనాలలోనూ ఉంది. నైతిక, సాంఘిక సందర్భాలలో స్త్రీ పురుషులను అవమానించే పద్ధతి నేడూ ఉన్నది. అహం, ఆకర్షణ తిరుక్షౌరం. దాసోహం భావం గావచ్చునీ గుండు ఆచారము గుండుచేయడం, బోడిగుండు సందర్భం గీర్వాణంలో ముణ్డ, ముణ్డి, ముణ్డిత శబ్దాలకు వచ్చిన తిప్పలు!

బోడితలవారు (జైన, బౌద్ధ సన్యాసులు) ఎదురైన దుశ్శకునంగా నమ్మింపజేసినదీ (ముద్రారాక్షసమ్) బ్రాహ్మణ్యమేనేమో ! వేదాలు, ఆదిలో బ్రాహ్మణ్యం అదేశించని ఆచారాలు అవసరాలబట్టి అమలు చేసారేమో, స్త్రీని దీవాల్యూ చేసారు. పూర్వాచారమైన నియోగాలు, స్త్రీ పునర్వివాహాలు నిషిద్ధం అయ్యాయి. బ్రాహ్మణిని సంభోగనికాశిం

చరాదనే ఆంక్షలూ, ధర్మసూత్రాలూ- చివరికి విగతభర్తృకకు మర్నా ఆంక్షలు, వారి జీవితాలు నిస్సారం, నిరర్థకం జేసారు. అలంకారాలు, ఆహార విహారాలతో పాటు శిరోజాలూ, ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యం కూడా క్షారంజేసారు. ఈ శ్రోత్రియులజూచి కొందరు సాంఘికంగా బ్రాహ్మణుల సాటివారమనే భ్రమలో విధవల తల గొరిగించ నారంభించారు. విధవను వెధవముండను జేసారు.

జైన, బౌద్ధ సన్యాసుల తల గుండు, విధవగుండు వెనుకనున్నది సంస్కృత ముణ్డ-ముణ్డీయన బోడితల (జైన, బౌద్ధ) సన్యాసి-జారిణి, భోగినీ గాదు. గొడ్రాలు (వంధ్య) కు సాంఘిక గౌరవం లేదు. మరోదేశంలో Vidua (విదవ) ధవుడుగల స్త్రీ, కాని వంధ్య-హిందూవిధవ ధవుడు లేనిది-సంతానవతి గారాదు, పురుష సంపర్కం నిషిద్ధము. హిందూ విధవకు సాంఘికగౌరవంతోబాటు కొన్ని హక్కులనూ గొరిగివేసారు. బోడితల సన్యాసుల శకునం నమ్మకం ఈమెకూ ఇచ్చారు, బట్టతలవాని నెత్తినా పెట్టారు. ముండ శబ్దం తల అర్థంలోనూ వాడినారు-ముండమాలినీ.

ఇక్ష్వాకులు క్రీ. పూ 5 4 శతాబ్దాల్లో వలసవచ్చి వేంగిని జయించి ప్రతీపాలపురం (భట్టిప్రోలు) రాజధానిగా పాలించారట. రాజు యశోధరుడు. పెద్దకొడుకు లిద్దరూ జైనసన్యాసులు, కనిష్టుడు యశోధరుని తర్వాతి రాజు. ఇతడు సర్పదష్టుడై నిస్సంతుగా మరణించెను. వారసత్వము నిల్చుటకు విశ్వవ్యాప్తమైన పురాతనాచారము - నియోగము ("బైబిల్" దేవరన్యాయం) మంత్రులు సన్యసించినవాడి నొకడిని రాజధానికి తెచ్చి కృతకృత్యులైనారట. పుట్టినవాడు ద్వితీయ యశోధరుడు. బీజదాత (పెదతండ్రి) బోడితల (ముణ్డీ-సన్యాసి) కాబట్టి మణ్డీసుతు డన్నారట. ఈ కుటుంబం "ముణ్డీయవంశ" మైనదట. ఈ "ముణ్డ" శబ్దంబట్టి వేంగీ ఇక్ష్వాకులు ముండా (ఆదిమ) జాతివారన్నారు కొందరు పరిశోధకులు. "ధర్మామృత" కన్నడకావ్యంలో కథ జైన

పరంగా ఉండడం కవిది ఆ మతమనీ, క్రీ.శ.12వ శతాబ్దానికి పూర్తయిన దనీ, అంశాలు విజయపురి రాజులనాటి వనిపించుననీ పరిశోధకాభిప్రాయము.

దేశంలో పలుప్రాంతాల ఇక్ష్వాకువంశ ప్రసక్తి, ప్రశస్తులున్నాయి. ఇతర దేశాల్లో శబ్దసామ్యాలున్నవి. నేడు ఈరాక్‌గానున్న దేశాన సహస్రాబ్దాల నాటి ఇషాకులన రాజులు, రాజప్రతినిధులు. జనవాణికి సాతవాహనుల కన్న ఇక్ష్వాకులు పురాతనులు. చాలా పురాతనం అనేందుకు 'ఇక్ష్వాకుల నాటిది' అంటారు. మనప్రాంతాల మరుపురానివారు ఇక్ష్వాకులు. ముండీయు (ఇక్ష్వాకు)ల నాటి క్షేత్రాలు (శిథిలాలు) భావంలో ముండ్రీ వాడినారా?

సాని-వెలయాలు

శ్రీకూర్మం-రెండుసార్లూ సానివీధి బోర్డుచూచాను. శ్రీ ఎస్.టి.పి.వి. కూర్మాచార్యులగారికి వ్రాయగా వచ్చిన సమాధానం - అది పూర్వం దేవదాసీల వీధి, వారు వెలయాళ్ళుకారు, ఒకేపురుషునితో జీవించారు.

మన బ్రాహ్మణులు భూసురులు. వీరూ, ఇతరదేశాల్లో పోలినవారూ రాజును దేవుని జేసారు. దేవాంశ సంభూతునిజేసారు. రాజునలరించడానికి రాజనర్తకి. ఊహలో రాజు గుడిలో దేవుడు ఈయన్నాట పాటల అలరించడానికి గుడిలో దేవదాసీలు. బ్రాహ్మణ్యం, మతాధిపతులూ రాజే దేవుడనుట విదేశీయుల నాకర్షించెను. రాజు దేవుడు కాడనే బౌద్ధప్రచారం కంబుజ (కంబోడియా) రాజ్యపతన కారణమైనవైనమున్నది. బౌద్ధం నశించిన పిమ్మటిదీ దేవదాసీ పద్ధతి బ్రాహ్మణ్యం ప్రారంభించినదే - ఐతే పురాతన జాతుల్లో, ఇతరదేశాల్లో ఈపోలికలున్నాయి. యజ్ఞాలు పవిత్రం, అవసరం అనుకున్న పురాతనకాలాన

బానిస స్త్రీలు పూర్ణకుంభాలుమోస్తూ ఆటుపాటులతో యజ్ఞవేదికల ప్రదక్షిణ. మెసపొటామియా గుడిచేటులు 'శిర్కాతు' లట.

గుడిసే (చే) టి అంటే నేటి జనవాక్యం జారిణి, వెలయాలు. కాని చిర కాలం దేవదాసీ, గుడిచేటి, నర్తకి, సాని- వెలయాలు, జారిణి కాదు. దేవదాసీలు, పోలినవారు కళాకారిణిలు, లౌక్యమెరిగిన వారు. మన పండితులేగాదు ఇతరదేశాల్లో (గ్రీసు) విద్వజ్జనులుకూడ ఇట్టి స్త్రీలలో గోష్ఠివినోదాలు జరిపిన వైనమున్నది. సుమారైదుశతాబ్దాల పూర్వం గూడా సానిఅంటె నర్తకి - జారిణి వెలయాలుగాదు. నాటి సానులు సాంఘికంగా ద్వితీయశ్రేణి మాన్యత గలవారు. వెలయాలు, జారిణి కున్నన్యూనతలేదు, గుడిసానులు ఒక కుల (వర్ణ) ము వారు కాదు. ప్రసవ వేదనాకాలమున మొక్కుకున్నవారు బాలికల గుడికి ఇచ్చే ఆచారముండెను. ఈబాలికలు దేవదాసీలు, దేవుని భోగినీ స్త్రీలు. కళాకారులకు కాలుజారే పరిస్థితులెక్కువ. హిందువులగుడిలో దేవుని భోగపత్నుల స్థాయి రానురాను దిగజారిన కారణాలనేకము. దేవుని భోగినీస్త్రీలు రాజులు, అధికారులు, అర్చకులు చేతుల్లో నలిగే పరిస్థితీ సహజమూ, సాధారణము. ఇప్పటివాడుక సాని, ముండఅంటే జారిణి వెలయాలు, ఉంపుడుకత్తె.

భక్తుల అజ్ఞానాన్ని, మానసిక దౌర్బల్యాన్ని మతంపై జీవించేవారు బాగా వినియోగించు కున్నారు మూఢవిశ్వాల సృష్టికిదే కారణము. ఇందులో గుడిలో దేవుని ప్రతినిధి అర్చకుని పాత్ర చాలాఉన్నది. మహాత్మ్యాలు, పోలికలు ఇతరదేశ మతాల్లోనూ ఉన్నాయి.

చక్రవర్తి మహారాజు స్వామి వగైరాశబ్దాలు దైవపరం - మతపరమై మతాధిపతులూ, రాజులూ వాడుకున్నారు. స్వామి-దేవుడు, రాజువగైరా స్వామిస్త్రీలింగంస్వామిని పవిత్రతాభావంలో బౌద్ధసన్యాసినినీ స్వామిని అన్నారు. హిందూ దేవదాసీలు స్వామినిలే. ఇతరంగా స్వామిని వ్యవ

హారార్ధాలు రాణి, యజమానురాలు గౌరవనీయమైనస్త్రీ. ముణ్డ, స్వామి సంస్కృతశబ్దాలు అర్ధాలూ మారిపోయాయి. పండితులు రండా మరచి పోయారు కనీసం క్రీ. శ. 12వ శతాబ్దంవరకూ ముణ్డ బోడితల భావంతో వాడిదేగాని విధవ, వెలయాలుగాదు. అలాగే కనీసం క్రీ.శ. 15వ శతాబ్దం వరకూ స్వామిని శబ్దార్థం జారిణి, వెలయాలు వగైరాగాదు. బౌద్ధస్వామిను (భిక్ఖుణీ) లంతరించి వేయేండ్లయినది స్వామిని వికృతిసాని శాసనాల్లో తెలంగాణా దుర్జయులు రాణివాసవుస్త్రీలు, నిడదవోలు చాళుక్యస్త్రీలు, పెనుగొండ పురవరాధీశ్వరుల స్త్రీలపేర్లుతో సానిఉన్నది. తెలుగువారికొందరి ఇంటి పేర్లలో (అప్పసాని, ముద్దసాని) సాని ఉన్నది. వీరందరూభోగము వగైరా అనగలమా? పతితస్త్రీ జనోద్ధరణ ప్రప్రథముంగా బౌద్ధంలోనూ పిమ్మట క్రైస్తవంలోనూ కనిపిస్తుంది సంఘటనలు మనప్రాంతానివికావు, అంతలో భోగినీ జనమనలేము. బౌద్ధభిక్షుణి, ముణ్డీ స్వామినులు మన ప్రాంతాల క్షేత్రనిర్మాణం చేసిరా? కార్లా(వెలూరక) క్షేత్ర నిర్మాతలు భిక్ఖుణీలని కొందరూహించారు.

"మైలారదేవ"లో మూర్లీ, మరులీ (కన్నడ, మరాఠీ) స్త్రీలగూర్చి వివరించాను. హిందువులు బాలికలను గుడికి కైంకర్యంచేసే ఆచారం ఉండేది. మతానికీ సెక్స్‌కూ చాలాసంబంధం ఉండడం రానున్న సంపుటిలో వివరిస్తాను. బహుపురాతన లైంగికాచారాలు మారిపోయినా మతానికి మరోసారి సెక్స్‌ను జోడించిన అవసరాలేర్పడినది మధ్యయుగాన్నుండే గాని బౌద్ధులనాడుకాదు. కన్నడిగ బసివిల్లో ఒకనాటి మాతృ ప్రాధాన్యత చిహ్నాలుండవచ్చును ఆస్థి, సంతానంపై హక్కులామెవే - వీటా పురుషు మార్చే ఆచారం ఉండేదట.

["కృష్ణా పత్రిక" హైదరాబాద్ సౌజన్యంతో నాప్రకటిత వ్యాసం 'ముణ్డ పర్రు' భాగాలిందులో చేర్చాను. ఈ వ్యాసభాగాలు "భారతి"కి ప్రచురణార్థం పంపాను.]

★
★★

గుడీ - గుంపా

పక్షులు గూడు జూచి నరుడు కొంపకట్టి ఉంటాడు. వాని మేధోవి కాసానికి కృషీవలదశ ప్రాతిపదిక. ఎండ, వానలు రక్షణ, భద్రత కొంప అవసరం నమ్మకాల్లో ప్రయోజనాల్లో తనదైవానికి కొంప అవ సరమనిపించెను. నరుని అన్వేషణ, అవసరాలు, ఆలోచనలు నాగరికతకు బీజము. మతము, దేవుడు, గుడి అనేకరంగాల్లో సాంఘిక సమైక్యతకు ఒకనాటి పట్టుగొమ్మలు. నీటి వనరులున్నచోట సాగు, నివాసము. గుడికట్టుట అంతే. గుడులున్న తావులే వాణిజ్య కేంద్రాలయ్యెను. యోగమూర్తులకు నదీతీరాన, వీరమూర్తులకు పర్వతాగ్రాన, అభిచారికా మూర్తులకు అడవుల్లో, పొలిమేరల్లో గుడి కట్టారు.

గుడి గుండ్రము కొంపా గుడీ [గుంపా] ఒకే పోలికవి. కొంత కాలము మన్నగల కొంపలూ గుడులూ కట్టినది ఇటికల ఉపయోగం ఎరిగిన వారు. నరుని నాగరికత 'పురుటిగది' మెసపొటామియా అంటారు. కృషీవలదశ నాటి ఆలోచనలు, పిమ్మటి గ్రహ, నక్షత్ర గతుల గూర్చిన నమ్మకాల్లో దివిజలోకము అకాశము. కొండలమీదా, ఎత్తైనతావుల్లో, సమతల ప్రదేశాల్లో, ఎత్తుగా గుడి కట్టారు. ఇప్పటి ఈరాక్‌లో నాల్గువేలేండ్లనాడు కట్టిన గుడి (జగ్గు రథ్ - జగద్రథ) గోపురం పోలిక ఏడంతస్తులది - వారి రక్షక దైవాలు ఏడుగురు. సప్త సంఖ్యా ప్రాముఖ్యత సుమెరియనుల నుండి వ్యాపించెనా?

గుడి కట్టుట - అతిపురాతనమైన ఆత్మ, పిత్రృపూజ, మరణానంతరం ఆత్మ ఉనికి గూర్చిన నమ్మకాలు. ఈజిప్టులో మృతదేహాల భద్రం (మమ్మీ) చేసేపద్ధతిలో పిరమిడ్ పోలిక బౌద్ధుల శారీరక స్తూపాలు. భౌతికావశేషాలు నిక్షింపంజేసి పూజించేవారు. భూమినుండి జూచిన చుట్టూ ఆకాశం బోర్లించిన మూకుడు పోలిక. గుడి మరో రూపము రథము. ఏడంతస్తుల జగద్రథ భావం మనగోపురం, గుడిశిఖరం-గుడిలో

ప్రతిమా శీర్ష ం, కిరీటు మంటూరు. ఆదిలో గుడులూ, ప్రతిమలూ మృద్దారు నిర్మితాలు కాలగర్భంలో కలిసాయి. శ్రోత్రియాలకీనాడు మృద్దారు నిర్మితాలు పామరజనానివైనాయి.

భయంనుండి భక్తివచ్చెను. మంది నయాన చెప్పినవినరు భయపెట్టడం బాగాపనిచేసింది. దైవాన్ని భయంకరుని చేసారు. నరుడు తన భయాతి దోళనల్లో దేవుని రూపకల్పన చేసాడు. అందులో వింతరూపాలు. మతాచార్యుని మానవాతీత శక్తులున్న వ్యక్తిగా భావించారు. ఆచార్యులవలంబించిన ట్రిక్కులు, మాజిక్కులు అనేకము. మంత్రతంత్రాలకు జ్యోతిష్యం జోడించారు. ధ్యానమూ, సర్గుణ, నిరాకార ఏకేశ్వరోపాసనాలదులకు ఏకాగ్రిత, మనోనిగ్రిహమవసరం - జనాకర్షితంకాలేదు. ఆది జనుల నాటి అనేకశ్వరోపాసన తిరిగి పెంచిన మతాలూ, ప్రతిమల ప్రభావం మందిపె బాగాపనిచేయడంతో శతాబాలుగా మతానికి మహారాజయోగం పట్టెను. ఆదిమానవులు తొలిగా ఊహించిన దైవం అండం, పిండం, గుంద్రాయి, స్త్రీ, ఆదిశక్తి, అమ్మతల్లి అంటారు. ఆమె సృష్టి, స్థితి, లయ కారిణి. అమ్మవారి గుడులు రూపాలు ఆడవుల్లో, కొండలమీద, చెట్లక్రింద ఉన్నవి.

ప్రకృతి-పురుష, క్షేత్ర-బీజ, స్త్రీ-పురుష, సంపర్కం-సృష్టి స్త్రీ-పురుష రూపాలు బూతుపూజలు, ఆకారాల కారణాల్లో ఒకటి 'జాతస్య మరణం ధ్రువం, పునరపి జననం పునరపి మరణం' భావాలు' శాశ్వతంగా అమరత్వం సిద్ధించాలనే కోర్కెలుకూడా అర్చనావిధానాల్లో ఉన్నాయి. మర్మాంగ రూపార్చనలూ, తాంత్రిక, రక్తాభిషేకాలు, వీర్యతర్పణ, రత్యర్చన, ఆత్మార్పణలు, బలులు వగైరా మనదేశాన, ఇతరదేశాల్లోనూ మర్మాంగరూప మూర్తులున్నాయి. వాటికికాస్త విభిన్నంగా అశ్లీలం అనిపించని శివలింగం - నిలువునా రంధ్రం - పోలికలు స్తూపంలోనూ ఉన్నాయి. ఒకనాటి కాల్పనిక చిహ్నాలు త్రికోణం, రెండుసున్నాలు,

గుండ్రాయి, స్తంభాకృతి. కృషితెలియని వైదికార్యులు దేశిజనార్చి తరూపాలబట్టి 'మూరదేవ, శిశ్నదేవ' అనుంటారు. గోపాలక - కృషీవల జనవిశ్వాసాలలో బూతు అనిపించే వున్నాయి. కనానీయ(రైతులు) అశ్లీలార్చనలను గొర్రెలకాపర్లు హిబ్రూలు దుయ్యబట్టారు. "బైబిల్"లో లజ్, షెకెమ్‌లలో జాకబు నిలిపినది స్తంభం పవిత్రము - అషెరా, మశ్బా (స్థాణు). మజ్జెబాత్ అర్థం పురుషాంగాకృతి

రాజధాని నగరాల తూర్పున శిలాస్తంభ ప్రతిష్ట, పురాతనాచారము జనులీస్తంభాన్ని స్పృశించుట, ప్రదక్షిణించుట - జయస్తంభమై చివరికి శివలింగభావము. దీని చుట్టూ కంచె, పిట్టగోడ (శివాలయం) గుడి అయినట్లే చెట్టు, చుట్టూ కంచె స్తూపారాధనగా మారెనని పరిశోధకాభిప్రాయము. జీవంగూర్చిన నమ్మకాలలో చెట్టు, పామూ గూర్చిచాలా ఉన్నది. గర్భగుడి గుండ్రం - మధ్య శివలింగం అదేభావం స్తూపం. శివుడు లయకారి, శ్మశానవాసి. స్తూపంలో చనిపోయినవారి సంబంధం చైత్యశబ్ద మాతృక వైదికపు చితి అంటారు. అగ్ని-పృథ్వీభావమే స్తూపం అని పరిశోధకాభిప్రాయము. మానవాతీత, స్త్రీ-పురుష, ఉభయలింగ వగైరా భావాలలో ఏర్పడిన దేవునిరూపాలలో - సంధిగ్ధావస్థలో దేవుని శరీరం ఖేచర, భూచర, జలచర మిశ్రమరూపాలు, తలతప్ప శరీరం నరునిపోలిక నరుడు దేవుడికి తనరూపమిచ్చుటకు పట్టిన కాలం సహస్రాబ్దాలు.

దేవతలను పూజించుటమాని జనులు జారూక, ఐడూకముల పూజిస్తారనే "మహాభారత" సూచన స్తూపారాధన. నాటి నిర్మాణాలలో మూడు అంతస్తులున్నవట - అవి బౌద్ధులవో, శైవులవో తెలియదు. మూడు అంతస్తుల గుడీ, ఆపైన శిఖరం, పైన శివలింగము ఇప్పటి అప్పటికుండెనట. వనదేశాన పురాతనసిర్మాణాలు కాలగర్భాన కలసిపోయినా, ఉన్నవాట్లో బౌద్ధుల గుంపులే పురాతనమనిపించును. ఇవి అంతస్తులన్నవే.

గుంపా

ఆదిమానవుల నిదర్శనాలు చెట్లు, తొర్రలు, గోతులు, గుహలు. బౌద్ధం మొదటి సర్వసంగ పరిత్యాగుల మతము. సంచార, యాచనా జీవులు. వానాకాలానవ్రాతం తాత్కాలిక సామూహిక స్థిరనివాసము. వస్సావాసనాడు భిక్కులెక్కువగా గుహలలో తలదాచుకొనేవారు. గుహా నివాసము బౌద్ధంలో పెద్దమలుపు. కొండలు దొలచి క్షేత్రాల నిర్మించారు. ఆదిజనుల గుడిసె పోలిక. ఇటికి, రాయి ఉపయోగించినప్పుడూ, కొండలు దొచినప్పుడూ అపాత పద్ధతి మరువలేదు.

"గుడి-గుంపా"కు "మైలార దేవ"తో పోల్చిన ప్రచార వ్యయం పదిరెట్లు ఎక్కువ. కాని వచ్చిన జాబులబట్టి ఆ పాఠకులు గుంపాఅంటే ఏమిటో తెలియనివారు, అదొక వస్తువు అనుకొన్నట్లుంది. కొంప, గుంప అర్థం ఒకటే. గుంప బౌద్ధుల పేటెంట్ గుహాలయము. గుహావాసము బౌద్ధుల మేధోవికాసానికి ప్రాతిపదిక, గుంపలే దేశీ, విదేశీ విద్వజ్జన పరిషత్తులు, గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయాలు, విజ్ఞాన కళా కేందాలు, పరిశోధనాలయా లైనవి. బౌద్ధులు చతుర్వేద, షడంగ, దశగ్రంథ పఠన, చతుర్దశ విద్యాకేంద్ర, అష్టాదశ శిల్ప శిక్షణాలయ - వగైరా గుహావాసం నాటివి బ్రాహ్మణ్యంతోపోల్చిన బౌద్ధులానాడు సకల విద్యాపారంగతులు, విద్యాప్యాప్తి జేసారు. నాటి బ్రాహ్మణ్యం విద్య(వేదాలు) జనులెరుగని భాష(సంస్కృతం)లో 'దాచి' మతవిద్య ముఖ్యంజేసి, ఇతరులకు వేదాధ్యయనం, వినే'యోగం' లేకుండాచేసారు,

గుంపాజీవనంలో హీనయానుల బుద్ధుసికే గాదు అలంకార శిల్పంలో గూడ మానవరూప శిల్పచిత్రాలుకూడదన్నారు. వారి అలంకారశిల్పం లతావృక్షాలు, బుద్ధుని సాంకేతిక చిహ్నాలు పాదములు, బిమ్మటివి బుద్ధుని జీవిత విశేషాలు, జాతక కథలు. ఈకథలు చేర్పులు, మార్పు

లతో విశ్వవ్యాప్తమయ్యేను. బుద్ధునికి, మతానికి సంబంధంలేని శిల్ప చిత్రణలలో సమకాలిక జనుల గాథ, నగర జనజీవితాలు, రూపురేఖలు, మానవుని అనుభూతులు, అవస్థలు, అశ్లీలమనిపించని శృంగార శిల్పము (చూ.ఫోటో).

క్రీ.పూ.2 - క్రీ.శ. 4 శతాబ్దాలమధ్య భిక్కులు సాధించిన వాస్తు, శిల్ప, విద్యానైపుణ్యాలను బహుథా సద్వినియోగం చేయగల్గినది బ్రాహ్మణ్యం, మార్పులు, చేర్పులు, మెరుగులు దిద్దెను. బ్రాహ్మణ్యం ఇచ్చిన క్రియా శక్తి, చేసిన మంచిపనులు మరోసందర్భాన వివరిస్తాను. విరాగులనుండి గ్రహించిన వాటిని రాగమయం చేసారేగాని జనాకర్షణకు బూతు బొమ్మలు చేర్చారనడం నేనంగీకరించను. మరోసంపుటిలో వివరిస్తాను.

పోలికలు - ఇతరదేశాల దృష్టిలో ఉంచుకొని అహరహం సోషలిజం, డెమాక్రసీ వల్లించే రాజకీయ రాజాలు తెలియదగినది - భిక్కులకు స్వంత ఆస్తిలేదు, ప్రజాస్వామికమున్న సామూహిక జీవనము - వాస్తు, విద్యా, శిల్పం - అనేక రంగాలలో ఇతరులకు మార్గదర్శకులు - కుశీనగర బుద్ధ నిర్వాణ శయన భంగిమ - శైవ, వైష్ణవ, శేషశాయి వగైరా - కుమారీ దేవీ విహార(సారనాథ) శిల్ప వర్ణన - మధూకేశ్వరాలయ(ముఖలింగం) ద్వారశిల్ప వర్ణన. జాతక కథలు విశ్వవ్యాప్తం - క్రైస్తవ తదితర మతాలలో కథలు. నాగార్జునకొండ శాసనాలు తమకు అక్షయ సుకృతి, రాజుక్షేమారోగ్యాలు, పుణ్యార్థం, లోకకల్యాణార్థం దీపదానాలు - క్రీ.శ. 5వ శతాబ్దంనుండీ హిందూ దేవాలయదాన శాసనాలు. జనులు భిక్కులకిచ్చినవి తట్టలు, చీపురు కట్టలు, విసనకర్రలు - హీన మీనాడు గురువులు, బ్రాహ్మణులకిచ్చేవి విసనకర్రలు. వెలూరక (కార్లా క్రీ.పూ. 2వ శతాబ్దం) గుంపాలో సూర్యకిరణాలు స్తూపాన్నితాకే ఏర్పాటు - శతాబ్దములపిమ్మటి హిందూనిర్మాణాలలో మూర్తిని స్పశించే సూర్యకిరణాలు. నలుమూలల వేదికలు, స్తంభాలు - హిందూ పంచాయతన

దేవాలయాలు-వస్సవాస జీవనము (గుంపా) రామ కన్నది, విన్నది, తలచినదీ ఆచార్యునికి వెల్లడించే ఆచారము-హిందువులు ఆపత్కాల, మరణసమయాల్లో దాచిన సత్యం వెల్లడించుట క్రైస్తవుల కన్ఫెషన్-జంధ్యాలపౌర్ణమి, రథయాత్ర, శ్రీపాదాలు, ఆరోగ్యమే మహాభాగ్యం, క్లీన్లినెస్ ఈజ్ గాడ్లీనెస్, సత్యంవద వగైరా వెనుకనున్నది బౌద్ధం-

(The Economic Times బొంబాయి సౌజన్యమున 18-2-1973 సంచికలో ప్రచురితమైన నా సచిత్ర వ్యాసభాగా లిందు జేర్చాను.)

★
★★

S. D. A. ఏజన్సీస్

(Estd. 1940)

రిపోర్టర్ వర్మవీధి,

తాడేపల్లిగూడెం - 534101

ఆథరైజ్డ్ ఏజంట్స్:

BLITZ, JS, STIR,

యోజన, చందమామ, విజయచిత్ర, తరుణ

YUVA BHARATI Etc.,

ఎల్లమ్మ ఏకవీర రేణుక

పెబీకె, పెబికరాజులు, పురగిరి క్షత్రియులు అనబడుచున్నవారి కులకథ.

భోగవతీరాజు, గిరిరాజు సంతానము సిద్ధిరాజు, రేణుక. పాఠాంతరం పుట్టలో దొరికారు. సిద్ధరాజు పుత్రులు వీరమల్లాదులు. వీరమల్లు వంశకర్త. పరశురాముకి వెలిచి సిద్ధరాజాదులు సార్ధవాహజీవులై క్షత్రియోచిత సంస్కారాలు పీడినారు. గిరిరాజనందన రేణుక జమదగ్ని భార్య. వీరి పుత్రులలో పరశురాముడు కనిష్టుడు. పుత్రిక గౌరి లేక వీరగౌరి. పాఠాంతరం గౌరి పెంపుడుబిడ్డ, ఆకాశమునుండి రాలెను. రేణుకావాసము మాహురి. "మాతపురాణము"న రేణుక ఆకాశమునుండి రాలెను. "మల్లారి మహాత్మ్యము", "కర్ణకులీనుల ఘనచరిత్ర" (ముద్రిత), "మల్లర విజయము" (ముద్రిత)ల్లో సంఘటనలు వీరమల్లు రత్నవర్తకుడిగా మాహురిజేరి పరశురాముడు లేనిసమయాన మేనత్తకూతురు గౌరి నెత్తుకవచ్చి-రాక్షసవివాహము. పరశురామునితో యుద్ధం, మైలారదేవుని ప్రసక్తి-చూ "మైలారదేవ". ఈ వీరమల్లు మేనత్త రేణుక దేవత, ఋషిపత్ని, ఎల్లమ్మ, ఏకవీర, క్షత్రియాంతకుని తల్లి, స్త్రీల దేవత, రోగాల దేవత, సృష్టి, పంట, కాలదేవత, బహుపురాతన మాతాదేవి, జలాధిష్టానదేవత, రక్షకదేవత, ఓషధీ, చంద్రాధిష్ఠానదేవి. కథలూ, రూపాలూ పరస్పర భిన్నము-సందేహాల పుట్ట-ఇతరదేశాల్లో పోలిన కథలు, మూర్తులున్నవి

క్రీడాభిరామ

రేణుకావర్ణన ఫణిరాజమండన; సోమసూర్యానలనేత్ర; శోభనాకార; నీలవేణి, ఇంద్మలోచన (నీలోత్పలాక్షి); ఇందిరాపరుని తల్లి; జగదంబ; దేవ, ము , సిద్ధసేవ్య; భార్గవజమదగ్ని సతి; గిరిరాజనందన; నిత్యకల్యాణి; అదిశక్తి; వేదవేదాంతసార; ఏకవీర; కొడుకుచే 21 సార్లు నరుల బంధించెను [illegible]

త్రేతా-ద్వాపరయుగ సంధ్యానాటిది. కాకతమ్మకు సైదోడు. రాజు నాంధ్ర....రట్టుకత్తె, జమదగ్ని ...వేడ్కకత్తె, క్షత్రియుల....కోపకత్తె, బవసీల....రంతుకత్తె, పల్లికదేబెల తల్లి. ఓలిమిగదుల్లువాగుతో ఓలలా డును. ఈమె క్షేత్రాలు మండపాక, పెనుమాక, మాహురము, నాగ వరము, పోలాస, ఓరుగల్లు గుడికి వేపమండల తోరణాలు, పంబలవాగి పరశురాముని పదాలు, జనంగస్త్రీల స్తుతిగానము- అకలంకస్థితిగోరి ఆర్చన, అధ్యాహ్రింకార మధ్యాత్మ, దిసమొల భక్తురాంధ్రు.

మండపాక : వేరుపుటలు "మైలారదేవ" చూడుడు. ఎల్లమ్మ-ఎల్లా రమ్మ అగ్గం జగన్మాత. ఇక్కడి ఎల్లారమ్మ చతుర్భుజ ఆయుధపాణి, మూపికచిహ్నమున్నది (చూ. ఫొటో). దిగువ వేరు పీఠమున స్త్రీ పెడతలబోలిన గుంద్రా యున్నది. మెతుకు జిల్లాలో మరో మండపాక ఉన్నదట. వివరాలు తెలియవు. "అంధ్రపత్రిక" 1959 స్వాతంత్ర్యదిన సంచికలో నా సచిత్ర వార్తావ్యాసం-విమర్శించిన డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు ఎల్లారమ్మనే కాకతి, నృగాలచిహ్న, గుం ద్రాయి ఏకవీర, సైదోడు వగైరా భావించారు. మా వాదప్రతివాదములు ఆ సందర్భంగా శ్రీ వేటూరి శంకరశాస్త్రిగారి సచిత్రవ్యాస, శర్మగారి వ్యాసం 1960-62 మధ్య "భారతి" సంచికలు చూడుడు.

పెనుమాక : బెజవాడ, మంగళగిరినుండి పోవచ్చును. గ్రామకరణం శ్రీ దొంతంరాజు శేషగిరిరావుగారర్పిన వివరాలు. ఎల్లమ్మ, ఏకవీర, రేణుకల్లేరు. ఎల్లారమ్మగుడి ఉన్నది, లోపల ఏమీలేదు. గుడిదగ్గర దిగుడుబావి ఉన్నది. ఎల్లారమ్మ ఆవుదూడగా మారి బావిలో దూకి అంతర్ధానమై కాశీదగ్గర పెనుమాక ఎల్లారమ్మగా పూజింపబడుచున్నది. అనావృష్టి, అంటువ్యాధులు ప్రబలినప్పుడూ, జ్యేష్టమాసం తొలి అదివారా ల్లో గుడిముందు రాళ్లు నిల్పి పొంగలి పెట్టెదరు. పెనుమాక చేరువనే 'విష్ణుకొండిన్య'ని ఉండవల్లి గుహలున్నవి.

నాగవరము : వివరాలు తెలియవు. నల్గొండ జిల్లాలో విష్ణుకుండినుల బౌద్ధశిథిలాలు, ఇంద్రపాలనగరం, చేరువనే నాగవరమను గ్రామమున ఎల్లమ్మగుడీ, పరశురాముని పదాలు-"భారతి" లో చదివాను.

ఓరుగల్లు : కోటలో శిథిలప్రతిమలు ●సంఖ్యాకంగా ఉన్నాయి. ప్రేత సంస్థా, మృగాలచిహ్నాల్లేని చతుర్భుజామూర్తులు కొన్నిటిని ఎల్లమ్మ, రేణుక ●ంటున్నారు. చూ. "మైలారదేవ", "భారతి". మొగిలిచర్లలో రుద్రమదేవి విజయార్ధం ఏకవీరను గొల్చెనట. మొగిలిచర్ల గుడిలో ప్రతిమ లేదు, సర్పచిహ్న మున్నదట. హన్మకొండ భద్రకాళి, పద్మాక్షి గార్గసక్తి, 'కాకతి' (చూ. ఫొటో) ల నెవరూ రేణుక యనలేదు. మట్టివాడలో లభించిన ప్రతిమ చేత పుస్తక మున్నందున గాయత్రి అనుకున్నాను. ఐనా ఈ 'వేదవేదాంతసార' ఈమె యేమో పరిశోధనీయము ఇటీవల వరంగల్‌లో దొండపాడు కాకతమ్మ (శ్రీ. వే. ప్ర. శాస్త్రిగారు ప్రకటించినది) ను పోలిన ప్రతిమ లభించినట్లు డాక్టర్ రామరాజుగారన్నారు దొండపాడు కాకతమ్మ దగ్గరున్నది వరాహమైతే ఆ మూర్తి రేణుక అని సందేహించ దగును. కాగా అది కాకతీయుల కన్న పురాతన శిల్పము.

పొలవాస : కరీంనగర్ జిల్లా ప్రాంతము. జగిత్యాల, కరీంనగర్, పెదపల్లి లో ఏ వివరం లభించలేదు. కాని కరీంనగర్ జిల్లాలో ఏదో బస్సు రూట్‌లో రోడ్డుప్రక్కనే గుడీ, అందులో ఆసీనభంగిమ పెద్దప్రతిమ, పెద్దమ్మ ఉన్నట్లు లేబర్ ఆఫీసర్ శ్రీ జి. అంజయ్య చెప్పారు.

మాహురి : ఒకనాటి వాణిజ్యకేంద్రం, అష్టాదశశక్తిపీఠాల్లో ఒకటి అప్పటికి సరైన సౌకర్యాలులేక ప్రోగ్రాం ప్రకారం ప్రయాణాలైనందున ఆదిలాబాద వెళ్లినప్పుడు మాహురి పోలేదు. మహానుభావపంథ-దత్తాత్రేయ; కాలమేఘస్వామి, సరస్వతి ఉన్నారట. మాహురి మాతా

పురి, మాహుళీ, మావుళీ యనబడెను. ఇదేపేరిట క్షేత్రాలింకా ఉన్నాయి. గోవిందరావు, ఎస్. ఎల్. వైద్యాగార్లిచ్చిన వివరాలు. రేణుక గుడి కొండపైనున్నది. స్త్రీ శీర్షమూర్తి (చూ. ఫొటో) కి కుంకుమ, సింధూరార్చన. తలకు పార్శ్వాల్లో చిన్న చేతులున్నవి. భక్తులు గాజులు తొడిగెదరు. రావుగారు తెలుగు 'శూద్రాదులు' యెల్లాయి, యెల్లమ్మ అనెదరన్నారు, గుడిలో వేరు మూర్తి లేదు.

పాముల పుట్ట : విశాఖపట్నం గొడేవారితో వచ్చిన దేవతగానోపును. మహారాణీపేట సూర్యాబాగ్ వెనుక ఎల్లమ్మతోట, ఏటాజాతర. ఎల్లమ్మ రూపం నిలువెత్తు పాములపుట్ట. పుట్టపై చిలకడ దుంపలు విసరేవారు.

శ్రీ వే. ప్ర. శాస్త్రిగారు : నా సందేహాలువిన్న ప్రభాకరశాస్త్రిగారు పేర్కొన్న "నింబజా మహాత్మ్యము" లభించలేదు. తంజావూరు సరస్వతీ మహల్ వారినుండి జవాబులేదు. "చాటుపద్య మణిమంజరి"లో వెలుగోటి యాచమనాయకుని ధాటికోర్వలేని 'వైరులు యల్లమ్మ, కోటమ్మ పుట్టలమ్మ, మహామాయ శరణుజొచ్చిరి - 'పదవీటి యల్లమ్మ పల్కొడి వీరు' లున్నారు.

శ్రీ డా. గో. మూర్తిగారు : "భారతి"లో వ్రాసిన విషయాలు. 'చాముండీ లక్షణం హ్యావమేకబేరేచ తత్సమం, కాబట్టి స్త్రీ సూచన లేకున్నా ఏక వీరనే సూచిస్తున్నది. ఏకవీరది దిసమొల, సంహారక శక్తికాదు. గుడి మల్లామలో, పలక్కాడులో ఏకవీర శీర్షమూర్తి. పలక్కాడులో చెంత పరశురాముడున్నాడు. మహారాష్ట్ర, చిపళూణ, కర్ణాటక సవదత్తి రేణుక శీర్షమూర్తి. ఉండవల్లి యెల్లమ్మ మరోపేరు హేమలా మరాఠీ స్త్రీల కంఠమాలలో ఈమె చతుర్భుజ. డా. రామరాజుగారి మసుకరేని కథ పేర్కొంటూ నల్గొండజిల్లా పానుగల్లు శిల్పం ప్రకటించారు. బొమ్మలో

స్త్రీ రేణుక, చేరువ నక్క, మరుగుజ్జు (మసుకరేను). దీనివల్ల చాముండా, రేణుకా ఇద్దరితోనూ నక్కఉన్నది.

శ్రీ వే. భం. శాస్త్రిగారు : "భారతి"లో సచిత్ర వ్యాసంవేసారు. కీ. శే. శ్రీ వే. ప్ర. శాస్త్రిగారు సేకరించిన ప్రతిమల్లో రెండు ఆకుంచిత దక్షిణ పాదంతో నిలచి ఉన్నవి. ఒకటి ఏకవీరగా వచ్చునని శ్రీ ప్ర.శా.గారు సందేహించారు. ఆయుధాలు, వాహనాలు కాకతిపోలిక. ఏకవీర ముక్త కేశిని, దిసమొల, మెడలో పూసల కంఠెగలది. తల విరియ బోసికొనుట, పూసలకంఠె, నిలబడి యుండుట ఏకవీర లక్షణాలు గావచ్చును.

శ్రీ సు. ప్ర. రెడ్డిగారు : హైదరాబాద సంభాషణల్లోనూ, "అంధ్రుల సాంఘిక చరిత్ర" లోనూ శ్రీ ప్రతాపరెడ్డిగారి పరిశీలన - ఏకవీరలో జైన, బౌద్ధ సందేహాలు. ఎల్లమ్మా, రేణుక ఈమెయే. ఓరుగల్లులో ఎల్లమ్మ బజారుండెను. శివశక్తి పేరిట శూద్రజాతులవారు చాలా అమ్మవార్లగొల్చేవారు. ఆ దేవతలు కామాక్షి, మహాకాళి, చండి, నక్కజియ్య, కాళీ, కంచిక, వింధ్యవాసినీ, ఏకవీర, కాకిత మూలశక్తి. పసుపు బొట్టు, మెడలో దేవి తోలుపాదాలు, గవ్వలపేరు, పళ్లెంలో పసుపు, కుడిచేత నాగపడికోల, చెంగావిచీర, నీలం రవికతో మాదిగ జోగురాలు పరశురాముని పదాలు పాడుచూ యాచన. మాహురమ్మ దిసమొల జైన సంప్రదాయము. జైనమున పురుషులు మాత్రమే దిసమొలవారు.

శ్రీ బి. రా రాజుగారు : "తెలుగు జానపద గేయ సాహిత్యము" శ్రీ రాజుగారికి డాక్టరేట్ తెచ్చెను. తెలంగాణా జముకుల వారి ఎల్లమ్మ కథ - ఎలిగొండ, సలిగొండ రాజు గౌతముడు, భార్య అహల్య. దేవునికి ఎర్రకోర్రలు సమర్పించ దలచిన గౌతముడు సాగుచేయుటకు మర్రి

చెట్టును నరికెను. మానులోనున్న 12 తలల పామును చంపెను. సముద్ర స్నానం చేయబోవుచుండగా దారితో తేకు చెట్టుక్రింద సృష్టి కార్యం చేస్తున్న నక్కలు కనిపించెను. అహల్య దగ్గరనుండి చూడ గోరగా చెట్టువద్దకుపోగా నక్కలు విడిపోయెను. తేకుఆకుపై బడిన నక్క బీజమునుండి జమదగ్ని పుట్టెను. శివపురం రాజు శంకరుడు కుమార్తె రేణుకను జమదగ్నికిచ్చి పెండ్లిజేసెను. మైసమాపురం అరణ మిచ్చెను. నాగరాజునుండి వడ్లుతెచ్చి రేణుక భర్తను జూచుటకు మావురము పోయెను. నీరుతేబోయిన రేణుక చెలువులో సృష్టికార్యం చేస్తున్న కప్పలజూచి మైసమాపురమున ఉన్న తామాట్లా నందించేవారి మిగదా యనుకొనెను. దివ్యదృష్టినది యెరిగిన జమదగ్ని తనవంటి మోది మట్టితో మనుకరేను డను మాదిగను సృష్టించి ఆమెవద్దకంపెను. వాడామెను పొందగోరి, తిరస్కరింపబడి, మాయమయ్యెను. వచ్చిన రేణుక తల నరకమన్న పిత్రాజ్ఞ పరశురాముడు నెరవేర్చెను. పరశు రాముడు కోరగా జమదగ్ని ఆమెను బ్రతికించెను. రేణుక పుత్రులతో మైసమాపురము చేరెను. చెంబుగిరి కార్తవరాజు జమదగ్నిని చంపెను. భర్త్రు మరణము రేణుక పుత్రులెరుగ నీయలేదు ఆటులలో పరశు రాముడు తండ్రిలేని వాడనే హేళన వలన తల్లినడుగ వచ్చెను. పరశు రామునికి భయపడి మాతవాడలో మాదిగవారు చర్మాలు నానవేసే గోలెములో దాగెను. తల్లిని కొట్టబోయినందున కొడుకు పశ్చాత్తాప మున చేయి ఖండించు కొనెను. ఆ హస్తం తెలంగాణమున ఉప్పలిమైస పేరిట పూజింపబడెను. కొందరికీచేయి ఇలవేల్పు పరశురాముడు తల్లిదీవనలంది కార్తవరాజును జంపెను. (ఉప్పలి పుట్టకొక్కు (గొడుగు) మానవ హస్తము పోలినది. ఇంటు, పెరడులో మొలచిన ఆఇంటివాళ్ళకి కీడుఅనే నమ్మకం కోస్తాలో ఉన్నది).

శ్రీ యే. బ. మూర్తిగారు : "మైలారదేవ" సమీక్షలో అరుంధతీ, రేణుకా హరిజనుల గ్రామదేవతలు, ఇంటి ఆడబిడ్డలు. .... ఈ వాస్తవా

లన్నిటినీ అంగీకరించగల మనస్థితి పాఠకులకు కలగాలి. అందుకు ఇట్టి పరిశోధక గ్రంథాలు ఎంతో అవసరం - అన్నారు.

రాయలసీమ అంతటా ఎల్లమ్మ పూజలున్నవి. కడప జిల్లాలో పేడ, మట్టితో చేసిన బొమ్మలు కబంధ, చతుర్భుజ మూర్తులు. చెన్నూరు ఎల్లమ్మ ప్రసిద్ధము. ఎల్లమ్మతో వరాహమున్నదట. తక్కువ కులాల వారి దేవత యట. రాయచోటి తాలూకా అనంతరాజపురాన ఎల్లమ్మ గంగమ్మ జాతరలకు మాలమాదిగవారు చిందుత్రొక్కెదరట. పెద్దమ్మ (యెల్లమ్మ) భూశక్తి పూజార్లు వడ్డంగులు, కుమ్మరివారు. సిడిమిరి తిరిగే ఆచారముండెను. ఎల్లమ్మ ఎర్రని కర్రతో చేసిన బొమ్మ, శీర్షమూర్తి మరోపేరు మారియమ్మ.

చంద్రగుత్తి, చంద్రగిరి రేణుకా క్షేత్రాన భక్తులు గంధం పూసుకొని దిసమొలతో దేవిని దర్శించే ఆచారముండెను. భక్తులు గోపాలక కృషి వలురు. బవనీలు ఎల్లమ్మ గుడిముందు పరశురాముని పదాలు పాడి నట్లే మునెల్లి గ్రామదేవత అంకాళమ్మముందు వీరులూ, గుంటూరుజిల్లా పంబలవారూ పల్నాటి సుద్దులు పాడెదరు.

రాయదుర్గం : గిరిదుర్గంపై కృష్ణరాయలు యల్లమ్మగుడి కట్టించినట్లు తెలుగు బలిజవారి గాథల్లో ఉన్నది. అక్కడ యెల్లమ్మ, మారెమ్మ జాతర్లకు మ్రొక్కుదీర్చుకొనే పద్ధతి - మొలకు వేపమండల గట్టుకొన్న స్త్రీ పురుషులు దిసమొలతో గుడిప్రదక్షిణ గోల్కొండ కోటలో సవదత్తి రేణుకను పోలిన ప్రతిమనే ఎల్లమ్మ, మహాలక్ష్మి అంటున్నారు.

అలంపురం (మహబూబునగర్ జిల్లా) అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటి. చారిత్రక స్థలం. క్షేత్ర లిక జోగులమ్మ (యోగిని) అలంపురం మారు పేర్లు హతంపుర, యెల్లమ్మాపుర. శ్రీ గ.రా.శర్మగారి "దక్షిణ వారణాశి"

చూడుడు. ఇచటి రేణుక కబంధమూర్తి, భూశక్తి, యొన్యుదర పయోధరాలు విస్పష్టము. భుజములపై ఱకులలములున్నవి. చేతులు పైకెత్తుకొన్నది. పురాతన ప్రసవభంగిమ. తలలేని కారణము పరశు రాముని నరకుడు కథ. తల మాలపల్లెలో పడెనట. ఈ కబంధమూర్తి గొల్లాళ్ళకు గూడ సంతానదాతయట. సంతానార్థులు ప్రతిమా మర్మాంగానికి వెన్నపూసి నాకే ఆచారము.

కాపేరి స్త్రీలు, ప్రసూతలు, గర్భిణులు భయపడే దేవత పురుటి గదుల్లో దూరి శిశువుల జంపే దుష్టశక్తి. ఈమెరాకుండా గోడలపై మొండ్ల కంపలు వేసేవారట. స్త్రీ వ్యాధులు, కుసుమ, ప్రదర, గర్భస్రావాలు కల్గించే శక్తి. బాలారిష్ట, రోగకారిణి. రక్షణగా నీలం అంచుగల్గు కాపేరిచీర కట్టుకునేవారట. విప్రకన్య తెలియక మాల-మాదిగ భార్య ఐనదట. అత్తభోజనానికి కోరిన వంటకాల వలన (మాంసాహారం) నిజమెరిగి పిల్లలను అగ్నికాహుతిజేసి ఆత్మహత్య జేసుకొన్నదట - మాతంగి. ఈమె 'బ్రాహ్మణుని కూతురు, మాలదాని కోడలు' కాపేరి కాపేరి(మాతంగి)ని బెదరించేందుకు 'బ్రాహ్మణ పడుచు, మాలవాని పెళ్లాము, ఏరుదాటి పోయింది యెల్లమ్మ' అనేవారట. "చాటుపద్య మణిమంజరి"లో అంటువ్యాధుల దేవతకూడా పాములున్నవి. క్రీ శ. 1485లో దేవరాయలు ప్రతిష్టించాడనే అరిణమ్మ (రాచపల్లె, కడప) భీమరూపిణి, చతుర్భుజ, నాతింజలంత నయనాలు - కాళ్ళకు సర్పాలున్నవట.

పదవీడు ఆర్కాటుజిల్లా పోలూరు తాలూకాలో కురుబవారి కేంద్రము రేణుకా క్షేత్రము, చారిత్రక స్థలము. పదవీడు రేణుక రైవతరాజ పుత్రి, సఖి మంత్రతంత్రాలెరిగిన చాముండ, జమదగ్ని తగిన వరుడని ఆకాశవాణి యనగా వరాన్వేషణ. వచ్చేవారు శత్రువులనుకొని జమదగ్ని సైన్యసృష్టి, యుద్ధము, ఆకాశవాణి జోక్యముతో రేణుకా జమ

దగ్గుల పెండ్లి. పద్మసరస్సులో నీరు తేబోయిన రేణుక గంధర్వుల ప్రతి బింబాలజూచి చలించుట పరశురాముడామె తలనరకుట, పునర్జీవిత జేయుటలో పొరపాటున రేణుక తలమూలస్త్రీ మొండానికి, ఆమెతల తల్లి మొండానికీ అతుకుట - శరీరం మాత్రతెల్లనందున రేణుక (తల) శరీరం భూమిలో ఉండి కనిపించదట మాలతె తలగలామె మరియమ్మ. రేణుకా సహగమనం - దేవతలు చితినార్పివేయగా అందుండి వచ్చిన రేణుకా రూపంలో మార్పు- పొక్కులతో. దిసమొలకు వేపమండలు. పరశురాముడు శపించగా మశూచీ అమ్మవారయ్యేను. రేణుకా శీర్షమూర్తి ఫణిభూషణ - శుక్రవారం ప్రీతి.

మహారాష్ట్ర కార్లా (వెలూరక) గుంపా ద్వారమువద్ద ఏకవీర గుడి యున్నదట. ఈమె మరణ (లయకారి) దేవత. బెద్దావిహార శిల్పమున యున్నది, రక్తవర్ణ. దర్శించవచ్చినట్లు తెలుపుటకు భక్తులు గంటలు ప్రయోగించెదరట. కోలీ(బెస్త)వారు, నావికులు గుడి కట్టించారట - ఐదురోజుల జాతర. ఆలయధ్వజ ప్రతిష్టాత 'మహారథి గోతీపుత్ర అగి మితక' యట కాయస్తులూ, మరాఠీ బాహ్మణులు కొందరు పూజిస్తారట. ఔరంగాబాద వార్తలో అక్కడొక మాతాపురముండుట, భక్తురాండ్రు దిసమొలతో గండదీపాలెత్తుకుని దర్శించుట సతారా జిల్లాలో మరో మాపుళి, మాతాపురమున్నది మధ్యప్రదేశ్ గిరిజనుల్లో సాతొతి శాఖవారు రేణుక అనీ, తవడీశాఖవారు ఏకవీర అనెదరట. కేతళ నాయర్లగాథలలో రేణుక నాగరాజ పుత్రిక, సుందరి. నదిలో స్నానం చేస్తూ గంధర్వుల నగలుచూచి చలించెను. అందుకు జమదగ్నియాజ్ఞ పరశురాముని మాతృ శిరఃఖండన. పరశురాముడు గొడ్డలి సముద్రంలో పారవేయగా కేరళ ఏర్పడెను. ప్రతియింటా నాగపూజ. రేణుకా పూజ అతడేర్పర్చినదే స్త్రీలకు స్వేచ్ఛయిచ్చెను.

కర్ణాటకము

కోలారు జైనులైన బాహ్మవేయులతావు. కోలారమ్మ అష్టభుజ, మహిష మర్దని, కార్తవీర్య పరశురామాలయాలున్నవి. ఆదిలో కోలారు రేణుకా క్షేత్రము, ఆమె సహగమనం చేసినతావు. కోలారమ్మ జ్వాలాశిఖి, వృశ్చిక విషహారిణి, ఘంటుదేవత అనే నమ్మకము. గుడిలో తేళ్లుండునట.

బళ్లారి దురగమ్మకూ సిందూరార్చన, కళ్లు, కోరలు, నోరు అతికిన వెండి ఆభరణాలు. శీర్షమూర్తి.

చిచ్చుంగి (ఉచ్చశృంగి) రాయదుర్గంలోవలె గిరిదుర్గనడున్న ఉచ్చుం గమ్మకూడా శీర్షమూర్తి. రేణుకా ఆదిక్షేత్రం అంటారు.

హొసూరు బళ్లారిజిల్లా హోసపేట తాలూకాలో ప్రసిద్ధ రేణుకా క్షేత్రము. శ్రీ వేది శ్రీరాములు (హోసపేట) గారంపిన వివరా ు - తుంగభద్ర కటుసిటు ఉన్నవి హులిగి, హోసూరు. రెండూ రేణుకా క్షేత్రాలే. హులిగమ్మకున్న జంతుబలి హోసూరమ్మకు లేదు. ఇద్దరూ శీర్షమూర్తులే. అర్చనావిధానాలు ఒకేపోలిక. హులిగమ్మ జాతర వైశాఖ బహుళ పాడ్యమి - దశమి మధ్య. హోసూరమ్మ జాతర జ్యేష్ఠశుద్ధ పాడ్యమి-దశమి మధ్య. హోసూరమ్మ ఆలయనిర్మాత విజయ నగర రామరాజు సామంతుడట. గుడిలో వేరుమూర్తి లేదు. మాతంగి, జమదగ్ని, పరశురాముడు వగైరాలకు చిరుదేవళాలున్నవి. హోసూ రమ్మ అర్చకులు బ్రాహ్మణులు (ఉదయ సాయంకాల). మధ్యాహ్నం పూజచేసే లింగాయత పూజారికి గర్భగుడి ప్రవేశార్హతలేదట. మాలంగ గుడియెదుట మాఘపౌర్ణమికి హరిజన స్త్రీల తలపై కల్లుపోసి, వారికి బట్టలిచ్చెదరట. ఉలవలు, ఉల్లిగడ్డలు, వంకయ గుజ్జు ఉడికించిన గుగ్గిళ్లు మాతంగికి నైవేద్యం (గుగ్గరి ముట్టిగి) భక్తులకు ప్రసాదము. గుడిలో ఉన్నది ప్రతిమ కాదు, లింగము.

హోసూరమ్మ. మహురమ్మ శ్వాంకన్న కాస్తనాజూకు. హోసూరమ్మ మంగళవారం, పౌర్ణమి, అమావాస్యలలో ఉత్సవాలు, ఉయ్యాలసేవ. పదిరోజుల జాతరలో అష్టమి, నవమి, దశమి ముఖ్యము. అష్టమినాడు దేవికి శ్వేతగజారోహణోత్సవము. గుడికిచెందినవాళ్ళకీ, గ్రామాధికార్లకూ స్వయంపాకం (అక్కిపడి) ఇస్తారు.

జ్యేష్ఠశుద్ధ నవమికి పగలు గుడీ, పరిసరాలూ నిర్మానుష్యము. రాత్రి అందరికీ గర్భగుడి ప్రవేశమున్నది. లింగాయత పూజారి దేవిని పుష్పాలం కృతజేయును. గాలిచొరని చీన్న గర్భగుడిలో పాతికమందొకేసారి ప్రవేశించి ఒక్కమ్మడిగా 'బహుపరాక్' నినాదము చేసెదరు. అప్పుడు దేవికలంకరించిన పూలు కొన్నిరాలును. అవి వరప్రసాదము. పూలు రాకున్న, రాలుట ఆలశ్యమైన దేవిని బూతులు తిట్టెదరు. ముమ్మారు బహుపరాక్ చెప్పిన పిమ్మట లింగాయత పూజారిని అరటిదింతుపై ఆసీనుని జేసి భుజాలపై నెత్తుకొని బహుపరాక్ నినాదాలతో ముమ్మారు గుడి ప్రదక్షిణజేసెదరు. టెంకాయలు కొట్టెదరు (బాళే దండిగ).

జ్యేష్ఠశుద్ధ దశమి రాత్రికీ పూర్వోక్తార్చనా నంతరం లింగాయత పూజారి వండిన బియ్యపు అన్నము నైవేద్యము - (వాయస పవాడము), లింగాయత పూజారీ, వెనుక భక్తులూ నిప్పులపై నడచుట అగ్నికుండ పవాడము. గుడిసేవకుల భుజాలపై లింగాయత పూజారి నెత్తుకొని ముమ్మారు గుడి ప్రదక్షిణ. తలకుచుట్టిన పూలమాలలు మొలకు వెండి బాకు ముఖముసిండా పూసినకుంకుమతో పూజారి భీభత్సంగాఉండును. అందరు గర్భగుడిలో చేరినందున మర్నాటినుండీ పూజలుండవు, శుద్ధ పౌర్ణమికి సంప్రోక్షణ. 'అక్కలదో జోక్కలదో జోగా ఉధో ఉధో' యసి స్తుతించెదరు.

హులిగి, హోసూరుల్లో బసివిల సంఖ్య తగ్గెను. వీరు వెలయాండ్రుగారు ఒక్కరితో జీవించెదరు. గండజోగులుగుడికిచెందిన నపుంసక పురుషులు

స్త్రీ దుస్తులు ధరించెదరు. జోగమ్మలు స్త్రీలు. ఈ యోగులు పరశు రాముని పదాలు పాడుచూ గొంఢ్లి యాడెదరు. గండుజోగు లెక్కువ. పూర్వం సిడిమాను తిరిగే ఆచారం ఉండెను.

సవదత్తి, సౌందత్తి రామగిరిపై గుడి, ఉగరగోళ, ఎల్లమ్మన గుడ్డ (కొండ) పూర్వనామం సౌందర్యవర్తి, సుగంధపుర (క్రీ.శ. 1050-96) రాష్ట్రికూటుల చారిత్రక స్థలి, బెల్గాం జిల్లాలో ఉన్నది. పడమటి కనుమల (సహ్యాద్రి) పైగల క్షేత్రాలు, దేవతలూ - సోగలగుడ్డ, ముదగోడు గుడ్డ, నవిలాతీర్థ గుడ్డ, పరశగడ గుడ్డ వగైరా అన్నీ రేణుకా క్షేత్రాలే నట. శ్రీ ఎస్. ఎన్. మల్లగారి జాబు - తీర్థమూర్తి, పదడుగులదూరం నుండి చూడనిచ్చుటలో, మసక వెలుగులో ఏదీ సుగా కనిపించదన్నారు కొన్ని సూచన లిచ్చి బెల్గాం పాత్రికేయ ("ది హిందూ") మిత్రుడు శ్రీ ఎం. మదన్‌మోహన్‌గారిని కాకతి, సవదత్తి పంపాను. వారినుండి, "బొంబాయి గెజటీరు" నుండీ తదితర సమాచారం - ఎల్లమ్మగుడీ, పరిసరాల్లో వాస్తు జైనమనిపించును. గుడి స్తంభశాసనం శక 1436 (క్రీ. శ. 1514-5) కర్త విజయనగర కృష్ణరాజు పాళెగాడు బాగిబొమ్మ నాయకుడు. శాసనస్థ దేపత జత్తక మహామాయ. మంగళ శుక్రవారాలూ, పౌర్ణమీ పర్వదినాలు. మార్గశీర్ష పౌర్ణమికి జాతర. అర్చకులు లింగాయతులు. భర్త శాపమున రేణుక కుష్టరోగ పీడితయై ఇక్కడ మునుల సేవించి స్వస్థురాలై ఎల్లమ్మ-మహామాయను ప్రతిష్టించెనట. ఈమె కుష్టహారదీప్తయట. మూర్తిని మోసేవారు జోగులు. పూర్వం పూజల్లో ఉప్పు, కర్పూరం సమర్పించేవారట. గండుజోగులు (స్త్రీ లక్షణాలున్న 'అమ్మకాయలు' స్తనాలున్న పురుషులు), జోగవ్వలు (పురుష లక్షణాలు, మీసాలున్న స్త్రీలు)న్నారు. గత శతాబ్దాన ఏటా చైత్ర, వైశాఖ, జ్యేష్ట మాసాలలో మూడు జాతరలుండేవట. స్త్రీ పురుష భక్తులు దినమొలగావచ్చే ఆచారముండెను. క్రీ శ 1834 లో 175 మంది

సిడి తిరిగి మ్రొక్కు తీర్చుకున్నారట. సెప్టెంబరు - ఫిబ్రవరి మధ్య పౌర్ణమిలు పవిత్రము. ఫిబ్రవరి (మాఘ) పౌర్ణమి ముఖ్యము. 'ఉధో ఉధో' జయనాదాలున్నవి - మార్గశిర - చైత్ర (హేమంత-శిశిర) పౌర్ణమిల మధ్య రేణుకా వైధవ్యము. ఈ వైధవ్యకాలమున భక్తులు తెల్లని బట్టలు కట్టి, నొసట పసుపుబొట్టు పెట్టి మెడలో శంఖాల (గవ్వల) తావళము వేసుకొని వెదురుబొంగుతో యాచించి నగం అనాధులకిచ్చే ఆచారము. కన్నడ స్త్రీలనోములు - చైత్ర పౌర్ణమి ముత్తైదువ పున్నమి, రేణుకా సౌమాంగళ్య సమారంభము. రేణుక గిరిరాజనందన, పార్వతి- సవదత్తి యెల్లమ్మ పెద్ద ముత్తైదువ. మార్గశిర పౌర్ణమి రంధ పున్నమి, రేణు వైధవ్యము. సౌమాంగాళ్యార్థం స్త్రీలుపూజిస్తారు. వనశంకరి, కాళిక, చండిక. చాముండి, భద్రకాళి, చందలా పరమేశ్వరి, మహామాయ, దేమవ్వ, (గ్రామ దేవత) రేణుక [ఎల్లవ్వ] అంతా ఒకరే అవతార బేధాలట

ఈ యేడుకొండల యెల్లమ్మగాథలలో గంధర్వులు లేరు. జమదగ్ని ఆశ్రమము. అతడులేనప్పుడు కార్తవీర్యుడు గోవును కోరెను. భర్త ముఖము కనిపించకున్న కామధేనువు నిలువదనెను రేణుక. గోవునపహరించుక పోయిన కార్తవీర్యుడు ఆమె చెప్పినది నిజమని గ్రహించి జమదగ్ని తల ఖండించుకుపోయెను. అది ప్రేతముఖమైనందున కామధేను వతని వద్దనిలువలేదు. ఇంద్ర సభలోనున్న పరశురాముడు గోవునుండి తండ్రి మరణవార్తనెరిగి కారకురాలైన తల్లి తలనరకెను, అమె శక్తి స్వరూపిణియైనందున ఎన్నిసార్లు నరికినా తలమొలచెను. మాతృహత్యా పాతక నివారణకై పరశురాముడు యజ్ఞం చేయబోగా బ్రాహ్మణులెవరూ రాలేదు. పడమటి [కొంకణ]కి పోయి 64 కుటుంబాల రప్పించి యజ్ఞంచేసెను. కొంకణ పరశురామ క్షేత్రం, అక్కడ 64 ఇంటిపేర్ల బ్రాహ్మణులు మాత్రమే ఉన్నారట.


"రేణుకా మహత్మ్య" ప్రకాశకులు జత్తికె మహామాయ రికాము జగతి మహామాయ, జగన్మాత వగైరా అన్నారు. సవదత్తిలో చిరుదేవళాలు పరశురాముని కేగాదు చాలమందికున్నాయి. దత్తాత్రేయుడూ ఉన్నారు. కొండదిగువలోనున్న మాతంగి గుడ్డగూర్చిన వివరాలు తెలియవు.

చారిత్రక పరిశీలన

రేణుకా, మైలారులగూర్చి ధారవాడ మిత్రులు సర్వశ్రీ డా. దేసాయి, నెగ్లూరు రంగనాథ, ఎస్. బి. జోశీ, బి. ఎస్. కులకర్ణిగార్లతో చాలాకాలం ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. చివరి యిద్దరూ కలసి వ్రాసిన "*Ancient Ties Among Lata Marhata And Karnata*" నా అభిప్రాయానికై పంపారు. అందున్న ఎల్లమ్మగూర్చిన చర్చ - కల్, జల్, యల్, యల్ల - శబ్దాలు యల్లమ్మ [రేణుక] సంబంధము. మరాఠీలు కొల్హాపూర్, సతారాజిల్లాలలో యిల్లోఆయి [యెల్లమ్మ]గా పూజిస్తారు. బీరారు, ఖాండేశ్‌లలో అందరూ పూజిస్తారు చక్రధరుని శిష్యులలో యల్లో, యల్లాణులు కన్నడిగలు. "లీలా చరిత్ర"లో యెల్లూ ఆయి, యల్లాణభట్టులున్నారు. బ్రాహ్మణులలో ఈ పేరువారుండిరి. యాదవుల నాడు బీరారులో యల్లాణేశ్వరాలయముండెను. యల్లమ్మ, పరశురాముని తల్లి రేణుక. బ్రాహ్మణులైన కరాడి దేశాయిల వంశ వృక్షంలో ఒకామె పేరు యెల్లమ్మ. రేణుకా చార్యునకు [క్రీ. శ. 12వ శతాబ్దం] కర్ణాటక, మహారాష్ట్రాల శిష్యులుండిరి. జగన్మాత ఎల్లమ్మ పేర మాతాపురముల పూజింపబడుట మహానుభావ పంథచూపును. పరశయ్య జోగి చక్రధర శిష్యుడు వార్ధా-ఖాందేశ్ ప్రాంతాల ఎల్లమ్మ-పరశురామ పంథ ఉండెను. ఉచ్చరించి యెల్లమ్మను మాపురమ్మనెదరు. ధారవాడజిల్లా సవనూరువద్ద మావుర్ గ్రామాన కరాడ్గి దేశపాండ్యాలు తమ ఇలవేల్పు ఎల్లమ్మను ప్రతిష్ఠించారు. మహారాష్ట్రమున మాతాపుర మొకటున్నది.

ఎల్లమ్మ జగన్మాత, రేణుక ఋషిపత్ని-సమస్యయం కుదరదు. రేణుక ఎల్లమ్మ అవతారమనెదరు. కొల్హాపూరు, మాతాపురాలు ఆదిశక్తి కేంద్రాలు. యాదవులనాడు మాతాపురం ప్రసిద్ధ రేణుకా క్షేత్రము. మాతశబ్దం మావుళీగామారినట్లే మావుళి మావుళూరైనది. కొంకణమున అంబాదేవినే మావుళీ అంటారు.

ఒకప్పుడు రామ-పరశురాములు విష్ణు దశావతారాలలో లేరు. [అమర కోశ]. వీరారాధనలో వచ్చిన దైవత్వము, పరశురాముని తల్లి రేణుక దేవత. పర్వతదేవతనే ఉత్తరభారతీయులుగూడ యెల్లమ్మగాపూజించారు కాశ్మీరు పేర్లలో జల్హాణ, కల్హాణలున్నారు.



ఎల్లమ్మ, రేణుక-ఏకవీర గాథలూ పోలికలూ సమగ్రంగా చేయ్యాలంటే మరోపుస్తకం అవుతుంది. ఈమె గాథల్లో యూరేసియన్ నరుల జీవనదశలో, రూపాలతో సుమెరియన్ పోలికలున్నాయి. సమస్తం భారతీయం, బుగ్వైదికం అనేవారి కిష్టంగాదు. దేశం, జాతి, భాష, మతం వగైరా వేర్వేరుగా వచ్చును. కాని దేవతల జాతకాలు, రూప గుణ విశేషాలూ ఒకే మూసలోవనిపిస్తాయి. ఒకరినుండి మరొకరికి సంక్రమించాయనీ, వ్యాపించాయనీ అనేందు కున్నంత అసాకారం-కనీసం పదివేలేండ్ల వెనుకటి జనుల ఆలోచనలు, అవసరాల పోలికల బట్టి నాటి జనుల మేధోప్రగతి శిశు మనస్తత్వం పోలిక అనేందుకూ ఉంది.

మతం, దేశం, భాష, జాతి ఏదైనా శిశురోదనం ఒకటే. అమ్మ, ఉమ్మ, మా-చిట్టిమాటల్లో అత్త-వారికి సర్వం తల్లి. విత్తేపుంశక్తి చేయలేని పనులు బీజస్వీకృతి చేసిన స్త్రీ శక్తికే సాధ్యము- స్త్రీ ఆకర్షణ, ప్రేరణ బీజస్వీకృతి, గర్భిణి, ప్రసూత, పోషకి, రక్షకి. సంతానంగూర్చిన

ఓర్పు, క్షమ, చింత, బాధ్యత, సాహసం, త్యాగం అమె ప్రత్యేకత. కామప్రేరణ - క్షణిక సుఖపారవశ్యాలు ప్రాకృతిక క్రియాశక్తి హేతువు ఫలితం సృష్టి, వంశవ్యాప్తి. సృష్ట్యారంభం నాటివనేవి భూమిపుట్టుక, ఆదినరుని నాటివికావు. ఆహారాన్వేషణ - ఉత్పాదకదశల్లో యుక్తిపరు డైన నాటివి. ఆకాశాన గ్రహనక్షత్రాలు, భూమిపై ఋతుక్రమానుగత ప్రకృతి గూర్చిన నరుని జిజ్ఞాస - ఈ గాథలూ, మూర్తులు. అదే 'త్రేతా - ద్వాపరయుగ సంధి' - జనజీవన నాగరికతాగాథ. అండ, పిండ, బ్రహ్మాండాలు; అంధకాసురుడూ; 'మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి మట్టిలో కలసే మాయాకాయము' -వృథ్వీ సృష్టిస్థితి'లయకార భావాలు. భూమి స్త్రీయోని పోలిక. కీడుకు మూలం, పాపాలకూపం పడతి అనుకున్న పితృప్రాధాన్య పశుపాలకదశ వ్యవసాయకదశ మాతృప్రాధాన్యతను మన్నించక తప్పలేదు. సుమెరియనులు ఆదిర్తెతులు కారు ఇరిగేషన్ ఎరిగినవారు. సుమెరియనులకు సహస్రాబ్దాల పూర్వపు జనజీవన మేధోప్రగతికి దర్పణము అమ్మతల్లి - సృష్టిశక్తి, ఆదిశక్తి, మహామాత ఉత్పాదక దశారూపము.

అమ్మతల్లి పరంగా ఐహికాముష్మికాలు, సాంఘిక జీవనక్రమము, ధర్మ ప్రపర్తక నీతిసాహిత్యము, ఆర్ట్స్, సైన్స్స్ విద్యావిజ్ఞానాభివృద్ధి ప్రారంభం నాటి ఉత్పాదక దశ. పృథ్వాప్తేజోవాయురాకాశాల గూర్చిన విశ్వా సాలు అమ్మతల్లిలో కనిపించును. సృష్టిశక్తి - పంటలు సందర్భపు ఆరాధనా విశ్వాసాలు ఫెర్టిలిటీ, ఫెకండేషన్ భావాలు మనకీనాడు అశ్లీల అసభ్య, జుగుప్సాకరము. అమ్మతల్లి పూజలు గోప్యం - ట్రైబ్డ్ సీక్రెట్ తాంత్రికమై, శాక్తేయమై చివరికి విశ్వవ్యాప్తంగా అన్నిమతాల్లో స్థిర పడెను. అమ్మతల్లి నరుల తొలిదేవత, ఆమె పూజలు అనాదిమతము నాటి గాథలూ, రూపాలూ ఎల్లమ్మ - రేణుకలో ఉన్నవి. జానపదం, శూద్రా దుల భనేవాతు అవే సాహిత్యం, శిష్టాచారంగా అపౌరుషేయ వాంగ్మ యంలో చూడగలరు.

అమ్మలక్కలు సంఖ్యాబేధాలు, వారువీరు వీరువారు అనిపించే బహు గుణ రూపాలూ సప్త సంఖ్యకు పరిమితంగావుట సుమెరియన్ సప్తగ్రహ - శక్తులు ప్రమేయంగావచ్చును. గ్రహాలు, మాతృకలు, కృత్తికలు, నదులు, నక్షత్రాలు అన్నీ అమ్మతల్లులు, అవతారాలు, కూతుళ్లు, దివ్యా టీలు, అసిస్టాంట్స్ పృథ్వీచాంద్రసౌర ప్రసక్తి.

అమ్మతల్లి అమ, అమ్మ, మా, ఉమ, ఉమి, ఉమ్మా, అక్క, ఆత్త, రమా విశ్వవ్యాప్తము. ఫిన్లాండ్ భూమాత అక్క. అక్కాడ్ అమ్మతల్లి. ఆయ ఆయి, ఇయ. సుమెరోకాల్డీయ సూర్యపత్ని ఆయి. ఆమెయే గుల, అనునిత. ఫ్రిజియన్ మా మహీ-భార్గవి. అనటోలియా, కప్పడోసియా అమ్మతల్లి మా హిత్తీ (క్షత్రియ), ఆసియామైనర్ ఉమి, ఉమ. ఆయి మరాఠీలకే పరిమితంగాదు. ఆయా, దాయి, దాది, ధరిత్రి పెంపుతల్లి నర్స్ భూమాత. సిథియన్ అత్ యా - అమ్మతల్లి అతర్గతి, అతాగ్, ఆత, ఆత్తార్, జపాన్ అమాధెరసు - చాంద్రసౌర భూశక్తి - సృష్టిశక్తి. అమ్మలక్కలందరూ యహ్వా (ప్రవాహ) పాములు భూమిచలనశక్తి.

ఎల్లమ్మ పామరం, ఎబ్బెట్టు అయినది. ఎల్లమ్మా, ఎల్లయ్య పేరిటివారు తెలుగునాటా ఉన్నారు. ఎల్లఅమ్మ పొలము, పొలిమెర రక్షకి (నాగ బండ) విశ్వవ్యాప్తం, బాబిలానియా శిథిలాల్లోనూ ఉన్నది. వైదికార్యుల ఇలా, ఇగా, సుమెరు అమ్మోరీ (అమర), ఫినీశ, హిబ్రూ పోలికలు మా, ననా, సిలీవాతీ, ఈరాన్ అనాహిత - దైవం, రక్షక, అనంతశక్తి వగైరా; అస్సీరియన్ దేవుడు ఇలు, వైదిక ఇళీ, ఈరాన్ రణదేవతాస్తవం ఎలెలీ- హిబ్రూ మిక ఎల్ (మైకేలు) రక్షకుడు. అల్ల, ఆళ్ళ, బౌద్ధుల ఆరామ ప్రమేయమట - అంబ - అల్లా ముస్లిముల అల్లా ఆదిలో చాంద్రసౌర దేవి అనే పరిశోధకాభిప్రాయము.

అంధకాసురుడు - అమ్మతల్లిచిహ్నాలు సృష్టిశక్తి గుణరూప విశేషాలు విశ్వవ్యాప్తంగా 'ఒకే పోలిక. చీకటి, అగాధం, జలధి, అండం, రేయి,

రిః, రేవతి, రాక్షసి, సుందరి, రతిప్రియా, పుత్రకామా, భాగ్యదాతా, రక్షకా, అమార్క, శఠ్, థలస్సా, మెదస్సా, కుర్, బెస్, జ్యోతిర్మయీ, పృథ్వీ, అదితీ - వైదికార్యుల తమసా మార్తాండ మనసోరేతః వగైరా. సుమెరు కుర్ పామూ, పర్వతము. సంజ్ఞాలిపిలో మెలికెల జంటగీత = నదీనాగ. సుమెరు హీరో గిల్గమేశునకు ఓడినది హుంబబ (చీకటి రాక్షసి, మహాసర్ప). అంధకాసురవధ పోలిన వాటికిదే ఆధారమనెదరు హుంబబ - కుబబ, కు(ం)బ, అమ్మతల్లి కైబల, మెదశా వగైరా అండాకృతి, గర్భకోశ రూపమట. గ్రీకు గాథల్లో మెదశా (Medusa) రక్తం బొట్టొకటి సంజీవి, మరొకటి విషము. సముద్ర మథనమున పుట్టిన అమృత, హాలాహలము. మెదశా గార్గొనీలు ముగ్గురు. మెసపొటామియా నిన్‌హుర్‌సాగ్ త్రిశీర్ష (రూప). హుంబబ యే బాబిలోనియా తాయిమాత (తైమత, తమ్ము), యూదుల తల విరయబోసుకున్న అబీజూత్, అరబుల ఘూల - కాపుట్ (కపాల) నక్షత్రప్రసక్తి - బెస్.

ఊహామూర్తులలో అండ (ఓవం) + వీర్యకణ (స్పెరంటోజా) పురాతనమనే పరిశోధకాభిప్రాయం సరికాదేమో! సుమెరులనాటి పృథ్వీసప్తగ్రహ పరివేష్టిత - వైదికుల పృథ్వీభుజంగ పరివేష్టిత భావానికాది స్త్రీ గర్భాశయ రూపకల్పన గానోపును.

భూ - స్త్రీ సృష్టిశక్తి - స్త్రీ సంజ్ఞారూపాలు సుమెరు మూను ఫామిలీ ప్లానింగ్ మార్క్, యోన్యోపరితల రూపము, నాభి (స్త్రీగా ఓంఫలి), ఉదరం, గుండ్రనిచనులు, పద్మము. యోని లింగం (సెర్వెక్స్) కూడా పద్మం పోలిక. అండ, ఉదర, గర్భకోశ భావాలనుండి దశలవారీగా రూపించినది (పృథ్వి. చాంద్ర) స్త్రీ మృణము.

సృష్టిశక్తి స్త్రీ-పుంభావ నిశ్చయంకానప్పుడూ, పిమ్మట ఏర్ధ రీరూపాలు విశ్వవాప్తము. వ్యావసాయకదశలో సృష్టిశక్తి స్త్రీ-భూమి వ్యవ

సాయమూ, స్త్రీ పురుష సంగమం రెండూపంటలే. భూమి యోని పోలిక - అదే అంబ - అమ్మతల్లి రూపాల్లో ఒకటి. గర్భ - యోని - సృష్టిశక్తి భావాలే అరివేణి కుండలు. పూర్ణకుంభం, గరగలు వగైరా. ఎట్రూస్కన్ [ఇటలీ] మాతామతుత, గ్రీకు హీరా - మాగ్న (మహా) మాతర, వర్జిన్‌మేరీ మరోపేరు పీగి)Pege) అర్థమలాంటిదేనట. అమ్మ తల్లి యోని స్పృశించి వట్టువేయడం పురాతనాచారము. హెబ్రూలు తొడలో చేయిపెట్టి వట్టువేయడం అలాంటిదే. సృష్ట్యాంగాల రక్షకభావం పాలాల్లో దిష్టిబొమ్మలేగాదు గుమ్మానికి బూడిదగుమ్మడికాయ |వేలాడ దీయడం అలాంటిదే,

ఇతర దేశాలలో పురావస్తు శాఖల దాఖలాలీ భావాల కనుగుణంగానే ఉన్నవి. అమ్మతల్లిరూపం పాము-జల, జీవ, తార, సృష్టి, రక్షక, భూచలనశక్తి -గర్భకోశ చిహ్నంపై పాము గర్భకోశంలో పిండం - శిశువు చుట్టూ ఉమ్మి(మ్మ) నీరు మావి, మాయ. హిరణ్యగర్భ (ప్లెసెంటా) నలుపు తెలుపు రంగు.. గర్భకోశానికి అటునిటు అండవాహికలు (ఫాలో పియన్ ట్యూబ్స్) ముఖద్వారం - సెర్వెక్స్ (యోనిలింగ) పీల్చుడుశక్తి లో వీర్యకణాలకు గర్భకోశానికి దారి ఆ ట్యూబ్స్ - భూమి నదులు. ఈ గర్భకోశానికి రూపకల్పన అటునిటు శిరోజాలున్న స్త్రీ ముఖము - రెండుజడల స్త్రీ పూర్వపు అర్ధం పెండ్లికి (సృష్టి) సిద్ధము. నిన్ హుర్ సాగ్, ఈజిప్టు. హత్‌హోర్, అమ్మతల్లులందరూ స్త్రీ శీర్షమూర్తులు. హుంబబ [తమాసా - అంధకాసుర]. కుంబ [గర్భకోశ] అమ్మతల్లులు [సృష్టి] కైబెలి - గ్రీకు కెఫల [కపాల], గర్భిణి మెదశా; తాయిమాత, హెబ్రూ తెశోం, అబీజూత్, కేపుట్ వగైరా. కాల్పనిక మూర్తుల్లో ఆదిశక్తి బెస్ బహురూపి - పద్మస్థితా, స్తనద్వయంపై మెదలేని స్త్రీ ముఖం, తల కిటునటు చిట్టిచేతులు [గర్భకోశ అండవాహిక - మాహురమ్మ], కబంధమూర్తి [అలంపురం రేణుక] - గ్రీకు కబంధమూర్తి అకెఫల.

మాహురీ-మావ్రళీ మాహురమ్మ బెస్ రూపాలలో ఒకదాని పోలిక. చిట్టిచేతులు హోసూరమ్మ, హులిగమ్మ, సవదత్తి యెల్లమ్మ, గోల్కొండ మహాలక్ష్మీలకు లేనందున, ఈ శీర్షమూర్తులు నాజూకుగా నున్నందునా మాహురమ్మ పురాతనమనిపించును. స్త్రీల చాంద్ర - వంటింటి చద్ది నైవేద్యాల దేవీరూపాలు-పృథ్వీ-చాంద్ర-గర్భకోశాలు. విశ్వవ్యాప్తంగా మ్మతల్లులందరూ నల్లవారు. శీర్షమూర్తులు కొన్ని ఎర్రనివి. పృథ్వీ-చాంద్రదేవీల రుధిరాసక్తత వంటిదే మరోవిశ్వాసం - ఎర్రరాళ్లకు, సిందూరం రక్తంపూసిన గుండ్రాళ్లకు. సంతానార్థుల పూజ ఆర్తవరక్తం ఎర్రగాఉంటే గర్భకోశారోగ్యం. గర్భధాతణాశక్తి మూడనమ్మకంగాదు. సవదత్తి, గోల్కొండ ఎల్లమ్మ ముఖాలు నల్లనివి కాని పీఠానికీ ముఖానికి మధ్య వీమున్నదీ తెలియదు. నిట్రాయిమీద శీర్షమూర్తిగానోపును. ఎల్లారమ్మ నిండు స్త్రీ నల్లనిది. రెడ్డిరాజుల మూలగూరమ్మసూ 'అఖిల జగన్మాత' అన్నారు. మండపాక గుడిలో మాత్రమే మరోరూపమున్నది-స్త్రీ ముంఖం కాదు - పెడతల గుండ్రాయి. గుండ్రాయి గర్భకోశ - సంతాన భావమైతే ఎల్లారమ్మ రక్షక గుణరూపమనాలి. అమ్మతల్లులంద రికీ ఉన్న కిరీటం గుండ్రాయికి లేదు. సృష్టి-ప్రసూత దేవత షష్టిదేవి శీర్షమూర్తి. ప్రసూత దైవత్వంగా నింతు (నిన్ హుర్ సాగ్) రూపం తెలియదు. జైనుల అంబకూష్మాండిని పేరులోనే ఉన్నది అండాకృతి. రక్షకదేవతగా స్థిరపడిన దుర్గాయుధం సూర్యచంద్ర - చండీ చక్రరూపా మన పరిశోధకులు కొందరు కేవల లయకారిణి అనే చాముండ కశ్మీరాన గుండ్రాయట.

మాతపుర మాహుర, మావుళీ-కొంకణ, మహారాష్ట్రాల్లో అమ్మతల్లి మావుళీ. పృథ్వీ-చాంద్రభావం స్త్రీ సృష్టి-పుష్టి ఇడా, ఇలా, ఇరా, ఇళా, ఇళీ పాఖ్యాలు. మాఖ్ ఇతర దేశాలలో చాంద్రం, కృత్తిక - షట్కృత్తికల షేర్లు ఏడు పోలికలు అమ్మతల్లులకున్నవి మాహుతమ్మ - శీర్ష

మూర్తులు. మాత, మాతామోళి మావుళీ? పృథ్వీ - జలశక్తి మాతా ఇళీ మావుళీ? అమ్మతల్లులున్న తావులన్నీ విశ్వవ్యాప్తంగా మాతాపురాలే ఒక్క కర్ణాటకానికే పరిమితం కావు. ఆహారాన్వేషణా దశవారి తావు ఆవ్‌ళీ - మాహురి గిరిజన ప్రాంతము. మాతా ఆవ్‌ళీ మావుళీ? ఆదిమ భాషలో హుళీ - గుర్రము, మావుళీ అశ్వమాత అర్థంలో పరిశోధక భావంలో రేణుక అశ్వశీర్ష. గుర్రం అగ్ని, సౌరశక్తి సృష్టి ప్రసక్తీ ఉన్నది మాహురమ్మ, మావుళీ, మావుళ్ళమ్మ. రోగకారిణి నివారిణిగా మారియమ్మ, మరియమ్మ, మారెమ్మ.

అలంపూరు రేణుక శబ్దమూలం రౌక(ఊపిరి), రేయి, రెయినక (నీరు) ఏదో? రేణుమట్టి (భూమి), ఫలోత్పాది (పుష్పగర్భం) సృష్టిప్రసక్తి. రేణు, ఇక్ష్వాకు, కార్తవీర్య, రైరాజ [పదవీడు కథ] పుత్రిక. అలంపూరు రేణుక కబంధమూర్తి బింబాకృతిలో దేహం - అండ, గర్భకోశ - పృథ్వీభావము. రేణుక - ఏకశిర దిసమొలతో శిరోజాలు విరబూసుకొని సలచియున్నదెక్కడో శ్రీ శాస్త్రిగారు వ్రాయలేదు. డా. మూర్తిగారు దిసమొలదంటే శ్రీ శాస్త్రిగారు భక్తురాండ్రు దిగంబరులన్నారు, ఇద్దరూ కరెక్ట్. హరప్పా, ఖుల్లి, జబ్ శిథిలాల్లోనేగాదు విశ్వవ్యాప్తంగా అమ్మతల్లులందరూ, అర్చకురాండ్రూ(గుడిలో) దిగంబరులు.

కబంధులు పురాణేతిహాసాలలో ఉన్నారు. కబంధభావం భూమి మహా బల, శక్తి. ప్రసవాసీన భగ్మ యోని ప్రదర్శన షోలికలు ఇతర దేశాలలో ఉన్నవి. లంబస్తనిగ నుండుట పోషకశక్తి - మనదేశాన, ఇతరదేశాలలో స్తన్యమిచ్చేరూపాలు ఒకేటి భావము. ఈ కబంధ స్పష్టంగా సృష్టి - పుష్టి, స్త్రీ-భూశక్తి బెస్, ఆకెఫలీ పోలిక. గ్రీకు మెడుసా మన మోడుశీగుర్చి పరిశీలించాలి.

ఎపిగ్రఫిస్ట్ శ్రీ సుబ్రహ్మణ్యంగారు [మైసూరు] అలంపూరులో కబంధ మూర్తులు మూడు, మెడవద్ద పద్మం ఉందన్నారు. పద్మం స్త్రీ-సృష్టిశక్తి

చిహ్నం - ఓషధీమాత. అలంపూరులో మరో ప్రతిమ తలపై తెలున్న దని శ్రీ గ. గా. శర్మగారి జాబు. కోలారు రేణుకాలయంలో తేళ్ళు. పృశ్చిక విషహారిణి - రేణుక జలశక్తి(పాము) వంటిభావంగావచ్చును. ఈజిప్టు ఈశి జలశక్తిగా వృశ్చిక రూపిణి. గిల్గమేశ గాథల్లో వృశ్చికలోక యానమున్నది. జైనబస్తిగానున్న మథుర వద్దకాంకతి శిథిలాలలో కని శ్కునినాటి ప్రతిమ ఒకటి అలంపూరు రేణుకాభంగిమలో ఉన్నదట. దిగంబరికాదు. కాకతి, రేణుకలలో జైన, బౌద్ధాలు ప్రతిమలు శైవశా క్తేయాలుగా మారెనని కొందరి నమ్మకము. వీరశైవుల విజృంభణలో జైనప్రతిమల వినాశనగాథ ఉన్నది. రేణుక జైనముకాదు. జైనమున రేణుకా జమదగ్ని పరశురాముల పరిహసించే అంశాలున్నవట. వారి లెఖను సుభూము(క్షత్రియ)డు పరశురాముని వధించి, బ్రాహ్మణులను 21 సార్లు చంపెను, ఆగ్నేయాసియా గాథలలో హీరో కార్తవీర్యార్జు నుడు, ఓడినది పరశురామాసురుడు. వైదికంలో వనస్పతీ-ఓషధీస్తుతి సంతానదాతలు-అరుంధతిని నూతనదంపతులకు చూపుట సంతాన భావము. అమ్మ యక్షిలకు అమ్మతల్లులు, వృక్ష ప్రమేయమున్నది. ఓషధీ - పృథ్వీభావమే దేహాలనుండి తరులతాగుల్మాలు మొల చినపోలికలు. ఈజిప్టు మాస్కొనిత ప్రపవాధిష్టాన దేవిశీర్షము చెట్టు. వైది క ఇలాదేవి చేతులూ, ముఖి చెట్లు-సరస్వతీఅన్నారు. శుంగ, కుశానుల నాటికి సరస్వతీ తాళపత్ర కిరీటుధారిణి. తాళపత్రధారణ సుమంగళీ-మాత భావము.

ఏకవీర శబ్దమూలం ఏకబేర అనుకున్నాడు డా మూర్తిగారు. బేర ఆరాధ్యమూర్తి. పితృప్రాధాన్యతలో స్త్రీఅస్వతంత్ర - రక్షకులు తండ్రి, భర్త, కుమారుడు. అరక్షిత అవీర. అవీరనెవరైన కోరవచ్చును. ఏకవీర పతివ్రత. పురాతన సాంఘికాచారాలు కొన్ని "బైబిల్" లో ఉన్నవి భర్తగలామెను పొందగోరిన ముందామెను విగతభర్తుకను

చేయాలి. యూదు వంశకర్త అబ్రహాం (క్రీ. పూ. 1800 అంటూగు) భార్యశారా. ఈదంపతులు సోదరీ సోదరులమని చెప్పుకొని అబ్రహాం ప్రాణరక్షణ చేసుకోడం శారాను ఇతరులు పొందుట చూడుడు.

అమ్మతల్లులందరూ భయంకరులు, సుందరులు. ఏకవీర శోభనాకారలో సృష్టిభావం ఉన్నది. శోభనాకారగా కటివరకు నిండుగా కిరీట కంఠ హారాలతో రక్తవర్ణగానున్నది. కార్లాగుంపావద్ద ఏకవీర "మహా భారత" రేణుకాక్షేత్రం ఇదేనంటారు. కార్లాగుంపా 18శతాబ్దాల పూర్వానిది. ఏకవీర బెద్మా బౌద్ధక్షేత్రాన లయకారిణి భావన యమాయి. కుంభోదరిజ్యేష్ట, కృశోదరి చాముండ, పెద్దమ్మ, యోగ మాయ వగైరా యక్షస్త్రీ దేవీలు నదీ-భూమి పరంగా సృష్టిశక్తియే లయకారి భావము సర్వత్ర ఉన్నవి. పారశీక యిమ-యిమై దంపతులు లయకారులు, మన యమ-యమీనంవాదంలో యమ ధర్మ (రాజు) పరివర్తకుడు. వైదికార్యుల ధర్మప్రవర్తకుడు వరుణుడు ఇద్దరిలో సౌర జల ప్రమేయమున్నది. వారిపేరిట నైతిక సాంఘికాది నీతి సాహిత్యమున్నది. యముడూ పాతాళ మృతలోకాధిపతులందరూ నల్లవారు. మానవనాగరికతా ప్రమేయమున్నవారు. పితృ(క్షత్రియ)ల జలదేవుడు యమ్మ. "మహాభారత" కుంతి (భూమి) పెద్దకొడుకు ధర్మరాజు. ఏ ధర్మరాజో తెలీదు అమ్మతల్లుల పూజల్లో చైత్రమాసపు కరగ(గరగ) పండుగలో ధర్మరాజున్నాడు.

కార్లా - బెద్మా ఏకవీర - యమాయి అమ్మతల్లులపోలికలో రక్తవర్ణ - రుధిరాసక్తత, సంతానదాత సూచనవలెనే శుభకరి, రక్షకి (నుంగా - దుర్గా). రక్తవర్ణం మహాలక్ష్మి ఇచ్ఛాశక్తి. అమె పిరుదులు పృథ్వీ (సృష్టి) స్తనాలు చంద్ర (పుష్టి). అమ్మతల్లులు రాజ్య, నగర, గ్రామ సర్వరక్షకులు. ఇంద్రపాల సగరం వద్ద నాగవరం రేణుకా, ఉండవల్లి గుంపావద్ద కేనుమాక ఎల్లారమ్మ, కార్లా ఏకవీర. బెద్మాయమాయి - అమ్మతల్లి రక్షకదేవత భావమే.

కాయస్తులు, మరాఠీల్లో కొందరిమె భక్తులు. కాయసు లాదిలో శస్త్రోపజీవులు పిమ్మట అన్ని వృత్తుల్లో దేశవ్యాప్తంగా ఉన్నారట. రెడ్లు, కాపులు నగైరాలవలె వీరూ అయోధ్య (కాయదేశం) నుండి వచ్చారట కులకథలో వంశకర్త యమని రికార్డ్‌కీపర్ చిత్రగుప్తుడు. వీరి పూర్వులు విదేశీయులని పరిశోధకాభిప్రాయము. కరాడ్ (కర్ణాటక) కొల్హాపూరు శాక్తేయ శిలాహారరాజులు వీరి నాదరించారు. కొల్హాపూర్ అంబాబాయి (మహాలక్ష్మి) జైనదేవత అనెదరు. సేవకులు గొఁథళీలకు 'అంబాపలుకు' మనే నూనెగుడ్డలవాళ్లు, సోదిస్త్రీలవలె గవ్వలు పవిత్రము. నర్మద యావలి బ్రాహ్మణుల ప్రసక్తి - ఏనుగుల వీరాస్వామిగారి డైరీ- పరశురాముడు బ్రాహ్మణులపై కోపించి ముస్లిం గోరీలనుండి చిత్పవనీలను, హిందూ కాష్టములనుండి శాక్తేయులైన కరాడీలనూ సృష్టించెను.

భృగు, పరశు, రామ జమదగ్ని సప్తర్షుల్లో జేరెనట. వైదికంలో ఉన్నాడు. పురాణేతిహాసాల్లోమాత్రం భార్గవపుత్రు లున్నారు. ఇందాగ్నుల తోడ్పాటున జలమార్గాన వచ్చిన యదు, తుర్వ, దృహ్యులతో భార్గవు లున్నారు. దశరాజ యుద్ధాన ఓడి, అనార్తనుండి దక్షిణానికి తరిమినేయబడిన భార్గవులు 16 శాఖలుగా విడిపోయారట. భృగు వరుణ తేజోద్భవుడూ, ఋషి, ప్రజాపతి. శాక్తేమ శైవాల్లో భార్గవీ భృగునాథులున్నారు.

భృగు మరోఅర్ధం కుమ్మరి యట. అమ్మతల్లి పూజారుల్లో వస్త్రోత్పాదక. చేతిపనులవారు కుమ్మరి (భృగు), వడ్రంగు (నాగ, తక్షక)లన్నారు Briges, Phryges భార్గవులు ఫ్రిగీలు మంత్రతంత్రాలు లెఁగినవారు పెరమన, ఫ్లేమెన్, బ్రాహ్మణ, అంగిరసులు, నాగరికతగలవారు వీరి గో వృషభాలు పవిత్రము. వీరి అమ్మతల్లి పోలికలు-కైబలి, రీఁ, మా, ఇడా, దిండిమేనె, అగ్దిస్తి-రేవతీ-రేణుకల్లో ఉన్నవి మధ్యదరాసనుండి ప్రాంతీయుల వలస, శాక్తేయంలో వైదేశికము పరిశోధకులు గుర్తి

చాతు. మన పురాణేతిహాలు, ఇతివృత్తాలు, పేర్లు ఇతరదేశాల్లో పోలిక లున్నవి.

గోవు (సురభి, బ్రహ్మగవి) నెత్తుకపోవుట భార్గవుల ఆచార్య-రాజ్య భ్రష్టత కావచ్చును. అమ్మతల్లులంద (పృథ్వి) రూ గోరూపిణులు, గో శృంగిణీలు.

పరశు ఆహారాన్వేషణా-పోడు వ్యవసాయక దశాసూచనయట. విదేశాల్లో పరశు అమ్మతల్లిరూపం, ఏమెకు (బలియిచ్చుటకు) పవిత్రిము (గోండు కథలు చూడుడు) కాల్డీయుల అమ్మతల్లిరూపం పీఠంపై గండ్ర గొడ్డలి, అర్చకులు స్త్రీలు. అమ్మతల్లులవలె పూజారిణులు (గుడిలో) ఆయుధపాణులు. పితృప్రాధాన్యతకు మారుటే అమ్మతల్లుల పూజలు, జాతర్లలో అర్చకు (పురుష)లు స్త్రీ దుస్తులు ధరించే ఆచారము.

జమదగ్ని, పరశురాములల్లో సారమున్నదట. జమదగ్ని-రేణుక కథలో సూర్యుడు గొడుగు, చెప్పులు తెచ్చియిచ్చుట-ఈ రెండూ సుమెరుల సారమ. బ్రాహ్మణ్య, వీరశైవాలు జైనాదులపై దండయాత్ర, పరశు రాముని క్షత్రియలోక సంహారగాథ పోలిక ఫ్రిజియన్ అగ్నిపర్వతము (భార్గవ) సిరియన్ హిత్తీ (క్షత్రియ) నాశనం చేసెను.

పరశురాముడు వింధ్యప్రాంతీయుడు, విప్రులు అవతారపురుషుని చేసారనే భావమున్నది. ఇతనికి తోడ్పడినవారిలో నాగులున్నారట. నాగులు, కార్తవీర్యుడు ప్రవహము నిలకట్టుట వగైరా-ఇరిగేషన్ అని పించును. అమ్మతల్లులందరూ 'వేదవేదాంతసారలు', సరస్వతీ వగైరా. వారి పరంగా నీతి, వీరగాథలుగా, విద్యాబోధనగా వ్యాప్తి సుమెరు పోలిక-పలు, సుద్దులు. రాజులూ, అనేకులు అమ్మతల్లి భక్తులు పుత్రిల మ్నారు. రేణుకా క్షేత్రాలో పరశురామ ప్రస్తి-అటనట కార్తవీర్య

నికీ గుడులున్నాయి. కాగా శాకిాక్షేత్రాల్లోనూ పరశురాము డున్నా డట. ఈ పుత్రత్వం భక్త, అర్చక గావచ్చును. పరశురామునికి శక్తి (గొడ్డలి) కల్గించినది భృగునాధ (శివ) లాక్కున్నది (విల్లు) శ్రీరామ-ఇద్దరిలో సౌరాగ్ని సృష్టి ప్రసక్తి ఉన్నది. గిల్గమేశు తల్లి (నిన్‌సున్), పరశురామునితల్లి (రేణుక) అమ్మతల్లులు (సృష్టిశక్తి) తండ్రిలు ఋషులు.

సైదోడు తనం పేర్కొన్నది "క్రీడాభిరామము" ఏకవీర సైదోడు కాకతి చాముండ యని డా. మూర్తిగారి భావము ఐనా, కాకపోయినా ఎల్లమ్మ, రేణుక, ఏకవీర పోలికలున్న ఈ సైదోడు (కాకతి) ఏదోనొక కాకుందర, కాకుతస్థ. వాదాస్పకి వినా వాస్తవానికి అమ్మతల్లి అమ్మ లక్కలు ఒకేరకం-చాముండ కేవల లయ కారిణికాదు. అమ్మతల్లి డిప్యూటీ, మైసూరు మహిషమర్దని, కాశ్మీర గుండ్రాయి, షష్టిదేవివలె మరిచెట్టుమాడ్కి దేవత, దశదిశారక్షకి రేణుకాలయాల్లోలేదు, కాని పదవీడు రేణుక చెలికత్తె. ఈజిప్టు రక్షకదేవత సావలె, యోగినీ (జోగమ్మ), హన్మకొండ 'కాకతి', జ్యేష్టాదేవివలె ఈమె లంబస్తని (వేరుపుట్లో కుంభస్తని బదులు లంబస్తనిగా అచ్చయినది) సైదోడు తనం హన్మకొండ 'భద్రికాళి' లో వెదకాలి.

తార దివినుండి భువికి దిగుట అయోనిజ, జ్యోతిర్మయి, గిరిజ వగైరా-అమ్మతల్లు లందరికీ ఉన్నది. వత్సరాజు తల్లి మృగావతీ; పురగిరి క్షత్రియుల గౌరి లేక వీరగౌరీ; "మాతాపురాణ" రేణుక-తార-పోలికలు సిన్‌తార, ఈశతాత, హాథెర, అనాహిత, గుల, ఉరగుల, అశతారతి. అగ్గశ, గులితశ వగైరా-నాగులూ, నక్షత్రాలూ-దాక్షాయణి, ఆదిశక్తి-సిలపరవ్వతీ అన్నారు.

పదవీడు రేణుక రైవతరాజ పుత్రిక-క్షేత్రిపతి హా (ముస) యుధ తాళాంక, బలరాముని భార్య రేవతి. అ ర్త రైవత రాజు పు క రేవతి

రైవతకాద్రివాసి. అంధకాసుర వధోద్యోగిని, మాతర-వైదిక అపః, ఇరాః అంబయః, దేవీః-గ్రీకు దేవమాతరీః కూడా ఆప్స్, రయి, పంటదేవత. రేవతి భాగ్యదాత, గాయత్రి, జల-సృష్టిశక్తి, రేయి-రాక్షసి, జరా-రోగకారి; శ్యామల, అంబిక, కరాళ, వినత, కుండలిని, బహుపుత్రిక, అదితి, యోగిని, చండిక, చాముండ, ఉమా, కాత్యాయనీ అన్నీ రేణుకి గాప్రసక్తి-భూమాత, గోపాలక కృషీవల వణిజుల దేవత. సవదిత్తి రేణుక జత్తక (వాణిజ్య) మహామాయ.

శిరచ్ఛేదనా కథలూ విశ్వవ్యాప్తము. భువిని ప్రాకృతికమూ, దివిని వెలుగూ, మార్పులూ-ఉదయాస్తమయాలు ఊహాగాథలు. ఇంద్రుడు కొందరి తలలు దీసెను. పితృప్రాధాన్యతలో సృష్టిపరంగా శిరచ్ఛేదన, లింగచ్ఛేదన, కొరికి-చిదిమి-మ్రింగివేయుట. వీరభద్రభక్తులు కన్నడ కురుబలు తలపై టెంకాయలు కొట్టుకోడం దక్ష (ప్రజాపతి) శిరచ్ఛేదనాగాథ ఈజిప్టు ఆక్షీశ దేహఖండాలు పురుషాంగం వినా దొరకిన తావులు పుణ్యక్షేత్రాలు. దైవాలు పాతాళ, జలగర్భ, మరోలోకం వెళ్లిరావడం, వీరిని అపహరించుట-రేణుకా పునర్జీవము-నిన్ హుర్ సాగ్ రోగగ్రస్తుడైన ఎంకి ని తన యౌనయంబదుంచి స్వస్తుని జేయుట-శిరచ్ఛేదనాగాథలు హుంబబ-హోలికలు. గ్రీకు హీరో పరశు-(Perseus) మెడుసా తల తెచ్చెను. బెస్ శిరచ్ఛేదన-అండము-అందుండి కబంధ-అందుండి మరొకరు (హోర్సెక్రేట్స్) పుట్టుట. రేణుక శిరచ్ఛేదకుడు కొడుకే. ఈశి శిరచ్ఛేదకుడు కొడుకు హోర (Horus- సౌర). కబంధ బెస్ నుండి సృష్టిశక్తి మరొకదేహం-అలంపూరు రేణుకా కబంధలో సృష్టిశక్తి పద్మం-సతి దేహఖండాలు రాలినచోట్లు శక్తిపీఠాలు. యోని రాలినచోట (అస్సాం) కామాఖ్యక్షేత్రాన మూడు రూపాలు-యోనిచిహ్న; పద్మస్థితా భయంకరి; త్రిపురసుందరీ దయారూప.

మాతంగి కథ రేణుకారంధతులవలె పంచముల ప్రసక్తి పరిశోధనీయము. మాలవారి గొంతెమ్మ పండుగలో పృథ్వీపూజ పోలికలున్నవి. పితృప్రాధాన్యతలో అమ్మతల్లులు బ్రాహ్మణ్యంలో కొందరికి పత్నులు, కొందరు క్షుద్రదేవతలు. అమ్మతల్లులు లయకారణులు సర్పవిషహారిణులు గౌరి, గాంధారి, మాతంగి. పార్వతి మరోపేరు మాతంగి. మతంగ (ఏనుగు) మార్క్ జను లుండేవారట. మాతంగ (గి) వంచములో ఒకశాఖ, ఇంటిపేరు. వంచమ స్త్రీ అరుంధతి వైదికంలో పృథ్వీ-ఓషధీ-సృష్టిశక్తి. నూతన దంపతులకు పృథ్వీపూజవలె తప్పనిసరి అరుంధతీనక్షత్ర దర్శనము. జ్యోతిర్వేద ధృవమండలము-ఈ గ్రీకు అమ్మతల్లి హెలికె. బాబిలానియా చుట్టుకున్న మహాసర్పము. హోసూరు మాతంగి 'లింగం' బహుశా అండాకృతి గానోపును. ఇటలీ అండాకృతి ఫోటో వేస్తూ శివలింగం ఇటలీలో నుండుట సర్వం భారతీయం, సంస్కృత జనిత వాది ఆంగ్లవ్యాసం చూచాను. శివ-రుద్ర-లింగం పోలికలు విశ్వవ్యాప్తంగా (బల-Baal) ఉండుట ఎరుగడేమో! దశాబ్దంనుండీ ఈ 'నూతనత్వం' ఇస్తున్నారు. వేరు పుటల్లో దశాబ్దం బదులు శతాబ్దం అని తప్పు అచ్చయినది.

జానపదగాథల్లో "క్రీడాభిరామము" చెప్పని విశేషాలున్నవి. ఎల్లమ్మ-రేణుక సృష్టి-పంట-భూశక్తి అని జముకులవారి కథ స్పష్టం చేస్తుంది. గోండుల అన్నసిరాయు-అన్నపూర్ణ-"రామాయణ', ఇంద్ర అహల్యాజార అంతా పంటు ప్రసక్తి. అహల్యభూడా రాయి, శ్యామల, అమ్మతల్లి, మున్నని భూమి-వగైరా-ఐతే డా. మూర్తిగారు వేసిన ఫోటో (పాన గల్లు గుడి శిల్పం) జముకులవారి రేణుకా మసుకరేనుల కెంత వర్తించును? స్త్రీతో మరుగుజ్జు, మరోజీవి సర్వత్రా ఉన్న అలయశిల్పము.

కర్ణాటక రేణుకా వైధవ్యం, రంధపున్నమి; సౌమాంగళ్యం, ఉద్భవించ (ఉధో ఉధో) ప్రార్థన; పూజలు, జాతర్లు నెలలూ అన్నీ ఋతుక్రమానుగతమైన భూశక్తి-పంట-శిశిర, వసంత, వర్షర్తు భావాలు.

పౌర్ణమాస్యాలు అమ్మతల్లులందరికీ పవిత్రము. యూదుల సబ్బాతుకన్న పురాతనమైన కర్షక విశ్రాంతి దినాలు. అమావాస్య (సినీవాలీ) సృష్టి ప్రసక్తి-గర్భదానానికి సుమహూర్తము. మృగప్రాయకదశ మైథునాలు అమ్మతల్లి పరంగా కర్షకులు రాత్రికి పరిమితం చేసారో! 'సిగ్గు' పుట్టాక 'చీకటికి' మార్చారో. ఉప్పు, ఆలిచిప్పలు, శంఖం, గవ్వలు (సాగరిక) వలె అమ్మవార్లందరికీ శుక్రవార ప్రసక్తి ఉన్నది. శుక్రుడు, భార్గవుడు, శుక్ర (వీనస్) గ్రహంగూర్చి చాంద్రంవలె కథలున్నవి. స్కాండినేవియా అమ్మతల్లి ఫ్రియా (ఫ్రిగ్గా) నుండి ఫ్రైడా పేరుట. ముస్లిములకు శుక్రవారం పవిత్రము, మహ్మద్ దంపతుల సృష్టికార్యాని కానాడు మంచిదన్నాడట. అమ్మతల్లు లందరికీ జల-సాగర ప్రసక్తి ఉన్నది. అసంఖ్యాకంగా సృష్టిచేసే చరాచర జీవకోటీ అమ్మతల్లుల రూపాలు, చిహ్నాలు పవిత్రము. ఆమె మత్స్యరూపిణి-మత్స్యావతార (సృష్టి నాగరికత) గాథలూ ఇతరదేశాల్లో ఉన్నవి. రోమన్ కాథలిక్కులకు శుక్రవారం మత్స్యభోజనాచారము.

అమ్మతల్లులందరూ పల్లిక దేబెల గన్న తల్లులే-శకునాలు, సోది, జోస్యాలు విశ్వవ్యాప్తము. వైదికపు దధ్యాంచీ అధర్వణ కతికి తీసిన గుర్తింతల కథ చూడుడు. నరుని జీవన-నాగరికత-సంస్కృతికి ప్రాతిపదిక అహోరోత్పాదక దశలో గ్రహనక్షత్రాల చలనమూ, భూమిపై మార్పులు పరిశీలన-జిజ్ఞాస-జ్యోతిష్యం-పంచాంగం చిరకాలం పంటలు-వానలగూర్చేగాని వ్యక్తుల జాతకాలు కావు.

అమ్మతల్లులందరూ స్త్రీ దేహ-యోని, గర్భ, స్తన్య, ప్రసవప్రసక్తి-బాలారిష్టకారులే-బుద్ధుని బోధనలతో శిశురక్షకిగా మారిన హారితీ (యక్షి) శిశుహంతకియే-అదితీ కృత్తికలకూ ఈ గుణ మూహించారు. హారీతీ [నేపాలు] అమ్మతల్లులూ మశూచీ దేవతలే. శిశుహంతకీ-బాలారిష్ట


కారులు ఆహారోత్పాదక దశలో రక్షకులైనారు. తల్లి బిడ్డా మార్కు-అందరూ ఇడా, ఇరా, అన్నాపెరీనా, అన్నపూర్ణలైనారు.

పంది ప్రసక్తి సృష్టి భూశక్తిగా అమ్మతల్లులందరికీ ఉన్నది. దేవుళ్లలో అదోనీశ (Adonis) తమ్ముజ్, శివ-విష్ణు వరాహరూపాన భూమి నుద్ధరించెను. తాంత్రిక బౌద్ధంలో వజ్రవారాహి, మరీచీ (సౌర)తో పంథులు (టిబెట్), సప్తమాతృకల్లో వారాహి (యమి)-శ్రీ వేంకటేశ్వర మూర్తి ఆదిలో స్త్రీ, వరాహమూర్తి అనే భావమున్నది. పంది భూ-జల-పంట పర్యేయంలో ఎలుకవలె అధిక సంతానోత్పత్తి చేయగలది. 'దొండపాడు కాకతి'తో నున్న జంతువేదో సరిగా చెప్పలేము. అది పంది, ఎలుక ఐతే భూశక్తి. పంది పవిత్రం అనుకునేవారు కొందరు చంపరు, తినరు; కొందరు బలియిచ్చి తింటారు. ఫ్రిగీ, సిరియనులు చంపరు, తినరు. యోని, గర్భ, మెడుసా చిహ్నాలవలె వరాహం రక్షక (ఈజిప్టు) చిహ్నము. చండిక-కౌశికి వానరాజ్యం వచ్చిన హారీతీ పుత్రులు చాళుక్యులు వరాహలాంఛనులు. అమ్మతల్లులకు-నన్నర, ఈశి, దేమాతర, ఆమె కూతురు (కోరి) అవతారం అనే పెర్సిఫోని, ఫ్రియా, రీఁ వగైరాలకీ పంది ప్రమేయ మున్నది. దుర్గాశ్రీ శీర్షాల్లో ఒకటి వరాహము. అమ్మతల్లుల్లో ఒకరైన రేణుకకు క్షేత్రాల్లో-గాథల్లో పంది ప్రసక్తి లేదు. ఒక్క రాయలసీమ బొమ్మలతో ఉన్నది. భూశక్తి, సార పంతంచేసే పూజ మనదేశాచారం పందిని పశువులచేత్రొక్కించి చంపుట.


అమ్మతల్లి-రూపాలు; గాథలు "భారత" మగును. తెలసినవారు ఈ చర్చను సమగ్రం చేస్తే సంతోషిస్తాను.

"ఆంధ్రపత్రిక" సౌజన్యంతో రెండు ఉగాది సంచికలలో వేసిన నా వ్యాస భాగాలిందులో చేర్చాను.

★
★★




ద్వారకా తిరుమల గుడి, మండపాక భైరవ, మండపాక శిల్పం,
త్రి కరవాల భైరవ మండపము.




ముఖలింగం మధుకేశ్వరాలయ శిల్పం, సోమేశ్వరాలయ శిల్పం,
ఆరుగొలను సృగాలచిహ్న 'కోటమ్మ'




అశ్మిలంకాని బౌద్ధశిల్పం, అచంట సప్తమాతృకలు.



నవ్వా-తాంత్రిక శిల్పం



ముండపాక ఎల్లారమ్మ



పెనుగొండ శ్రీ వాసవీకన్య



క్రీ. పూ. 810 కనాన్. బైబ్లాస్ పశ్చిమములు.




కనాన్ పశ్చిమ




ఫిస్పియన్ పశ్చిమ



బైబ్లీ




క్రీటు సర్పపాణి



బౌద్ధుల హారీతి




గ్రీకు ఫెర్సిఫోని



టిర్థపాలిటానియా దయాన



జైనమత తీర్థంకరులు



తెలంగాణా పర్యాటకులు





ఎఱుపాస్కాను శీర్షం



ఒరిస్సాయమి (వారాహి)



ఎఱుపాస్కాన్ శీర్షం



ఈజిప్టు తార్త్



అలంపూరు రేణుక



గ్రీకు అఫ్రోడిటి



సూతికా దేవత





ొన్నకొండ 'కాకతి'



గొడే వేంకటు జగ్గారావు



హిత్తిల వ్యోక్తావక్త దేవుడు



సవదతి రేణుక



నిన్‌హర్‌సాగ్ బిళ



మూహురి రేణుక



ఈజిప్ట్ ఈశి

Blank Page



Temple & Buddhist Cave
leading Indian Language –
Tadepalligudem. (Andhra,

Artist : T. Chiranjivi. Pri
Operative Power Press.
cations, Tadepalligudem.
Rs. 11-40. No. V. P. P.

Courtesy/Credit : Albright,
Bard, A. A; Barua, D. K;
A. K; Dhave, J. H; Dixit,
J. A; Gode, P. K; Ghurye,
P. S; Jairajbhoy, R. A;
Kramer, S N; Kulkarni, B
Mazumdar, D. N; Mukher
S.G.K; Raju, B.R; Rao, B
Saraswati, S.K; Sarma, G.I
Vedi, S. R; Wilson, H. H.

Journals–Andhra Historica
kar Oriental Research Insti
Institute; The Hindu; GDR

Chief Epigraphist for Govt
Satyamurty, Director, Muse
Dept. Archaeology, Visakh

Dept. Antiquities, Culture,
Govt. of Andhra Pradesh;
(UAR); Greece; Israel, I
Turkey; VasaviKanya Temi

VARMAN PUBLICA
TADEPAL

Check List

Book Number	GW.POLF177	Date	28/11/2020
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI, XVi 153		
Missing Pages	NO		
Prepared	Ramya	Scanned	K Dawn
BOOK SIZE	H 8-8 W 5-8	Pages	179